


జండు బామ్
జలుబు, తలనొప్పి, బాధల్ని క్షణంలో పోగొట్టేది.



పొద్దుటి నుంచి సాయంత్రం వరకు పనివత్తిడి... దానికి తోడు జలుబు - రొంప కూడా పట్టుకు పీడిస్తూంటే, ఆ యాతన భరించలేం. అందుకే జండు బామ్. జలుబు - రొంప మాత్రమే కాదు, తలనొప్పి, నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, బెణుకులు, వీటన్నిటి నుంచి ఉపశమనాన్నిస్తుంది. ఇటువంటి ఇంకే ఇతర బామ్ కన్నా కూడా ఎంతో ఎక్కువ ప్రభావం గలది.

రంగు లేనిది కావడం వల్ల మరకలు పడతాయేమోననే భయం లేదు. జిడ్డు లేనిది కావడం వల్ల, మీరు ఇంట్లోనైనా, బయటనైనా మాలిష్ చేసుకోవచ్చు. పైగా ఇది సువాసన గలది కూడా.

జండు బామ్‌ని తక్కువ మోతాదులో వాడితే చాలు. అంచేత ఇది పొదుపైనది. కోమలమైన చర్మాన్ని కూడా లాలిస్తుంది. అందుకే తల్లులంతా తమ కుటుంబం కోసం జండు బామ్ కావాలంటారు. కొనేటప్పుడు, సీసామీద ఎర్ర సీల్‌ని చూసి మరీ కొనండి.

5, 10, 30, గ్రాములలో దొరుకుతోంది.

జండు బామ్ నొప్పి హరించే బామ్

ULKA-Z-2-88 TEL

మనలో మాట

'ద్రౌపది' సీరియల్ అవతారిక పోయిన సంచికలో నే చదివారు. వచ్చే సంచిక నుంచి సీరియల్ ప్రారంభమవుతున్నది. శ్రీకృష్ణ కళ్యాణామృతానికి చిత్ర రచన చేసిన ఆర్టిస్టు శ్రీ "కాశీ"యే ద్రౌపది పౌరాణిక నవలకి బొమ్మలు అందిస్తున్నారు. ద్రౌపది విశిష్టమైన ఉదాత్తమయిన పాత్ర. పెద్దలు యీ పాత్ర గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలను కూడా పాఠకులకు అందిస్తున్నాము.

కొత్తగా కలం పట్టి కథలు రాద్దామనుకునే వారికి ఉత్సాహం యిచ్చే కథల 'వర్క్ షాప్'ను యీ సంచికలో ప్రకటించాము. ఇచ్చిన అంశాన్ని సామాజిక స్పృహతో ఆలోచించి మలచటం ఏమంత కష్టం కాదు! అనుకున్న నిడివి దాటకుండా కథ రాయడం కూడా అభ్యాసానికి మంచిది!– దీని మీద వచ్చే ప్రతిస్పందనను బట్టి మరికొన్ని మార్పులు చేస్తాము.

వైవిధ్యం వికాసం గల శీర్షికలు యిప్పటికే చాలా ప్రవేశపెట్టడం చేత కొన్ని శీర్షికలు, వారం విడిచి వారం పడక తప్పదు. ఉదాహరణకి 'నవ్వు నవ్వకపో'– 'నవ్వు నాలుగందాల ఆరోగ్యం' ఒకే సంచికలో రావు. ఇలాగే మరికొన్ని– ఈసారి "పజిల్"కి ఆల్ కరెక్ట్ సొల్యూషను రాలేదు. అయినా ఒక తప్పుతో పంపినవారిలో 'లాటరీ' తీసి పదిమందికి బహుమతి పంపిణీ చేశాము.

–సం

వీక్లీ పోస్ట్

చివరిదాకా....

తెలుగు వారపత్రికా రంగంలో తనదైన వినూత్న పంథాలో దూసుకు వెళ్తున్న మా అభిమాన పత్రిక "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"ను కవరు పేజీ నుండి చివరి పేజీ వరకు అపూర్వంగా అపురూపంగా తీర్చి దిద్దుతూ మమ్మలరింప జేస్తున్నారు. "టిట్ ఫర్ టాట్", "వ్యాఖ్య పోటీ" శీర్షికలు మమ్మెంతో ఆకట్టుకుంటున్నాయి.

– జి. అశోక్ వెంకటి, మెట్‌పల్లి

భలే!

అఖిలాంధ్ర పాఠకులను ఉర్రూత లూగించే "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" సాహితీ పథానికే వన్నె తెచ్చే విధంగారూపు దిద్దుకుంటూ ఎన్నో ఏళ్ల నుండి విజయవంత మవుతూ పాఠకుల అభిష్టానుప్రాయంగా వయసు తేడా లేకుండా పాఠకులను క్రమం తప్పకుండా చదివిస్తూ, వినూత్న శీర్షికలతో విరాజిల్లుతూ ఎంతో విజ్ఞానం, వినోదం, వేదాంతం, వైద్యం, పణ్యం, పరమార్థం, సరసం, శృంగారం లాంటి నవరసాలతో ఇందుగల దందులేదను సందేహం లేకుండా నిర్మిత మవుతున్న మా (మీ) అభిమాన పత్రికలో ప్రేమ సీరియల్స్‌లే కాకుండా "మంజీరనాదం" లాంటి చారిత్రాత్మక సీరియల్స్‌ను ప్రచురిస్తే పత్రిక "టీనేజర్స్"కే కాక బాల బాలికలకు, వృద్ధులకు కూడా బాగా దగ్గరవుతుందని మా విన్నపం. "నవ్వు! నవ్వకపో!" శీర్షికను ఇలాగే కంటిన్యూ చేయండి.

– వి. నిర్మలా ప్రియదర్శిని, పోరుమామిళ్ళ

(74 వ పేజీ చూడండి)

పదండి లోపలికి!

విడి ప్రతి వెల రు. 3.50

ఈవారం ప్రత్యేకం:–

కథలు :–

సీరియల్ నవలలు:–

వ్యాసాలు, శీర్షికలు :



ముఖచిత్రం:

'ఒంటరి పోరాటం'లో తుంటరి నృత్యం చేస్తున్న "శ్వేత"

పై వారం :

ద్రౌపది స్వయంవరం

ముఖ్య సంపాదకుడు : శివలెంక రాధాకృష్ణ

అడ్వయిజరీ సంపాదకుడు : వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త : శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు: 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

ఆంధ్రసచిత్రవారపత్రిక
ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు సంచిక ౩6

28-4-1989 విజయవాడ
వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు
సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్ (1938-1972)
శ్రీ శుక్లనామ సం. చైత్ర బ. సప్తమి

ఈ శతాబ్దపు "చిత్రం" యొక్క విచిత్ర పోకడలు!

ఈ శతాబ్దారంభంలో ఆవిష్కరింపబడ్డ 'సినిమా' నాటినుంచి నేటిదాకా యీ "సెంచురీ" ఆవిష్కరణలన్నింటిలోను అతి చిత్రవిచిత్రమైందిగా యింకా మన్ననలు అందుకుంటూనే వున్నది. డెబ్బై అయిదు సంవత్సరాల పండుగ (ప్లాటినమ్ జ్యూబిలీ) జరుపుకున్న మన "బైస్కోపు" నాటి మూకీ దశ నుంచి "టాకీ" మహర్దశ మీదుగా, నేటికి అత్యంత ప్రశంసనీయమైన సాంకేతిక నైపుణ్యాన్ని అందుకున్నది! నేటి సంఘంలో యిది మనిషికి "కూడూ గూడూ గుడ్డ"తో పాటు నాల్గవ అవసరం అయిపోయింది! దాదాసాహెబ్ ఫాల్కే తపస్సుచేసి సాధించిన 1913 నాటి తొలి చిత్రం "రాజా హరిశ్చంద్ర" "మూకీ"కి – నేటి తళుకు బెళుకుల స్వర్ణకాంతుల వెండితెర రంగుల బొమ్మలకీ ఎంత తేడా? నాడు "దాదాసాహెబ్" చంద్రమతి వేషం కట్టడానికి దేశమంతా తిరిగినా ఒక్క "పడతి"ని వొప్పించి ఆమె మొఖానికి రంగు పులుమలేకపోయాడు! చివరికి వేశ్యావాటిక నుంచి ఒక స్త్రీని తీసుకొనివచ్చి ఆమెకు శిక్షణ యిచ్చి – చంద్రమతిగా సెల్యులాయిడ్‌కి ఎక్కిద్దామనుకున్నా – వేశ్యల వాడకట్టు అంతా కలసికట్టుగా వచ్చి – ఆ 'అమ్మాయి'ని యిలాంటి పరువుతక్కువ పని చేయనివ్వం అని లాక్కుపోయారుట! – మగ చంద్రమతితోనే "ఫాల్కే"గారు 50 నిమిషాలు నిడివిగల "అద్భుత చలనచిత్రాన్ని తీసి ప్రదర్శించాడు. మరి నేడో .....? అట్లా ఆవిర్భవించిన చలనచిత్రం "మాటలు – పాటలు" నేర్చి ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలానికి – నాటకరంగం మొదలుగా గల అన్ని రకాల దృశ్య ప్రక్రియలని తినేసింది! 1940 దాకా సంఘ సంస్కరణకు దేశంలో స్వాతంత్ర్య పోరాటపు ఛాయల్లో వస్తూవున్న అనేకానేకోద్యమాలకి "సినిమా" దేశ భాషలలోను, తెలుగులోను కూడా ఎనలేని సేవలందించింది. అది వొక 'కళ'; అది ఒక ఉద్యమం. అలాంటి చిత్రాలు నేడు "కల"లో కూడా వస్తా యనుకోలేము! భారతదేశంలో తయారైన తొలి టాకీ "ఆలం అరా"లోను, తమిళంలో తీయబడిన "కాళిదాసు"లోను, తెలుగులో తయారైన "భక్త ప్రహ్లాద"లోను తెలుగువాడైన శ్రీ ఎల్. వి. ప్రసాద్ నటించారు. ఆయనే ఆటుతరువాత బ్రహ్మాండమైన చిత్రాలకు దర్శకుడై, నిర్మాతయై అఖిలభారత ఖ్యాతిగాంచి, నేటి యీ ప్లాటినమ్ జ్యూబిలీ ఉత్సవాలలో ఘనంగా పాల్గొన్నారు. ఇది మనందరికీ గర్వం, ఆనందం కూడా.

'పరవిక్రయం', 'మాలపిల్ల', 'మళ్ళీపెళ్ళి', 'ధర్మపత్ని', 'రైతుబిడ్డ', 'అఛూత్‌కన్య', 'ఆద్మీ', 'వతన్', 'డా. కోట్నీస్' లాంటి చిత్రాలెన్నో మదిలో మెదులుతాయి! కాని స్వతంత్ర భానోదయం అవుతూనే మన సినిమా దేశవ్యాప్తంగా వ్యాపారదృష్టిలో పడిపోయింది! భారీ సెట్టింగులు హంగులు రంగులు 'తార బలాలు' రాజ్యమేలడం ప్రారంభించాయి. 1937లో నే తొలి రంగుల చిత్రం హిందీలో నిర్మింపబడ్డది. కాని యుద్ధకాలం కారణంగా రంగుల చిత్రాలు బ్రతికి బట్టకట్టలేదు. షోరాబ్‌మోడీ 'ఝాన్సీకి రాణీ' దాకా మళ్ళీ పంచరంగుల భారీ చిత్రం లేదు! యస్. యస్. వాసన్‌గారి 'చంద్రలేఖ'లో ఆర్భాటమైన సెట్టింగులు గల భారీ పెట్టుబడి చిత్రాల యుగం ప్రారంభమైంది! అదే యిప్పటికీ యింకా రాజ్యమేలుతున్నది! 1963లో "లవకుశ"తో తెలుగులో కూడా "రంగుల యుగం" మొదలైంది. ఒక దశలో విదేశీమారకద్రవ్యం ఆర్జించలేని తెలుగుచిత్రాలు – విదేశీ మార్కెట్‌లేని తెనుగు బైస్కోపులు రంగులలో తీయడం సాధ్యం కాదు, కిట్టుబాటుకావు అనేవారు – కాని ఆటుతరువాత రంగుల చిత్రంలో తప్ప "మేం నటించం" అన్న అగ్రశ్రేణి తారలున్నారు. అన్నీ రంగుల చిత్రాలే అయినాయి నేడు.

నేటి దశ వేరు! సినిమా ఒక వినోదపరిశ్రమ. గవర్నమెంటు కిది విదేశీమారకద్రవ్యం సహా ఎన్నో రకాల ఆదాయాన్ని అందిస్తున్న "ఫీల్డు". "ఎంత పిండికి అంత రొట్టె" అన్నట్లు విపరీతమైన పెట్టుబడి వ్యయానికి విపరీతమైన లాభాలు ఆర్జించిపెడుతుందనే నిర్మాతల నమ్మకం గల రంగమిది! ఇవాళ అక్షరజ్ఞానం వున్నవారు లేనివారు కూడా సినిమానుంచి వికాసం కన్నా వినోదాన్ని ఆశిస్తున్నారు. తెరమీద నటించే నటులకు "వీరపూజలం"దుతున్నాయి. నటీమణులకు తారాబలం యిబ్బడిముబ్బడిగా పలుకుతున్నది! "వీడియో"ల తాకిడికి 1986లో 192 దాకావున్న మన తెలుగు చిత్రాల నిర్మాణ సంఖ్య 1987లో 163కి దిగిపోయినా, మళ్ళీ పుంజుకొని 1988లో 180 దాటిపోయింది – వాసిలో ఎట్లావున్నా రాశిలో ప్రపంచంలోనే మన దేశానిది అద్వితీయస్థానం అయితే – దేశంలో థియేటర్‌ల సంఖ్యలోను, చిత్రాల నిర్మాణంలోను కూడా ఆంధ్రప్రదేశ్‌దే అగ్రతాంబూలం. 2600 థియేటర్‌లున్న రాష్ట్రం మరొక్కటి మన ద్వీపకల్పంలోనే లేదు. ఈ సినిమా యివాళ హింసని; సెక్సునీ గుప్పించి ప్రేక్షకులను దోపిడీ చేస్తున్నదంటూ భారత రాష్ట్రపతి ప్లాటినమ్ జ్యూబిలీ ఉత్సవాలలో పాల్గొంటూ చాలా నిశితంగా విమర్శించారు. అందుకు దోహదిస్తున్న స్థితిగతుల "వూసు" ఆయన సందర్భం కాదనుకొన్నారు కాబోలు అసలు ప్రస్తావించలేదు.

కాని యివాళ యివిరెండూలేని చిత్రాలకు థియేటర్ యిప్పించగలదా గవర్నమెంటు? 'విడియో'లు వివిధ రకాలు విదేశాలనుంచి దిగుమతి అయిపోయి చూపిస్తున్న దేమిటి? భయంకరం ఘోర జుగుప్సాకర హింసాత్మక సెక్సు దృశ్యాలు కావా? వాటి పోటీని ఎలా తట్టుకోవాలి? నిర్మాత సంయమనాన్ని కోల్పోతున్నా డంటే అనేకానేక కారణాలున్నాయి! వాటిలో ముఖ్యమైంది, నేడు చిత్రం తియ్యడంలో వున్న 'రిస్కు' ఒకటి! నేటి ప్రేక్షకుడు – అంతకన్నా తక్కువ సంఖ్యలో వున్నా – పాఠకుడు కూడా సినిమాల నుంచి పత్రికల నుంచి ఆశిస్తున్న "వేగం" యింతా అంతా కాదు! మనోవికాసం మనో మాలిన్యప్రక్షాళనం లాంటి చర్యలకి పాప్యులర్ సాహిత్యమే పూనుకొనలేని నిస్సహాయ స్థితిలో – సినిమాలను యీ హింసాత్మక ఘోర సెక్సు మార్గం నుంచి ఎట్లా మళ్ళించగలం? అన్నది "భేతాళ చిక్కు" ప్రశ్నగానే వున్నది! దేశంలో 13 వేల థియేటర్‌లలో కోట్ల కొలది ప్రేక్షకులు నిత్యం వినోదంతో పాటు – విచిత్ర పోకడలను కూడా అలవర్చుకుంటున్నారు! ఇదొక విషవలయం! ఇదొక 'రంగుల వల'! అమితమైన జారుడు నేల – ప్రేక్షకులలో అధిక సంఖ్యాకుల వొత్తిడికి సినిమారంగం "ప్రలోభపడిపోతున్నది"! విలువలు పడిపోతున్నాయి! ఎట్లా లేపాలి యీ విలువల్ని? – అని "ధర్మదాత"లైన ప్రేక్షకులు, పాఠకులు ఆలోచించాల్సిందే!

తాజాకాలమ్ వీరాజీ

"అశోక్" ది గ్రేట్

"బిటర్ లేట్ దేన్ నెవర్" అన్నట్లుగా అశోక్ కుమార్‌కి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. 'దాదాముని' భారత చలన చిత్ర 75 సంవత్సరాల చరిత్రలో అర్థశతాబ్దంపైగా– తన "జీవన్ నయ్యా" చిత్రం మొదలుగా నేటి వరకూ ఆక్రమించుకున్న విరాట్ స్వరూపుడు. 1959లో "గుమ్రాహ్" లోను 1968 "ఆశీర్వాద్" లోను అశోక్ కుమార్ నటనకి అఖిలభారత ఉత్తమ నటుని అవార్డు రావడం– ఆ "అవార్డు"కే ఒక గౌరవంగా అందరూ అనుకున్నారు. "ఎవర్‌గ్రీన్"గా గత ముప్ఫై సంవత్సరాలుగా అనిపించుకుంటున్న అశోక్ కుమార్ 'కిస్మత్' చిత్రం 'రికార్డు' యివాల్టికీ యింకా పరిగణనలో వున్నది. "మహల్" చిత్రానికి అశోక్‌కుమార్ "స్క్రీన్‌ప్లే" రాసిన సంగతి చాలా మందికి తెలియదు కాని 'మధుబాల'ను చిరస్మరణీయురాలైన అందాల నటిగా ఆ సినిమాయే చేసింది. హిందీ సినిమా వెండి తెరమీద "నా పేరు ముందు వెయ్యాలి అంటే నా పేరు ముందువెయ్యాలి" అని పోట్లాడే అగ్రశ్రేణి నటులంతా కూడా "దాదాముని" తారాగణంలో వుంటే ఆయనకే అగ్రతాంబూలం యిచ్చేసేవారు. ఎందరో నటులు దేవానంద్, దిలీప్ కుమార్‌ల నాటి నుంచి వస్తూ తారాపథంలో న క్రిందా మీదా పడుతూ వున్నా దాదాముని మాత్రం చెక్కుచెదరలేదు. మన చిత్తూరు వి. నాగయ్య గారిలాగ "ఎమోషనల్‌సీన్"లలో నటిస్తున్నప్పుడు– మనకే భయం వేస్తుంది. అంత న్యాచురల్‌గా నటిస్తాడు– గంభీరమైన పాత్రలు– హాస్య పాత్రలు– ఏ పాత్ర అయినా 'అశోక్ కుమార్' చెప్పినట్లు వింటాయి. "చల్తీ కా నామ్ గాడీ", విక్టోరియా–203 లాంటి సినిమాలింకాయివాల్టికీ తాజాగా కనపడతాయి. అతని చిత్రాలలో 25 వారాలు పైబడి ఆడిన చిత్రాలు 55 వున్నాయి. దేవికారాణి ప్రోద్బలం మీద ఆమె సరసన "అఛూత్ కన్యా"లో అతి సున్నితమైన నటన ప్రదర్శించిన అశోక్‌కుమార్ సరసన లీలాచిట్నిస్, ముంతాజ్, శాంతి మొదలు నర్గీస్, మధుబాలల దాకా నాటి నటీమణులు, మాలాసిన్హా, నందా, మీనాకుమారి, ఆశాపరేఖ్, వైజయంతిమాల, సుచిత్రాసేన్, రేఖ్యారతి అగ్నిహోత్రి దాకా అందరు టాప్ హీరోయిన్‌లు నటించారు.

1911, అక్టోబర్ 13న పుట్టిన అశోక్‌కుమార్ 1913లో వచ్చిన ... (1913) రాజా హరిశ్చంద్ర వేళకి 'ఉంగా' భాష మాట్లాడుతూ వుండేవాడేమోగాని 'టాకీ'లు మంచి ఉచ్ఛదశ చేరుకునేసరికి 1925 నాటికి సినిమాల్లో టెక్నీషియన్‌గా చేరాడు. సాంకేతిక విలువలు అనుభవం మీద ఎరిగిన నటుడైన విద్యావంతుడు గనుక, సినీమా నటనను ఒక కళగా నాటికీ నేటికీ ఆరాధిస్తున్న మహానటుడైనాడు. నాటి చిత్రాలు "కంగన్", 'బంధన్", "ఝూలా", "నయా సంసార్", "కిస్మత్", 'మహల్", "బందిష్" "బందినీ" "పరిణీత" నాటి పేర్లు చెబితేనే చాలు ఉత్తమాభిరుచి గల ప్రేక్షకులు ఉబ్బితబ్బిబ్బు అయిపోతారు.

నాటి "అందాజ్" మొదలు "ఏక్‌హీ రాస్తా", 'కానూన్', 'భాయి భాయి', 'గుమ్రాహ్" లాంటి చిత్రాలు నేటికి బాక్సాఫీసు హిట్స్‌గానే వున్నాయి! నిజజీవితంలో ఎలాంటి స్కాండల్స్‌లేని అగ్రతార అశోక్‌కుమార్ ఒక్కడే

మంచి పెయింటర్, హోమియోపతీ వైద్యుడు "కార్లు" రకరకాల మోడల్స్ అంటే యిష్టపడేవాడు అయినా అశోక్‌కుమార్ భార్య "శోభా" 50 సంవత్సరాలపాటు యితని వెనుక వుండి– నడిపించిన యిల్లాలు– వుండగా (ఆమె 1987లో మరణించింది) యీ అవార్డు వస్తే– తను అమితంగా ప్రేమించిన తమ్ముడు కిశోర్‌కుమార్ ఆడుతూ పాడుతూ నవ్విస్తూ వుండగా యీ గౌరవం

వుండేది. భారతీయ చలన చిత్రసీమలో అశోక్‌కుమార్‌కి సాటి అశోక్‌కుమార్ ఒక్కడే! "తార" అన్న మాటకి 'సార్థకత' తెచ్చిన నటుడాయన!

పులులు మేకలవుతున్నవేళ!

శ్రీలంకలో జాత్యహంకారం చల్లారినా, పితూరీ దళాలు ఆగడాలు తగ్గలేదు. తమిళ యీలం పులులు, సింహళీ దళాలు, శ్రీలంకలో ప్రేమదాస గవర్నమెంటు ముగ్గురూ కూడా మన ఇండియన్ శాంతిసేన యింకా అక్కడ సశేషంగా వుండటానికి యిష్టపడటంలేదు. ప్రేమదాస ప్రధానమంత్రిగా వున్నప్పుడు అతని వాదం యెల్లప్పుడూ యిదే. ఎల్.టి.టి. ఇ. దళాలు బాగా బలమైన భారతీయ సైన్యంచేత చావుదెబ్బలు తింటూవున్నారు కనుక వారికి మన సైన్యాలు అక్కడ వుండటం సంకటంగానే వుంది. అయితే ప్రేమదాస అధ్యక్షుడైన తరువాత యీ సమస్యను తానే పరిష్కరించుకోగలనన్న ధైర్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చాడు. ఆయన ఉత్తర దక్షిణ ప్రాంతాలమధ్య కొన్ని రాజీమార్గాలు తెరచిపెట్టుకుని ఎల్.టి.టి. ఇ. లను నేరుగా చర్చలకు రమ్మనమని పిలిచాడు. జులై 29, 1987 నాటి ఒప్పందానికి జయవర్ధనే ప్రభుత్వం మారంగానే నూకలు నిండాయి. ఈ సంగతి శ్రీలంకలో రెండు జాతులవారికీ తెలుసు – కాని తెలియనిదల్లా మన ఢిల్లీ నాయకులకే. ప్రేమదాస ప్రేమగా పిలవడంతో టైగర్‌లు బాగా మెత్తబడ్డారు. అసలు చర్చలకు ప్రాతిపదిక, వేదిక వగైరా సిద్ధం చేయటానికి వీలుగా ఎల్.టి.టి.ఇ.ల పేరు చెప్పలేదు కాని ఒక "దూత"ని కూడా ప్రేమదాస దగ్గరికి పంపించారు! ఇంతవరకు యిది చాలా బాగుంది. టైగర్‌లు మేకలై – తమిళులను వేటాడే వేటగాడు మెత్తనైతే భారతీయులకి కావల్సిందేముంది? శనివారంనాడు యీ చర్చలకి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నప్పుడు కూడా శ్రీలంకలో బాంబులు ప్రేలుతూనేవున్నాయ్! అయితే యితరుల జోక్యం లేకుండా వారి సమస్యను వారే పరిష్కరించుకొని – ద్వితీయశ్రేణి పౌరులుగా గాక, తమిళులు కూడా సమఫాయీ పౌరులుగా జీవించితే అది పదివేలు. మన సేనలు తిరుగుముఖం పెట్టుకునే అక్కడవుంటున్నాయి! అవి ఎంత త్వరగా తిరిగివచ్చేస్తే అంతమంచిది!



దేవికారాణితో ; బహదూర్ షాగా, 76వ జన్మదినోత్సవం నాడు, నూతన్‌తో

మైఖేల్ జాక్సన్ అమ్మాయిగా మారిపోయాడా!




ప్రపంచ ప్రసిద్ధ పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్‌ని అనుకరించడం ఏమంత కష్టం గాదు! కాని ఓ అమ్మాయి మైఖేల్ జాక్సన్ లాగ మారిపోయింది- ఫ్రాన్స్ దేశంలో - అంతా మైఖేల్ జాక్సన్ అమ్మాయిగా మారిపోయాడు అనుకున్నారు!


'రోజియాంజిలా ప్రేసెర్'' అనే పాటలు పాడుతూ నైట్ క్లబ్స్‌లో డ్యాన్స్ ఆడే అమ్మాయికవో గొప్ప అయిడియా వచ్చింది. మంచి ప్లాస్టిక్ సర్జరీ చేయగల డాక్టర్ దగ్గరికి వెళ్లి ''అచ్చం మైఖేల్ జాక్సన్'' లాగే కనపడేలాగా, నా మొహం మీద ప్లాస్టిక్ సర్జరీ చేయమంది! ఆపరేషన్ టేబిల్‌మీద నుంచి లేచేసరికి యీ అమ్మాయి ''ఎత్తుగా వున్న వక్షోజద్వయం'' తప్పితే మిగతా మొహం మెడ, ఫోజూ అంతా ''మైఖ్''గా మారిపోయింది. అచ్చం మైఖ్ జాక్'' (మైఖేల్ ముద్దు పేరు) లాగే పాడుతోంది పారిస్ నైట్ క్లబ్ ఒక దానిలో రోజియేంజిలా పాడుతూ వుంటే మైఖేల్ జాక్సన్ సాక్షాత్తూ దిగి వచ్చి పాడతూన్నట్లే భావించి జనాలు కనకవర్షం కురిపించడం ప్రారంభించారు క్లబ్‌వారి రొట్టె విరిగి నేతిలో పడ్డది. రోజీయేంజిలా పంట కూడా పండింది- ఓహ్! ఆమెకి ''ఫాన్స్'' మైఖేల్ జాక్సన కన్నా మించిపోయారు.

అసలీ అమ్మాయి దేశం బ్రెజిల్. పొట్ట పోషించుకోడానికి ''ఫ్యాషన్‌ల రాజ్యం'' పారిస్ నగరం చేరుకొంది. అదెప్పుడో ఏడు సంపత్సరాల క్రితం. ఆరు మాసాలు నైట్ క్లబ్ లో డ్యాన్స్ ఛాన్సు సంపాదించిందల్లా- ఆమాంతం ఏడు సంపత్సరాల కాలం అక్కడే పైకం రెండు చేతులా ఆర్జిస్తూ వుండిపోయింది. మరో ఆచ్ఛాదన లేకుండానే యీ అమ్మాయి మైఖేల్ జాక్సన్ తొడుక్కునే లెదర్ జాకెట్ ధరించి- ప్రేక్షకులు కోరి వరించే పాటలను గిటార్ పట్టుకుని దంచేస్తూ వుంటుంది. 'విడియో' థ్రిల్లర్స్‌లో కూడా యీమెకు మంచి ఛాన్సులు వస్తున్నాయి' అంతా బాగానే సాగిపోతోంది ఈ 'మైఖేల్ జాక్సనమ్మ' మొహం పరకేగా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది! అంచేత- వో మంచి ముహూర్తాన నెల తప్పింది! అంతే సంగతులైపోయింది యీ కుమారి మైఖేల్ జాక్సన్ పని- కొత్త రకం పొట్ట తిప్పలు రావటంతో- స్టేజి మీద ''బ్యాడ్'' (మైఖేల్ హిట్ సాంగ్స్) పాటలు మానేసింది. ☆☆☆

మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి




ఫారెక్స్® - వెజ్



6 నెలల నుంచి

క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు - క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.
ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.

ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.




ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్-సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్

GX/31/244 TEL

మమత

మందరపు ఉమాలక్ష్మి

అనసూయ మనసు వలలో పడ్డ చేపపిల్లలాగ గిలగిలా కొట్టుకుంటోంది. రాత్రినుండి ఆమె ఆ విషయం గురించి ఆలోచిస్తూ నిద్రకి దూరం అయ్యింది.



అసలు తన కీ సంగతి యిన్నాళ్ళవరకు అతి రహస్యంగా దాచారు ఎందుకో! తెలిస్తే తను వాళ్ళని ఏమన్నా అంటుందనా! అయినా కాటికి కాళ్ళు చాపుకునే ఈ వయసులో తను ఎవరిని శాసించగలదు? ఎవరిమీద అధికారం చలాయించగలదు? అడ్డాలనాడే బిడ్డలు గానీ, గడ్డాలొచ్చాక బిడ్డలా అని ఊరికే అన్నారా! తన మాట యీ యింట్లో ఏం చెల్లుతుంది? నిన్నటి రాత్రి అయినా తనకీ సంగతి తెలియకపోను. చిన్న కోడలు సుజాత నోరు జారి తనతో ఆ సంగతి చెప్పేసింది.

తను, ఆయన, పిల్లల్ని ఎంత అపురూపంగా పెంచారు? ఏనాడూ వాళ్ళని ఆయన ఒక్క మాట అని ఎరుగరు. అటువంటి కన్నతండ్రిని వీళ్ళు అప్పుడే ఎలా మర్చిపోగలిగారో! ఆయన పోయి ఐదు సంవత్సరాలు కాలేదు. అప్పుడే వీళ్ళు యింతపనిచేసారు. ఆలోచిస్తున్న ఆమె కళ్ళల్లోంచి కన్నీళ్ళు జారి దిండులోకి యింకిపోతున్నాయి.

"అత్తయ్యా! ఇంకా పడుకునే వున్నారా! అప్పుడే ఏడు కావస్తోంది. లేచి ముఖం కడుక్కొని కాస్త కాఫీ త్రాగండి" అంటూ వచ్చింది పెద్ద కోడలు సంధ్య.

'అబ్బ! ఎంత నంగనాచిలా మాట్లాడుతోంది. అసలే చంటిపిల్లాడి తల్లి. ఏమన్నా అంటే ఏడుచుకుంటుందని తను వూరుకుంటోంది గానీ, లేకపోతే నాలుగూ అడిగేసి దులిపెయ్యలేదూ' మనసులో అక్కసుగా అనుకుంది అనసూయ.

"ఏమిటత్తయ్యా ఆలోచిస్తున్నారు? ఈ రోజు మీ మనవడికి బారసాల. అప్పుడే పెరట్లో వంటలు అవుతున్నాయి. మీ రింకా యిలా పడుకుంటే ఎలా చెప్పండి? మీకు ఒంట్లో బాగులేక పడుకున్నా రేమోనని మీ అబ్బాయిగారు ఒకటే కంగారుపడిపోతున్నారు" అంది సంధ్య.

"నా కేం బాగానే వున్నాను" అంది అనసూయ పెడసరంగా.

ఇంతలో చంటిపిల్లాడి ఏడుపు వినిపించడంతో "అత్తయ్యా! బాబు ఏడుస్తున్నాడు. మీరు త్వరగా స్నానం చేసి రండి. ఇంతట్లోకి టిఫిన్ తయారైపోతుంది" అని అక్కడనుండి లేచింది సంధ్య.

ఇంతలో చిన్న కోడలు వచ్చి "అత్తయ్యా! బాత్‌రూమ్‌లో నీళ్ళు పెట్టేసాను. త్వరగా స్నానానికి రండి" అంది.

ఇక తప్పదన్నట్లు తను లేచి స్నానానికి వెళ్ళింది.

స్నానంచేసి కోడలు అందించిన కాఫీ త్రాగి, మళ్ళీ తన గదిలోకి వెళ్ళిపోయింది.

"అమ్మా సుజాతా! నాకీరోజు ఒంట్లో బాగులేదు. నన్ను కాస్సేపు స్థిమితంగా పడుకోనివ్వండి" అని తన గదిలోకి వెళ్ళి తలుపేసుకొని, మంచంమీద మేను వాల్చింది.

ఆలోచనలు ఆమె మనసులో జోరీగల్లాగ మూగసాగాయి.

ఆయన పోయాక, పెద్దాడు ఉద్యోగం కోసం ఎంత బాధపడ్డాడు. మున్సిపల్ స్కూల్లో మాష్టరు

ఉద్యోగానికి ఇంటర్వ్యూకి వెళ్ళేడు. ఆ ఉద్యోగానికి ముప్పైవేలు లంచం కడితే ఉద్యోగం వస్తుందని, లేకపోతే రాదని వాడు ముఖం వ్రేలాడేసుకుని చెప్పినప్పుడు, తన ఒంటిమీదున్న బంగారం అమ్మి ఆ డబ్బు కట్టింది. అలా వాడి ఉద్యోగం వచ్చింది.

చిన్నవాడి పరీక్ష ఫీజులకి, ఉద్యోగ ప్రయత్నాలకీ తన దగ్గరున్న కొద్దిపాటి డబ్బు కరిగిపోయింది. గుండెలమీద కుంపటిలా ఎదిగి కూర్చున్న కూతురు జ్యోతికి పెళ్ళి చెయ్యలేదేమోనని తను బెంగపడింది. అందుకే పెద్దాడికి కాస్త కట్నం తీసుకుంది. ఆ కట్నం డబ్బుతో, రెండు పెళ్ళిళ్ళు జరిపించేసింది. కానీ అల్లుడికి లాంఛనాలు, ఆడపడుచుల కట్నాలు యిచ్చుకోలేకపోయింది. వాటికి అయ్యే అయిదు వేలూ తర్వాత యిస్తామని వాళ్ళని ఒప్పించి కూతురిని అత్తవారింటికి పంపింది

చిన్నకొడుకు సాగర్‌కి వచ్చే కట్నంతో, అల్లుడి కోరికలన్నీ తీర్చెయ్యవచ్చుని ఆశపడింది. కానీ వాడు కానీ కట్నం తీసుకోకుండా ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. ఆ పిల్ల తండ్రే సాగర్‌కి ఉద్యోగం యిప్పించాడు.

సాగర్ పెళ్ళి జరిగిన మూడు నెలలకే, జ్యోతి పుట్టింటికి వచ్చేసింది. అల్లుడు తనకి రావలసిన కట్నం, లాంఛనాలు తెస్తేగానీ గడప త్రొక్కవద్దని పుట్టింటికి పంపేసాడు.

దాంతో అప్పుడు తనకి దిక్కుతోచలేదు. "చెల్లిలిని తిరిగి అత్తవారింటికి పంపండిరా! దాని కాపురం నిలబెట్టండి" అని తను ప్రకాష్‌తోను, సాగర్‌తోను చెప్పింది.

"అమ్మా! మాకు ఉద్యోగాలు వచ్చి ఎన్నాళ్ళో కాలేదు. అప్పుడే అప్పులు ఎక్కడ దొరుకుతాయి? చెల్లాయిని కొన్నాళ్ళు ఓపికపట్టమను" అన్నాడు ప్రకాష్.

"ఔనమ్మా! ఇంకా మేం ఆ ఉద్యోగాల్లో సరిగ్గా నిలద్రొక్కుకోలేదు. ఎలాగో ఆలోచించి చెల్లాయిని అత్త వారింటికి పంపే ఏర్పాటు చెయ్యాలి. అమ్మా! నేనొకమాట చెప్తాను వింటావా?" అన్నాడు సాగర్.

"ఏమిటో చెప్పరా!" అంది తను నిర్లిప్తంగా.

"అమ్మా! మనకి అర్జంటుగా వేలకి వేలు కావాలంటే ఎవ్వరూ యివ్వరు. మన యిల్లు తాకట్టుపెడితే బాగుంటుంది" అన్నాడు సాగర్.

"సాగర్ వద్దురా! అంతపని చెయ్యొద్దురా! ఈ యిల్లు మీ నాన్నగారి గుర్తుగా వుంటుంది. దీంట్లో పరాయివాళ్ళు కాపురం చేస్తే నేను భరించలేను" అంది తను ఖచ్చితంగా.

"అమ్మా! నువ్వు అలా అంటే ఎలా? ఆ తర్వాత మళ్ళీ మన యిల్లు మనం విడిపించుకుంటాంగా? ముందు చెల్లెలి కాపురం ముఖ్యం" అన్నాడు. ప్రకాష్.

అయినా తను వాళ్ళ మాట వినలేదు. జ్యోతి తన కళ్ళెదుట కన్నీళ్ళతో తిరుగుతుంటే భరించలేకపోయింది. జ్యోతి వచ్చి అప్పుడే మూడు నెలలు గడిచిపోయాయి. అల్లుడి దగ్గర నుండి ఉత్తరాలు కూడా రావడం మానేసాయి. ఆ తర్వాత అల్లుడి తరుఫు బంధు వొకాయన చెప్పాడు. జ్యోతికి ఎడాకు లివ్వడానికి జ్యోతి భర్త నిర్ణయించుకున్నట్లు, జ్యోతి మావగారు శ్రీకాంత్‌కి మరొక సంబంధం చూస్తున్నట్లు తెలిసింది. ఈ సంగతి తెలియగానే యిక తన కేమీ తోచలేదు.

అప్పుడు మళ్ళీ ప్రకాష్‌తోను, సాగర్‌తోను ఆలోచించింది.

"అమ్మా! యిక ఉపేక్షించి లాభంలేదు. మనం దాన్ని యింట్లోనే వుంచుకుంటే, దాని కాపురం నాశనం అవుతుంది. ఈ యిల్లు తాకట్టుపెట్టి, ఆ డబ్బు వాళ్ళ ముఖాన పారేస్తే సరి" అన్నాడు ప్రకాష్.

"ఔనమ్మా! చెల్లాయి బ్రతుకుకన్నా మనకా యిల్లు ఎక్కువ కాదు" అన్నాడు సాగర్ తేలికగా.

కన్న ప్రేమ ముందు తనకి యింటిమీదున్న మమకారం గడ్డిపోచలా కొట్టుకుపోయింది.

"ఒరేయ్! మీరు చెప్పినట్లే వింటాను. కానీ ఎప్పుడూ ఈ యిల్లు అమ్మడానికి ప్రయత్నం చెయ్యకండి".

"అలాగేనమ్మా" అన్నారు యిద్దరూ ముక్తకంఠంతో.

అలా తను ఆ యిల్లు వదిలేసి, కొడుకులు, కోడళ్ళతో అద్దె యింట్లోకి అడుగుపెట్టింది.

★ ★ ★

ఆ యింట్లోకి వచ్చిన నెల రోజులకే సాగర్‌కి ఆ



ఊరు నుండి ట్రాన్స్ఫర్ అయిపోవడంతో, సుజాతను తీసుకొని వేరే వెళ్ళిపోయాడు. తను మాత్రం ప్రకాష్ దగ్గరే వుండిపోయింది.

ఇల్లు తాకట్టుపెట్టి జ్యోతిని అత్తవారింటికి పంపారు. ఆ తర్వాత సంవత్సరం తిరగకముందే, తను జబ్బుపడడంతో, తనగురించి ప్రకాష్, సంధ్యా చాలా తాపత్రయపడ్డారు. సుజాతను తీసుకొని వచ్చాడు సాగర్ తనకి సేవలు చెయ్యడానికి.

తనంత అదృష్టవంతురాలు ఎవరూ వుండరని, తన కొడుకులు, కోడళ్ళు రత్నాల లాంటివాళ్ళని సంబరపడింది. తను మళ్ళీ లేచి తిరగడానికి చాన్నాళ్ళు పట్టింది. తన జబ్బు గురించి, డబ్బు మంచినీళ్ళలా ఖర్చుపెట్టారు. ఆపరేషన్ అయితేగాని, కడుపు నొప్పి తగ్గదని, లేకపోతే అది కేన్సర్‌లోకి దించవచ్చుని డాక్టర్లు చెప్పడంతో ప్రకాష్, సాగర్ యిద్దరూ చాలా బెంగపడిపోయారు.

వాళ్ళిద్దరూ అప్పుడు ఏం చేసారో ఏమో తన ఆపరేషన్ కోసం డబ్బు తీసుకువచ్చారు. తనకి ఆపరేషన్ జరిగేక, తిరిగి మామూలు మనిషి అయ్యింది.

ఇంతలో సంధ్యకి కొడుకు పుట్టాడు. కొడుక్కి అక్కడ బారసాల చెయ్యడం యిష్టంలేక సంధ్యని తీసుకువచ్చేసాడు ప్రకాష్.

తనకి కాస్త ఆరోగ్యం కుదుటపడ్డాక, చంటిపిల్లాడికి నెల లోపున బారసాల నిర్ణయించాడు ప్రకాష్.

"ప్రకాష్! ఈ యింటికి వారసుడు పుట్టాడు. వాడికి మన స్వంత యింట్లోనే బారసాల చేసుకుందాం. త్వరగా ఆ యిల్లు విడిపించరా" అనేది తను.

"అమ్మా! ఇప్పుడు ఆ యిల్లు విడిపించడం అవదు. అంతవరకు బారసాల చెయ్యకపోతే నీ మనవడు పేరు లేకుండా పెరిగిపోతాడు" అనేవాడు వేళాకోళంగా.

ఆ తర్వాతే నిన్నటి రాత్రి సుజాత చెప్పింది. "అత్తయ్యా! మీ రెందు కంత బాధపడతారు? ఆ యిల్లు ఏనాడో అమ్మేసారు" అని.

"ఆఁ! అమ్మేసారా!" అంది తను ఆశ్చర్యంగా.

"ఔనత్తయ్యా! మీరు జబ్బుపడ్డప్పుడు సమయానికి డబ్బు దొరకకపోతే ఆ యిల్లు అమ్మేసి మిమ్మల్ని దక్కించుకున్నారు" అంది సుజాత.

"మీకు ఆ యిల్లు గురించి ఏం తెలుసు? మీ మామయ్యగారు మొట్టమొదట సంసారం పెట్టిందీ ఆ యింట్లోనే! మీ భర్తలు పుట్టింది, పెరిగిందీ ఆ యింట్లోనే! చివరకు మీ మావయ్యగారు ఆ యింట్లోనే కాలధర్మంచేసారు. నా ప్రాణం కూడా ఆ యింట్లోనే పోవాలని ఎంతో ఆశపడ్డాను. ఇప్పుడు.... ఇప్పుడు... ఆ యిల్లు అమ్మి నన్ను బ్రతికించారు. అంతకన్నా ఆ యింట్లోనే నన్ను సమాధిచేస్తే ఆనందించేదాన్ని" అంది తను జీరబోయిన గొంతుతో.

"అత్తయ్యా! మిమ్మల్ని బ్రతికించుకోవాలన్న ఆరాటంతో ఆయన అలా చేసారుగాని, మిమ్మల్ని చంపుకోవడానికి కాదు. అయినా పరిస్థితులు బాగుంటే మీ అబ్బాయిలే మరొక యిల్లు కట్టిస్తారు. ఎప్పుడో చచ్చిపోయిన మనిషి సంపాదించిన యిల్లు గురించి, బ్రతికున్న మిమ్మల్ని చంపుకోవడం యిష్టంలేక అలా చేసారు. ఇందులో వాళ్ళు చేసిన తప్పేంటి?" అంది సుజాత కోపంగా.

ఇంక తను వాళ్ళతో వాదించి లాభంలేదని వూరుకుండిపోయింది. కొడుకు లిద్దరూ తనకు తెలియకుండా యిల్లు అమ్ముతారని తను కలలో కూడా ఊహించలేదు. అసలు వాళ్ళు తన జబ్బు వంకతో యిల్లు అమ్మేసి, డబ్బు పంపకాలు చేసుకొని వుంటారు. అందుకే కోడళ్ళిద్దరూ అంత వగలుకురిపిస్తున్నారు' అనుకుంది మనసులో కసిగా.

కోపం, నిస్సహాయత అన్నీ కలగాపులగంగా ఆమె మనసుని కలచివెయ్యడంతో నలుగురిలో తిరగలేక గదిలో ఒంటరిగా కూర్చుంది.

ఆమె ఆలోచనలు భంగం చేస్తున్నట్టుగా ఎవరో తలుపు తట్టారు. వికలమైన మనసుతో వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా ఆమె అన్నయ్య చంద్రశేఖరం కనిపించడంతో, ఆమె మనసులో దుఃఖం లావాలాగ పొంగింది.

కన్నీళ్ళు పైటకొంగుతో తుడుచుకొని "రా! అన్నయ్యా!" అంది జీరబోయిన గొంతుతో.

"ఏమిటమ్మా యిది చిన్నపిల్లలా! ఇంకా నువ్వు కొడుకులమీద, కోడళ్ళమీద అలగడం ఏం బాగులేదు. అక్కడ బారసాల జరుపుకుంటుంటే యిక్కడ నువ్వు ఒంటరిగా కూర్చుంటే ఏం బాగుంటుంది చెప్పు?" అన్నాడు ఆ గదిలో వున్న కుర్చీమీద కూర్చుంటూ.

"వాళ్ళు చేసిన పని ఏంటే. నువ్వు కూడా

దిలీప్‌పై మోజు

ముసలి హీరోల వల్లే చిత్రాలు ఫ్లాప్ అవుతున్నాయని, వారికి స్వస్తి చెప్పాలని హిందీ చిత్ర పరిశ్రమలోని ప్రతివారి నోటా వినబడుతున్నప్పటికీ గతంలో అగ్రనటులు సంపాదించిన పేరు ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచి పోయి వారి పట్ల మోజు తగ్గటం లేదట.

ఆ విధంగా మోజు తగ్గని నటులలో దిలీప్ కుమార్ ఒకరు. పాతవారికి అంతగా ప్రేక్షకాదరణ లేకపోయినప్పటికీ, సినిమాలెలా వున్నా దిలీప్ కుమార్ అంటే యువకులు యింకా పడిచస్తున్నారంటే ఆయన ప్రతిభ ఏపాటిదో ఊహించుకోవచ్చు.

ముసలి శకం అంతమై యువశకం ఆరంభమైందని, ముసలి హీరోలకు స్వస్తి చెప్పాలని ఆలోచన చేస్తున్నారట పరిశ్రమలోని కొంతమంది పెద్ద మనుషులు. ఇదేం పాడు ఆలోచనో మరి!



ఫొటో వ్యాఖ్య – 15 పోటీ ఫలితాలు!

బహుమతి పొందిన వ్యాఖ్య:

అవసరమైతే కాళ్ళు పట్టుకుంటాడు!
లేకపోతే జుట్టు పట్టుకుంటాడు
అవును అతడు – 'మగాడు'కదామరి!!

— జి. అశోక్ వెంకటి (మెట్‌పల్లి).

కాదు భార్యా విధేయుడు!
కాలిముల్లు తీస్తున్న మగాడు!!

— జి. వి. రాఘవేంద్రరావు (మచిలీపట్నం).

అబ్బే కాళ్ళు పట్టుకోవడం లేదు!
ముల్లు గుచ్చుకుంది అంటే చూస్తున్నా!!

— ఎ. హరిబాబు (గూడూరు)

"నిర్మాతగారూ! ఇంట్లో ఎలాగు తప్పట్లేదు.
షూటింగులో కూడా ఈ పనేనా!"

–ఎస్. టి. పి. రామకృష్ణ (భీమవరం).



లక్కీ పేర్లు:

ఎస్. శ్యామ్‌కుమార్‌రెడ్డి–కడప, డి. శ్రీనివాస్–మచిలీపట్నం, రవిచంద్ర కుమార్–విజయనగరం, వింజమూరి కృష్ణమూర్తి–వరంగల్, యు. జగన్నాథ రావు–అయినాపురం, ఎ. గనేష్– రాజంపేట, అల్లం శ్రీనివాసులు -పాలకొల్లు, డి. హేమలత–విజయవాడ, ఎ. వి. రవికుమార్–రాజమండ్రి, ఎ. సావిత్రి–రేపల్లె. ●

బాధపడతావు. మీ బావగారు నాకు మిగిల్చిన ఆస్తి, జ్ఞాపకార్థం అయిన ఆ యింటిని వీళ్ళు నాకు తెలియకుండా అమ్మేసారన్నయ్యా" అంది.

'ఔనమ్మా!' సాగర్, ప్రకాష్ నా కంతా చెప్పారు. అయినా నే నొకటి చెప్తాను విను. బావగారు ఈ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎంతోపేరు సంపాదించుకున్నారు. బావగారు ఉద్యోగం చేస్తున్నప్పుడు ఎంతమందికి ఉపాధి కల్పించారు? ఎంతమందికి ఎన్నివిధాల ఆర్థిక సహాయం చేసారు. చివరకు బావగారు ఆ యిల్లు తప్ప, మరేదీ మిగుల్చుకోలేకపోయారు. రత్నాల్లాంటి యిద్దరు బిడ్డలకు తండ్రి అయ్యారు. ఆయన చచ్చిపోయినా మన మధ్య చిరంజీవిగా మిగిలేవున్నారు. ఆయన్ని అనుక్షణం గుర్తుచేసుకుంటూ, ఆయన్నొక దేవుడిలా ఆరాధిస్తూ జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్న వా ళ్ళెందరో వున్నారు. అందుకు నీకు నిదర్శనం కావాలంటే చూపిస్తాను" అని బయటకు వెళ్ళి, ఒక అపరిచిత వ్యక్తితో తిరిగి లోపలకు ప్రవేశించాడు చంద్రశేఖరం

"చూడమ్మా ఇతని పేరు రాజు! నిరుద్యోగంతో బాధపడుతూ, చచ్చిపోవడానికి ప్రయత్నించిన ఆఖరిక్షణంలో బావగారు ఈయన్ని రక్షించారు. అంతేకాదు, ఇతని కథ విని యిత డొక చిన్న బడ్డీ పెట్టుకునేందుకు ఆర్థిక సహాయం కూడా చేసారు. ఆనాడు బావగారు చేసిన సహాయం వల్ల, ఈనాడు యితను బడ్డీ కొట్టు నుండి, బట్టల షాపు ఓనర్ కాగలిగాడు. ఈరోజు ప్రకాష్ కొడుక్కి నామకరణం అని పిలిస్తే వచ్చాడు" అని పరిచయం చేసాడు.

ఆ వ్యక్తి అనసూయకు చేతులు జోడించి "అమ్మా! చంద్రశేఖరంగారు చెప్పేదంతా అక్షరాలా నిజం. నేను ఈవేళ యిలా బ్రతుకుతున్నానంటే అంతా ఆపరమేశ్వరరావుగారి దయాభిక్షే!"

ఆ క్షణంలో అనసూయ మనసు సంతోషంతో పొంగిపోయింది.

"ఇప్పుడు విన్నావమ్మా బావగారి గురించి. ఆయన సంపాదించిన యిల్లు నీకు దక్కలేదని విచారిస్తున్నావు. కానీ ఆయన సంపాదించిన కీర్తిప్రతిష్ఠల గురించి నీకు తెలియదు. ఏ మనిషి అయినా చచ్చిపోయినా పదిమంది మనసుల్లో నిలవగలిగినప్పుడే నమ్మా ఆ మనిషికి గుర్తింపు. అస్థిరమైన సిరిసంపదలు ఎప్పుడూ ఆ మనిషి గుర్తుగా నిలవలేవు. అక్కడ ప్రకాష్, సాగర్ నీకోసం ఎదురుచూస్తున్నారు. పదమ్మా" అన్నాడు చంద్రశేఖర్.

"అన్నయ్యా! నువ్వు వచ్చి నా కళ్ళ పొరలు తొలగించావు. నా బిడ్డలు రత్నాలు. అందుకే నన్ను బ్రతికించుకోవాలని తాపత్రయపడ్డారు. నేనే వాళ్ళని తప్పుగా అర్థంచేసుకున్నాను" అంది పశ్చాత్తాపం నిండిన స్వరంతో.

అనసూయ చంద్రశేఖర్ వెంట బారసాల జరుగుతున్న పందిట్లోకి నడిచింది.

అక్కడ నామకరణ మహోత్సవం జరుగుతోంది. పురోహితులు మంత్రాలు చదువుతున్నారు.

ప్రకాష్ బియ్యంలో "పరమేశ్వర్" అన్న అక్షరాలు వ్రాస్తుంటే అనసూయ కళ్ళల్లోంచి ఆనందబాష్పాలు జలజలా రాలాయి. ●

కోసం రాస్తున్న సీరియల్స్....త్వరలో అతిత్వరలో....

సీరియల్

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

కె. గోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ 6:
విశాఖలో కృష్ణప్రసాద్‌లు కలిసి ఒకే గదిలో వుంటుంటారు. ప్రసాద్ సహాయంతో కృష్ణ ఖమ్మంలోని శైలజకి ప్రేమలేఖ వ్రాస్తాడు. శైలజ అన్నయ్య రమణారావు కృష్ణ దగ్గరకు వచ్చి వెళ్తాడు. ఆ తర్వాత పెళ్లి విషయంలో గ్యారంటీ యివ్వ లేనంటూ మళ్లీ శైలజకు ఉత్తరం వ్రాస్తాడు.

ట్రైన్ బయలుదేరింది. దానితో బాటు బ్రెయిన్‌లో ఆలోచనల ట్రియిన్ కూడా కదిలింది.

తల్లిదండ్రులు, ప్రసాద్, స్పష్టాస్పష్టంగా ఫోటోలో శైలజ ముఖం, శ్రీనివాస్, రమణారావు... అందరూ, ఇంకెందరో కళ్ల ముందు గిర్రున తిరుగుతున్నారు. ఇందులో ఎందరికి తన మీద ఎంత ఆసక్తి ఉంది? ఎవరి బతుకులు వాళ్ళు బతక్కుండా మరొకరి వ్యవహారాల్లో ఈ జోక్యాలేమిటి? తనకి వీళ్లందరితో ఎలాంటి సంబంధం? మొహమాటాలు, అధికారాలు, ప్రేమలు, అభిమానాలు, స్నేహాలు– ఇవన్నీ తాళ్ళు. మనని తోలుబొమ్మల్ని చేసి, ఈ తాళ్లతో కట్టి, బాంధవ్య బంధితుల్ని చేసి ఎవరో ఆడిస్తున్నారు. తనే అని ఏమిటి? లోకంలో అందరూ బంధితులే. ఎవ్వరికీ స్వేచ్ఛలేదు. వయసు పెరిగిన కొద్దీ దారాలు చిక్కుపడతాయి. ముళ్ళు బిగుస్తాయి. చచ్చిపోయాక గాని సమసిపోవు ఈ అభిమానాలు, మమకారాలూను. జీవించి ఉండగానే బంధాలు తెంచుకోవడం ఎంత కష్టం! సాధిస్తే ఎంత ఆనందం!

ఇలా అలవికాని ఆలోచనలతో లాభం లేదు. ప్రాక్టికల్‌గా ఏదో చెయ్యాలి. ఎవరినీ నొప్పించకుండా తను సుఖపడాలి.

ఈ అమ్మాయికి ఉత్తరం రాశాడు తను. వివరంగానే రాశాడు. అమ్మాయికి నచ్చవచ్చు. ఆ ఆదర్శలూ అభిప్రాయాలూ ఈ కాలపు యువకులందరికీ నచ్చుతాయి. ఎవరో కొందరు పుట్టు వృద్ధులకి తప్ప. మరి పెద్దవాళ్ళు? అనుమానమే. పెళ్లి సెక్యూరిటీ లేకుండా కూతుర్ని ఉత్తరాలు రాయనిస్తారా? ఆ అమ్మాయికి ఆసక్తి ఉన్నా తల్లిదండ్రులకి లొంగి ఈ వ్యవహారానికి స్వస్తి చెప్పేస్తుందేమో! అంతేనా? ప్రతితరంలోలాగే ఈ తరంలోనూ లొంగిపోవడం తప్పదా? ఈ తరం మారితే, మరో ముప్ఫయి ఏళ్లకి తాము తండ్రుల స్థానంలోకి వస్తారు. అప్పుడు పిల్లలకి పూర్తి స్వేచ్ఛనిస్తారు. సంప్రదాయపు నిరంకుశత్వాన్ని తాము అనుభవిస్తున్నారు కాబట్టి కనీసం తమ పిల్లలనైనా సుఖపడనిస్తారు.

లేకపోతే, ఆ వయసు వస్తే తామూ అంతేనా? ప్రతి తరంలోనూ జరిగే కథేనా ఇది? ఈ తరంలో జరగకూడదు.

సరే, మనం వృద్ధాప్యంలో కూడా ఈ విశాల దృక్పథంతోనే ఉంటామనుకుందాం. కాని ప్రస్తుతం? మన తరానికి మోక్షం లేదా? రేపు తండ్రి తన పెళ్లి ఏ టెన్త్ క్లాస్ ఫెయిలయిన మోతుబరి కూతురితోనో సెటిల్ చేస్తాడు. కాదంటే ఆగ్రహిస్తాడు. వాళ్ళు అనుకున్నట్టు ఏదైనా జరగకపోతే వాళ్ల పెద్దరికానికే అవమానం కదా! తల్లి, 'నాన్నగారి మనసెందుకు బాధ పెడతావు నాయనా' అంటుంది. అన్నయ్య, 'ఆ ఆదర్శాలూ కబుర్లూ పుస్తకాలలోనే వదిలెయ్యాలి. స్వంత తల్లీ, తండ్రీ, కుటుంబ సభ్యుల కంటె ఎక్కువా అవి?' అంటాడు. 'మేం ప్రేమించే పెళ్లి చేసుకున్నామా? పెద్దవాళ్లే చేశారు. అయినా హాయిగా ఉండడం లేదూ' అంటుంది వదినగారు. తనకి నచ్చజెపుతూ, అందరూ కలిసి వాళ్ల అభిమానాలతో, మంచి మాటలతో తనని బలహీనుడిని చేస్తారు. తను ఏ యాభై వేల కట్నమో తీసుకుని ఆ పల్లెటూరి పిల్ల మెళ్లో పుస్తె కట్టక తప్పదు.

తప్పదా– తప్పించాలి. మనం స్థిరంగా ఉండాలి.

ఆగ్రహించిన తండ్రి నిజం గ్రహించేటట్టు నచ్చజెప్పి ఒప్పించాలి. అమాయకురాలైన తల్లికి సమస్య వివరంగా చెప్పి తన విషయం తండ్రికి సిఫార్సు చేసేటట్టు చేసుకోవాలి. వ్యక్తుల కంటె ఆదర్శాలే ఎక్కువని, అసలు ఒకదాని కోసం ఒకటి వదులుకో అక్కర్లేదనీ అన్నయ్యతో వాదించాలి. గ్రామంలో ఉండే గృహిణికీ, పట్నంలో ఉండాల్సిన గృహిణికీ వేరువేరు సమస్యలుంటాయని వదినకి వివరించి చెప్పాలి. అందరికీ తన మీద అభిమానం ఉంది కనక దానిని సద్వినియోగం చేసుకోవాలి. ఎంత చెప్పినా ఒప్పుకోక, 'ఎవరికో మాట ఇచ్చేశాం, మాకు పరువు ప్రతిష్ఠలే ముఖ్యం, మా మాట వినకపోతే నీకు ఆస్తిలో చిల్లిగవ్వ కూడా దక్కదు, మేం ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాం' లాంటి మూర్ఖత్వానికి దిగితే, ఓ నమస్కారం పెట్టి బయటికి వచ్చెయ్యడం ఉత్తమం. కొన్నాళ్ల తరవాత వేడి చల్లారితే వాళ్లే మళ్లీ వెనక్కి పిలుస్తారు. 'పేగు సంబంధం' లాంటి సెంటిమెంట్లు మనకంటె వాళ్లకే ఎక్కువ. కాబట్టి మనం ఒకవేళ తెంచుకున్నా వాళ్ళు తెంచుకోలేరు. అంచేత మనం చెయ్యదలుచుకున్న పని చేసేస్తే, కొంత కాలానికి వాళ్లే ఓ మెట్టు దిగుతారు. 'నుయ్యో గొయ్యో' అన్న బెదిరింపులి సీరియస్‌గా తీసుకోనక్కర్లేదు. ఎందుకంటే పిల్లల తమ మాట వినలేదని నిజంగా ఏ తల్లిదండ్రులు నుయ్యోగొయ్యో చూసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు.

రైలు దిగేవేళకి కొంత నిబ్బరం, స్థైర్యం కలిగేయి. అయినా, ప్రసాద్ చెప్పినట్టు, ఇప్పుడంత కొంపలు మునిగిపోయే తొందరా లేదు. ఇంతసేపూ కూచుని కూచుని బడలికగా ఉంది. ఇంటికెళ్ళి స్నానం చేసి కొంత సేపు పడుకోవాలి. తను వస్తున్నట్టు ముందుగా ఇంటికి ఉత్తరం రాయలేదు. రాస్తే తండ్రి బండి పంపేవాడే.

కృష్ణ స్టేషను బయటకి వచ్చి అటూ ఇటు చూస్తూ కొంత సేపు నిలబడ్డాడు. తరవాత

బండివాణ్ణి పిలిచి బేరమాడి బండి కట్టమన్నాడు. గతుకుల రోడ్డు మీద బండి కొంచెం కుదుపుతున్నా, పొలాల మీద నుంచి చల్లటి గాలి శరీరానికి సోకితే ప్రాణానికి హాయిగా ఉంది. పచ్చటి చేలు కంటికి విందు చేస్తున్నాయి. దువ్వూరి రామిరెడ్డి గారివి, పింగళి- కాటూరి గార్లవీ ఏవేవో పద్యాలు గుర్తుకొచ్చాయి. అవన్నీ మననం చేసుకుంటూ ఇరువైపులా చేలని చూసుకుంటూ ఉండిపోయాడు కృష్ణ. మనసు ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంది.

హఠాత్తుగా దిగిన కృష్ణని చూసి అంతా ఆనందించారు. తండ్రి గదిలోకి వెళ్లి ఆయనని పలకరించాడు కృష్ణ. "అన్నయ్య రాశాడా ఏమిటి రమ్మని?" అనడిగాడు వెంకటాచలపతి గారు.

"రమ్మని రాయలేదు. నేనే వచ్చాను. మీకీ మధ్య ఒంట్లో బాగుండడం లేదటగా? చూద్దామనిపించి వచ్చాను" అన్నాడు కృష్ణ.

వదినగారు నీళ్లు పోసుకున్నట్టు ఉంది. ఎవరూ చెప్పకుండానే గ్రహించాడు కృష్ణ. బాగానే ఉంది.

నాగేశ్వరరావు ఇంట్లో లేడు. పొలం నుంచి ఇంకా ఇంటికి రాలేదన్న మాట.

తల్లి కృష్ణని చూసి ఫలహారానికి సన్నాహాలు చేస్తూంది.

కృష్ణ పెరట్లోకి వెళ్లి పెరడు, మొక్కలు, పశువుల కొట్టం అన్నీ పరీక్షించి అప్పుడు నూతి దగ్గర స్నానం చేశాడు.

స్నానం అయ్యాక ఫలహారం పెడుతూ తల్లి చెప్పింది, "సుభద్రకి మూడో నెల" అని.

"ఆహా" అన్నాడు కృష్ణ, ఏమనాలో తెలియక.

అప్పటికి బాగా చీకటి పడిపోయింది. ఇంక బయటికి వెళ్లడమెందుకని ఇంట్లోనే ఉండిపోయాడు కృష్ణ, ఏదో పుస్తకం చదువుకుంటూ. నాగేశ్వరరావు వచ్చాక మామూలు పలకరింపులయ్యాయి.

భోజనం చేసి పెరట్లో మంచం వేయించుకుని పడుకున్నాడు. కొంచెం ఎడంగా గిలక నుయ్యి, దాని కవతల బాదం చెట్టు, ఆకాశంలో మబ్బులు లేవు. స్వచ్ఛంగా నీలంగా ఉంది. నక్షత్రాలు ప్రకాశవంతంగా ఉన్నాయి. బాదం చెట్టు ఆకుల్లోంచి చంద్రవంక ఎంతో అందంగా ఉంది. క్రమంగా పైకెగబాకుతూ చంద్రుడు పల్చటి వెన్నెల వలని భూమి మీదకి జార్చుతున్నాడు. ఉండి ఉండి ఓ గాలి తెర వీస్తే బాదం చెట్టు ఆకులు మెత్తగా చప్పుడు చేస్తున్నాయి.

ప్లెయిన్‌గా మళ్లీ పరిస్థితి నంతటినీ తనలో తను పర్యావలోకనం చేసుకున్నాడు కృష్ణ. ఈ రోజు రైల్లో వచ్చిన ఆలోచనలు తలుచుకుంటే నవ్వు వచ్చింది. అసలు అంత సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరమేమీ లేదు. కాని ఆవేశంలో అవేమీ పట్టించుకోం కద! తను రాసిన ఉత్తరం ఒక్కొక్క వాక్యమూ జ్ఞాపకం తెచ్చుకుని తనలో తను నవ్వుకున్నాడు. ఏమనుకుంటుందో! వాళ్ల



ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?


వాళ్ళేమనుకుంటారో! చూడాలి.

"నిద్రేనా, అప్పుడే" అంటూ వచ్చింది సుభద్ర.

"లేదు, రండి" లేచి కూచుంటూ అన్నాడు కృష్ణ.

సుభద్ర వచ్చి మంచం పట్టె మీద కూచుంది. ఆమె పెద్దగా చదువుకోలేదు గాని తెలివైనదే. మితభాషి. అందుకే కృష్ణకి వదినగారంటే గౌరవం. సుభద్ర ఆ ఇంటికి వచ్చి సంవత్సరమే అయినా, కృష్ణ ఇంటికి వచ్చి పోతూ ఉండడం అరుదే అయినా, ఇద్దరికీ సత్సంబంధాలే ఉన్నాయి. ఒకరి మీద ఒకరికి గౌరవం ఉంది. కృష్ణకేమైనా కావాలంటే పూర్వం తల్లి చేత తండ్రిని అడిగించేవాడు. ఇప్పుడు వదిన చేత అడిగిస్తున్నాడు.

"లోపలికి రా. మీ నాన్న గారేదో మాట్లాడతారట నీతో" అంది ఆవిడ.



"నాతోనా? ఏమిటి?" అనుమానంగా అడిగాడు కృష్ణ. తను భయపడ్డట్టుగా వీళ్ళేదో చేసెయ్యలేదు కద, తనకి చెప్పకుండా!

"ఏముంది? నీ పెళ్ళి కూడా అయితే మా గుండెల మీద బరువు దిగిపోయినట్టవుతుంది" నవ్వుతూ అంది సుభద్ర. "ఓ మంచి సంబంధం వచ్చింది. మీ నాన్నగారు తొందర పడుతున్నారు" తరవాత తాపీగా అంది.

కృష్ణ గుండెల్లో రాయి పడింది. అనుకున్నంతా అయిందన్న మాట. ఒక్క క్షణం దిగులుగా, గుండె బరువుగా అనిపించింది. కాని మరుక్షణం ధైర్యం తెచ్చుకున్నాడు. లాభం లేదు. ఎలాగైనా తప్పించాలి. ఎప్పుడూ లేనిది తండ్రితో వాదనకైనా దిగాలి. ముందు మరో రెండేళ్ళ దాకా పెళ్ళి ప్రసక్తే వద్దని చెప్పేస్తే మంచిది. ఈలోగా పరిస్థితులు కొంత మారకపోవు.

వదిన గారి చెయ్యి పట్టుకున్నాడు. "వదినా, అసలు పరిస్థితి ఏమిటో చెప్పండి. బలవంత పెడతారా? మొహమాట పడుతున్నారా? మా అమ్మానాన్నా ఏమనుకుంటున్నారు? పట్టుదలగా ఉన్నారా?" అనడిగాడు ఆందోళనగా.

సుభద్ర ఆశ్చర్యంగా చూసింది. ఒక్క క్షణం మరిదికేసి చూసి, "బలవంతం ఏమీ లేదులే! కాని– ఇంతకీ.... నువ్వుగాని అక్కడేమైనా...." అంది అర్థవంతంగా.

"అలాంటిదేమీ లేదు లెండి. అయినా... సరే పదండి. చూద్దాం. ఏమిటో ఈ కష్టాలు!" అన్నాడు నిట్టూర్చి లేస్తూ కృష్ణ.

"మరే! పెళ్ళి చేసుకోవడమంటే ఎంత కష్టం! అందులోనూ మగపిల్లాడికి!" అంది సుభద్ర హాస్యంగా.

లోపలికి వెళుతూ ఒక్కసారి ఆగి వెనక్కి చూశాడు కృష్ణ. బాదం చెట్టు ఉచ్చులోంచి బయటపడుతున్నాడు చంద్రుడు, ఇప్పుడిప్పుడే. ఇంత చక్కటి వెన్నెట్లో ఒంటరిగా ఆలోచిస్తూ పడుకో నివ్వకుండా ఏమిటో ఈ చర్చలు, ఏం మించి పోయిందో అనుకుంటూ ఇంట్లోకి వెళ్ళేడు.

తండ్రి గదిలో మంచం మీద దిండు కానుకుని కూచుని ఉన్నాడు. తల్లి అదే మంచం మీద ఆయన కాళ్ళ దగ్గర కూచుని ఉంది. తాతల నాటి పందిరి పట్టిమంచం అది.

నాగేశ్వరరావు ఫోంచేసి మళ్ళీ ఎక్కడికో వెళ్ళిపోయినట్టున్నాడు.

సుభద్ర వెళ్ళి వాల్చి ఉన్న మడత మంచం మీద కూచుంది. కృష్ణ కూడా ఆమె పక్కనే కూచున్నాడు, తండ్రి చెప్పే మాటల కోసం ఎదురు చూస్తూ.

"రామకృష్ణయ్య అనీ, చిన్నప్పుడు నాతో చాలా పరిచయంగా ఉండేవాడులే. తర్వాత ఉద్యోగ రీత్యా ఊళ్ళు మారుతూ ఎక్కడెక్కడో తిరిగాడు, రాకపోకలు తగ్గిపోయాయి. ఓ ముప్ఫయి ఏళ్ళకి పూర్వం బాగా దోస్తీగా ఉండేవాళ్ళం ఇద్దరం...."

కృష్ణ శ్రద్ధగానే వింటున్నాడు, ఇబ్బందిగానే ఉన్నా. చిన్నప్పుడు వాళ్ళ మధ్య బంధం ఎంత బలంగా ఉంటే ఇప్పుడు తనకి ఉచ్చు అంత బలంగా ఉంటుందన్నమాట. ఆ తర్వాత ఎప్పుడైనా వాళ్ళ మధ్య పెద్ద తగువు వచ్చి ఉంటే బాగుండేది. తనకిప్పుడే ఇబ్బంది లేకపోను.

"మొన్నో రోజు వచ్చాడు, అనుకోకుండా. అవీ ఇవీ మాట్లాడుతూ చెప్పేడు. ఒక్కర్తే కూతురట. బియ్యే పాసయిందట ఈ సంవత్సరమే. సంబంధాలు చూస్తున్నాను, నీ ఎరికని ఏమైనా ఉంటే చెప్పమన్నాడు. అంటే మనసులో ఉద్దేశ్యం మనవి చేసుకోమనే. ఎందుకో బయట పడకుండా అలా అన్నాడన్న మాట...." వెంకటాచలపతి గారు ఇంత వరకు చెప్పి ఊరుకున్నాడు. ఊరుకున్నాడో, సమాధానం కోసం ఎదురు చూస్తున్నాడో!

కృష్ణ తలొంచుకు కూచున్నాడు. ఏదో అనాలి. జవాబు చెప్పాలి. అదే, అసమ్మతిని ధ్వనింప జెయ్యాలి. వెంటనే కాదనకపోతే వీళ్ళు మౌనం అర్ధాంగీకారం అనుకుంటారు. కాని మనసంతా గజిబిజిగా, బరువుగా, దిగులుగా అయిపోయింది. ఇదేమిటి, తన ఆలోచనలూ మాటలూ అన్నీ ఏమయిపోయాయి? ఏం మాటాడాలో తోచడం లేదే!

ఒక్కసారిగా తన మీద తనకే విసుగు, కోపం కలిగాయి కృష్ణకి. ఏమిటీ పిరికితనం? తండ్రి ముందు నోరెత్త లేకపోవడం ఏమిటి? ఆయనేం పెద్దపులా? తను చెప్పేదేమీ అసంగతం కాదే! ఏదో ప్రపోజల్ వచ్చింది. ఇష్టం లేకపోతే లేదని చెప్పెయ్యాలి. కాని.... కాని... ఏమిటీ అకారణ భయం?

తల తిప్పి పక్కనే ఉన్న వదినగారి ముఖంలోకి చూశాడు. ఆమె తన వైపే చూస్తోంది చిరునవ్వుతో. తను తలెత్తడం చూసి కళ్ళతోనే ప్రశ్నించింది. 'ఏం, ఇష్టం లేదా' అన్నట్టు. మళ్ళీ తల వంచుకున్నాడు కృష్ణ.

"మా వాణ్ణి సంప్రతించి రాస్తామని చెప్పేం అప్పటికి" మళ్ళీ అన్నాడు వెంకటాచలపతి.

వాహీకం.....అల్హాదేవికథాకథనం....సచిత్ర

"ఇప్పుడు ఇంతకీ సమస్య ఏమిటంటే.... ఈ మధ్య ఆరేడు నెలల కిందట రామకృష్ణయ్య భార్య పోయిందిట పాపం. సంవత్సరంలోగా అమ్మాయి పెళ్ళి చేసేస్తే బాగుంటుందని అతని ఉద్దేశ్యం... అంచేత తొందర పడుతున్నాడు."

కృష్ణకి చిన్న అవకాశం దొరికింది. మాటలు కూడదీసుకుంటూ అన్నాడు. "అంత అర్జంట్ అంటే మనకి... కష్టం. ఈ చదువేదో పూర్తయ్యాక చేసుకోవచ్చు.... నేనలా అనుకుంటున్నాను" మాటలు అనుకున్నంత స్పష్టంగా రాలేదు.

"నేనూ ఆ మాటే అన్నాననుకో.... కాని ఈ విషయం కొంచెం ఆలోచించవలసిందే. ఎందుకంటే అతను మనకి బాగా కావలసిన వాడు. అలా మొహమాటానికే అని కాదు గాని, అతను చెప్పిన దాన్ని బట్టి పిల్ల బాగానే ఉండవచ్చు. బియ్యే చదువుకుందిట. అన్నివిధాలా బాగున్న సంబంధం కాదనడం ఎందుకూ? చదువు దేముంది, పెళ్ళి చేసుకుని మాత్రం చదవకూడదా ఏమిటి?"

అయిపోయింది. తను మాటాడడానికి మరి అవకాశం లేదు. తను క్రమంగా బలహీనుడైపోతున్నాడు. వాదించడానికి ఏం మాటలు దొరకడం లేదు. పట్టు చిక్కడం లేదు. చదువు లేదనా, పల్లెటూరి పిల్ల అనా, బాగు లేదనా, ఏ వంక పెట్టి వద్దనడానికీ వీలవదు. అలాగని అలాగే అనగలడా? మరి, శైలజ? తను ఆ అమ్మాయికి రాసిన ఉత్తరాలు? తన భావాలు? అమ్మో!

పరిస్థితి గమనించి సుభద్ర మాట్లాడింది. "బాగా ఆలోచించి చెప్పు. చేసుకుంటే బాగుంటుందని నాన్నగారు, అమ్మగారి అభిప్రాయం. ఆ పైన నీ ఇష్టం. నీకు మరీ అంత ఇష్టం లేకపోతే బలవంతం ఏముంది?" అలా అని, మరీ ఎక్కువ చనువు తీసుకుంటున్నానా అని మనసులోనే భయపడి, ఓ సారి మామగారి వైపు చూసింది. వెంకటాచలపతి ఇటు చూడడం లేదు. గోడ మీద కేలండరు కేసి నిశితంగా చూస్తున్నాడు.

లక్ష్మమ్మగారు మాత్రం కోడల్ని సమర్థిస్తున్నట్టే చూసింది. తనూ ఓ మాట వేసింది. "అన్ని విధాలా అయిన సంబంధం కదా అని ఆలోచిస్తున్నాం గానీ.... చేసుకుంటే అయనా సంతోషిస్తాడు, అదేదో ఆవిడ పోయిన సంవత్సరం దాటకుండా జరిగితే ఆ జీవికి కన్యాదాన ఫలమూ దక్కుతుంది. వెళ్ళి పిల్లని చూసి రావడంలో తప్పేమీ లేదు కద! అంతగా నచ్చకపోతే అప్పుడే కాదనవచ్చు. పిల్లని చూసినంత మాత్రంలో చేసుకుంటామని మాట ఇచ్చినట్టు కాదు కదా...."

కృష్ణ మనసు ఊగిసలాడుతూంది. మరీ తప్పించుకోలేని పరిస్థితి కాదు గాని, మొదటే తుంచెయ్యడం మంచిదేమో! అమ్మాయిని చూశాక సమస్య మరీ జటిలం కావచ్చు. అమ్మాయి బాగానే ఉందనుకో, కాదనడానికి మరి వీలవదు. అలా అని ముక్కు మొహం తెలియని అమ్మాయిని చేసుకోవడం తన పాలిసీకే విరుద్ధం. బయటకి వీళ్ళతో చెప్పలేకపోతున్నాడు గాని తనకున్న భావాలు, అభిప్రాయాలూ బలమైనవే. మొహమాటం కోసం వాటిని చంపుకోలేడు. చంపుకుంటే తర్వాత చాలా ఇబ్బంది పడాలి. అంతవరకూ రానివ్వ కూడదు.

"చూద్దాం... మరీ అర్జెంటుగా జవాబు రాసెయ్యక్కర్లేదు కదా! కాని... నా మట్టుకు నాకు, తొందరపడకుండా చదువయ్యే దాకా ఆగితే బాగుండునని ఉంది" అన్నాడు. అంతకంటె ఖచ్చితంగా మాటలు రావడం లేదు.

"నిజమే. కాని అనుకోకుండా ఈ పరిస్థితి వచ్చింది కదా! అవసరాన్ని బట్టి కొంచెం పట్టూ విడుపూ ఉండాలి. వచ్చే నెల మొదటి వారంలో, విజయనగరంలో వాళ్ళ చెల్లెలుందిట, వాళ్ళింటి కొచ్చినప్పుడు అమ్మాయిని కూడా తీసుకొస్తానన్నాడు. అప్పుడు ఓ సారి వెళ్ళి చూసి రావచ్చు" అన్నాడు వెంకటాచలపతి.

కృష్ణ ఆలోచిస్తున్నాడు. దాదాపు పదిహేను రోజులు వ్యవధి ఉంది. వైజాగ్ వెళ్ళిపోయి కాస్త ప్రశాంతంగా ఆలోచించి ఏదో పథకం వెయ్యాలి. ప్రసాద్ ఈ విషయంలో సాయం చేస్తాడు. శైలజ కేసు ఏమవుతుందో? ఆ సంగతి ఇంట్లో ఇప్పుడప్పుడే చెప్పడం బాగుండదు. వ్యవహారం ఓ కొలిక్కి రాకుండా తొందరపడి ఇంట్లో చెప్పడం తనకి ఇష్టం లేదు కూడాను. వదినతో చెప్తేనో! చూద్దాం. రేపు ఆలోచిద్దాం.

సభ ముగిసింది. "పోయి పడుకో ఏదో చేద్దాంలే" అంది తల్లి, లేస్తూ. కృష్ణ కూడా నిశ్శబ్దంగా లేచి పెరట్లోకి నడిచాడు. కొంత సేపు చూశాడు, వదినగారు వస్తుందేమోనని. రాలేదు. ఆకాశంలోకి చూస్తూ పడుకు న్నాడు. చల్లటి గాలి, ప్రశాంతమైన వాతావరణం వొంటికెంతో హాయిగా ఉన్నా, మెదడు మాత్రం తీరిక లేకుండా పని చేస్తూంది.

చంద్రుడు బాగా పైకెదిగిపోయాడు, బాదం చెట్టుని వెనకనే వదిలేసి.

ఈ చెట్టు కుటుంబ వ్యవస్థ. బాల్యంలో కుటుంబ



పాక్ ప్రధాని భర్త

అనేక సమస్యలతో మునిగి తేలుతూ బాధ్యతాయుతమైన పదవిలో వున్న పాక్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టోకు భర్త పోరు ఎక్కువైందట!

ప్రధానమంత్రినే భార్యగా పొందిన వ్యక్తి నిక్షేపంలా కాలు మీద కాలేసుకొని కూర్చోక పోరు పెట్టటమెందుకో!

బెనజీర్ గర్భవతి అవునో, కాదో ఆ పరమాత్ముడికే తెలియాలి కాని భర్త ఆసిఫ్ జర్దారీ మాత్రం తన ప్రవర్తనతో ఆమెను విపరీతంగా వేధిస్తున్నట్లు పాకిస్తాన్‌లో అందరూ చెప్పుకుంటు న్నారు. ముందుగా చెప్పి పెట్టకుండానే మంత్రివర్గ సమావేశాలకు హాజరైపోతా డట శ్రీ జర్దారీ. హాజరైన వాడు వూరికే కూర్చుంటాడా అంటే అదీ లేదట. ఆమె ప్రక్కన చేరి చెవి దగ్గర జోరీగ లాగా రొద పెట్టటమే కాకుండా అర్థమైన ప్రశ్నలతో విసిగిస్తూ, భర్త హోదాలో చిర్రుబుర్రులాడుతూ కనిపిస్తాడట?

హాయిగా పోలో ఆట ఆడుకోడమో, చెయ్యాక వ్యాపారం చూసుకోడమో ఆమెనెందుకు యిబ్బంది పెడుతావని ఆయన స్నేహితులు సలహా యిస్తుంటారట కాని ఈ చెవిన విని ఆ చెవిన వదిలేస్తుంటాడు జర్దారీ- మార్గరెట్ థాచర్‌కి తన భర్త డెనిస్ థాచర్ నుంచి యిలాంటి యిబ్బంది లేదు.

చిన్నకుటుంబమే చింతలు లేని కుటుంబమని మనం అనుకుంటుంటే పెద్ద కుటుంబం వుండాలని ఆరాటపడే తన భర్త మాటకు ఎదురు చెప్పలేక మరో బిడ్డకు తల్లి అయ్యేందుకు బెనజీర్ అంగీకరించవచ్చునని పాక్‌లో అభిప్రాయపడుతున్నారు.

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

సంబంధమైన సంఘటనలూ అనుబంధాలూ ఎంతో బాగుంటాయి. కొంత ఎదిగాక పిల్లలు విశాల ప్రపంచంలోకి వెళ్ళిపోక తప్పదు. చంద్రుడు చెట్టు మీంచి ఎగిరిపోయాడని నిందించకూడదు. ఆకాశమంత ఎత్తు ఎదుగుతున్నాడని సంతోషించాలి.

కృష్ణకి నిద్ర పట్టేసింది.

* * * *

మర్నాడంతా ఆ సంబంధమైన మాటలు అప్పుడప్పుడు దొర్లుతూనే ఉన్నాయి గాని, అవే మాటలు దొర్లాయి. అందుచేత విషయం పెద్దగా ఏమీ పెరగలేదు. తేలనూ లేదు, మునగనూ లేదు.

సాయంకాలం పొలాల గట్లమ్మట ఊరి బయటకి షికారు వెళ్ళాడు. ఎవరెవరివో తెలిసిన ముఖాలు పలకరిస్తున్నాయి. కాని చెప్పుకోదగ్గ స్నేహితులెవరూ కారు. అంటే తన విషయాలు చెప్పుకోదగ్గ వాళ్ళెవ్వరూ కారు. పూర్వం తనతో చదువుకున్న వాళ్ళంతా దాదాపు తనలాగే ఎక్కడెక్కడికో వెళ్ళిపోయారు.

ఇళ్ళు, వీధులు దాటి, తుమ్మ తోపులు దాటి పొలాల్లోకి వెళ్ళాడు. జేగురు సూర్యుడి ఏటవాలు కిరణాల్లో పచ్చటి పొలాలు వింత సొగసులు సంతరించుకుంటున్నాయి. పక్షులు ఆకాశంలో ఈదే చుక్కల్లా గుంపులు గుంపులుగా ఇళ్ళకేసి మళ్ళిపోతున్నాయి.

ఇప్పుడు స్థిమితంగా ఆలోచించుకోవచ్చు. కాని ఆలోచిస్తే ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం మంచిది కాదేమో ననిపిస్తూంది. రేపు ప్రసాద్ ఏమంటాడో! శైలజ నుంచి జవాబు ఏమని వస్తుందో? తనకే ఏ ఆలోచనలు వస్తాయో? అన్నీ చూసుకుని తాపీగా రాయొచ్చు తండ్రికి ఉత్తరం. ఏముంది రాయడానికి? మనకీ సంబంధం వద్దని! ఇప్పటినుంచీ మనకి తొందర లేదని. ఆమాట ఎలా రాయాలా అన్నదే ప్రశ్న. అదే ఆలోచించాలి స్థిమితంగా. ఇప్పుడు కాదు.

ఆలోచనల్ని ఆవిధంగా వాయిదా వేసి ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ చాలాసేపు కూర్చుండిపోయాడు కృష్ణ. పగలంతా నిరంకుశంగా ఏలిన సూర్యుడు వృద్ధాప్యంలో చల్లబడిపోయి పడమట చెట్లచాటున తలదాచుకుంటున్నాడు. తుమ్మముళ్ళు గుచ్చుకుని రక్తాన్ని స్రవిస్తున్నాడు. ఈ రక్త సరస్సు అవలి ఒడ్డున ఇంకొంచెం సేపట్లో వికసిస్తుంది ఒక గగనకుసుమం.

ప్రకృతిలోంచి పల్లెలోకి వెళ్ళాలనిపించదు ఎంత సేపటికీ. కాని తప్పదు. లేచి ఇంటిముఖం పట్టాడు కృష్ణ.

* * * * *

మర్నాడు మధ్యాహ్నం బయలుదేరాలని నిశ్చయించుకున్నాడు కృష్ణ.

"వాడు మధ్యాహ్నం బండికి వెళ్ళిపోతానంటున్నాడు" భోజనాల దగ్గర జనాంతికంగా అంది లక్ష్మమ్మగారు.

"ఊఁ" అన్నాడు వెంకటాచలపతి గారు. "రామకృష్ణయ్యకి ఉత్తరం రాయడం సంగతి ఏం ఆలోచించావ్?" అన్నాడు. తండ్రీ కొడుకులు ఎదురెదురుగానే ఉన్నా, సాధారణంగా సంభాషణలన్నీ తల్లి ద్వారానే సాగుతాయి.

ఇప్పుడు ఈ ప్రశ్నకి జవాబు లక్ష్మమ్మకి తెలీదు. కాబట్టి కృష్ణే మాట్లాడాలి. నిజానికి తనకీ తెలీదు. కాని చెప్పాలి. వెలక్కాయ పచ్చడీ అన్నం తింటున్నాడు. ముద్ద గొంతుకడ్డం పడినట్టయింది. ఎలాగో దిగమింగి, "ఇంకా ఏం ఆలోచించలేదు. అక్కడికి వెళ్ళి రాస్తాను" అన్నాడు.

వెంకటాచలపతి ఒక్క క్షణం భోజనం ఆపి తలెత్తి కొడుకు వైపు చూశాడు. మళ్ళీ ఏం అనకుండానే మౌనంగా భోజనం కొనసాగించాడు.

అంతే. ఆ విషయమై చర్చ ఇంకేమి జరగలేదు బయలుదేరే ముందు తల్లితో అన్నాడు కృష్ణ "అక్కడికెళ్ళాక ఉత్తరం రాస్తాను. తొందరపడి వాళ్ళకేమి మాట ఇచ్చెయ్యవద్దని నాన్నగారితో చెప్పు".

"అలాగే" అంది తల్లి.

(ఇంకా ఉంది)



మానవత

ఇప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ సర్వ మానవ సమానత, విశ్వ మానవ సౌభ్రాతృత్వం అనే నినాదాలు వినవస్తూ ఉన్నాయి. ఒకవైపు - అందరినీ సమానంగా ఉండాలని చెపుతూ, మరోవైపు వైషమ్యాలు పెంచుకోవడం మనం చూస్తున్నాము.

పరమాత్మ స్వరూపుడైన భగవంతుడు నిర్గుణుడు. రూపరహితుడు. పరమాత్మకు రాగ ద్వేషాలు లేవు. సగుణ స్వరూపయుక్తుడై అవతారాలెత్తినప్పుడే రాగ ద్వేషాలు కలుగుతాయి. అవి దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకు అవసరమవుతాయి.

జీవాత్మ కూడా పరమాత్మలో చేరినదే! పరమాత్మ వ్యక్తిగతమైనప్పుడు జీవాత్మ అవుతుంది. జీవుడు కూడా మొదట్లో నిర్గుణుడు, రూప రహితుడున్నూ. తల్లి గర్భంనుండి వెలువడేటప్పుడు జీవునికి రాగ ద్వేషాలు, ఆకలి దప్పికలు ఉండవు. భూమిమీద పడగానే పరిసర వాతావరణం బట్టి, జననీ జనకుల స్వరూప స్వభావాదులనుబట్టి గుణాలు అలవడుతాయి. శైశవంలో రాగ ద్వేషాదులు ఉండవు. తనవారూ, పైవారూ అనే భేదం ఉండదు. అందువల్లనే శిశువులు భగవత్ స్వరూపులనే వాడుక వచ్చింది. శిశువు ఉత్తమ వాతావరణంలో పెరిగితే ఉత్తముడుగానూ, చెడ్డ వాతావరణంలో పెరిగితే దుష్టుడుగాను తయారవుతాడు.

మానవులందరు ఉత్తములుగానే జీవించాలనేదే భగవంతుని సంకల్పం. చెడు నడత కలవారిని మంచి మార్గంలో ప్రవేశ పెట్టడానికి అవతారమూర్తులు ప్రయత్నాలు చేసిన సంగతిని పురాణ గాథలు మనకు తెలుపుతున్నాయి. మానవుడు తనలోని మానవతను నిలుపుకొనుటకు ఉత్తమ మార్గాలను అవలంభించాలి. వట్టి నోటి మాటలతో కాక క్రియారూపంగా తన యోగ్యతను ప్రకటించాలి. దానికి ముఖ్యమైనవి సహనభావం, సహకారమున్నూ. అవి అలవరచుకొంటే తాను విశ్వ మానవ కల్యాణానికీ, సోదర భావానికీ సహకరించినట్లవుతుంది. అప్పుడు అసూయా ద్వేషాలు మనస్సులో చోటు చేసుకోలేవు. దీనిని గ్రహించి మానవుడు మానవుడిగా జీవించడానికి సర్వ విధాలా యత్నించాలి.

–బులుసు వేంకట రమణయ్య

ఇప్పుడు సెరిలాక్®

కాయగూరల మంచితనంతో బాటు





మీ పాపాయికి సెరిలాక్ లాభాన్ని అందించడానికి మరొక మార్గం



ఇదిగో, కేరట్‌లు, టొమేటోల మంచితనం చేర్చబడిన కొత్త సెరిలాక్ వెజిటబుల్. మీ బాబు కొత్త రుచులను అలవరుచుకుంటున్నప్పుడు మీరు అతని ఆహారంలో వైవిధ్యం చేర్చేందుకు.

సెరిలాక్ వెజిటబుల్‌కి సెరిలాక్ లాభాలన్నీ కూడా ఉన్నాయి-ప్రతిసారి తినిపించినప్పుడు పరిపూర్ణమైన పోషక శక్తి, చక్కటి రుచి, క్షణాలలో తయారుకావడం.

4 నెలల నుంచి మీ పాపాయికి పాలు త్రాగించడంతో బాటు, ఘన ఆహారం కూడా అవసరం ఉంటుంది. అతనికి సెరిలాక్ లాభాన్ని అందించండి. 4 నెలల నుంచి సెరిలాక్ వీట్ ఇవ్వటంతో మొదలుపెట్టండి. 6 నెలలు వచ్చిన తరువాత మీ పాపాయికి కొత్త సెరిలాక్ వెజిటబుల్, లేదా సెరిలాక్ ఆపిల్ లేదా సెరిలాక్ ఆరంజ్ ఇవ్వండి-మీకు ఏది నచ్చితే అది.

పరిశుభ్రంగా తయారుచేయడానికి, మీ పాపాయికి సమతూకంలో పోషకాహారం సమకూర్చేందుకు, దయచేసి, డబ్బా మీద ఉన్న సూచనలను జాగ్రత్తగా అనుసరించండి.


KK SWAMY/ESL/5463 TEL

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

Nestlé

ద్రౌపది

శ్రీ ప్రయాగ రామకృష్ణ



దానవులనూ దానవులావేశించిన దుష్ట మానవులనూ సంహరించేందుకు కృష్ణుడెలా అయితే పుట్టాడో ద్రౌపది కూడా అలాగే ఒక లక్ష్య సాధనకోసం పుట్టిందేమోనని నాకు అన్పిస్తుంది.

ఒకచోట వ్యాసుడు కూడా ఇవి చెప్పినాడు. కురుక్షేత్ర యుద్ధం ముగిశాక –

కృష్ణుడికీ భీముడికీ మధ్య సంభాషణ జరుగుతుంది.

ద్రౌపది యొక్క పాత్ర యేమిటి? ఆవిడ స్వరూప మేమిటి? – అని

భీముడు అడుగుతాడు

అప్పుడు కృష్ణుడంటాడు – "ఒరే! ద్రౌపది కాళరాత్రిరా ఆమె కౌరవ నాశనానికి అవతరించింది. భూ భారం తగ్గించడం ఆమె ధ్యేయం – అని చెబుతాడు.

భీముడు నమ్మడు!

ఆ రోజు బాగా చీకటిపడ్డాక అర్ధరాత్రివేళ కృష్ణుడు భీముణ్ని తీసుకుని బయటకు వెళ్తాడు. ఆవేళకు ఆమె జుట్టు విరబోసుకుని అపర కాళికాదేవిలా నర్తిస్తూ శ్మశానంలో శవాలను రుచిచూడడం, తినడం చేస్తూవుంది.

అప్పుడు కృష్ణుడు చూడరా దానిని అంటాడు.


ఎవరది? అని భీముడడిగితే ద్రౌపదీరా అని కృష్ణుడు చెబుతాడు.

అప్పుడు భీముడు భయపడి పరుగెత్తుకొస్తాడు. అందుకని మనం అనుకుంటున్నట్టు ఆమె మామూలు స్త్రీ కాదు. మనం మానవ దృష్టితో చూస్తే పాపం ఒక స్త్రీకి అయిదుగురు భర్తలా అనిపిస్తుంది. కాని ఆ అయిదుగురూ ఒకరే అని కూడా భారతంలో అంతరార్థంగా చెప్పినారు.

కడకు చెప్పొచ్చేదేమిటంటే – ప్రాచీనులు ఒక శ్లోకం చెప్పినారు. అహల్యా, ద్రౌపదీ, తార, సీత, మండోదరీ తథా పంచకన్యా స్మరేన్నిత్యం అంటారు.


– సరస్వతీపుత్ర డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు


లోకంలో వున్న దురదృష్టవంతు లందరిలోనూ మరీ దురదృష్టవతిగా కనబడుతుంది నాకు ద్రౌపది. అర్జునునికోసమే పుట్టిన తాను,





అర్జునునికోసం కలలు కనటం తప్ప మరేమీ తెలియని తాను, అర్జునుని రప్పించటం కోసమే యేర్పాటైన స్వయం వరంలో గొప్ప తేజస్వి ఒకడు మత్స్యయంత్రాన్ని కొట్టి తన్ను గెలుచుకున్నవేళ–

(74వ పేజీ చూడండి)









ఢిల్లీ నహీఁ ఛలో

కరుణ

కిష్టయ్య చౌదరి బుంగ మీసాలను గర్వంగా మెలివేస్తూ, తమ వూరి నుండి తెచ్చుకున్న లంక పొగాకును చుట్టచుట్టి, ఆ అనుభవానికి తను పడుతున్న ఆనందం చుట్టూ వున్న వాళ్ళకు లేదుకదా అని తలుచు కున్నపుడు ఆయన ఆనందం రెట్టింపయింది.



వొక్కగా నొక్క కూతురు. లంకపాలెం పన్నెండెకరాలు, బోడగుంట పొలం ఆరెకరాలు. ఇవిగాక గొడ్డూ – గోదా. కాలుమీద కాలేసుకుని వూళ్ళోవాళ్ళ వ్యవహారాలు సరిదిద్దగల పెద్ద భూస్వామి తాను. దూరా భారం అని యీ సంబంధానికి వెనకాడాడేగానీ అల్లుణ్ణి చూశాక సంబంధం వొదులుకోటం మంచిది కాదనిపించింది. ఇంజనీరు. ఢిల్లీలో వుద్యోగం. కాఫీ, టీ, సిగరెట్లు, ఆఖరుకు వక్కపొడి– యీ అలవాట్లేమీ లేవు. పిల్ల అదృష్టం. పొలం అమ్మిన సొమ్ము కొంత, అల్లుడి ఆఫీసులో అప్పు కొంతపెట్టి ఢిల్లీలో యిల్లు కొనుక్కున్నారు. గృహప్రవేశం అంటూ తానూ, తన భార్య వచ్చారు ఢిల్లీకి.

సంబరంబాగా జరిగింది. అక్కడే వుంటున్న తెలుగువాళ్ళు వచ్చారు. మనం, మన భాష, మన సాంప్రదాయం ఎంత గొప్పవి! ఇక్కడివాళ్ళు కూడా మంచాళ్ళేగానీ ఏం మాట్లాడతారో మనకు అర్థంకాదు. ఇక్కడి ఆవులు మాత్రం మన ఆవుల్లాగే 'అంబా' అంటాయి. తొలిఝామున కూసే కోడి కూడా మన కోడి లాగానే 'కొక్కురోకో' అంటుంది. మరి మనుషులకే ఎందుకో యీ మాట తేడా?

చుట్ట అయిపోయింది. చటుక్కున యిల్లు గుర్తొచ్చింది. అవునూ, యిందాకటి వరకు యిక్కడేవున్న బాబిగాడు యేడి? వాడికోసం వెతుకుతూ పార్కంతా తిరిగాడు కిష్టయ్య. వాడు ఆటల్లోపడి పార్కు వదిలిపెట్టి వప్పూ, డబ్బూ (ఇది వాళ్ళ ముద్దు పేర్లు)లతో గిల్లీ – డండా (కర్రా – బిళ్ళ ఆట) ఆడటానికి వెళ్ళి చాలాసేపయింది. స్నేహితుల ఆట, తన గెలుపు – యివే వాడి దృష్టిలో వున్నాయి. తాతయ్య వొక్కడే పార్కులో వున్నాడన్న సంగతి వాడి మతిలో లేదు. చీకటిపడ్డాక గెంతుతూ యింటికెళ్ళా). 'తాతయ్యేడిరా?' అంటూ గడపలోనే నిలా - తల్లి.

'నాకేం తెలుసు? యింటికి వచ్చాడని అనుకున్నాను.'

'ఎట్లా అనుకున్నావురా? తెలుగుతప్ప మరో భాష


తెలియ దాయనకు. ఇంటి దారి కూడా సరిగ్గా తెలుసో తెలియదో పద వెతుకుదాం' అంటూ సరళ కొడుకు జబ్బపట్టుకొని చరచర నడిచింది. గంటల తరబడి తిరిగినా ముసలాయన జాడ తెలియలేదు. ఇంటికొచ్చి విషయం విన్న కృష్ణమూర్తి ముసలాయనకోసం కంగారుపడుతూ తన స్నేహితులకు కబురెట్టి వాళ్ళకు కూడా ఆయనను వెతికే బాధ్యత అప్పజెప్పి స్కూటరేసుకొని బయల్దేరాడు. సరళ యేడుపును ఆపటం యెవరికీ సాధ్యంకాలేదు. ముసలమ్మ పరిస్థితీ అలాగేవుంది.

ఇక ముసలాయన అవస్థ. పార్కులో మనవడి కోసం గాలించాడు. వా డెక్కడా కనపడలేదు. 'ఇంటికే వెళ్దాం' అని బయల్దేరాడు. అన్ని యిళ్ళు ఒక్కమాదిరిగానే వున్నాయి. అంతపెద్ద జనక్‌పురిలో యే యిల్లు తమదని గుర్తుపట్టగలడు? ఆ ప్రాంతాన్ని 'జనక్‌పురి' అంటారని కూడా ఆయనకు తెలియదు. ఆయనకు అల్లుడి పేరు తెలుసు. ఇంజనీరని తెలుసు. అవే చెపుతూ రెండు కిలోమీటర్ల విస్తీర్ణంలో పిచ్చివాడిలా తిరిగాడు ముసలాయన. ఈయన చెప్పేది జనానికి అర్థంకాక 'బెచారా మద్రాసీ' అని జాలి కురిపించారు.

ఒకావిడ మాత్రం కాస్త శ్రద్ధచూపి కూతుర్ని పిలిచి 'మున్నీ, బాబాకో మద్‌రాసీ మామీకే పాస్ లే చలో' అని చెప్పి పంపింది. ముసలాయన్ని ఫర్లాంగు దూరం నడిపించి మామీ యింటికి తీసుకెళ్ళింది మున్నీ. ఆ మామీ మాట్లాడింది, మున్నీ మాట్లాడింది రెండూ అర్థంకాక అయోమయంగా రోడ్డెక్కాడు కిష్టయ్యచౌదరి.

చీకటిపడిపోయింది. ముసలాయన నడుస్తూనే వున్నాడు. కంటోన్మెంటు దాటి ధౌలాకుఁవా వరకు వచ్చేసరికి ఎనిమిది దాటింది. అక్కడ దారులు చీలాయి. వాటిల్లో యే దారిన వెళ్ళాలో తెలియలేదు. యే దారైనా, గోదారేనని తలుచుకునేసరికి యేడుపొచ్చింది కిష్టయ్యచౌదరికి. ఇక కూతురింటికి వెళ్ళటం యీ మాయదారి వూళ్ళో సాధ్యం కాదన్న నిస్పృహ వచ్చింది. ఆకలితోపాటు దవడలు పీకుతున్నయ్యనిపించి జేబు వెతికాడు. వొక పొగాకు కాడ, అగ్గిపెట్టి దొరికినయ్యి. చుట్ట వెలిగించాడు. మళ్ళీ రోడ్డెక్కాడు. దట్టమైన చీకటి. రోడ్డుకూడా నిర్మానుష్యంగా వుంది. తిన్నగా నడుచుకుంటూపోతే రైల్వేస్టేషన్ వస్తుందని అయిన ఆశ. రెండు గంటలు నడిచేసరికి ఆయాసం వచ్చి కూలబడ్డాడు. దాహం వేసింది. ఎక్కడా బజారు పంపులు కూడా కనబడలేదు. ఇది వూరా – వల్లకాడా అని తిట్టుకున్నాడు. దూరంగా వొక బడ్డీకొట్టు కనపడింది. కొట్టుమనిషి దగ్గరకెళ్ళి దోసిలిపట్టి 'దాహం' అని సైగచేశాడు. అతను గ్లాసుడు మంచినీళ్ళిచ్చాడు. ఇంకో గ్లాసుకూడా అడిగి తాగి దాహం తీర్చుకున్నాడు. ఇక నడిచే వోపికలేక, పై పంచె నెత్తికిందపెట్టుకొని పడుకుందామని ప్రయత్నించాడు. నిద్ర రాకపోగా దుఃఖం ముంచుకొచ్చింది. తన వూరు, తన వోదా గుర్తొచ్చి బావురుమన్నాడు.

ఆ చీకట్లో, అలసటతో యిక నడవటం అసాధ్యం అని అక్కడే కూలబడ్డాడు. ముసలాయన రోడ్డుమీద, మిగతావాళ్ళు యింట్లో, యేడుస్తూనే గడిపేశారు రాత్రంతా. తెల్లారిన తర్వాత బడ్డీకొట్టు మనిషినే అడిగి కాసిని నీళ్ళతో ముఖం తడుపుకున్నాడు ముసలాయన. కొంచెం శక్తి వచ్చినట్లు అనిపించింది. కొంత దూరం నిర్మానుష్యంగా వున్నా మళ్ళీ యిళ్ళు కనిపించాయి. ఇళ్ళు దాటాక మార్కెట్. స్టేషన్ యింకెంత దూరం



వుంటుందో అని నిస్పృహగా వున్నా అడుగులు ముందుకు పడుతూనే వున్నాయి.

రోడ్డు పక్కగా తనలాగేవున్న ముసలాయన ప్లాస్టిక్ సబ్బుపెట్టెలు, దువ్వెనలు, అద్దాలు, బట్టలుతుక్కునే బ్రష్‌లు యింకా చిన్నా చితకా సామాను అమ్ముతూ కనపడ్డాడు. 'అయ్యా రైలు స్టేషను ఎంత దూరం?' అని అడిగాడు కిష్టయ్యచౌదరి. అతనికేం అర్థమయిందో గానీ రోడ్డు చూపించి యింకా ముందుకెళ్ళమన్నట్టు సైగచేశాడు. నడుస్తున్న రోడ్డు చీలింది. మళ్ళీ ఎటెళ్ళాలన్నా సమస్య. ఇందాకటి ప్రశ్నే యింకో మనిషిని అడిగాడు. ఆయన వొకదారి చూపించాడు.

మధ్యాహ్నం ఎండ పేలిపోతున్నది. రోడ్డుపక్క చెట్టుకింద బండి పెట్టుకొని బండిపైని పంపుతో నీళ్ళ గ్లాసులు నింపి అందరికీ అందిస్తున్నాడు బండి మనిషి. చలివేంద్ర అనుకొని రెండు గ్లాసుల నీళ్ళు తాగాడు. అయిసు నీళ్ళు చల్లగా వున్నాయి. బజారు పంపులు లేవని యీ ఏర్పాటు చేశారు అని తృప్తిపడి మళ్ళీ నడక మొదలెట్టాడు. బండిమనిషి పరిగెత్తుకొచ్చి చొక్కా పట్టుకొని 'పైసాదేకే చలో' అన్నాడు. ముసలాయన తెల్లబోయాడు. అతను చెప్పింది హిందీలోనే. అయినా డబ్బులు అడుగుతున్నాడు – అనేది అర్థం అయింది. సిగ్గుతో చచ్చిన ప్రాణాన్ని కూడదీసుకొని 'లేవు' అని సైగచేశాడు. అతను హిందీలో బూతులు తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు. ముసలాయన జీవితంలో ఇటువంటి సంఘటన అనుభవంలోకి రావటం ఇదే ప్రథమం. పదిమందికి దానం చేసేవాడన్న పేరున్న తన కీ స్థితి! గిర్రున తిరిగిన కన్నీళ్ళను పైపంచెతో వొత్తుకున్నాడు. మళ్ళీ ప్రస్థానం మొదలయింది.

అలా రోజంతా నడిచినడిచి సాయంత్రం 8 గంటలకు న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ చేరుకున్నాడు కిష్టయ్య చౌదరి. కానీ బండెలా ఎక్కాలి? డబ్బు లేవీ? దిగాలుగా గోడ నానుకుని కూర్చున్నాడు వచ్చేపోయే వాళ్ళను చూస్తూ. టాక్సీ లొస్తున్నాయి. మనుషులు దిగుతున్నారు. స్టేషన్ లోపలికెళుతున్నారు. బండి దిగినవాళ్ళు అలిసిపోయిన మొహాలతో, సామాన్ల బరువుతో బయటికొస్తున్నారు. రైళ్ళ రాకపోకల్ని గురించి ఎనౌన్సుమెంట్లు, జనం సందడి – వీటన్నిటి మధ్య వొక తెలుగుమాట వినపడింది. ముసలాయన రివ్వున గాలించా డు ఆ శబ్దం ఎటునుంచి వచ్చిందా అని. టాక్సీలో వున్న ముసలమ్మగారిని కొడుకు గాబోలు 'దిగమ్మా' అంటూ చెయ్యి అందిస్తున్నాడు. సామాన్లను కూలీలు దించుతున్నారు.

కిష్టయ్యచౌదరి ఆ తెలుగుమనిషి కాళ్ళను చుట్టేసి బావురుమన్నాడు.

"బాబూ నీకు ఎకరం పొలం రాసిస్తాను. నాకు బెజవాడకు టికెట్టు కొనిపెట్టి పుణ్యంకట్టుకోండి. ఈ దిక్కుమాలిన వూళ్ళో నేనుండలేను బాబూ" చిన్న పిల్లాడిలా వెక్కిళ్ళతో ఏడుస్తున్నాడు కిష్టయ్యచౌదరి. ఆ తెలుగాయన ఆయన్ని సముదాయించి అసలు సంగతేమిటని ఆరాతీశాడు.

"మా అల్లుడు కానూరి కృష్ణమూర్తి బాబూ. ఈ వూళ్ళోనే యింజనీరు. ఇల్లు కొనుక్కున్నాం, గృహప్రవేశం అంటే సంబరంగా వచ్చాం నేనూ, మా ఆవిడా. నా కర్మం యిలా కాలింది. దారి తప్పిపోయాను. ఎవర్ని అడిగినా నా ఖాతురింటి దారి చూపించలేకపోయారు. నాకేమో యీ భాషరాదు. పార్కులో కే గందా అని పర్సు కూడా జేబులో పెట్టుకోకుండా వచ్చేశాను. నేను నా జీవితంలో యింతగా ప్రాధేయపడి ఎవరినీ అడగలేదుబాబూ. నేనబద్దాల మనిషిని కాను. మీకు ఎకరం పొలం నిజంగా రాసిస్తాను. నన్ను రైలెక్కించండి బాబూ" అంటూ బావురుమన్నాడు ముసలాయన.

"చూడండి బాబుగారూ. మీ అల్లుడు అడ్రసు కనుక్కునే మార్గం మీకు చెపుతాను. ఇప్పటికే వాళ్ళు మిమ్మల్నిగురించి ఎంతగానో ఆదుర్దాపడుతూ వుండి వుంటారు. వాళ్ళని అలా వొదిలేసి మీరు బెజవాడ వెళ్ళటం సరైనపనికాదు. నేను వొకాయన అడ్రసు రాసియిస్తాను. ఆయన ఢిల్లీ ఆంధ్ర సంఘం సెక్రటరీ. పేరు పరమేశ్వరరావుగారు. ఆయనికి ఉత్తరం కూడా రాసిస్తాను. ఆయన కచ్చితంగా మీ అల్లుడి అడ్రసు సంపాదించి మిమ్మల్ని, మీ వాళ్ళనూ కలిపే ప్రయత్నం



చెయ్యగలదు. నా రైలుకు టైమయ్యింది. లేకపోతే నేనే మీతో వచ్చేవాడిని. ఆయన అడ్రసు ఇంగ్లీషులోను, హిందీలోనూ రాసిస్తున్నాను. ఈ కాయితం ఎవరికి చూపించినా మీకు దారి చూపిస్తారు. ఇక్కడికి ఎంతో దూరం కూడా లేదు ఆయన ఇల్లు. మీరు యేమీ తిన్నట్టు లేరు. ఈ అయిదు రూపాయలూ వుంచండి. పళ్ళయినా కొనుక్కుతినండి. పెద్దవారు. వేసవికాలం. సందేహించకండి. నన్ను మీ కొడుకు అనుకోండి" అంటూ అయిదు రూపాయల నోటు, అడ్రసు కాయితం యిచ్చాడాయన. ఇంకో కాయితం మీద చిన్న ఉత్తరం రాసి 'ఇది పరమేశ్వరరావుగారికి యివ్వండి' అని యిచ్చాడు. ఉత్తరం, అడ్రసు కాయితం మాత్రం తీసుకొని డబ్బు వద్దంటే వద్దన్నాడు కిష్టయ్యచౌదరి.

"బాబూ, మీ పేరు, మీ అడ్రసు కూడా యివ్వండి. మీ మేలు జన్మలో మరిచిపోలేను."

"నా పేరు రమేష్ నాయుడు. ఇదిగోండి నా అడ్రస్. నాకు టైమవుతోంది. మరి నే నొస్తాను" అంటూ అతను నమస్కరించివెళ్ళిపోయాడు.

అప్పటికి రాత్రి తొమ్మిది గంటలయింది. అడ్రసు కాయితాన్ని దారిలో కనపడ్డవాళ్ళకు చూపెడుతూ, వాళ్ళు చూపిన దారినే నడిచి పరమేశ్వరరావు గారిల్లు చేరేసరికి 11 గం. దాటింది.

పరమేశ్వరరావుగారు ముసలాయనను ఆదరించారు. భార్య అరుణను పరిచయం చేసి 'మీ అమ్మాయే అనుకోండి. మీ వాళ్ళను, మిమ్మల్ని రేపటిలోగా కలుపుతాను. మీరు భోజనంచేసి విశ్రాంతి తీసుకోండి" అన్నారు.

కృష్ణయ్యచౌదరి భోజనం చెయ్యనని మొండికేశాడు. అరుణ బలవంతంతో కాఫీ మాత్రం తాగి పడుకున్నాడు. తెల్లారింది. పరమేశ్వరరావుగారు కె. కృష్ణమూర్తి అని వున్న తెలుగువాళ్ళ అడ్రసులన్నీ సేకరించారు మర్నాడు వుదయాన్నే. ఎందుకైనా మంచిదని పోలీసు రిపోర్టు కూడా యిచ్చారు.

అక్కడ సరళ, ముసలమ్మల పరిస్థితే దారుణంగా వుంది. వంట, తిండి సంగతి మర్చిపోయారు. పక్కనేవున్న తెలుగువాళ్ళు వండి తీసుకొచ్చిన భోజనం కృష్ణమూర్తి కాస్త నంజాడు. బాబిగాడికి తినిపించారు. కృష్ణమూర్తి స్నేహితుల సలహాతో పోలీస్ రిపోర్టు యిచ్చాడు. తలా వొక బండి తీసుకొని అతను, అతని స్నేహితులు ముగ్గురు ఢిల్లీలోని పోలీస్‌స్టేషన్లన్నీ తిరగటానికి బయల్దేరారు.

పరమేశ్వరరావుగారి ద్వారా వచ్చిన కబురు, పోలీస్‌స్టేషన్ నుండి వచ్చిన కబురు యించుమించు వొకేసారి చేరాయి. సరళను, ముసలమ్మను తీసుకొని కృష్ణమూర్తి పరమేశ్వరరావు గారింటికి చేరుకున్నారు సాయంత్రం అయిదు గంటలకు. అప్పటికి ముసలాయన తప్పిపోయి 48 గంటలయింది.

నవ్వులూ, ఏడుపులూ మధ్య అందరూ కలుసుకున్నారు. పరమేశ్వరరావు, అరుణగార్ల దగ్గర వీడ్కోలు తీసుకున్నాడు కృష్ణచౌదరి.

"బాబూ మీ మేలు యీ జన్మలో మరువలేను. ప్రాణాలతో నా బిడ్డను తిరిగి చూస్తాననుకోలేదు. మీ రుణం ఎలా తీర్చుకోను?"

"అలా అనకండి చౌదరిగారూ. మా ఆంధ్ర సంఘానికి చందా యివ్వండి. మీలాంటి వాళ్ళు మరెవరైనా వస్తే ఆదుకోటానికి మా సంఘం వుండాలిగా!"

ముసలమ్మ చేతినుండి జత గాజులు తీసి యిచ్చాడు చందాగా ముసలాయన. వాటిని వద్దని పది రూపాయలు చాలన్నారు ఆంధ్రసంఘం సెక్రటరీగారు.

నెల రోజులుండి హరిద్వార్, రిషీకేష్ యాత్ర చేసుకుందామనుకొని వచ్చిన కృష్ణయ్య చౌదరిగారు వారం రోజుల్లోనే బయల్దేరాడు తిరుగు ప్రయాణానికి. ఆయన్ని ఆపటం ఎవరితరమూ కాలేదు. ●



బొమ్మల కథల పోటీ

రు. 3250/- వరకు

బహుమతులు!

తెలుగు పత్రికా ప్రపంచంలో
బొమ్మల కథలకు ఆదరణ లేదు
– అది నిన్నటి మాట

ఆంధ్రపత్రిక ప్రచురణ
నవ చిత్ర కథ

ఆదరించడమే కాదు
పోటీలు పెట్టి ప్రోత్సహిస్తోంది కూడా
– ఇది ఇప్పటి ఆంధ్రపత్రిక బాట

అందిస్తున్న అపూర్వ అవకాశం!

తెలుగు కామిక్స్ రంగుల మాసపత్రిక నవ చిత్ర కథ బొమ్మల కథల పోటీని నిర్వహిస్తోంది. ఈ పోటీలో బొమ్మల కథలు వేసేవారు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము. ఈ పోటీలో పాల్గొనేవారు కింది నియమ నిబంధనలను తప్పక పాటించాలి.

★ బొమ్మల కథలకు ఇతి వృత్తాలుగా– ఇతిహాసాలు, పురాణాలు, చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలు, మహనీయుల జీవిత గాథలు– ఇలాంటి అంశాలను ఎన్నుకోవచ్చు. సాహసంతో కూడుకున్న పరిశోధనల కథలు, మంత్ర తంత్రాలతో నిండుకున్న జానపద కథలు, నీతిని బోధించే కథలు, విజ్ఞానాన్ని అందించే కథలు– వంటివి కూడా పంపవచ్చు. సైంటిఫిక్ ఫిక్షన్, క్రైమ్ స్టోరీలు సరేసరి. ఇకపోతే విక్రమార్క భేతాళ కథలు, కాశీ మజిలీ కథలు వంటివి కూడా పోటీకి పంపవచ్చు. మరి హాస్య కథలకు కూడా తగిన ప్రాధాన్యం ఉంటుంది.

★ పోటీకి పంపే బొమ్మల కథల నిడివి ఆంధ్రపత్రిక వారపత్రిక సైజులో 6–8 పేజీలు ఉండాలి. రాత కాని, బొమ్మలు కాని స్పష్టంగా ఉండాలి. రంగుల బొమ్మలైనా వేయవచ్చు. లేదా రంగులను ఆయిల్ పేపర్ మీద సూచించి అయినా పంపవచ్చు.

★ ఈ బొమ్మల కథల పోటీలో ఉత్తమంగా ఎన్నికైన వాటికి కింది బహుమతులు లభిస్తాయి.

మొదటి బహుమతి రు. 1500/-

రెండవ బహుమతి రు. 1000/- మూడవ బహుమతి రు. 750/-

పోటీలో నెగ్గిన కథలు పోగా మరికొన్ని కథలు సాధారణ ప్రచురణకు ఎన్నుకోబడతాయి. ప్రచురించబడ్డ ప్రతి రచనకూ పారితోషికం యథావిధిగా ఉంటుంది.

★ పోటీలో నెగ్గిన వారు తమ వివరాల్ని తెలుపటానికి ఇష్టపడి ఉండాలి. పోటీ ఫలితాలతో పాటు విజేతల పరిచయం కూడా జరుగుతుంది. తమ వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ బ్లాక్ అండ్ వైట్ ఫొటోగ్రాఫ్‌లూ– పంపి విజేతలు ఇందుకు సహకరించాలి. పోగా సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథల గురించి ఆయా రచయితలకు వ్యక్తిగతంగా తెలుపడం జరుగుతుంది.

★ ఇకపోతే సాధారణ ప్రచురణకు స్వీకరించ బడని బొమ్మల కథలు తిప్పి పంపబడాలంటే తగిన తిరుగు టపా జత చేయబడిన కవరును కూడా పంపాలి. పోస్టులో పోతే మా బాధ్యత లేదు.

★ ఆంధ్రపత్రిక సంస్థలో పని చేస్తున్నవారు, వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు.

★ పోటీకి పంపే బొమ్మల కథలను కింది చిరునామాకు పంపాలి.

సంపాదకుడు
నవ చిత్ర కథ
ఆంధ్రపత్రిక కార్యాలయం
గాంధీనగర్, విజయవాడ – 520003

ఈ బొమ్మల కథల పోటీకి
చివరి తేది:
10–6–'89

కాగా కవరుపై "బొమ్మల కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి.

★ ఈ పోటీకి సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. అన్ని విషయాలలోనూ సంపాదకునిదే తుది నిర్ణయమని మనవి.

గడువు తరువాత వచ్చిన రచనలు పోటీకి స్వీకరించ బడవు.

సీరియల్ పంచశూలమ్ విశ్వప్రసాద్

16

(గత సంచిక తరువాయి)

మారుతీ కారు స్టార్టు చేసింది. యూనివర్సిటీకెళ్ళింది. కనిపించిన ప్రతి స్టూడెంటుకు, ప్రొఫెసర్లకు శుభలేఖలు యిచ్చింది. ఆనాడు యూనివర్సిటీకి రాని స్టూడెంట్స్ యిళ్ళకు వెళ్ళింది. పాతస్నేహితులకు, యితర పరిచయస్తులకు కూడా అందజేసింది. మిగిలిన శుభలేఖలకు స్టాంప్స్ అంటించి పోస్టులో వేసింది. షాపింగ్‌కెళ్ళి మోహన్‌కి డైమండ్ రింగ్ కొన్నది. తృప్తిగా, యింటికి బయలుదేరింది.

తనలో తాను నవ్వుకుంటూ వూహాలోకంలో విహరించసాగింది మీనాక్షి.

ఇంతలో, మెడకు ఏదో చల్లగా తగిలింది. అదిరిపడి– వెనక్కి తిరిగి చూడబోయింది.

"కదలొద్దు కదిలావో కాల్చేస్తాను". ఎవరో కర్కశంగా అన్నారు.

ఆపాదమస్తకం కంపించి పోయింది. కారు వేగాన్ని తగ్గించింది. 'రియర్‌వ్యూ' మిర్రర్ మీదకు దృష్టిని సారించింది.

- వెనక సీట్లో ఓ యువకుడు కూర్చుని వున్నాడు.

> **జరిగిన కథ-3:** ఇరవై ఐదు సంవత్సరాల క్రితం చెయ్యని నేరానికి జైలుపాలై ఒక్క రోజు శిక్ష అనుభవించి జైల్లోంచి పరారీ అయిన జోషి కేసుని సి.బి.ఐ. డైరెక్టర్ ఆదిత్య చేపట్టి సి.ఐ.డి. ఇన్‌స్పెక్టర్ ఆలీషాకి అప్పగిస్తాడు. ఈ విషయాలను తెలుసుకొనేందుకు పంచశూలమ్ ఢిల్లీకి పంపించిన యువకుడు ఆలీషాను మట్టుపెట్టి అతని స్థానంలో గురూజీ ఆహ్వానంపై గెస్ట్‌హౌస్‌కు వెళ్లి వస్తుండగా కొంతమంది గూండాలు దాడి చేస్తారు. గురూజీ కూతురు మీనాక్షికి, జయరాజ్ కొడుకు మోహన్‌కు పెండ్లి నిశ్చయమౌతుంది.

అప్పటికి రాత్రి పది గంటలయింది.

ఫోమ్ బెడ్ మీద దొర్లుతున్నట్టు పరుగెత్తోంది మారుతీ కారు. డాష్ బోర్డులో అమర్చిన స్టీరియోలోంచి పాశ్చాత్య సంగీతం వెలువడుతోంది. ఆ సంగీతానికి అనుగుణంగా తల వూపుతోంది మీనాక్షి. ఆమె తలలాగే మెదడులో ఎన్నెన్నో తియ్యటి వూహలు వూగిపోతున్నాయి.

- తనంటే మోహన్‌కి ఎంతో యిష్టం. ఒక్క రోజు చూడకపోతే ఉండలేడు. తన కళ్ళంటే పంచప్రాణాలు. పదే- పదే ముద్దు పెట్టుకుంటాడు. పెళ్ళి అయిపోగానే కాశ్మీర్ వెళ్ళిపోవాలి. స్వర్గసుఖాలు అనుభవించాలి....

బ్లూ కలర్ సూటు వేసుకున్నాడు. తల మీద ఈవెనింగ్ కేప్ పెట్టుకున్నాడు. పొడవైన నల్ల కోటు ధరించినట్టున్నాడు. రాత్రి సమయంలో కూడా నల్లద్దాల కళ్ళజోడు పెట్టుకున్నాడు. ఇంగ్లీషు పిక్చర్స్‌లోని డిటెక్టివ్‌లా ఉన్నాడు. రివాల్వర్ తన మెడకు ఆనించి పట్టుకున్నాడు. దృష్టినంతా తన మీదే కేంద్రీకరించినట్టు చురుగ్గా చూస్తున్నాడు.

తనకు తెలుసున్నంత వరకు తనకుగాని, తన తండ్రికిగాని శత్రువులు లేరు.

అయితే, యితనెవరు? రివాల్వర్ పెట్టి ఎందుకు బెదిరిస్తున్నాడు?? తనవల్ల ఏమి ఆశిస్తున్నాడు???

ఏ ప్రశ్నకూ సమాధానం దొరకలేదు.

అయినా, తనను తాను సముదాయించుకుంది ధైర్యాన్ని కూడ గట్టుకుంది.

"మీరెవరు?" ప్రశ్నించింది మీనాక్షి.

"అనవసరమైన ప్రశ్న". కఠోరంగ సమాధానమిచ్చాడు.

"నన్ను చంపితే మీకేం వస్తుంది?"

"నిన్ను చంపే ఉద్దేశం లేదు నాక

"నానుండి ఏం కావాలి, మీకు?"

"నువ్వే కావాలి".

"అంటే, నా శరీరమా?"

"కాదు, నీ శరీరం, యవ్వనం నాకక్కరలేదు. నిన్ను ట్రాప్ చేసి తీసుకు రమ్మని చెప్పాడు ఓ వ్యక్తి. నిన్ను అతనికి అప్పగిస్తాను. అంతే".

"దీనివల్ల మీకు లాభమేమిటి?"

"డబ్బు... నిన్ను అప్పగించగానే నా ఫీజు యిచ్చేస్తాడు".

"మీ ఫీజెంత?"

"అది నీ కనవసరం".

"ప్లీజ్ చెప్పండి".

"చెబితే ఏం చేస్తావ్?"

"ఆ డబ్బు నేనిస్తాను. ఎల్లుండి పెళ్ళికాబోతోంది నాకు. అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. నా జీవితాన్ని పాడు చెయ్యొద్దు. అతను ఆఫర్ చేసిన దానికి పది రెట్లు డబ్బిస్తాను. నన్ను విడిచిపెట్టేయండి" వినయంగా బ్రతిమాలింది.

"డబ్బు కోసం ఏ పనయినా చేస్తాను నేను. నిజమే కాని, నమ్మకద్రోహం చెయ్యలేను. నిన్ను తీసుకు వచ్చి అప్పగిస్తానని ఓ వ్యక్తికి మాటిచ్చాను. నువ్వు కోటి రూపాయలిచ్చినా ఆ మాట తప్పను."

"అతనెవరు?"

"త్వరలో నీకే తెలుస్తుంది. ముందు కారు ఆపు".

తల మీద పిడుగు పడ్డట్టయింది. అదిరిపోయింది. ఏం చెయ్యాలో అర్థం కాలేదు. గత్యంతరం లేక, చటుక్కున బ్రేక్ వేసి కారు ఆపింది మీనాక్షి.

"చేతులు పైకెత్తు". ఆజ్ఞాపిస్తున్నట్టు అన్నాడతను.

చేసేదిలేక చేతులు పైకెత్తింది ఆమె.

కోటు జేబులోంచి తాడు తీశాడు. ఆమె రెండు చేతులు కలిపి కట్టేశాడు. మరో జేబులోంచి నల్లటి గుడ్డ తీశాడు. ఆమె కళ్ళకు కట్టాడు.

"పక్క సీటులోకి జరుగు" అన్నాడతను.

అప్పటికే తన నిస్సహాయ స్థితి ఆమెకు అర్థమైపోయింది. గుండె బ్రద్దలైపోయింది. కళ్ళల్లోంచి నీళ్ళు వస్తున్నాయి. నీరసంగా పక్క సీటు మీదకు జరిగింది.

వెనక డోరు తెరిచాడు అతను. అతనుకారులోంచి కిందికి దిగాడు. 26–27 సంవత్సరాల

వయసుంటుంది. సన్నగా, పొడవుగా, ఆరడుగుల ఎత్తు ఉన్నాడు. మోకాళ్ళ క్రింది వరకు వేలాడుతున్న కోటు ధరించాడు. ఇంగ్లీషు పిక్చర్‌లోని డిటెక్టివ్‌లాగే ఉన్నాడు. గాగుల్స్ సవరించుకున్నాడు. డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. కారు స్టార్ట్ చేశాడు.

వెక్కి వెక్కి ఏడుస్తోంది మీనాక్షి. మధ్యలో ఓ క్షణం నిగ్రహించుకుంది. గొంతు సవరించుకుని "బ్రదర్!" అంది.

"షటప్! అలాంటి బంధుత్వాలు కలపకు. నాకు అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు లేరు. బంధువులంటే పరమ అసహ్యం నాకు" కర్కశంగా అన్నాడు.

మరోమారు తృళ్ళిపడింది. అంతలోనే తమాయించుకుంది. ధైర్యాన్నంతా కూడదీసుకుంది. "పోనీ, బంధుత్వం వద్దు. బిజినెస్ పద్ధతిలోనే మాట్లాడతాను. డబ్బు కోసం ఏ పని అయినా చేస్తానన్నారు మీరు. ఎంత డబ్బయినా యిస్తాను నేను. జీవితమంతా రుణపడి ఉంటాను. నన్ను విడిచిపెట్టేయండి... ప్లీజ్". అంది.

"సారీ! బేరం ఖాయమైపోయింది. కోటి రూపాయలిచ్చినా, మాట తప్పే మనిషిని కాను నేను". అంటూ కారును మరో రోడ్డు వైపుకు మళ్ళించాడు అతను!

17

పది ఎకరాల విశాలమైన స్థలంలో ఉంది సుభాష్ స్కూటర్స్ ఫ్యాక్టరీ. ముందు ఆఫీసు గదులు, తర్వాత ఫ్యాక్టరీ షెడ్‌లు, ఆపైన ఫారిన్ మోడల్లో కట్టిన పెద్ద బిల్డింగ్. ఫ్యాక్టరీ ధ్వనులు వినిపించకుండా– అందులో కొన్ని గదులు సౌండ్‌ప్రూఫ్ చేయబడ్డాయి.

అది సుభాష్ నివాస గృహం.

అగ్గి మీద నిలబడినట్టు ఉన్నాడు సుభాష్. శుభలేఖ వంక తీక్షణంగా చూశాడు. పళ్ళు పట పట కొరికాడు. పది ముక్కలుగా చించి విసిరేశాడు.

అతని పక్కనే ఓ యువతి నిలబడి ఉంది.

బంగారం రంగులో, అందమైన ముఖంతో, యవ్వన శోభలతో మెరిసిపోతోంది ఆమె. మోకాళ్ళ వరకు గౌను వేసుకుంది. వల లాంటి మేజోళ్ళు తొడుక్కుంది. హైహీల్సు బూట్సు, బాబ్డ్ హేర్- యూరోపియన్ యువతిలా ఉంది. 23– 24 ఏళ్ళుంటాయి. ఎంతో అందంగా, తీర్చిదిద్దిన రోమ్ శిల్పంలా ఉంది.

"డియర్! అవి శుభలేఖలు" అంది అనునయంగా.

"తెలుసు". విసుగ్గాఅన్నాడు సుభాష్.

"వాటిని చింపకూడదు".

"షటప్". గది ప్రతిధ్వనించేటట్టు అరిచాడు సుభాష్.

మౌనం వహించింది ఆమె.

అతనికి ఎదురు చెప్పే ధైర్యం లేదు. కోపం వస్తే, క్షణ– క్షణానికీ అతను రెచ్చిపోతాడని తెలుసు ఆమెకు. మౌనంగా, దీనంగా అతని ముఖం వంక చూస్తూ నిలబడిపోయింది.

తనలో తానే తమాయించుకున్నాడు సుభాష్. కోపాన్ని దిగమింగుకున్నాడు. కంఠాన్ని సున్నితపరచుకున్నాడు. "డార్లింగ్! నా క్షోభ నీ కర్థం కాదు. నా గుండెల్లో రంపాలు సుడులు తిరుగుతున్నాయి. నా రక్తంలో అగ్నిజ్వాలలు చెలరేగుతున్నాయి. నా మెదడు ఉడికిపోతోంది. సారీ డార్లింగ్! నన్ను నేను నిగ్రహించుకోలేను. నా ఆవేశానికి, ఆవేదనకు శాంతి కావాలి. నేను నిశ్చయించుకున్నదే సరియైన మార్గం. అందులోనే నాకు శాంతి లభిస్తుంది. నా మార్గంలో నన్ను వెళ్ళనియ్. నాకు అడ్డు రాకు. ఎదురు చెప్పకు" అన్నాడు దృఢంగా.

"నీ మంచి కోరి చెబుతున్నాను, డియర్!"

"నా ఆత్మకు శాంతి లభించినప్పుడే నాకు మంచి జరుగుతుంది. ఆ శాంతికి కొందరు ఆహుతి కావాలి. తప్పదు, సోఫియా డార్లింగ్!"

"తొందరపడుతున్నావ్, డియర్! తప్పుడు మార్గంలో వెళుతున్నావ్".

"మరో మార్గం లేదు. వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలి. అన్యాయాన్ని అన్యాయంతోనే ఎదుర్కోవాలి".

"ప్రతీకార వాంఛ మంచిదికాదు".

"షటప్. నీతులు బోధించకు".

"నీతి మాత్రమే కాదు, నిజాన్ని వివరిస్తున్నాను. కక్షతో ఎవరూ ఏమీ సాధించలేరు. ఏ సమస్యా పరిష్కారం కాదు".

మళ్ళీ రెచ్చిపోయాడు సుభాష్. కోపోద్రేకాలతో అరిచాడు. బూటుతో నేలను తన్నాడు.

అతని ఉద్రేకాన్ని అర్థం చేసుకుంది సోఫియా. అయినా నచ్చజెప్పాలనుకుంది.

ఆమె మూడ్ గమనించాడు. "సోఫీ! వెరీ సారీ!



ఇంతవరకు నువ్వు నన్ను అర్థం జేసుకోలేకపోయావు" అన్నాడు సుభాష్.

"అర్థంజేసుకున్నాను కనుకనే సహిస్తున్నాను...." ఇంకా ఏదో చెప్పబోయింది సోఫియా.

ఇంతలో యింటర్‌కామ్ బజర్ మోగింది. రిసీవరు అందుకున్నాడు "రిపోర్ట్". అన్నాడు సుభాష్.

"బాస్! మదన్ వచ్చాడు. మీనాక్షిని

తీసుకొచ్చాడు" అవతల నుండి వినిపించింది.

"గుడ్! ఎలా ఉంది?"

"ఏడుస్తోంది సార్!"

"నాకు కావలసింది అదే. బాగా ఏడవాలి. కుళ్ళి కుళ్ళి ఏడవాలి. ఏడ్చి ఏడ్చి గుండె పగిలి చావాలి, పాల్!"

"సార్....?" ఏదో అనబోయాడు.

"యస్. నేను కోరుకునేది అదే".

"మదన్ విషయం ఏం చెయ్యమంటారు?"

"అక్షరాలా లక్ష రూపాయలిచ్చి అతన్ని పంపించేయ్."

"ఓ. కే సార్!"

"ఆ తర్వాత మీనాక్షిని, డాక్టర్ లోహియాను తీసుకుని, నా సీక్రెట్ రూమ్‌కి రా" అన్నాడు సుభాష్.

"అలాగే సార్!" అన్నాడు పాల్.

"క్విక్". రిసీవర్ని విసిరి కొట్టినట్టు ఫోన్ మీద పెట్టాడు సుభాష్.

అతని ఉగ్ర రూపాన్ని చూసి, కంపించిపోయింది సోఫియా.

18

గది ప్రతిధ్వనించేటట్టు ఏడుస్తోంది మీనాక్షి. ఆమె కళ్ళకు గంతలున్నాయి. కన్నీళ్ళతో పూర్తిగా తడిసిపోయాయి.

ఆమె పక్కన ఓ యువకుడున్నాడు. మరుగుజ్జు మనిషిలా-పొట్టిగా, నల్లగా ఉన్నాడు.

స్టెతస్కోపు పట్టుకుని డాక్టర్ లోహియా నిలబడి ఉన్నాడు మరో వైపు.

ఓమారు పై నుండి క్రిందివరకు మీనాక్షిని చూశాడు సుభాష్. పళ్ళు పట పట కొరికాడు. "డాక్టర్! ఆమె గుండె పరీక్షించండి" అన్నాడు.

మీనాక్షి చెయ్యి పట్టుకున్నాడు లోహియా. నాడి పరీక్షించాడు. స్టెతస్కోపుతో ఆమె గుండెను పరిశీలించాడు. "షి ఈజ్ ఆల్‌రైట్". అన్నాడు.

"మీరు వెళ్ళండి. నా పిలుపు కోసం ఎదురు చూడండి".

లోహియా ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు.

"మీనాక్షీ!...."

"బ్రదర్...." కెవ్వున అరిచింది మీనాక్షి.

"నాన్‌సెన్స్. నువ్వు నా చెల్లివి కాదు, నేను నీ అన్నను కాను.... ఏడుపు కట్టిపెట్టు. నేనడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు".

కళ్ళకు గంతలున్నా- ఆ కంఠస్వరం విని, అతను తనను ట్రాప్ చేసి తీసుకొచ్చిన యువకుడు కాదని నిశ్చయించుకుంది మీనాక్షి. బలవంతంగా దుఃఖాన్ని దిగమింగుకుంది. గుండె నిబ్బరపరచుకుంది. "అడగండి" అంది.

"మోహన్‌తో ఎన్నాళ్ళ నుంచి పరిచయముంది నీకు?"

"చిన్నప్పటి నుండీ పరిచయమే".

"అతనితో ఎప్పటి నుంచి శారీరక సంబంధముంది?" కటువుగా ప్రశ్నించాడు.

మాట్లాడలేదు ఆమె.

"వెంట- వెంటనే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. లేకుంటే నీ చర్మం ఒలిచేస్తాను".

"చాలా రోజుల నుండి". అని, చటుక్కున వాంతి చేసుకుంది మీనాక్షి.

"ఎన్నో నెల గర్భం?"

ఉలిక్కిపడింది. !"గర్భమా? ఎవరికి?" అంది.


"నీకే..."

"నేను గర్భిణీనని ఎవరు చెప్పారు?" మళ్ళీ వాంతి చేసుకుంది.

"నువ్వు చేసుకున్న వాంతులే చెబుతున్నాయి."

"మై గాడ్! నాకు గర్భమా?" కంగారుగా రెట్టించింది.

"అన్నీ నీ తల్లి బుద్ధులే. ఇందులో ఆశ్చర్యపోవలసింది ఏమీ లేదు".



"ఎవరు మీరు? ఏమిటీ మీ వుద్దేశ్యం"

"పెళ్ళికాకుండానే పిల్లల్ని కనడం."- వికటంగా నవ్వు.

"మా మమ్మీకి పెళ్ళి కాకుండానే నేను పుట్టానా?"

"నీకంటే ముందొకడు పుట్టాడు".

"ఇంతవరకు నాకు తెలీదు".

"నీ బాబుకేతెలీదు. ఇక నీకేం తెలుస్తుంది?"

మౌనం వహించింది మీనాక్షి. దుఃఖం ముంచుకొచ్చింది.

"ఆల్‌రైట్. మోహనంటే నీకు యిష్టమేనా?" ప్రశ్నించాడు.

"చాలా యిష్టం".

"అతన్ని పెళ్ళి చేసుకుంటావా?"

"మీరు విడిచిపెడితే తప్పక చేసుకుంటాను".

"విడిచిపెడతాను. కాని, ఓ షరతు"- గద్దించాడు.

"ఏమిటది?"- ఆశగా అడిగింది.

"నేను చెప్పిన మాటలు నువ్వు తిరిగి పలకాలి.... అంతే"-

"మోహన్‌కి విరుద్ధంగా అయితే మాత్రం ఒక్క మాట కూడా చెప్పలేను".

"అతనికిగాని, మీ పెళ్ళికిగాని, నీ తల్లీదండ్రులకు గాని విరుద్ధంగా ఏమీ చెప్పవద్దు.... 'హలో, మమ్మీ! ఓ గంటలో వస్తాను'- అను".

"హలో, మమ్మీ! ఓ గంటలో వస్తాను". అంది మీనాక్షి.

డ్రాయర్ మీది టేప్ రికార్డర్ ఆన్ చేశాడు సుభాష్. "మళ్ళీ అను." అన్నాడు.

తిరిగి అవే మాటలు పలికింది మీనాక్షి.

"హలో, పాపా! వెడ్డింగ్ కార్డ్స్ యింకా వుండిపోయాయి. డిస్ట్రిబ్యూట్ చేసి వచ్చేస్తాను.... డోంట్ వర్రీ, పాపా- అను".

అతను చెప్పిన మాటలు తిరిగి చెప్పింది. ఆ మాటలు టేప్ మీద రికార్డ్ అవుతున్నాయి.

ఏమనడానికి, ఏమి చెయ్యడానికి తోచక మౌనంగా నిలుచుంది సోఫియా.

"హలో, మమ్మీ! చాలా పొద్దుపోయింది. ఈ రాత్రి మా ఫ్రెండ్ యింట్లో పడుకుంటున్నాను.... పొద్దుటే వచ్చేస్తాను. ప్లీజ్, పాపాకు కూడా చెప్పండి- అను"


అవే మాటలు మళ్ళీ పలికింది మీనాక్షి.

"హలో, పాపా!... కంగారు పడవద్దు. మీకు పుట్టిన బిడ్డనే నేను, వచ్చేస్తాను. పాపా! పెళ్ళయితే కొన్నాళ్ళ వరకు కనిపించనని నా ఫ్రెండ్సంతా పట్టుకుని విడిచి పెట్టడం లేదు. వాళ్ళ ముచ్చట కూడా తీరనివ్వండి. ఏర్పాట్లు బాగా చెయ్యండి. హైదరాబాదంతా ఆశ్చర్యపోవాలి.... మమ్మీ వచ్చేస్తున్నాను.... పాపా కమింగ్"...

ఇలాగే మరికొన్ని వాక్యాలు చెప్పించి. రికార్డ్ చేశాడు సుభాష్.

"పెళ్ళి టైమ్ వరకు నన్ను పంపరా?"

భళా రే చిత్రం



ఆకాశంలో హోమోసెక్స్‌వల్స్ పెళ్ళి

పాశ్చాత్య దేశాల్లో హోమోసెక్స్‌వల్సు (స్వజాతి సంపర్కులు) పెళ్లి చేసుకోవడం మామూలయి పోయింది. అయితే అందరు హోమోసెక్స్‌వల్సులా కాకుండా లాస్‌ఏంజెలస్ నగరానికి చెందిన స్టోన్‌గ్రేవ్, మైక్ అనే ఇద్దరు స్వలింగ సంపర్కులు ఒక హెలికాప్టర్ అద్దెకు తీసుకుని, ఆ హెలికాప్టర్‌లో తమతో పాటు చర్చిలో పనిచేసే ఫాదర్‌గార్ని కూడా వెంటబెట్టుకుని గత డిసెంబర్‌లో ఆకాశంలో ప్రయాణం చేస్తూ వివాహతంతు పూర్తి గావించారు.

– పి. వి. యల్

అనుమానంగా అడిగింది మీనాక్షి.

"టైమ్‌కి ముందే పంపిస్తాను. చాలా భయపడ్డావు నువ్వు. నీ ఆరోగ్యం పరీక్ష చేసి, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ యిస్తాడు డాక్టర్. ఆ తర్వాత వెళ్ళిపోవచ్చు".

"ఇంతకూ మీరెవరు?"

"నీ అన్నను మాత్రం కాదు" అని "పాల్! ఈ పిల్లను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళు". మరుగుజ్జు యువకుడికి ఆజ్ఞాపించాడు సుభాష్.

మళ్ళీ గొల్లుమంది మీనాక్షి. వెక్కి వెక్కి ఏడుస్తూ "నా పెళ్ళి ఆపుజెయ్యవద్దు. నా జీవితాన్ని నాశనం చెయ్యవద్దు. ప్లీజ్! మీకెంత డబ్బు కావాలో అడగండి– యిస్తాను". అంది.

పళ్ళు పట పట కొరికాడు సుభాష్. అతని ముఖం ఎర్రగా కందిపోయింది. కళ్ళల్లోంచి నిప్పులు కురిపిస్తూ "ఇడియట్! డబ్బుతో కొనగలవా నన్ను?మళ్ళీ డబ్బు మాట ఎత్తావో, నీ నాలుక కోసేస్తాను". అన్నాడు.

అతని ఉగ్రరూపాన్ని చూసింది సోఫియా. దీర్ఘంగా నిట్టూర్చింది. మీనాక్షిని తీసుకెళ్ళి పొమ్మన్నట్టు సంజ్ఞ చేసింది- పాల్‌కి.

మీనాక్షి చెయ్యి పట్టుకున్నాడు. ఆ గదిలోంచి తీసుకెళ్ళిపోయాడు పాల్.

సుభాష్ పక్కకు వచ్చింది సోఫియా. అతని భుజం మీద చెయ్యి వేసింది.

"డియర్! ఆ పిల్ల- ప్రాణాలు పోయేటట్టు ఏడుస్తుంటే నీకు జాలి కలగడం లేదా?" అంది.

"జాలి, దయ అనే శబ్దాలకు నా హృదయంలో స్థానం లేదు".

"ఆమె ఏం అపకారం చేసింది నీకు?"

మాట్లాడలేదు. కళ్ళెర్రజేస్తూ ఆమె వంక చూశాడు సుభాష్.

"ఆమె నీకు శత్రువా?"

"ఆమె రక్తం నాకు పరమ శత్రువు".

"ఇటీజ్ టూ మచ్. ఆమె రక్తం తాగుతావా?"

"షటప్". ఆగ్రహావేశాలతో వూగిపోయాడు సుభాష్.

"డియర్! ఆవేశపడవద్దు, ఆలోచించు. ఓ కన్నపిల్ల పెళ్ళి చెడగొట్టడం మహా పాపం".

"పాప పుణ్యాలు తెలియవు నాకు. నా గుండెల్లో మండుతున్న అగ్ని పర్వతాన్ని చల్లార్చుకోడానికి మరో మార్గం లేదు. నా రక్తనాళాలు తెగిపోకుండా వుండటానికి యింతకంటే వేరే దారి లేదు. గుండె పగిలి నేను చచ్చి పోకుండా వుండాలంటే, యిలాంటి సంఘటనలు జరిగితీరాలి. తప్పదు".

"అయితే ఆ పిల్ల జీవితం నాశనం చేస్తావా?"

'ఛెళ్'మని సుభాష్ చెయ్యి సోఫియా చెంప మీద మోగింది.

కోపంతో కంపించిపోయింది సోఫియా. బుగ్గ కందిపోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఎదురు చెప్పే కొద్దీ అతను రెచ్చిపోతాడని తెలుసు ఆమెకు. అయినా, కోపాన్ని అణుచుకోలేక పోయింది. "నువ్వు చేస్తున్నది తప్పని చెప్పడం కూడా తప్పేనా?" అంది.

"ఛెళ్' మరోసారి అతని చెయ్యి ఆమె చెంప మీద పడింది.

కోపంతో బుసలుకొట్టింది. నోరు విప్పి ఏదో అనబోయింది.

ఆమె నోరు మూశాడు సుభాష్. అమాంతంగా ఆమెను పైకెత్తాడు. పక్క గదిలోకి తీసుకెళ్లాడు దభాలున తలుపు వేశాడు!!!

19

సుభాష్ శరీర తత్వం బాగా తెలుసు సోఫియాకు. అతనిలో ఉద్రేకం కలిగితే ఎదుటివారిని విపరీతంగా హింసిస్తాడు. లేదా తనను తాను హింసించుకుంటాడు. అప్పటికిగాని అతనిలోని ఆవేశం చల్లారదు.

ఒక్కోసారి సోఫియాను చిత్రహింసలు పెడతాడు- భరిస్తుంది. ఒక్కోసారి ఎదురు తిరిగి అతన్ని కొడుతుంది, తన్నుతుంది, ఒళ్ళు హూనం చేస్తుంది- సహిస్తాడు, మౌనం వహిస్తాడు. ఆవేశం చల్లారగానే క్షమార్పణలు కూడా కోరుకొంటాడు.

మామూలు సమయాల్లో ఎంత సౌమ్యంగా ఉంటాడో, కోపం వచ్చినప్పుడు అంత దుర్మార్గునిగా మారిపోతాడు సుభాష్.

అతని శరీరానికి మాలిష్ చేసి, కోపాన్ని తగ్గించి అతనితో సుఖాలు అనుభవించడం కూడా సోఫియాకు అలవాటైపోయింది.

అందుకే- గదిలోకి రాగానే ఎదురు తిరిగింది సోఫియా. పిడికిళ్ళు బిగించి, అతని గుండెల మీద దబ- దబా బాదింది. శక్తికొద్దీ అతని భుజాల మీద కొట్టింది. విసురుగా అతన్ని మంచం మీదకు తోసింది

ఫోమ్ బెడ్ మీద వెల్లకిలా పడ్డాడు సుభాష్.

మెరుపులా ఎగిరి అతని మీదకు దుమికింది సోఫియా. తన కాళ్ళతో అతని కాళ్ళు బంధించింది. తలతో అతని తలకు ఢీకొట్టింది.

అదిరిపోయాడు సుభాష్. ఆమెను పక్కకు తోశాడు. ఇద్దరూ ఉండచుట్టుకుని ఒకరి మీద మరొకరు పడ్డారు. పరుపు మీద అటూ- యిటూ దొర్లారు. ఒకరినొకరు తన్నుకున్నారు, గుద్దుకున్నారు.

తర్వాత, తన బిగి కౌగిలిలో ఆమెను బంధించేశాడు సుభాష్.

* * *

"డియర్!"

"యస్ డార్లింగ్!"

"నిన్ను ప్రేమించాను. నా దేశం విడిచిపెట్టాను. నీతో వచ్చేశాను- కేవలం నీ కోసం.... కాని, కొన్ని కొన్ని సమయాల్లో రాక్షసుడిలా తయారవుతున్నావు నువ్వు. చాలా క్రూరంగా ప్రవర్తిస్తున్నావు...."

"సారీ డార్లింగ్! ఎంత ప్రయత్నించినా నా ఆవేశాన్ని అణుచుకోలేకపోతున్నాను. అనవసరంగా నిన్ను పీడిస్తున్నాను. ఉద్రేకం చల్లబడ్డాక చింతిస్తున్నాను. సో సారీ".

"ఈ చిత్రహింసలు భరించలేను. నీ ఒళ్లో చచ్చిపోతాను. ఐయాం హెల్ప్‌లెస్".

"నో డార్లింగ్! త్వరలోనే నా మనసుకు శాంతి లభిస్తుంది. మనం ప్రశాంతమైన జీవితం

గడుపుతాము. ఆ క్షణాల కోసం ఎదురు చూడు."

"అంతవరకు ఈ చిత్రహింస తప్పదా?"

"తప్పదేమో డాళింగ్".

"ఓ ప్రశ్న అడగనా?"

"అడుగు" సంసిద్ధుడై అన్నాడు.

"ఇండియా వచ్చిన తర్వాత నువ్వెందుకిలా మారిపోయావు? ఎందుకింత క్రూరంగా ప్రవర్తిస్తున్నావ్?? దీనికి కారణమేమిటి???"

సోఫియా ప్రశ్నలు విని కొన్ని క్షణాలు మౌనం వహించాడు సుభాష్. మంచం మీద లేచి కూర్చున్నాడు. నెమ్మదిగా తన కథ వివరించాడు.

"సోఫియా డార్లింగ్! నువ్వు అడిగిన ప్రశ్నలకు ఎప్పుడో నేను సమాధానాలు చెప్పి ఉండవలసింది.

"నా తల్లి ఎవరో, తండ్రి ఎవరో తెలియదు.



ఇండియాలో, పాండిచేరిలో పుట్టాను. ఓ ఆయా దగ్గర పెరిగాను. 22 సంవత్సరాల వయసులో యింజనీరింగ్ పాసయ్యాను. ఆయా నన్ను ఫ్రాన్స్ పంపించింది. ఓ సంవత్సరం వుండి అక్కడ నుండి జపాన్ వెళ్లాను. జర్మనీలో ఆరు నెల్లు ఉన్నాను. అమెరికా అంతా తిరిగాను. ఇంగ్లాండు వచ్చాను. అక్కడ నీతో పరిచయం అయింది. కొంతకాలం గడిపాము. తర్వాత సంగతి నీకు తెల్సు".

"ఇండియా వచ్చేయమని ఉత్తరం రాసింది ఆయా. మనిద్దరం యిండియాకు వచ్చేశాము. పాండిచేరీ వెళ్ళి ఆయాను కలుసుకున్నాము. ఆమె చావు బ్రతుకుల్లో ఉంది. చనిపోయే ముందు కొన్ని వివరాలు చెప్పింది నాకు.

"నా తల్లి ఎవరో ఆయాకు కూడా తెలీదు. కాని, నా తండ్రి తెలుసు. నన్ను సంరక్షిస్తున్నందుకు-ఆయాకు, నాకు సరిపడే డబ్బు ఆయనే పంపేవారట. ఇంజనీరింగ్ చదవడానికి, విదేశాలు తిరగడానికి ఆయనే ఇచ్చారట. నా పేరిట పాండిచేరీ బ్యాంక్‌లో 10 లక్షల రూపాయలు వేసి, ఆ డబ్బుతో హైద్రాబాదులో స్కూటర్స్ ఫ్యాక్టరీ ప్రారంభించమని ఆదేశించారట. ఆయాను కూడా తీసుకుని హైద్రాబాద్ రమ్మని, పంచామృతం హోటల్లో బసచేయమని చెప్పారట.

"ఇంతవరకు వివరించి కన్నుమూసింది ఆయా. నా తండ్రి పేరేమిటో, ఎలా ఉంటారో, ఎక్కడ ఉంటారో చెప్పే సమయం కూడా లేకపోయింది ఆమెకు.

"ఆయాకు దహన సంస్కారాలు చేశాము. బ్యాంక్‌లోంచి డబ్బు తీసుకున్నాము. ఇద్దరం కలిసి హైద్రాబాద్ వచ్చాము. పంచామృతం హోటల్లో బస చేశాము. స్కూటర్స్ ఫ్యాక్టరీ వివరాలు సేకరిస్తున్నాము.

ఇంతలో ఓ ఫోన్ వచ్చింది. 'పాండిచేరీ నుంచి తెచ్చిన 10 లక్షలు బ్యాంక్‌లో వేసి ఉంచు. స్కూటర్స్ ఫ్యాక్టరీకి కోటి రూపాయిలు అప్పు కావాలని గవర్నమెంటును అడుగు. అప్పుకు సంబంధించిన ఫార్మాలిటీలు పూర్తిచేసి రెండు నెలలు ప్రయత్నించు. తర్వాత, పరిస్థితి నీకే అర్థమవుతుంది' అని ఎవరో ఫోన్‌లో చెప్పారు.

"నా క్వాలిఫికేషన్‌ల వల్లనో, ఆయన చేసిన ప్రయత్నాల వల్లనో నెలా పదిహేను రోజులకు కోటి రూపాయల అప్పు శాంక్షనయింది. మిషనరీ తెప్పించాము. ఫ్యాక్టరీ కట్టాము. రన్నింగ్ కండిషన్‌లో పెట్టాము. వారానికి, పదిరోజులకు ఆ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేస్తూనే ఉన్నాడు. సలహాలు యిస్తూ సహకరిస్తూనే ఉన్నాడు.

"కాని, ఆయనెవరో ఎప్పుడూ చెప్పలేదు. పబ్లిక్ టెలిఫోన్ బూత్‌ల నుండి ఫోన్ చేస్తుండటం వల్ల ఆయన ఫోన్ నంబర్‌గాని, అడ్రసుగాని తెలియలేదు.

"మూడు నెలల క్రితం ఆయన దగ్గర నుండి ఓ ఫోన్ వచ్చింది".

"నీ తండ్రి నీ అభివృద్ధి కోరుతున్నాడే తప్ప, నీ ఎదుటకు వచ్చి, మాట్లాడలేక పోతున్నాడు. గుండెలకు అదుముకుని నిన్ను కౌగిలించుకోలేక పోతున్నాడు. 25 సంవత్సరాల క్రితం అతను చెయ్యని నేరానికి శిక్షింపబడ్డాడు. నీ కోసం జైల్లోంచి పారిపోయాడు. పరోక్షంగా నిన్ను సంరక్షిస్తూ, యిప్పటివరకూ అజ్ఞాత వాసంలోనే ఉన్నాడు.... నీ తండ్రి అపఖ్యాతిపాలు కావడానికి ముఖ్య కారకులు దీపాదేవి, పరిమళ, విశాలాక్షి, జయరాజ్, గురూజీలు.... నీ తండ్రి మీద నీకు ఏమాత్రం గౌరవమున్నా ఆ ఐదుగురు దుర్మార్గుల మీద కక్ష తీర్చుకో. బతికి ఉండగానే వాళ్ళకు నరకాన్ని చూపించు. కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ, గుండెలు పగిలి చచ్చేటట్లు చెయ్యి. నీ తండ్రికి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకో- అని ఎన్నెన్నో విషయాలు చెప్పారు ఆయన.

"ఆనాటి నుండి నాలో అగ్నిజ్వాలలు చెలరేగాయి. నా మనసును, మస్తిష్కాన్ని దహించివేస్తున్నాయి. ఆ ఐదుగుర్నీ, వారి తాలూకు రక్త సంబంధీకుల్ని చిత్రహింసలు పెట్టి హతమార్చేంత వరకు నా ఆత్మకు శాంతి లభించదు. డార్లింగ్! చివరిసారిగా చెబుతున్నాను- నా మార్గానికి అడ్డు రాకు. వచ్చావో నిన్ను కూడా వాళ్ళ లిస్టులో చేరుస్తాను. నీ తలబద్దలు కొట్టేస్తాను".

సుభాష్ మాటలు విని స్తంభించిపోయింది సోఫియా.

అతణ్ణి ఆ టైములో కవ్వించగల ధైర్యం లేదామెకి.

20

రాత్రి పన్నెండు గంటలయింది.

విశాలాక్షి, గురూజీలు రెండు ఫోన్‌ల దగ్గర కూర్చున్నారు. అప్పటికే ఎంతోమందికి ఫోన్‌లు చేశారు. ఎవరినడిగినా 'మీనాక్షి వచ్చి, శుభలేఖ యిచ్చి, వెళ్ళిపోయింది' అనే చెప్పారు. మోహన్‌కి ఫోన్ చేస్తే, 'ఉదయం మాట్లాడింది. తర్వాత ఫోన్ చెయ్యలేదు' అన్నాడు.

క్షణాలు, నిముషాలు గడుస్తున్నకొద్దీ ఆరాటం ఎక్కువయింది విశాలాక్షికి.

లోలోపల కంగారుపడుతున్నాడు గురూజీ. కాని, తాను అధైర్యపడుతున్నట్లు గ్రహిస్తే భార్య గొల్లుమంటుందని గంభీరంగా ఉన్నాడు.

"ఇంతవరకూ అమ్మాయి ఎక్కడుందో, ఏం చేస్తున్నదో అర్థం కావడం లేదు. నాకేదో భయంగా ఉంది. పోలీసులకు రిపోర్టు చెయ్యండి". గద్గద స్వరంతో అంది విశాలాక్షి.

లేని నవ్వు తెచ్చుకున్నాడు గురూజీ. చిన్నగా నవ్వాడు. "అమ్మాయి చిన్నపిల్ల కాదు- ఎమ్మే చదువుతోంది. ఎవరూ ఎత్తుకు పోరు.

అనవసరంగా పోలీసు రిపోర్ట్ ఇచ్చి, పదిమంది నోట్లోను పడటం మంచిదికాదు. ఎక్కడో కారు ట్రబులిచ్చి ఉంటుంది. చూస్తూ ఉండు- వచ్చేస్తుంది" అన్నాడు.

"కారు ట్రబులిచ్చినా, తనకే కష్టం వచ్చినా- కనీసం, ఫోనయినా చెయ్యొచ్చుగా...."

విశాలాక్షి యింకా ఏదో అనబోతుండగా ఫోన్ మోగింది. రిసీవరు అందుకున్నాడు గురూజీ "హలో!" అన్నాడు.

"హలో, పాపా!" అవతలి నుండి మీనాక్షి కంఠం వినిపించింది.

"హలో, మీనా! ఎక్కడున్నావమ్మా? మీ అమ్మ నీ గురించి బెంగపెట్టుకుంది".

"డోంట్ వర్రీ పాపా! ఓమారు రిసీవరు మమ్మీకివ్వండి".

తృప్తిగా శ్వాస పీల్చుకున్నాడు. "ఇదో, మీనా ఫోను". అంటూ, రిసీవరు విశాలాక్షి కిచ్చాడు గురూజీ.

"హలో మీనా! ఎక్కడి నుంచి మాట్లాడుతున్నావ్?" ప్రశ్నించింది విశాలాక్షి.

"ఓ ఫ్రెండ్ యింట్లోంచి మాట్లాడుతున్నాను మమ్మీ! ఇప్పటికే అర్ధరాత్రి గడిచిపోయింది. ఈ రాత్రి యిక్కడే పడుకుని, ప్రొద్దుటే వచ్చేస్తాను".

"నాకేదో భయంగా ఉందమ్మా!"

"డోంట్ వర్రీ మమ్మీ! ఉదయం వస్తానని పాపాకు కూడా చెప్పు. గుడ్‌నైట్".

అవతలి వైపు రిసీవరు పెట్టేసినట్టు క్లిక్ అన్న శబ్దం వచ్చింది.

"ఏమంటుంది మీనా?" ప్రశ్నించాడు గురూజీ.

"ఓ ఫ్రెండ్ యింట్లో పడుకొని, ఉదయం వస్తుందట."

"అమ్మాయికేమీ భయంలేదు. రాకెట్‌కంటే స్పీడయింది. బాంబుకంటే ప్రమాదమయింది. ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. ఎక్కడ పడుకున్నా ఫర్వాలేదు. నువ్వు కూడా కాస్సేపు నిద్రపో". అన్నాడు గురూజీ.

కాని, ఆ రాత్రి యిద్దరికీ నిద్ర పట్టలేదు.

21

ఉదయం ఎనిమిది గంటలయింది.

విశాలాక్షి, గురూజీలు మీనాక్షి కోసం ఎదురు చూస్తున్నారు. ఇంతలో ఫోన్ మోగింది. రిసీవరు అందుకుంది విశాలాక్షి. "హలో!" అంది.

"హలో, మమ్మీ! ఓ గంటలో వచ్చేస్తున్నాను". అవతలి నుండి మీనాక్షి కంఠం వినిపించింది.

"త్వరగా రా. నీ కోసం కళ్ళు కాయలు కాసిపోయాయి".

"కంగారుపడకు మమ్మీ; వచ్చేస్తాను". అంది మీనాక్షి.

మధ్యాహ్నం రెండు గంటలకు ఫోన్ మళ్ళీ రింగయింది.

రిసీవరు అందుకున్నాడు గురూజీ. "హలో!" అన్నాడు.

"హలో పాపా! వెడ్డింగ్ కార్డ్సు కొద్దిగా మిగిలిపోయాయి. అవి కూడా పంచిపెట్టి, వచ్చేస్తాను". అంది మీనాక్షి.

"ఎక్కడి నుండి మాట్లాడుతున్నావ్?" కంగారుగా ప్రశ్నించాడు గురూజీ.

"ఒక చోట నుండి కాదు పాపా! ఫోన్ దొరికిన ప్రతి చోట నుండీ మీకు చేస్తూనే ఉన్నాను".

"త్వరగా రా."

"కమింగ్ పాపా!"

ఫోన్ కట్ అయింది.

ఒకరి ముఖాలు మరొకరు చూస్తూ కూర్చున్నారు విశాలాక్షి-గురూజీలు.

అప్పటికే చాలామంది బంధువులు వచ్చారు. మీనాక్షి గురించి వాళ్ళు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం కష్టమయిపోతోంది. పెళ్ళి ఏర్పాటులన్నీ పూర్తయ్యాయని చెప్పారు గుమాస్తాలు.

రాత్రి తొమ్మిది గంటలయింది.

ఫోన్ గణ-గణ మోగింది.

రిసీవరు అందుకోబోయింది విశాలాక్షి. మెరుపులా అందుకున్నాడు గురూజీ.

"హలో పాపా!"

"మీనా! ఏమిటమ్మా? ఎక్కడున్నావ్? ఏం చేస్తున్నావ్? ఇంటికి రావేం?" కోపంగానే అన్నాడు గురూజీ.

"కమింగ్ పాపా! నా గురించి ఏమీ కంగారు పడవద్దు. హాయిగా ఉన్నాను. పెళ్ళి అయ్యాక మళ్ళీ కొన్నాళ్ళు కనిపించనని మా ఫ్రెండ్సంతా పట్టుకుని విడిచిపెట్టడం లేదు నన్ను. వాళ్ళ ముచ్చట కూడా తీరనివ్వండి. ఈ రాత్రి వాళ్ళతో గడిపేస్తాను. ఉదయం వచ్చేస్తాను".

"రేపే నీ పెళ్ళి".

"గుర్తుంది, పాపా! ఏర్పాటులన్నీ గ్రాండ్‌గా చెయ్యండి గుడ్‌నైట్"

రిసీవరు ఫోన్ మీద పెట్టేసిన శబ్దం వినిపించింది.

దీర్ఘంగా నిట్టూర్చాడు గురూజీ.

అతని ముఖంలోకి దీనంగా చూసింది విశాలాక్షి.

ఏం సమాధానం చెప్పాలో అర్థంగాక తల పక్కకు తిప్పుకున్నాడు గురూజీ.

22

అది పెళ్ళి రోజు.

ఏర్పాటులన్నీ జరిగిపోయాయి. అందరూ హడావిడిగా తిరుగుతున్నారు.

ఉదయం పది గంట లయింది.

మీనాక్షి దగ్గర నుండి ఫోన్ వచ్చింది. "కమింగ్ పాపా!" అని పెట్టేసింది.

మరో గంటకు మళ్ళీ రింగ్ అయింది. "వస్తున్నా మమ్మీ!" అంది.

రెండు గంటలకు ఒకసారి, ఆరు గంటల సమయంలో మరోసారి మీనాక్షి దగ్గర నుండి ఫోన్‌లు వచ్చాయి.

"మీనా! ఎక్కడున్నా, అర్జంటుగా వచ్చెయ్. లేదా, నన్ను రమ్మంటావా?" బాధగా, కోపంగా, ఆందోళనగా అన్నాడు గురూజీ.

"వచ్చేస్తున్నా పాపా! డోంట్‌వర్రీ. మీకు పుట్టిన బిడ్డనే నేను. మీ రక్తమే నాలో ప్రవహిస్తోంది. 'లా' ప్రకారం, టైమ్ ప్రకారం అన్నీ జరిపేస్తాను. మోహన్ నా గురించి కలవరిస్తుంటాడు. అతనికి ఫోన్ చేసి

నదియద్‌వాలా చిత్రంలో
అనిల్- మీనాక్షి



భారతీయ చలన చిత్ర పరిశ్రమలో టాలెంట్‌ను అంతగా పట్టించుకోని వారిలో చిత్ర నిర్మాత గఫార్‌భాయ్ నదియద్‌వాలా ఒకరు. అనిల్‌కపూర్, మీనాక్షిశేషాద్రిల కలయికతో నదియద్‌వాలా 'ఘర్ హోతో ఐసా' చిత్ర నిర్మాణాన్ని చేపట్టారు. ఇదిట్లా వుండగా, భారతీయ నటీనటులే కాకుండా పాకిస్తాన్, బంగ్లాదేశ్- నటీనటుల కలయికతో ఒక చిత్రాన్ని నిర్మించాలని తలపెట్టాడట గఫార్‌భాయ్. కాని చిత్రం యింకా ఖరారు కాలేదట. నదియద్‌వాలా చేసే ఈ సాహసం విఫలం కాదన్న నమ్మకాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. రాజ్‌సిప్పీ, ఇస్మాయిల్ షరాఫ్‌ల దర్శకత్వంలో మరో రెండు చిత్రాలు ఖరారు చేయవలసి వుందట. మరి పాక్, బంగ్లాదేశ్ నటీనటులతో నిర్మించే చిత్రం ఎప్పుడు ఖరారు అవుతుందో? నటీనటులెవరో సస్పెన్స్‌గా వుంచుతున్నారు చిత్రరంగ ప్రముఖులు.

-తిలక్

రమ్మనంది. అర్ధ గంటలో మీ ఎదుట ఉంటాను నేను."

కూతురు ప్రవర్తనమీద అనుమానం కలిగినా, ఆమె చెప్పిన చివరి మాటలు వినేసరికి మళ్ళీ నమ్మకం కలిగింది గురూజీకి.

ఇంతలో జయరాజ్ అతని పక్కకు వచ్చాడు. "చూడు గురూ! బంధు మిత్రులు, స్టూడెంట్సు, ప్రొఫెసర్లు, పురోహితులు-అంతా వచ్చేశారు. పెళ్ళి కూతురు యిప్పటి కింకా రాలేదు. ఎక్కడుందో, ఏం చేస్తున్నదో అర్థం కాదు" అన్నాడు.

"ఇప్పుడే ఫోన్ చేసింది. బయలు దేరింది. అర్ధ గంటలో యిక్కడ ఉంటానంది. మోహన్‌కి ఫోన్ చేసి పిలిపించు" అన్నాడు ధైర్యంగా గురూజీ.

రిసీవరు అందుకున్నాడు జయరాజ్. తన యింటి నెంబర్‌కు డయిల్ చేశాడు. "హలో" అన్నాడు.

"హలో డాడీ!" అవతలి నుండి మోహన్ కంఠం వినిపించింది.

"మీనాక్షి యిప్పుడే ఫోన్ చేసింది. వచ్చేస్తున్నది. మన వైపు బంధువులు, మిత్రులు, నీ స్నేహితులు - అంతా వచ్చారు. నువ్వు కూడా బయలుదేరి రా" అన్నాడు జయరాజ్.

"ఓకే, డాడీ బయలుదేరుతున్నాను. మీనా వచ్చేలోపునే అక్కడ ఉంటాను".

"త్వరగా రా." రిసీవరు పెట్టేశాడు జయరాజ్.

రాత్రి ఏడు గంటలయింది.

రంగు రంగుల ఎలక్ట్రిక్ దీపాలతో, బంధు మిత్రులతో కళకళలాడుతోంది పెళ్ళి పందిరి. కొందరు టిఫిన్‌లు తింటున్నారు. మరికొందరు కూల్‌డ్రింకులు తాగుతున్నారు.

శ్రావ్యంగా వినిపిస్తోంది సన్నాయి.

మంత్రాలు ప్రారంభించారు పురోహితులు.

వధూవరుల తల్లి దండ్రులతో పాటు, యిరు పక్షాల బంధు మిత్రులూ మీనాక్షి, మోహన్‌ల కోసం ఎదురుచూడ నారంభించారు.

23

వేటకు బయలు దేరుతున్న సింహంలా హుషారుగా ఉన్నాడు మదన్. ఇంగ్లీషు పిక్చర్స్‌లోని డిటెక్టివ్‌లా చక్కగా అలంకరించుకున్నాడు. గ్లాసులోని బ్రాందీ గడగడ తాగేశాడు. సిగరెట్టు వెలిగించాడు. గట్టిగా రెండు దమ్ములు లాగాడు. రింగులు- రింగులుగా పొగ విడుస్తూ, అద్దం ముందు నిలుచున్నాడు. తన డ్రస్సును పరీక్షగా చూసుకున్నాడు. తృప్తిగా చిరునవ్వు నవ్వుకున్నాడు.

ఇంతలో కాలింగ్‌బెల్ మోగింది.

"కమిన్" అన్నాడు.

బాణంలా దూసుకు వచ్చింది ఓ యువతి. సలక్షణమైన కులానికి చెందిన ఆడబడుచులా ఉంది. ముఖానికి పసుపు, పెద్ద కుంకుమబొట్టు, చేతులకు గాజులు, ఒంటినిండా నేత చీర - ఎంతో నిరాడంబరంగానూ, అందంగానూ ఉంది.

గదిలోకి రాగానే రెండు చేతులు మదన్ భుజాలమీద వేసింది. అతని తల కిందకు వంచి చటుక్కున ముద్దు పెట్టుకుంది.

"ఇప్పుడు టైమెంత అయింది?" ప్రశ్నించాడు మదన్.

"ఏడు దాటింది" సమాధాన మిచ్చింది ఆమె.

"పన్నెండు తర్వాత రమ్మన్నాను. ఇప్పుడు ఎందుకొచ్చావ్?"

"రాకూడదా?"

"నువ్వు రావడం నాకు అభ్యంతరం కాదు, ఊర్వశీ డార్లింగ్! కాని, సూర్యుడు అస్తమించగానే నాకు ఎన్నెన్నో పనులుంటాయి. అవన్నీ పూర్తి చేసుకుని యింటికి వచ్చేసరికి అర్ధ రాత్రి దాటిపోతుంది."

"ప్రతి దినం పన్నెండు దాటిన తర్వాతే బయలు దేరుతున్నాను. దారిలో పోలీసుల పోరు ఎక్కువైపోతోంది. వాళ్ళకు పది-యిరవై యిస్తున్నే ఉన్నాను. అయినా వాళ్ళ డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతోంది!" అంది ఊర్వశి.

"వాళ్ళనుండి తప్పించుకోవాలని, నా పనులకు అంతరాయం కలిగిస్తావా?"

"నీతో పని ఉండే వచ్చాను. ఏడు గంటలు దాటితే నువ్వు బైట కెళ్ళిపోతావ్. అలసిపోయి అర్ధరాత్రి పూట వస్తావ్. అప్పుడు చెప్పడం బాగుండదు. అందుకే ముందుగా వచ్చాను."


"ఏమిటి సంగతి?"

"నువ్వొక సహాయం చెయ్యాలి."

"చెప్పు. ఏం కావాలి?"

"డబ్బు"

ఊర్వశి ఎప్పుడూ నోరు తెరిచి డబ్బు అడగలేదు. ప్రతిరోజు తనే వండో, రెండు వందలో యిస్తున్నాడు. లోటు లేకుండా కుటుంబం గడిచిపోతున్నదని ఎన్నోసార్లు చెప్పింది. అలాంటిదానికి అంత అర్జంటుగా డబ్బు అవసరం



ఎందుకు వచ్చిందో అతనికి అర్థం కాలేదు. "ఎంత?" అని అడిగాడు.

"చాలా కావాలి" చెప్పలేక తల వంచుకుంది.

"మొహమాట పడొద్దు. అవసరమైతే నీ కోసం నోట్లయినా ప్రింటు చేస్తాను. బ్యాంకులయినా కొల్లగొడతాను. చెప్పు, ఎంత కావాలి?"

మదన్ మూర్ఖుడు, మొరటు మనిషి - అని బాగా తెలుసు ఊర్వశికి. "మదన్! ఒక ప్రామిస్ చెయ్" అంది.

"ఏమిటి?"

"డబ్బు అడుగుతున్నానని నువ్వు చులకనగా చూడొద్దు. అపార్థం చేసుకొవద్దు."

చిన్నగా నవ్వాడు మదన్. "నిన్ను అర్థం జేసుకోలేదు యింతవరకు నేను. ఇహ, అపార్థానికి తావెక్కడుంది? నేనేకాదు - బ్రహ్మ కూడా నిన్ను అర్థం చేసుకోలేడు. అసలు విషయం చెప్పు. వంద కావాలా, వెయ్యా. పదివేలా?" అన్నాడు.

"లక్ష..." స్పష్టంగా అన్నది ఊర్వశి.

ఉలిక్కిపడ్డాడు మదన్. "లక్షా?" రెట్టించాడు.

"ఔను."

రెండు రోజులక్రితం సుభాష్ దగ్గర లక్ష రూపాయల కిరాయికి ఒప్పుకున్నాడు. మీనాక్షిని తీసుకెళ్ళి అప్పగించాడు. పాల్ డబ్బు యిచ్చాడు. ఇంటికి వచ్చి లెక్క పెడితే ఎనభై వేలే ఉన్నాయి. ఆ డబ్బుతో టోరర్ కారు కొన్నాడు.

అయినా ఊర్వశికి సహాయం చెయ్యడానికే నిశ్చయించుకున్నాడు. "లక్ష రూపాయలు దేనికి?" అని అడిగాడు.

"మా చెల్లెలు మల్లిక పెళ్ళికి."

"మీ చెల్లికి పెళ్ళా?" విచిత్రంగా ప్రశ్నించాడు.

"ఔను. సంబంధం కూడా కుదిరింది."

"నువ్వు చేసుకోకుండా మీ చెల్లికి పెళ్ళి చేస్తావా?"

"నన్నెవరు చేసుకుంటారు?"

"ఊర్వశీ డార్లింగ్! నిన్ను నువ్వు తక్కువ అంచనా వేసుకోకు. బుద్ధిమంతురాలివి, అందగత్తెవు. ఎవరైనా చేసుకుంటారు."

"నువ్వు చేసుకుంటావా?" సూటిగా ప్రశ్నించింది.

"నేనా?" చిన్నగా నవ్వాడు మదన్. "నేను గూండాను. రౌడీని. దొంగని. అవసరమైతే హత్యలు కూడా చేస్తాను. నా జీవితానికి గ్యారంటీ లేదు. ఏ క్షణంలోనైనా పోలీసులు తీసుకుపోవచ్చు నన్ను. లేదా, ఎవరైనా హత్య చెయ్యవచ్చు. నన్ను మరచిపో డార్లింగ్!"

"నా జీవితం కూడా అంతే. నేను వ్యభిచారినని చాలామందికి తెలుసు. సంఘంలో నాకు గౌరవం లేదు. పోలీసులనుండి తప్పించుకునే మార్గం లేదు. ఎవరినైనా పెళ్ళి చేసుకుంటే, పాత ప్రియులకు కోపం వస్తుంది. అతన్ని, నన్ను బజారున పెడతారు. చంపి పాతరేస్తారు."

కొన్ని క్షణాలు మౌనం వహించాడు మదన్. "ఊర్వశీ! నువ్వు చెప్పిన పాయింట్సు నాకు అర్థం కావడం లేదు. నువ్వు పబ్లిక్‌గా వ్యభిచారం చేస్తున్నావు. డబ్బు యిచ్చిన వాళ్ళకు నీ శరీరం అప్పగిస్తున్నావు. ఇహ, ఎవరికైనా నీమీద కోప మెందుకు ఉండాలి?" అన్నాడు.

"ఈ సంఘంలో కొంతమందికి నాలాంటివాళ్ళు కావాలి. పిలిస్తే పలికేటట్టు అందుబాటులో ఉండాలి. వాళ్ళ అవసరాలు తీర్చాలి. వాళ్ళు నన్ను పెళ్ళి చేసుకోరు. మరొకరు చేసుకుంటే సహించలేరు. కక్షగట్టి ప్రాణాలు తీస్తారు."

లోకజ్ఞానం తక్కువ మదన్‌కి. ఇలాంటి విషయాలు ఆలోచించే ఓపిక కూడా లేదు. ఆలోచించినా అర్థం జేసుకోలేడు. ఏ సమస్యనూ సీరియస్‌గా తీసుకోడు. "ఆల్‌రైట్. అసలు విషయం చెప్పు. నీ చెల్లి పెళ్ళికి లక్ష రూపాయ లెందుకు?" అడిగాడు.

"మల్లిక బి. ఏ. చదువుకుంది. దానికి నిశ్చయించిన అబ్బాయి ఎమ్.బి.ఏ. చదువుకున్నాడు. తనకు ఓ ఉద్యోగం యిప్పించమన్నాడు. అది ఓ మంత్రిగారి చేతుల్లో ఉంది. ఆయన సెక్రటరీని కలుసుకున్నాను. మంత్రిగారికి లక్ష, తన కొరక ఐదు వేలు యిచ్చి, మూడు రాత్రులు నా శరీరాన్ని సంతర్పణ చెయ్యమన్నాడు. చెల్లి పెళ్ళి కోసం జాగ్రత్త చేసిన ఐదు వేల రూపాయలు నా దగ్గర ఉన్నాయి. నా శరీరాన్ని మూడు రాత్రులు కాదు - మూడు వందల రాత్రులయినా సరే మంత్రిగారికీ, ఆయన మిత్రులక్కూ సంతర్పణ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను... ఇహ, లక్షరూపాయలు కావాలి".

ఆమె మాటలు వినేసరికి తల తిరిగిపోయింది మదన్‌కి. ఓ పెగ్గు బ్రాందీ గ్లాసులో వేసుకున్నాడు. సోడా కలుపుకోకుండా ఒక్క గుక్కలో తాగేశాడు. "ఆ మంత్రి పేరు, అడ్రసు చెప్పు. వారం రోజుల్లో లక్ష రూపాయ లిస్తాను నీకు" అన్నాడు.

"ఆయన ఇంట్లో కన్నం వేస్తావా?"

"కన్నం వేస్తానో, అతని భార్యనో, కూతుర్నో కిడ్నాప్ చేసి తీసుకొస్తానో, బెదిరిస్తానో, బ్లాక్‌మెయిల్ చేస్తానో నీ కనవసరం. వారం రోజులు టైమివ్వు-చాలు. లక్ష రూపాయలు నీ చేతిలో పెడతాను."

"అంత టైమ్ లేదు. రెండు మూడు రోజుల్లో డబ్బు యిస్తానని మధ్యవర్తికి చెప్పాను"

"ఎవరా మధ్యవర్తి?"

"ఎమ్మెల్యే దీపాదేవి."

-ఆ మాట వినగానే అన్నాడతను

"దీపా? ఆమెను నేను ఒప్పించగలను."

"నాకు తెలుసు-నువ్వంటే దీపకు చాలా యిష్టం. నువ్వు ఏమి చెప్పినా కాదనదు. కాని, ఈ డబ్బు తీసుకెళ్ళి మంత్రిగారి కివ్వాలి ఆమె."

"తప్పదా?"

"తప్పదు మదన్! నా చెల్లెలంటే ప్రాణం నాకు. ఈ పెళ్ళి జరిగి తీరాలి. ఆ అబ్బాయికి ఉద్యోగం యిప్పించాలి. ప్లీజ్! ఈ సమస్యను నువ్వే పరిష్కరించి పుణ్యం కట్టుకోవాలి"

మరో పెగ్గు బ్రాందీ గ్లాసులో పోసుకున్నాడు. గబగబా తాగేశాడు.

"ఊర్వశీ! పెళ్ళిళ్ళు, పాప-పుణ్యాలు, అక్కా చెల్లెళ్ళ అనురాగాలు, అన్నదమ్ముల ఆత్మీయతలు. తల్లి దండ్రుల మమకారాలు- యిలాంటి వేమీ తెలియవు నాకు. నువ్వు కాక మరెంతో మంది యువతులతో నాకు సంబంధం ఉందని నీకు తెలుసు. అయినా, నువ్వంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. తెల్లవారేలోపున లక్ష రూపాయలు సంపాదించి యిస్తాను. ఈ రాత్రికి యిక్కడే ఉండు" అన్నాడు మదన్.

సంతోషంతో అతని గుండెలమీద ముద్దుల వర్షం కురిపించింది ఊర్వశి.

ఇంతలో ఫోన్ మోగింది. (ఇంకా ఉంది)

వారఫలం

28-4-1989 శుక్రవారం నుండి
4-5-1989 గురువారం వరకు

★ **మేషం :** 'గురు శుక్రవారాలు' మీకు యోగదాయకాలు. మీ పలుకులు పలువురచే మెప్పునందనున్నాయి. మీ బాట రాచబాట అవుతుంది. ధన విషయమా? అసలు లోపం లేదు. [illegible] పోవడమా? [illegible] ఫలితం. స్త్రీలకు : కృషి లోపం [illegible]

★ **వృషభం :** సమాజాన మంచి పేరు తెచ్చుకుంటారు. పొరుగు వారితో ఏదో అనుకూలత ఏర్పడుతుంది. రాజకీయంగా ప్రసిద్ధి ఏర్పడనున్నది. అనుకూల మిత్ర సమాగమం, సభారంగాన పెంపు ఏర్పడనున్నది. స్త్రీలకు : కాని వర్గం ఉంటే క్రమంగా సమసిపోతుంది, గ్రహించాలి.

★ **మిధునం :** పూర్వీకుల ఆస్తి సంబంధములో ఏవో యిబ్బందులు రానున్నాయి. ఇష్ట బంధువుల మూలంగా కూడా కొంత అనానుకూలత యున్నది. మాటకుమాట పెరిగి ఒకానొక వ్యవహారంలో అనానుకూలత రావచ్చు. స్త్రీలకు : ఉద్యోగపు చిక్కులుంటాయి. స్వల్పాదాయమున్నది.

★ **కర్కాటకం :** విద్యా వివాదాలకు ఆస్కారం. కాస్త యిచ్చి పుచ్చుకొనుటలో యిబ్బంది రావచ్చు. సభారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. వెనుక ఏర్పడిన దాయాది తగాదాలు ఎలాగో, మాసిపోవచ్చు. స్త్రీలకు : చేసిన ఉద్యోగ యత్నాలు సానుకూలం కాగలవు. సభారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది.

★ **సింహం :** దావాలుంటే మధ్యవర్తులచే తీర్మానం కావచ్చు. ఆరోగ్యం క్రమాభివృద్ధి నొందగలదు. రాజకీయంగా కొంత సులువు ఏర్పడవచ్చు. అయినవారి సంబంధం నిశ్చయం కావచ్చు. ఒక్క వారంలో యింత మేలు జరుగుతూ ఉంటే మరేం కావాలి. స్త్రీలకు : ఉత్తమ వారఫలం, గ్రహబలయుతం.

★ **కన్య :** ఉత్తములతో పరిచయం. ఆదాయ వృద్ధి. సభారంగ ప్రసిద్ధి. మాటకు విలువ, మరెన్నో మేళ్ళు చేకూరవచ్చు గాని, చతుర్థ రాశి స్థితి 'శని' ఇంకా అనుకూలుడు కాలేదు. 'అర్థాష్టమ శని' బాధ నివారణం కాలేదు. వృత్తియందు మార్పు రానున్నది. స్త్రీలకు : సభారంగాన ప్రసిద్ధి, కళారంగ వృద్ధి, ఆదాయంలో స్వల్పంగా పెంపు ఏర్పడనున్నది. గ్రహించాలి.

★ **తుల :** మీరు చేపట్టిన 'చిత్రరంగ కార్యక్రమం, నిరాఘాటంగా సాగిపోతుంది. అయినవారి సంబంధం నిశ్చయం కానున్నది. సభా గౌరవమున్నది. తాత్కాలికానందానికి యిది సమయం. స్త్రీలకు: వృత్తి వికాసం, లావాదేవీలందు అనుకూలం. ధనలబ్ధి.

★ **వృశ్చికం :** సభా మర్యాదకు ఆస్కారం. అయినా వారమంతా ఏవో యిబ్బందులు వెన్నాడుతాయి. ప్రయాణాలుంటే ఆపుకొనుట శ్రేయస్కరం. 'రోడ్డు' ప్రమాదం జరుగవచ్చు. మరి జాగరూకత అవసరమేగా! 'జ్యేష్ఠా' నక్షత్ర జాతకులు బహు జాగ్రత్తగా ఉండాలి. స్త్రీలకు : ఆదాయమందు అభివృద్ధి, ఆరోగ్యరీత్యా మెరుగు.

★ **ధనుస్సు :** ఇరుగు పొరుగు తగాదాలుండవచ్చు. అనుకొన్నదొకటి ఆచరించేదొకటి కావచ్చు. రాజకీయ రంగాన, శ్రమించినా మెరుగు కనిపించక పోవచ్చు. 'సినీ' రంగ యత్నాలు సానుకూలం కాకపోవచ్చు. స్త్రీలకు : విద్యారంగాన వృద్ధి. అప్రయత్నంగా ధనలబ్ధి, వస్తు సేకరణకు ఆస్కారం.

★ **మకరం :** బంధువులు రానున్నారు. కొందరకు తీర్థయాత్రా ప్రమేయమున్నది. శుభ కార్యాచరణమున్నది. నిశ్చయింపబడినా యిప్పట్లో జరుగుట కష్టమని గ్రహింపనున్నారు. గనులందు శ్రమించు వారికి అనుకూలం. కొందరకు పత్రికా గౌరవం. స్త్రీలకు : నూతన మిత్ర సమాగమం. రాజకీయాలందు అనుకూలం. ఆరోగ్య వృద్ధి.

★ **కుంభం :** దూర ప్రాంతాల నుండి అయినవారు రానున్నారు. కొందరకు 'సినీ' రంగావకాశాలున్నాయి. కొందరకు వృత్తియందు పెంపుగల సమయం. చివరి రెండు రోజులు బహు జాగ్రత్తగా ఉండవలసిన సమయం. స్త్రీలకు : అనుకొనని విధంగా డబ్బు అందుతుంది. సభా గౌరవం, కళారంగాన చక్కని అవకాశాలు.

మీనం : వారమంతా మేలని చెప్ప వీలులేదు. మొదటి రెండు రోజులు మాత్రం ధనానికి, మీ పనులు సానుకూలమగుటకు లోటులేదు. క్రితం చేసిన యత్నం లాభదాయకం. అందువలన డబ్బు అందుట నిశ్చయం. వాదోప వాదాలకు ఈ వారం సమయం గాదు. అంతా 'గురు కుజుల' ప్రభావమే. స్త్రీలకు : ఉద్యోగరీత్యా అనుకూలం. శ్రమకు తగ్గ ఫలితం అందనున్నారు. గ్రహించండి.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

పగటినిద్ర అందరికీ మంచిదికాదు


మధ్యాహ్న సమయంలో కొంచెం సేపు నిద్ర పోవడం వలన ఆరోగ్యం వృద్ధి చెందడమే కాకుండా పనిలో చురుకుదనం, సామర్థ్యం కూడా పెరుగుతుందని పశ్చిమ జర్మనీలోని "మ్యాక్స్‌ప్లాంక్ మానసిక పరిశోధనా సంస్థకు చెందిన పరిశోధనాచార్యులు జార్గెన్‌జులే, మరియు స్కాట్ క్యాంప్‌బెల్ అనువారు తమ పరిశోధనల్లో తెలుసుకున్నారని వార్తాపత్రికలో వెలువడింది.

కానీ భారతీయ చికిత్సా శాస్త్రమైన ఆయుర్వేదం– ఋతువు, మనిషి వయస్సు, శరీర తత్వం, ఆహార విధానం, వీనితో పనిలేకుండా "అందరికీ ఒకే మంత్రం" అన్నట్టు అందరికీ పగటి నిద్ర మంచిదే అని తెలియజేయడంలేదు.

వేసవికాలంలో తప్ప మిగతా రోజులలో పగటి నిద్ర పోవటం వలన కఫ పిత్తాలు ప్రకోపిస్తాయి గాన ఆ రోజులలో పగటి నిద్ర తగదని చరకసంహితలో ఇలా చెప్పబడింది–

గ్రీష్మ వర్జ్యేషు కాలేషు
దివాస్వప్నాత్ ప్రకుప్యతః
శ్లేష్మపిత్తే దివాస్వప్నః
తస్మాత్ తేషు న శస్యతే

ఇదే విధంగా ఊబ శరీరం గలవారు, ప్రతి దినం నెయ్యి మొదలగు జిడ్డు పదార్థాలనెక్కువగా



వాడేవారు, పడిశం, కళ్ళెతో గూడిన దగ్గు మొదలగు కఫ సంబంధమైన రోగాలు గలవారు, కఫ తత్వం గలవారు, విషపేగంతో బాధపడేవారు వీరందరు వేసవికాలంలో గూడా పగలు నిద్రపోరాదు అని చరక సంహితలో నే తెలుపబడింది.

వేసవికాలంలోనైనా, పగలు నిద్రపోవడానికి అర్హులైన వారైనా– పగలు భోంచేయడానికి ముందే నిద్రపోవాలి గాని భోంచేసిన పిదప నిద్రపోరాదు అనిగూడా ఆయుర్వేదం చాటుతూంది. పగటి నిద్రకు సంబంధించిన నియమాలను పాటించకుండా పగలు నిద్ర పోవడం వలన– తలనొప్పి, దగ్గు, శరీరం బరువుగా తోచడం, ఒళ్ళు నొప్పి, గొంతుకు సంబంధించిన వ్యాధులు, అజీర్ణం ఇవన్నీ సంభవిస్తాయని కూడా ఆయుర్వేదం తెలుపుతూంది. వీనిని అనుభవంలో కూడా చూస్తున్నాం.

-ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ




ఆ నొప్పికి స్ట్రాంగ్ చికిత్స అత్యంతావశ్యం

విపరీతమైన తలనొప్పులు, వొళ్ళునొప్పులు, భరించలేని నరముల తీపులు మరియు బెణుకులు—వీటన్నిటికీ అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్‌బామ్ వుపశమనము చేకూర్చగలదు.

మీకు సుపరిచితమైన అమృతాంజన్‌లో యిమిడివున్న మూలపధార్థాములే మరింత శక్తివంతంగా సమ్మిళితం చేయబడినాయి అమృతాంజన్ స్ట్రాంగ్‌లో. విపరీతమైన నొప్పులను, బాధలను త్వరితంగా వుపశమింప జేయగలందులకే స్ట్రాంగ్‌గా తయారుచేయబడింది అమృతాంజన్ స్ట్రాంగ్.

అమృతాంజన్

స్ట్రాంగ్



మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

OBM 831 TG

దంతాల వ్యాధులు - చికిత్స!

ప్ర : పిప్పి పళ్ళు ఎందుకు ఏర్పడతాయి? అలా రాకుండా ఉండాలంటే ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ : పిప్పి పళ్ళంటే పళ్ళలో గుంటలు పడటం. మొట్టమొదట పళ్ళ మీద నల్లని మచ్చలు ఏర్పడతాయి. అది నెమ్మదిగా ఎనామిల్‌ని తినివేసి, డెంటీన్‌ని దాటి, పల్ప్ వరకు వస్తుంది. అప్పుడు చాలా బాధ, దవడ వాపులు వస్తాయి. దీనివలన తలనొప్పి, చెవిపోటు మొదలగునవి వస్తాయి. పిప్పిపళ్ళు రావటానికి ముఖ్య కారణాలు : ఒకటి సరిగ్గా పళ్ళు తోముకోకపోవటం, రెండు చాక్‌లెట్లు, స్వీట్లు తినటం, మరియు వక్కపొడి, కిళ్ళీలు నమలటం. పిప్పిపళ్ళు రాకుండా ఉండాలంటే, పళ్ళు రెండు పూటలా శుభ్రముగా తోముకోవాలి. జిగురుగా, పంటికి అతుక్కున్నట్టుగా ఉండే స్వీట్లు తినరాదు. భోజనం చేసిన వెంటనే నోరు బాగా పుక్కిలించి కడుక్కోవాలి. ఏదైనా పంటి మీద నల్లటి మచ్చలు లేక గుంటలు పడిన వెంటనే దంత వైద్యుని సంప్రదించాలి.

ప్ర : పిప్పి పన్నుకు సిమెంట్ ఫిల్ చేస్తారు గదా. అది ఎంతకాలం కాపాడుతుంది?

జ : పిప్పి పన్నుకు ట్రీట్‌మెంట్, దానిని (పిప్పిని) క్లీన్ చేసి ఫిల్ చేయటం. ఇందులో కొన్ని టెంపరరీ సిమెంట్స్ ఉంటాయి. ఇవి కొన్ని నెలలు మాత్రమే పనిచేస్తాయి. పర్మనెంట్ ఫిల్లింగ్‌కి సాధారణంగా సిల్వర్ ఎమాల్గమ్ వాడతారు. అది చాలా సంవత్సరాలు పని చేస్తుంది. ముందు పళ్ళకు పన్ను రంగులో కలిసిపోయే ఆధునికమైన సిమెంట్స్‌ని ప్రస్తుతం వాడుతున్నాము.

ప్ర : కొంతమంది పళ్ళకు పచ్చగా గారపడుతుంది కదా. అలా ఎందుచేత జరుగుతుంది? దాన్ని తొలగించుకోవచ్చా?

జ : పళ్ళు శుభ్రంగా తోముకోక పోతే పచ్చగా గారపడుతుంది. దీనినే కేల్‌కులస్ (గార) అంటారు. ఇది చిగురుకు పన్నుకు జాయింటులోను, పన్ను మీదను ఏర్పడుతుంది. కిళ్ళీలు, సిగరెట్లు వలన కూడ ఈ గార ఏర్పడుతుంది. దీని వలన చెడు వాసన వస్తుంది. ఇలా గార పట్టినప్పుడు దీనిని దంత వైద్యునిచే క్లీన్ చేయించుకోవాలి. కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా పళ్ళు క్లీన్ (స్కేలింగ్) చేయించుకుంటే దంత వ్యాధులు చాలావరకు రాకుండా ఉంటాయి.


ప్ర : బ్రష్ చేస్తున్నప్పుడు కొంత మందికి చిగుళ్ళ వెంట రక్తం పడుతుంది ఎందువలన? దాని నివారణ ఎలా?

బ్రష్ చేసుకొనేటప్పుడు రక్తం వస్తోందంటే దానర్థం చిగుళ్ళు ఆరోగ్యంగా లేవని. దీనికి ముఖ్య కారణం గార. ఇది చిగుళ్ళను క్షీణింపచేసి చిగుళ్ళ వాయటానికి, రక్తం రావటానికి దోహదం చేస్తుంది. కొన్నిసార్లు ఈ గార బయటకు కనపడదు చిగుళ్ళ క్రింద ఏర్పడుతుంది. దీనిని సబ్ జింజివల్ కాల్‌కులస్ అంటారు. క్లీనింగ్ చేయించి, అవసరమైతే చిన్న ఆపరేషన్ చేస్తే ఇదినయమవుతుంది. రోజూ పళ్ళు తోముకున్నాక చిగుళ్ళను మర్దన చేయాలి.

ప్ర : బ్రష్‌లు ఎలాంటివి ఉపయోగించాలి? ఎలా బ్రష్ చేయాలి? రోజుకు ఎన్నిసార్లు బ్రష్ చేయాలి?

జ : బ్రష్‌లు మెత్తనివి మాత్రమే వాడాలి. రోజుకు రెండుసార్లు ఉదయము, రాత్రి బ్రష్ చేయాలి. పై పళ్ళు పైనుండి క్రిందికి, క్రింది పళ్ళు క్రింద నుండి పైకి బ్రష్ చేయాలి. మరీ గట్టిగా రుద్దకూడదు. బ్రష్ చిగుళ్ళకు తగలుతూ రావాలి. అప్పుడే చిగుళ్ళు గట్టిగా ఉంటాయి. కనీసం రెండు నెలలకొకసారి బ్రష్ మార్చాలి.

ప్ర : టూత్‌పేస్టులు ఉపయోగించటం మంచిదా? ఫ్లోరైడ్ టూత్ పేస్టుల వలన ప్రత్యేక ఉపయోగమేమిటి?



జ : పళ్ళ పొడి కంటే పేస్టులు వాడటమే మంచిది. ఫ్లోరైడ్ పేస్టు వాడితే మరీ మంచిది. ఇది చిన్న పిల్లలకు చాలా ఉపయోగపడుతుంది. ఫ్లోరైడ్ వలన ఎనామిల్ పైన కాల్షియం ఫ్లోరపటైట్ అనే పొర ఏర్పడి పిప్పి పళ్ళను రాకుండా కాపాడుతుంది.

ప్ర : బొగ్గు, పుల్లలతో బ్రష్ చేయటం వలన పళ్ళకు ఏమైనా హాని జరుగుతుందా?

జ : వీటితో బ్రష్ చేయటం వలన చిగుళ్ళు దెబ్బతింటాయి. పళ్ళ రంగు కూడా కొద్దిగా నల్లగా మారుతుంది. పళ్ళు అరిగిపోయే అవకాశాలున్నాయి.

ప్ర : అతి వేడి, అతి చల్లని, తీపి, పుల్లటి వాటిని వాడటం వలన పళ్ళు పాడవుతాయా?

జ : వాటి వలన పళ్ళకు వెంటనే ఏమీ ప్రమాదం లేకపోయినను, రోజూ ఎక్కువగా వాడితే పళ్ళ పైన ఎనామిల్ దెబ్బతిని పళ్ళ తీపులు కలుగవచ్చు.

ప్ర : పళ్ళ తీపులు ఉంటే తలనొప్పి వస్తుందా?

జ : వచ్చే అవకాశం ఉంది.

ప్ర : పళ్ళపై ఎనామిల్ పోతే మళ్ళీ ఎనామిల్ వేయవచ్చా?

జ : ఎనామిల్ పోతే ఎనామిల్ వేయటం అంటూ ఉండదు. ఎనామిల్ స్థానంలో సిల్వర్ గాని, సిమెంట్ గాని వేయవచ్చు. అది ఎనామిల్ లాగానే పన్నును కాపాడుతుంది.

ప్ర : కొంతమందికి పళ్ళ తీపులు వస్తుంటాయి. ఎందువలన?

జ : పళ్ళతీపులు రావటానికి ముఖ్య కారణం పళ్ళ పైన వున్న ఎనామిల్ అరిగిపోవటం. బాగా గట్టిగా, హార్డ్ బ్రష్ పెట్టి పళ్ళు తోముకుంటే ఎనామిల్ అరిగిపోతుంది. బాగా చల్లటివి, పుల్లటి పదార్థాలను తీసుకున్నా, పళ్ళతీపులు పుడతాయి. ముసలి వాళ్ళకు పళ్ళు అరిగిపోయి తీపులు వస్తాయి.

ప్ర : మెడికల్ టూత్‌పేస్టులు వాడితే

★ కట్టుడు దంతాలు అంటే ఏమిటి?
★ పన్ను ఊడితే అతుక్కుంటుందా?

-డా. లింగమనేని కృష్ణప్రసాద్
ఎమ్. డి. ఎస్.
(దంత శస్త్ర వైద్య నిపుణులు)

మంచిదా? అందరూ వాడవచ్చా?

జ : మెడికల్ టూత్ పేస్టులు వలన పళ్ళతీపులు తగ్గుతాయి. అందరూ వీటిని వాడవలసిన అవసరం లేదు.

ప్ర : పళ్ళ సందున్న ఆహార పదార్థాలు పుల్లలతో తీయవచ్చా?

జ : పళ్ళ సందులలో ఇరుక్కున్న పదార్థాలను సాధ్యమైనంత వరకు పుల్లలు పెట్టి తీయరాదు. భోజనం చేసిన వెంటనే బాగా పుక్కిలించి కడుక్కోవాలి. బ్రష్ చేసుకొంటే ఇరుక్కున్నవన్నీ వచ్చేస్తాయి. పుల్లలు పెట్టుకుంటే చిగుళ్లు దెబ్బతినే అవకాశం బాగా ఉంది. వీటివలన పళ్లు మధ్య ఖాళీలు ఇంకా పెరుగుతాయి. ఈ మధ్యకాలంలో పళ్ళ మధ్య క్లీన్ చేసుకోవటానికి డెంటల్ ఫ్లాస్ అని కొత్త రకం మెటీరియల్‌ని వాడుతున్నారు.

ప్ర : పన్ను పీకితే కంటికి ప్రమాదం అంటుంటారు ఎంతవరకు నిజమంటారు?

జ : ఇందులో ఏమాత్రం నిజంలేదు. పన్ను పీకటానికి కంటికి ఏ విధమైన సంబంధంలేదు.

ప్ర : పళ్ళు ఊడిపోయినప్పుడు క్రొత్త పళ్లు కడతారు గదా. అలా క్రొత్త పళ్ళవలన ఏమయినా ఇబ్బందులు ఉంటాయా?

జ : కట్టుడు పళ్లు రెండు రకాలు. ఒకటి రోజూ తీసి శుభ్రము చేసుకొని పెట్టుకోవాలి. రెండోది తీయకుండా పర్మనెంటుగా ఉండేవి. మొదట వారం పది రోజులు అలవాటు అయ్యేవరకు చిన్న చిన్న ఇబ్బందులున్నా తర్వాత పెద్ద ఇబ్బందులేమీ ఉండవు.

ప్ర : పిప్పి పళ్ళను తీయకుండా కాపాడ వచ్చా?

జ : బాగా చెడిపోయి, నరము (పల్ప్) వరకు దెబ్బతిన్న పిప్పి పళ్ళను కూడా తీయకుండా కాపాడ గలిగే పద్ధతులు, పనిముట్లు ఇవాళ వాడకంలో ఉన్నాయి. ఇటువంటి పళ్ళను రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ ద్వారా తీయకుండా కాపాడవచ్చు.

ప్ర : ఊడిపోయిన పన్ను మళ్లీ అతుక్కుంటుందా?

జ : ఎప్పుడైనా ప్రమాదవశాత్తూ ఒకటిగాని, రెండు గాని పళ్లు ఊడితే, ఆ పళ్ళని తీసుకొని వెంటనే దంత వైద్యుని సంప్రదిస్తే, వాటికి కొద్దిగా ట్రీట్‌మెంట్ చేసి తిరిగి యథా స్థానంలో అమర్చవచ్చు. దీనినే రి ఇమ్‌ప్లాంటేషన్ అంటారు. అలాగే సగం విరిగిన పన్నును కూడా కవర్స్ చేసి మామూలు రూపు తెప్పించవచ్చు.

ప్ర : కొంతమంది పిల్లలు పళ్ళతో కొరుకుతారు. దాని వలన ఏమైనా ప్రమాదముంటుందా?

జ : చెప్పుకోదగ్గ పెద్ద ప్రమాదం ఏమీ లేదు గాని ఆ అలవాటు తొందరగా మాన్పిస్తే మంచిది.

ప్ర : కొంతమందికి పళ్లు ఎత్తుగాను, వంకరగాను ఉంటాయి గదా. అలా ఎందుకు వస్తాయి? వాటిని సరిచేయ వచ్చా?



జ: ఎత్తు పళ్లు, వంకర పళ్లు ఎక్కువగా వాళ్ళ తల్లిదండ్రులను బట్టిగాని, తాత ముత్తాతలను బట్టిగాని వస్తుంటాయి. ఇవిగాక చిన్నప్పుడు నోట్లో వేలు పెట్టుకోవటం, నాలుక బైటికి పెట్టటం వలన కూడా ఎత్తు పళ్లు వస్తాయి. పాలపళ్లు సరైన సమయంలో ఊడిపోకుండా ఉంటే తర్వాత వచ్చే పర్మనెంటు పళ్లు వంకరగా వస్తాయి. వీటిని క్లిప్స్ వేసి సరి చేస్తారు. చిన్న వయసులోనే ట్రీట్‌మెంట్ చేయించుకుంటే మంచిది. 25- 30 సంవత్సరముల వయస్సు తర్వాత క్లిప్స్ వేసి ఎత్తు పళ్ళను సరి చేయటం కష్టం. కొంతమందికి దవడలు ఎత్తుగాను, పొడుగ్గాను లేకపోతే బాగా లోపలికి గాని ఉంటాయి. వీటిని ఆపరేషన్ ద్వారా సరి చేయవచ్చు.

ప్ర : చిగుళ్ళ వాపు ఎందుకు వస్తుంది? రాకుండా ఉండాలంటే ఏం జాగ్రత్తలు ఉన్నాయి?

జ : చిగుళ్లు వాయటానికి గార ముఖ్య కారణం. ఈ గార చిగుళ్ల క్రింద ఏర్పడినప్పుడు, చిగుళ్ళ నుండి రక్తం రావటం, చీము రావటం జరిగి చిగుళ్లు వాస్తాయి. దానినే పయోరియా అంటారు. జాగ్రత్తగా బ్రష్ చేసుకొని, చిగుళ్లు మర్దన చేసుకొంటే చిగుళ్ళ వాపులు రావు. ఈ వాపు తగ్గాలంటే గారను క్లీన్ చేయించుకోవాలి. చిగుళ్ళకు ఆపరేషన్ కూడా అవసరమవుతుంది.

ప్ర : జ్ఞాన దంతం వలన లాభనష్టాలేమిటి?

జ : జ్ఞానదంతాలు సాధారణంగా 18-25 వయస్సు లోపల వస్తాయి. వీటివలన మనకు లాభం కంటే నష్టమే ఎక్కువ. జ్ఞానదంతాలు వచ్చేటప్పుడు సాధారణంగా దాని పైనున్న చిగురు వాయటం, దవడ వాయటం, బాగా నొప్పి కలగటం, నోరు తెరవలేక పోవటం వంటివి జరుగుతుంటాయి. కొంతమందికి అసలు జ్ఞాన దంతాలు ఉండవు. కొంతమందికి వంకరగా వస్తాయి. ఎందుకంటే ఆ దంతానికి తగినంత స్థలము దవడలో లేకపోవటం వలన వంకరగావచ్చే జ్ఞానదంతాలు చాలా ఇబ్బంది పెడతాయి. నొప్పిలాంటివి వస్తే దాని పైనున్న చిగురును కొంత తీసివేయటం లేకపోతే మొత్తం పన్నునే తీసివేయటం చేయవలసి వస్తుంది.

-హిప్నటిస్టు టి. ఎస్. రావ్

ప్రవేశపెడుతున్నా...


ఉత్సాహం పొంగులు వారేవారి 5 ని...
మంచి లక్షణాలు గల నూనె



ఆహ్లాదమైన వంటకం కేవలం బాగా రుచిగా ఉండటమేకాదు, అది ఆరోగ్యప్రదమైనదిగా కూడా ఉండవచ్చు కదా. అది అవుతుందలా కొత్త సన్‌డ్రాప్ సూపర్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ నూనెతో. ఎందుకంటే సన్‌డ్రాప్‌తో వండిన వంటకం దాని సహజమైన రుచిని అలాగే అట్టి పెట్టుకుంటుంది. అంతేకాకుండా, సన్‌డ్రాప్‌తో వండటానికి నాలుగు ఆరోగ్యప్రదమైన కారణాలున్నాయి.

1. శక్తి నిండి ఉంది. కేంద్రీకృతమైన శక్తి ఉంది దీన్లో - సన్‌డ్రాప్‌తో ప్రతీ గ్రామ్‌కీ 9 కిలో కేలరీలు అందుతుంది.
2. అరగటం తేలిక. సన్‌డ్రాప్‌తో వండిన ఆహారం ఎంతో త్వరగా అరుగుతుంది. ఎందుకంటే దీనిలో తక్కువ ప్రమాణంలో ఫ్రీ - ఫేటీ ఏసిడ్ పదార్థం ఉంటుంది గనక - అంటే అది 0.2% కన్న తక్కువగా.
3. హృదయాన్ని బలంగా ఉంచుతుంది. సన్‌డ్రాప్‌లో పోలీ అన్‌శాట్యురేటెడ్ కొవ్వు పదార్థాలు (లినోలెక్ ఏసిడ్) ఉన్నాయి. ఇవి మరుకైన తీరులో కొలెస్టరాల్ స్థాయిని తగ్గించి, హృదయాన్ని బలంగా వుంచటానికి సహాయపడతాయి.
4. విటమిన్లతో నిండివుంది. సన్‌డ్రాప్ అన్ని రకాలైన పెరుగుదలకూ మంచిది. ఎందుకంటే దీన్లో ఎ,డి,ఇ విటమిన్లు సమృద్ధిగా ఉన్నాయి.

మరి అందుకే ఇవాళనుంచే సన్‌డ్రాప్‌తో వండటం మొదలెట్టండిక.



MARKETED BY:
I.T.C. LIMITED
Buy pure, be sure


మీ యింట్లోవారి భోజనానికి 4 రకాల ఆరోగ్యప్రదమైన లాభాలు
ULKA-

పడక కుర్చీలో పడుకుని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు ప్రకాశరావు. అతను ఆలోచిస్తున్నది నేటి రాజకీయ సమస్యల మీద కాదు. పక్కింటి పరంధామయ్య పాడే సైగల్ పాటలులో వున్న మాధుర్యం గురించి కాదు. బజార్లో వంకాయల ధర గురించి అసలే కాదు.

మలిపొద్దులో నువ్వూ-నేనూ



రాగి మోహన్రావ్

వారం రోజుల క్రితం జరిగిన సంఘటన గురించే!

"మీరేం... వర్రీ అవక్కర్లేదు మేష్టారూ! మీకు కడుపులో వున్న కురుపు ప్రారంభ దశలో వుంది. మీరు కారం... చింతపండు... నూనె మానేయాలి– అంతేకాదు ఏ విషయం మీద ఎక్కువ ఆలోచించకూడదు. ఈ వ్యాధి రావడానికి కారణం ఏమిటో మీకు తెలుసా?" ప్రకాశరావు గారూ డాక్టర్ జయకాంత్ ప్రశ్నించేడు.

"నాకు రోగం వచ్చిందన్న సంగతి మీరే చెప్పేరు... మిగిలినదీ మీరే చెప్తేనే బాగుంటుంది సార్!" అన్నాడు ప్రకాశరావు.

"ఎక్కువగా డ్రింక్ చేసిన వాళ్ళకు ఈ కడుపులో అల్సర్‌లు వస్తాయ్. ఆ అల్సర్ పెద్దది అయి... చివరకు అల్సర్ కన్నంపడి... రక్తం నోటి ద్వారాపైకి వస్తుంది. కారం ఎక్కువగా వేసిన కూరలు... భుజించడం వల్లా... వేగంగా భోజనం చేయడం వల్ల, వేళ తప్పి భోజనం చేయడం వల్లా– అల్సర్స్ వస్తాయ్! మీరు గాభరా పడవద్దు. మీకు అల్సర్ ప్రారంభంలో వుంది... ఆపరేషన్ చేస్తే... యిక మీ ఆరోగ్యానికి ఢోకాలేదు. మీకు నేను నా నర్సింగ్ హోమ్‌లోనే ఆపరేషన్ చేస్తా..." అన్నాడు డాక్టర్ జయకాంత్.

"ఆపరేషన్ ముఖ్యమంటారా?... మందుల వల్ల తగ్గదా?" ప్రశ్నించేడు ప్రకాశరావు.

"మందులు వాడితే... గుణం తాత్కాలికమే!... ఆపరేషన్ వల్ల శాశ్వతమైన గుణం కనిపిస్తుంది" అన్నాడు డాక్టర్ జయకాంత్.

"అలాగా! అయితే ఆపరేషన్‌కు ఎంత అవుతుందంటారు?"

"టెస్ట్‌లూ!... బెడ్ చార్జ్‌లు.. ఆపరేషన్ థియేటర్ చార్జి... ఆపరేషన్ చార్జి అన్నీ కలిపి మొత్తం ఆరు వేలు అవుతాయ్... మీరు సొమ్ము సమకూర్చుకున్నాకే రండి ఆపరేషన్ అప్పుడే చేస్తాను. అంత వరకూ డైట్ కంట్రోలు చేయండి... యీ మాత్రం జాగ్రత్తలు తీసుకోండి..." అన్నాడు జయకాంత్.

"అలాగే డాక్టర్ వస్తా! క్లినిక్ నుంచి బయటకు వచ్చేడు. ప్రకాశరావు పార్కులో కూర్చుని... ఏం చేయాలా అని ఆలోచించేడు.

ప్రకాశరావు–

కాలేజీ ఆఫ్ ఆర్ట్స్‌లో హిస్టరీ లెక్చరెర్‌గా రిటైరైపోయి ఆరేళ్ళు అయింది. నెల నెలా పించను తొమ్మిది వందలు... వుండటానికి... సీతమ్మ ధారలో ఒక యమ్. ఐ. జి. యిల్లు కొన్నాడు. (అదీ భార్య తాలూకు బంగారం గాజులు... వడ్డాణం అమ్మి) అతనికి ఇద్దరు కొడుకులు. ఇద్దరికీ పెళ్ళిళ్ళు అయిపోయేయి.

పెద్దకొడుకు ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంక్‌లో ఆఫీసరు. ఇద్దరు పిల్లలు. రెండో కొడుకు మధురలో ఒక ఫ్యాక్టరీలో ఇంజనీర్... ముగ్గురు పిల్లలు. తరుచూ తండ్రికి క్షేమ సమాచారాల్తో ఉత్తరాలు రాస్తారు అంతే!

తన విషయం కొడుకుల కు రాస్తే వారు తప్పక సహాయం చేస్తారు... తన మీద కోడళ్ళకు... కొడుకులకు అభిమానమే! రాయాలి... అనుకుని ఉషారుగా లేచి ఇంటికి వెళ్ళేడు ప్రకాశరావు.

ఆ రాత్రే! ఇద్దరి కొడుకులకు వివరంగా ఉత్తరాలు రాసి మర్నాడే పోస్ట్ చేసి... వూపిరి తీసుకున్నాడు.

–"వారం రోజులు అయింది– ఇంకా అబ్బాయిల దగ్గర నుంచీ జవాబులు రాలేదు అని రెండు రోజులు నుంచీ తనలో తానే మధనపడుతున్నాడు ప్రకాశరావు. యీ మధ్య... తిన్న అన్నం అరగటం లేదు. గొంతు మంట.. కడుపు మంట ఎక్కువైపోయింది. మళ్ళీ డాక్టర్ జయకాంత్‌ను కలిసేడు. జయకాంత్ పరీక్షలు చేయించేడు... రిజల్ట్స్ వచ్చేయ్. రిజల్ట్స్ చూసేడు పెదవి విరిచేడు.

"మేష్టారూ! అల్సర్... పెద్దదౌతోంది.. దానికి తోడు మీరు బాగా వర్రీ అవుతున్నట్టు నా అనుమానం... వర్రీ వల్ల బి. పి. రైజ్ అవుతుంది. కడుపులో గేస్ ఫార్మ్ అవుతోంది.... మీరు తక్షణం డబ్బు సమకూర్చుకుంటే... ఆపరేషన్ చేసేస్తాను. ఆపరేషన్ చేస్తేనే మీకు మంచిది..." అన్నాడు డాక్టర్ జయకాంత్.

"అలాగే సార్! మా అబ్బాయిలకు ఉత్తరాలు రాసేను.. వారి నుంచి జవాబులు వచ్చేక వస్తాను..." ప్రకాశరావు కుర్చీలోంచి లేస్తూ అన్నాడు.

* * *

పడక కుర్చీలో పడుకున్నాడు ప్రకాశరావు. నడిచి వచ్చేడు ఆయాసం ఎక్కువైంది. నీరసంగా కళ్ళు మూసుకున్నాడు. మంచినీళ్ళ గ్లాసుతో అక్కడకు వచ్చింది అనసూయ. మౌనంగా వున్న భర్తను చూసింది.

"మంచినీళ్ళు తీసుకోండి" గ్లాస్ అతడికి అందించింది. గ్లాస్ అందుకుని నీళ్ళు తాగి ఖాళీ గ్లాస్ అందించేడు. ఆమె వేపు చూసి నవ్వేడు. ఆ నవ్వులో జీవంలేదు. ఆనవ్వు నలభై ఏళ్ళక్రితం అనసూయ హృదయాన్ని దోచుకుంది. ఆనవ్వే...... ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నది. ఆ నవ్వే తన సంసారాన్ని సులువుగా ఆనందంగా నడిపింది. ఆటువంటి ఆ నవ్వులో ఈనాడు జీవం పోయింది. మొహంలో కళ తగ్గిపోయింది. డాక్టర్ ఏమన్నారో....?... వున్న బంగారం అమ్మి ఇల్లు కొన్నారు. ఆ సొమ్ము వుంటే....? బాగుణ్ను...." అనుకుంది అనసూయ.

"డాక్టర్‌గారేం చెప్పేరు?" ప్రశ్నించిదామె. ఆమె గొంతులో ఆత్రుత ధ్వనించింది.

తనతో డాక్టర్ చెప్పిన విషయాలు వివరంగా చెప్పేడు ప్రకాశరావు.

అనసూయ ఆలోచించింది. ఆమె ఆలోచనలు అలా సాగుతూ వుండగానే పోస్ట్‌మేన్ రెండు కవర్లు ప్రకాశరావుకు ఇచ్చి వెళ్ళేడు. ప్రకాశరావు కళ్ళద్దాలను పంచె కొసతో తుడుచుకుని వచ్చిన కవర్లు వెనక్కి తిప్పి చూసేడు. అతని మొహంలో

కాంతి కనిపించింది.

"అనసూయా!" పిల్చేడు.

ఆలోచనలో వున్న అనసూయ ఆలోచనలలోంచి తేరుకుని, తల ఎత్తి భర్త వేపు చూసింది.

"అబ్బాయి లిద్దరూ వుత్తరాలు రాసేరు!" అతని గొంతులో ఆనందం ప్రతిధ్వనించింది.

"చదవండి.... ఏం రాసేరో?" భర్త పక్కనున్న స్టూల్ మీద కూర్చుంటూ అంది అనసూయ.

ప్రకాశరావు పెద్ద కొడుకు రాసిన కవరు తెరిచాడు.

పూజ్యులు నాన్నగారికి –

మీ అబ్బాయి రాఘవ నమస్కరించి వ్రాయునది.

ఇక్కడ మేమంతా క్షేమం. యీ మధ్య మీ వంట్లో బాగులేదని రాసేరు. తెలిసి నేనూ మీ కోడలూ చాలా బాధపడ్డాము. ఆపరేషన్ ఈ వయసులో చేయించుకోవడం... చాలా కష్టం... మీకా అక్కడ సరైన దక్షతలేదు. అమ్మ కూడా ముసలిదై పోయింది. మీరు నాదగ్గరకొస్తే (అమ్మతో) నాకు తెలిసిన సర్జన్‌కు చూపించి అంతగా అవసరం అనుకుంటే ఆపరేషన్ చేయిస్తాను. అంతవరకూ మీరు మందులు వాడుతూ–వుంటే మంచిది.

ఇక పోతే–


మీకు డబ్బు పంపిద్దామనుకున్నాను. కానీ యీ నెల ఇన్సూరెన్స్.... ఇన్‌కంటేక్స్ కట్టేను– ఆ కారణాన సొమ్ము పంపలేక పోతున్నాను. మరోలా అనుకోవద్దు మీరూ అమ్మా ఎప్పుడు రావాలనుకుంటే అప్పుడు నాదగ్గరకు రండి– స్టేషన్‌కు కారులో వచ్చి తీసుకెళ్తాను.

నమస్కారాలతో –

మీ

రఘు






కొత్తది!

మీ కుటుంబానికి
అమృతాంజన్ సంస్థ
అందిస్తున్న
మరొక ఉత్పాదన



అమృతాంజన్ కోల్డ్ రబ్. మృదువైన, సున్నిత
మైన జలుబు నివారిణి — మేలుచేసే
యూకలిప్టస్(నీలగిరి తైలం) చేరినది.

అమృతాంజన్ కోల్డ్ రబ్
గుండెలలో కఫం పేరుకు పోవడం,
ముక్కు దిబ్బడ వేయడం నుంచి
శీఘ్రంగా నివారణ కలిగిస్తుంది
ప్రత్యేకంగా పసిపాపల లేత
చర్మాలకు సున్నితమైనది
— తల్లి చల్లని స్పర్శలాగా



కొత్త అమృతాంజన్ కోల్డ్ రబ్

మలిపొద్దులో నువ్వూ నేను

ఉత్తరం చదివి ఒక్కసారి వూపిరి తీసుకున్నాడు ప్రకాశరావు. భార్య వేపుచూసేడు.

"వాడెప్పుడూ అంతే.... వాడి... పెళ్లాం ... వాడి పిల్లలు... తప్ప .. మీ విషయం నా విషయం వాడికి అక్కర్లేదు... వాడి మీద మీకు ఎంతో ప్రేమ... వాడి వుద్యోగం కోసం ఎన్నో అవస్తలు పడి- ఉద్యోగం వేయించేరు. అధర్మం అంటూ కానీ కట్నం తీసుకోకుండా వాడు పెళ్ళి చేసుకున్నాడు. మీరు ఏనాడూ ఎవ్వరినీ చెయ్యి చాచి అడగలేదు. ఆపరేషన్ కోసం కన్నకొడుకును అడుగుతే.... వాడు ఇలా రాస్తాడా..? విశ్వాసఘాతకుడు..." కోపంగా అంది అనసూయ.

అనసూయ మాటలు విని నిరాశగా నవ్వేడు ప్రకాశరావు.

"అనసూయా!"

"ఏమండీ!"

"పెద్దవాడు విశ్వాస ఘాతకుడు... అంటున్నావ్.... మరి రెండో వాడు-" అర్థోక్తిగా ఆపేడు ప్రకాశరావు.

"వాడు వీడిలాంటి వాడు కాడండీ.... వాడు నా కొడుకు – జాలి... కరుణ.... వున్నాయ్. వాడు తప్పకుండా మీకు డబ్బు పంపిస్తాడు. ఏం రాసేడో ... చదవండి..." అంది అనసూయ.

రెండో కవరు విప్పేడు ప్రకాశరావు.

గౌరవనీయులు –పూజ్యులు అయిన నాన్నగారికి– అమ్మగారికి మీ రెండో అబ్బాయి... రాజారామ్– రాసే ఉత్తరం–

మీరు రాసిన వుత్తరం – చదివేను. సంగతులు అర్థమయ్యేయి. నేనూ– మీ కోడలు ఆ విషయం రెండ్రోజులు ఆలోచించేము. మీరు ఎంత మాత్రం వైజాగ్‌లో ఆపరేషన్ చేయించుకోవద్దు– కారణం అక్కడ డాక్టర్లు శ్రద్ధ అంతగా చూపరు– అందుకని... మీరు వెంటనే (ఆపరేషన్ నిమిత్తం) యిల్లును ఏదో రేటుకు అమ్మేసి సొమ్ము తీసుకుని అమ్మతో ఇక్కడకు వస్తే – ఆపరేషన్– జయప్రదంగా చేయిస్తాను. మీరూ అమ్మా– నాతో నే ఇక వుండవచ్చు. మీకు నేనూ.... మీ కోడలూ సేవలుచేస్తాం– అందుకు ఎప్పుడూ సిద్ధమే–

మీ అభిప్రాయం వెంటనే రాయండి...

మీ

–రాజారామ్.

ఉత్తరం చదివి భారంగా వూపిరి తీసుకున్నాడు ప్రకాశరావు. భార్య వేపు చూసేడు– ఆ చూపులో వున్న అర్థం ఆమె అర్థం చేసుకోలేక పోయింది.

"అనసూయ– వాడు చేయలేను– అని సూటిగా చెప్పేడు. నీ కొడుకు–నాకన్నా బీదవాడు.... నెలకు నాలుగువేలు జీతం – సొంత ఇల్లు – కారూ వుందీ– కన్న తండ్రి నోరు విడిచి అడుగుతే! ఉన్న ఇల్లు అమ్మేసి అక్కడకు వెళ్తే.... నాసొమ్ముతో ఆపరేషన్ చేయిస్తానన్నాడు... నయం– నాకు సేవలు చేయడానికి అతడికి.... అతని భార్యకూ డబ్బు

వినూత్న శీర్షిక



భలే కవలలు



అల్లరి కవలలు

కిశోర్, అశోక్‌లు ఒకేలా వుండే కవలలు అశోక్ కన్నా కిశోర్ ఐదు నిమిషాలు పెద్దవాడు. వీళ్ళిద్దరూ చిత్తూరు జిల్లాలో ఉప విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న శ్రీ రాఘవేంద్రరావు గారి సంతానం. వీళ్ళిద్దరూ ఐదవ తరగతి వరకు ప్రొద్దుటూరు బ్లూబెల్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో చదివారు.

స్కూల్ యూనిఫాంలో ఉండే ఈ కవలలని గుర్తించటంలో టీచరు తరచు పొరబడుతుండే వారు. వీళ్ళెంత తెలివైన వారో, అంతకు రెట్టింపు అల్లరి చేసేవారు.

ఓ సారి తెలుగు పీరియడ్ జరుగుతుండగా, ముందు బెంచీలో నున్న ఓ విద్యార్థిని కిశోర్ మెల్లగా గుండు సూదితో పొడిచాడు. ఆ విద్యార్థి వెనక్కు తిరిగి, తనను అశోక్ గుండుసూదితో గుచ్చాడని టీచర్‌కు రిపోర్టు చేశాడు. ఆ టీచర్ హెడ్ మిస్ట్రెస్‌కు రిపోర్టు చేసి అశోక్‌ను ఆఫీసు రూముకు పంపింది. వీళ్ళ అల్లరి తెలిసిన హెడ్ మిస్ట్రెస్ అశోక్‌ను బాగా శిక్షించింది. అపుడు చెప్పాడు అశోక్, "మేడం గుండుసూది గ్రుచ్చింది నేను కాదు. అన్నయ్య కిశోర్" అని. జరిగిన పొరబాటుకు ఆమె ఎంతో విచారించింది. "నీవు వెళ్ళి కిశోర్‌ను పంపు" అంచె

అశోక్ క్లాసు కెళ్ళి మాస్టు కిశోర్ టీచర్ పర్మిషన్ తీసుకుని బయటికి వెళ్ళిపోయాడు. ఆ విషయమే చెప్పడానికి మళ్ళీ ఆఫీసు రూములో నున్న హెడ్ మిస్ట్రెస్ దగ్గరకు వెళ్ళి "మేడం... కిశోర్... అంటూ ఏదో చెప్పబోతూండగా "అవును, నీ గురించి అశోక్ దెబ్బలు తిన్నాడు– ఆ దెబ్బలు నీ మూలంగానే జరిగింది" అంటూ బెత్తంతో రెండంటించింది. అపుడు అశోక్ "మేడం నేను అశోక్‌ను, అన్న కిశోర్ బయటకు వెళ్ళాడు" అన్నాడు ఏడుస్తూ. అనుకోని ఈ పొరపాటుకు హెడ్ మిస్ట్రెస్ ఎంతగానో విచారించింది.

శ్రీమతి వి. విజయలక్ష్మి
(ప్రొద్దుటూరు)

చెక్కు చెదరని విరూపాక్షాలయం

హంపీ వెళ్ళేవారికి, కన్నుల కింపు కలుగజేసే స్థలం 'శ్రీ విరూపాక్ష దేవాలయం'. అదృష్టవశాత్తు, నాటి విధ్వంసకాండకు ఈ ఆలయం గురికాలేదు. హంపీ, విజయనగరంలో పెక్కు దేవాలయాలున్నా అవి శిథిలమై పర్యాటకులకు నాటి వైభవ అవశేషాలను మాత్రమే అందిస్తున్నాయి. కానీ విరూపాక్ష దేవాలయం మాత్రం, నాడూ- నేడూ పూజనీయమై నిల్చిపోయింది. దీనికి కారణం ఆ దేవాలయ వాస్తుయే కారణమని, వాస్తుశాస్త్రజ్ఞులు పేర్కొనడం నిజమేనన్పిస్తుంది.

దేవాలయం దర్శించే వారిని- ప్రప్రధమంగా ఆకర్షించేది అందమైన 'తూర్పు గోపురం' ఏభై రెండు మీటర్ల ఎత్తులో, తొమ్మిది అంతస్తులలో నిర్మితమయిన ఈ గాలిగోపురం క్రీ. శకం 1422-46 లో ప్రౌఢ దేవరాయలు కాలంలో నిర్మింపబడింది. శ్రీకృష్ణదేవరాయలుచే మరమ్మత్తులకు నోచుకొని అందంగా మలచబడింది. తూర్పు గోపురం ద్వారా లోనికి ప్రవేశిస్తే, రెండవ ప్రాకారంలో, మూడు అంతస్తులతో నిర్మింపబడిన 'క్రిష్ణరాయ గోపురం' వస్తుంది. దీన్ని శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించాడు. ఈ గోపుర ద్వారం గుండా లోనికి వెళ్ళి, విరూపాక్షుని దర్శించుకుంటారు.



విజయనగర ప్రభువుల ఇష్ట దైవం 'విరూపాక్ష స్వామి' శైవమత వ్యాప్తికి స్వయంగా స్వామియే సంకల్పించడం ఈ క్షేత్రం ప్రత్యేకత. ప్రౌఢ దేవరాయలు సాహిత్యాభిమాని. "మహాభారత కావ్యాన్ని సర్వజనామోదంగా, సర్వోత్కృష్టముగా రచించిన వారిని స్వయంగా తానే పల్లకి మోసి, ఊరేగించి సన్మానింతునని" రాజు ప్రోత్సహిస్తే, 'కుమారవ్యాసుడు, చామరసు'లను ఇద్దరు కవులు వేర్వేరు రీతులలో కావ్య రచన గావించారు. అయితే ఆవిష్కరణనాటికి, దురదృష్టవశాత్తు చామరసు కావ్యాన్ని దొంగలు ఎత్తుకుపోగా, కుమార వ్యాసునకు రాజగౌరవం లభించింది. విధి లీలకు వగచిన చామరసు ఆత్మహత్యకు పాల్పడగా, విరూపాక్షుడు వారించి 'ప్రభులింగలీల' అను కావ్యము రచించి శైవమత వ్యాప్తికి తోడ్పడమని ఆదేశించాడు.

శైవమత వ్యాప్తికి శివుడే స్వయంగా స్ఫూర్తి నిచ్చిన ప్రదేశం కనుకనే, వినాశకులచే నాశన మొందక, సొంపుగా నిల్చి స్థల మహత్యాన్ని నేటికీ చాటుతోంది ఈ విరూపాక్షాలయం.

– నిడమర్తి ఆదిలక్ష్మీప్రసాద్

మలిపొద్దులో నువ్వూ నేను

అడగలేదు- వీళ్ళు.... మనకు ఉపకారం చేస్తారా?... నా వెర్రి- నీ ఆశ! నీ కొడుకూ అంతే! నా కొడుకూ అంతే- వీళ్ళను కన్న పాపానికి- వీళ్ళవల్ల మనం కష్టాలను అనుభవించ వలసిందే!.... వీళ్ళు తల్లి తండ్రుల మీద దయ, ప్రేమవున్న పుత్రులు కారే! "దయలేని పుత్రులు"... హుఁ- నా అవస్త నేను పడతాను.... నీకు ఇప్పటికైనా వాళ్ళ తత్వం అర్ధమై వుంటుందనుకుంటాను." కుర్చీలోంచి లేస్తూ అన్నాడు ప్రకాశరావు.

గోడ గడియారం ఎనిమిది గంటలు కొట్టింది-

* * * * *

"ఏవండీ?" అనసూయ పిలుపుతో అంతవరకూ ఆలోచిస్తున్న ప్రకాశరావు ఆలోచన లోంచి తేరుకున్నాడు. అనసూయ వేపు చూసేడు. ఆమె మౌనంగా భర్త పక్కనే కూర్చుంది. ఆయన మొహంలో ఆందోళనను గుర్తించింది.

ఉదయం వెళ్ళి సాయంకాలానికి వచ్చేరు- పాపం భోజనం కూడా చేయలేదు. సొమ్ము తెస్తానని వెళ్ళేరు. స్నేహితులు అప్పు యివ్వలేనన్నారు కాబోలు... అనుకుని బాధ పడింది. అప్రయత్నంగా ఆమెకళ్ళు చెమర్చేయ్- ఆమె వేపు చూసేడు ప్రకాశరావు. ఆమెను దగ్గరకు రమ్మని సంజ్ఞ చేసేడు. ఆమె దగ్గరగా జరిగింది.

"అనసూయా!" అన్నాడు ప్రకాశరావు.

అతని వేపు చూసింది – "చెప్పండీ!" అంది నెమ్మదిగా.

"ఆపరేషన్ ఎల్లుండి చేస్తానన్నారు డాక్టర్‌గారు... నేను అప్పుకోసం ఇద్దరు ముగ్గురి దగ్గరకు వెళ్ళేను. నోరు విడిచి అప్పు అడిగేను వారు 'సారీ' అన్నారు... మన అబ్బాయిల్లాగే! ఎలాగా అని ఆలోచించేను. నాకేం పాలుపోలేదు. అప్పుడు జ్ఞాపకం వచ్చింది... సుమారు ఆరేళ్ళక్రితం ... ఏదో బాపతు డబ్బు.. ఎనిమిది వందలు వచ్చేయి. ఆ డబ్బును పోష్టాఫీసులో వేసి సేవింగ్స్‌లో వేసేను... ఆ తర్వాత నీకు తెలియకుండా.. నెలనెలా ఏభైరూపాయలు వేసేను. మొత్తం సొమ్ము డ్రా చేసేను. ఇంకా మూడు వేలు వుంటేనే కానీ ఆపరేషన్ అవదు. అనసూయా! ఈ యిల్లును తనఖా పెట్టి- నాలుగు వేలు తెస్తాను..." అన్నాడు ప్రకాశరావు.

అతడి మాటలు విన్న అనసూయ ప్రకాశరావు వేపు చూసి.. దిగ్గుమని లేచి లోపలకు వెళ్ళి వెంటనే అక్కడకు వచ్చింది. ఆమె చేతిలో ఒక కవరు వుంది. ఆ కవరు అతడికి అందించింది. ప్రకాశరావు కవరు తెరచి చూసేడు. ఆశర్యపోయేడు. అందులో ముప్పై వంద రూపాయల నోట్లు వున్నాయ్...


"అనసూయా!" అన్నాడు ప్రకాశరావు.

"క్షమించండి! మీరు నెలనెలా యిచ్చే పించన్ సొమ్ములో ఒక ఏభైరూపాయలు పార్వతమ్మ గారి దగ్గర చీటీ కడుతూ వున్నాను.... ఎందుకంటే ఈ సంవత్సరం మీతో కలసి రామేశ్వరం ... కంచి వెళ్దామని... (కానీ... మీరు ఆపరేషన్ కోసం డబ్బుకి యిబ్బంది పడుతూవుంటే వూరుకోలేక పోయాను)మీరు ఉదయం బయటకు వెళ్ళగానే.... నేనూ... పార్వతమ్మ గారింటికి వెళ్ళి సొమ్ము అవసరం అని చెప్పేను. అదృష్టం కొద్దీ- ఈ రోజే చీటీ పాట... నాకు యిమ్మని అంతా అన్నారు. సొమ్ము తీసుకుని వచ్చాను. ఏ వండీ మీకు చెప్పకుండా యీపని చేసినందుకు నన్ను మన్నించండీ!.... ప్రాధేయంగా అంది అనసూయ.

"అనసూయ! మనం భార్యా భర్తలం! మనలో మనకు క్షమాపణలు ఏమిటి?... ఈ జీవితం అంతా నీకు ... నేనూ... నాకు నువ్వు తోడుగా వుంటామని ఆ రోజు- అదే- పెళ్ళిరోజు అగ్ని హోత్రం ముందు పెద్దల ముందు ప్రమాణం చేశాం. ఆ ప్రమాణాన్ని మర్చిపోకుండా .. మనమిద్దరం... ఈ మిగిలిన జీవితం గడుపుదాం- ఈ జీవితమనే బాటలో మనం ఒక బాటసారులం... ఇకపోతే – మన పిల్లలు... వారు రెక్కలొచ్చిన పక్షులు- వారి మార్గమే తప్ప వెనక వున్న – వెనకపడిపోయిన మనల్ని చూడరు- వారి దారే వారిది... – వారు మనకు పుత్రులుకారు- మన పాలిట దయలేని పుత్రులు-" అన్నాడు ఆవేశంగా ప్రకాశరావు.

"-అదేఁ- మాటలు- పదండి డాక్టర్ దగ్గరకి వెళ్దాం" అంది అనసూయ గుమ్మం వేపు వెళూ్త- ఆమెను అనుసరించేడు ప్రకాశరావు.

●



భార్య : ఏమండీ జన్మ జన్మలకు నేను మీ భార్యగా వుండాలని కోరుకుంటున్నాను.

భర్త : ఏం ఎందుకని?

భార్య : మరి.... మరి... మీరు చేసినంత రుచిగా వంట ఎవరు చేయలేరుగా....!

భర్త : ఆఁ...?

– ఎస్. ఎం. బాషా

మా పెద్దబ్బాయి రచనలు వ్రాస్తాడు. మా పెద్దమ్మాయి నవలా రచయిత్రి. మా రెండో అబ్బాయి కార్టూన్లు గీస్తుంటాడు. మా రెండో అమ్మాయి కథా రచయిత్రి. మా మూడో అబ్బాయి, అమ్మాయి కవితలు వ్రాస్తుంటారు. మా ఆవిడ వంటల శీర్షికకి పలురకాల వంటకాలు రాసి పంపిస్తుంటుంది– అన్నాడు రామలింగం తన స్నేహితునితో.

అయితే మీకు వివిధ పత్రికల నుండి పారితోషికాలు బాగానే ముడుతున్నాయన్న మాట అన్నాడా స్నేహితుడు.

భలేవారండీ మీరు. మా పోస్ట్‌మాన్‌కి చేతి నిండా పని అంతే!

– న్యాయపతి రమేష్‌బాబు

"మీ అబ్బాయి బాగా పాడతాట్టగా ... యింతకీ సినిమా పాటలా, లేక లలిత సంగీతమా?"

"అబ్బే అవేంకాదు, వాడు పాడేవి వేలం పాటలు, చీటీ పాటలు!"



రాము: ఈ పార్కులో అన్ని విగ్రహాల మీదా కాకులు వాలుతున్నాయి కాని, ఆ గాంధీ విగ్రహం మీద ఎందుకు వాలడం లేదు?

కిరణ్: గాంధీగారి చేతిలో కర్రవుంది కదా అందుకని!

– చెన్నాప్రగడ

ఓ లాయరు దొంగతనం చేసిన ముద్దాయిని ప్రశ్నిస్తూ.... "జేబులు కత్తిరించేటప్పుడు నీకు సిగ్గేయదా?" అని అడిగాడు అందుకా ముద్దాయి –

"ఎందుకు వెయ్యదండీ, వేస్తుంది ఒక్కపైసా కూడా లేని ఖాళీపర్సు దొరికితే దానికేసి చూసి చాలా సిగ్గుపడతాను. మీ పర్సును కూడా చూసి ఒకసారి సిగ్గుపడ్డాను కూడా" అన్నాడు.

– యం. కె. వి. సీతారామ్

టీచర్: రహస్యం అంటే ఏమిట్రా?

శంకరం. మా నాన్న ఎవరికీ చెప్పొద్దన్న విషయం మా అమ్మ ద్వారా ఊరందరికీ తెలిసి పోవటం సార్

– కె. యస్. మాచన్న



ఇంగ్లీషు పదాలకు తెలుగు అర్థాలు చెప్ప "పలుకుబడి"ని యింగ్లీషులో ఏమంటారు అని మాస్టారు శ్రీనుని అడిగారు

"టాకింగ్ స్కూల్" అంటారు సార్

★ ★ ★ ★ ★ ★

"దుష్టులు, నీచులు . ఏం ప్రశ్నించినా విననట్లే నటించాలి, తెల్సిందా" నీతిబోధ చేస్తోంది తల్లి ఎనిమిదేళ్ళ నానికి.


"అందుకే కదమ్మా నిన్న నువ్వు ఎన్నిసార్లు పద్యాలు చెప్పమన్నా చెప్పలేదు."

– బి. కుమారస్వామి

షేవింగ్ చేసుకుంటున్న రామారావుతో "మీ మతిమరపు ముదిరినట్లే వుంది. మీరు తాగుతున్నది నేనిచ్చిన కాఫీ కాదు, షేవింగ్ చేసుకుంటున్న నీళ్ళు" చిరాగ్గా అంది భార్య పార్వతి.

"నాకు అప్పుడే అనుమానం వచ్చింది ... నీ కాఫీ యింత మధురంగా వుందేమిటా అని!"

★ ★ ★ ★ ★ ★



"ఏమండి మనం తీసే సినిమాకు నవ హీరో కావాలని ప్రకటనిచ్చారెందుకు?"

"రేపు పిక్చర్ ఫెయిలయితే 'ప్లాట్‌ఫాం' దగ్గర తోడుంటాడని" చెప్పాడు భర్త రామారావు.

– శ్రీరంగ

మాస్టారు: ఒరే శ్రీనూ మన మహాత్మాగాంధీ యీ చెంపన కొడితే ఆ చెంప చూపమన్నారు, దేనికి?

శ్రీను: మళ్ళీ అదే చెంపపై కొడితే ఎక్కువగా వాస్తుందని

– ఎం. శ్రీకాంత్

ఆసామి: డాక్టరు గారూ ... ఈమధ్య నాకు మతిమరుపు ఎక్కువయి ఈ రోజు ప్యాంటు వేసుకోవటం కూడా మరిచి పోయాను ఏదైనా మందివ్వండి.

డాక్టరు: మీకు ఆ విషయం ఎప్పుడు తెలిసిం దండి?

ఆసామి. బజారెళ్ళి యింటికి వచ్చి ప్యాంటు విప్పుదామని చూస్తే నా ఒంటి మీద ప్యాంటు లేదు సార్!

డాక్టరు ఆఁ.....??

★ ★ ★ ★ ★ ★


సినిమా చూసి వచ్చిన భార్యాభర్తలు యిలా మాట్లాడుకుంటున్నారు –

భర్త: కరెంటు పోయినపుడు నిన్ను గట్టిగా ముద్దు పెట్టుకుందామనుకున్నాను.

భార్య. అయితే నన్ను ముద్దు పెట్టుకుంది ఎవరు?

భర్త: ...!??

– కె. సత్యనారాయణ



సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరాదేవి



(గత సంచిక తరువాయి)

మైథిలి ఆఫీసు నుండి ఇంటికి వచ్చేసరికి మోహన్ కనిపించాడు. వచ్చి చాలాసేపయినట్టు అసహనంగా వాచీ చూసుకున్నాడు.

ఏదో అవసరముండే వచ్చాడని గ్రహించింది మైథిలి. చేసింది ఏడు నెలల సంసారమైనా ఏడు జన్మల దాకా వెంటాడేలా ఉన్నాడు.

"చాలా మారిపోయావు సుమా" అన్నాడు. ఎప్పటిలా విలాసంగానే ఉన్నాడు.

"కుశల ప్రశ్నలనవసరం. ఎందుకు వచ్చారో చెప్పండి" మైథిలి సీరియస్‌గా అడిగింది.

"మాజీ మొగుణ్ని! ఆ మాత్రం హక్కు లేదా...."

"ఎవరి మీదా ఎవరికీ హక్కు లేదు. అది గుర్తుంచుకోండి".

"నాకున్నదనే అనుకుంటాను. మా నాన్నగారు పోయారు. పోయే ముందు ఉన్న యిల్లు కాస్తా నీ కూతురు, సారీ మన కూతురు, పేర వ్రాశారు. దాదాపు డెబ్బయివేలు ఖరీదు చేసే యిల్లు...."

"అది చిన్నది. దానికింకా మైనారిటీ తీరలేదు...."

"మైనారిటీతో ఏం పని. మీరే వచ్చేస్తే...."

"మేమా...." మైథిలి చెయ్యి గుండెల మీదికి పోయింది.

"అవును. గులాబీ పువ్వులాంటి నువ్వు దక్కుతావు. ఇల్లూ ఉంటుంది" మోహన్ నవ్వాడు.

మైథిలి ముఖం కోపంతో ఎర్రబడింది. ఎంత శాడిస్ట్!

"కావాలంటే నిన్ను కోర్టుకెక్కయినా గెలుచుకోగలను...." సవాలు చేస్తున్నట్టు అన్నాడు.

మైథిలి నవ్వింది. "ఆ పని తప్పకుండా చెయ్యండి. భార్య ఉండగా రెండో పెళ్ళి ఎలా చేసుకున్నారో ఆ రోజే చెబుదురు గానీ...."

మోహన్ తృళ్ళిపడ్డాడు. "నీకు చదువే కాదు. తెలివితేటలుకూడా వచ్చాయి...."

మైథిలి చటుక్కున లేచి "మీతో వాదనలు అనవసరం. నేను గానీ, నా కూతురు గానీ మీ ఆస్తిలో చిల్లిగవ్వ ఆశించం. ఆ యిల్లు మీరు అమ్ముకుంటారో, అనుభవిస్తారో మాకనవసరం. మీరిక వెళ్ళొచ్చు...' అంది.

"తేలిగ్గా అనేశావు. కానీ దాన్ని కొనేవాళ్ళు ఎవరు. నేనమ్మితే"

మైథిలే ఒక మార్గం చెప్పింది. "మీకు నమ్మకస్తులు ఉంటారు. వారికే అమ్మండి. లేదా అద్దెకిచ్చుకుని ఆ అద్దె మీరే అనుభవించండి. మేం ఏమాత్రం కలుగజేసుకోము. కానీ మీరు ఏదో వంకన ఇలా చీటికి మాటికి రావటం మానేస్తే మంచిది".

"ఇన్నిసార్లు వచ్చాను. ఒక్కసారన్నా మన ముద్దుల పట్టీని చూపించలేదు...." కూతురు ఎలా ఉంటుందో కూడా తెలియని అతనికి మున్నీ ముద్దుల పట్టీ.

మైథిలి మాట్లాడలేదు. అతను ఎంత అవకాశవాదో ఆమెకి తెలుసు. డబ్బు కోసం ఏ గడ్డయినా కరుస్తాడని ఖచ్చితంగా తెలుసు.

అయినా మధుర సంగీతంలో అపశృతిలా ఇతనెందుకు వస్తుంటాడు. మధ్య మధ్య ..... మైథిలి దిగులుగా కూర్చుంది. మోహన్ వెళ్ళిపోయాడు.

"మమ్మీ...." మున్నీ వచ్చింది. "ఎవరు మమ్మీ ఆయన....."

"మీ నాన్న" అనబోయి మింగేసింది.

"ఒట్టి రౌడీలా ఉన్నాడు మమ్మీ. ఇందాక బస్‌స్టాప్‌లో ఉన్నప్పుడు రిక్షాలో వెడుతూ "యాపిల్ పండులా ఉన్నావు పిల్లా అంటున్నాడు మమ్మీ" అంది కంపరంగా.

మైథిలి నరనరం అసహ్యంతో మెలితిరిగిపోయింది.

అప్పుడే వచ్చాడు రజని. ఎగ్జిబిషన్‌కి వెడదామని...."

* * *

సెలవులకి వచ్చారు పిల్లలు. ఆ నాలుగు రోజులు ఇంట్లో సందడే సందడి. బయట వాళ్ళు గాలిపటం ఎగరేస్తుంటే వీళ్ళు లోపల చేగోడీల పిండితో కుస్తీ పడుతున్నారు.

రజని కూర్చుని తాపీగా పళ్ళరసం తీస్తున్నాడు.

"చేగోడీలు అయినయ్యా" అని పిల్లలు అప్పటికి నాలుగుసార్లు వచ్చిపోయారు.

"వాళ్ళను కేకెయ్యవోయ్ మధూ....."

"నేనిక్కడ నుండి కదల్లేను బాబూ...." మైథిలి అన్నది.

రెండు నిముషాలు అలాగే కూర్చుని అరుగు క్రింద బోర్లించిన బిందె తీశాడు. అట్లకాడ తీసుకుని "ఇప్పుడు చూడు మిడతల్లా వచ్చిపడతారు" అన్నాడు.

"అమ్మో బిందె సొట్టలు పడుతుంది" అని మైథిలి మొత్తుకుంది.

"పడితే పడనీ. ఇంకోటి కొనుక్కుందాం" అని టకటక కొట్టసాగాడు. రెండు నిముషాల్లో పిల్లలు వచ్చి పడ్డారు.

మైథిలి చెవుల్లోంచి వ్రేళ్ళు తీసింది. గౌరమ్మ ఇంకా అలాగే కూర్చుంది. మున్నీ వెడుతూ, వెడుతూ కాస్త పిండి కూడా పట్టుకుపోయింది.

"నాకు నడుం నొప్పిగా ఉంది. కూర్చోలేను." అని గౌరమ్మ బాధపడుతుంటే రజని 'నువ్వెళ్ళి పడుకో గౌరమ్మా' అన్నాడు.

"మమ్మీ... మమ్మీ.... నాక్కూడా పిండి పెట్టు. అక్కకు పెట్టావుగా..." బుజ్జాయి పరుగెత్తుకుంటూ వచ్చి రజని వారించేలోపే చేతికందిన ముద్ద పట్టుకుని పారిపోయాడు.

"పసి వెధవ. మున్నీతోపాటు మమ్మీ అనే పిలుస్తాడు. మనం పెళ్ళిచేసుకుందాం మధూ. ఎందుకీ చాటుమాటు వ్యవహారాలు....." రజని నచ్చచెబుతూ అన్నాడు.

ఇప్పుడు కాదు - సంవత్సరంబట్టీ చెప్తూనే ఉన్నాడు. మైథిలే ఒప్పుకోవటంలేదు. వీళ్ళ విషయం గ్రహించిన మురళి కూడా అక్కని వివాహం చేసుకొమ్మనే చెప్పాడు.

"వద్దు రజనీ. నువ్వు నాకున్నావనే కొండంత ధైర్యం చాలు".

"ఈ పిండి ఈ పూట పూర్తయ్యేట్టు లేదు. అయినా ఇంత చాకిరీ చేసే తిళ్ళు తినకపోతేనేం" రజని విసుక్కుంటూ అట్లకాడ అందుకున్నాడు.

"తినటమెంతసేపు. నోట్లో వేసుకుంటే నిమిషంలో కరిగిపోతాయి".

జరిగిన కథ 12:

స్త్రీలోలుడైన మోహన్‌ని పెళ్ళాడుతుంది మైథిలి. లంచాలకు అలవాటుపడి ఉద్యోగం పోగొట్టుకున్న మోహన్ బిజినెస్‌లోకి దిగుతాడు. ఒక విధవను రిజిస్టర్ మేరేజ్ చేసుకుంటాడు. మానసిక వ్యథకు గురైన మైథిలిని, మున్నీని విద్యాపతి హైదరాబాద్ తీసుకువెళ్తాడు. అక్కడ ఎం.ఏ. ప్యాసై ఉద్యోగంలో చేరుతుంది. చాలా ఏళ్ల తర్వాత ఒకరోజు రజనీకాంత్ కలుస్తాడు. రజనీకాంత్ మైథిలికి మరింత దగ్గరైపోతాడు. ఒకనాడు అనుకోకుండా తనువులు కలిసిపోతాయి.

మైథిలి నవ్వింది. "రాగం, తానం, పల్లవి...." రజని సొట్టపోయిన బిందెను చూస్తూ రాగం తీశాడు. మైథిలి నుదురు కొట్టుకుంది.

బిందె మోత విని పిల్లలు మళ్లీ వచ్చారు.

"ఇంకా అవలేదా" మున్నీ కూర్చుని పిండ తీసుకుంటూ అంది.

"మీరు కూడా అక్కలా కూర్చోండిరా పిల్లలూ. అదీ.... ఇప్పుడు మీరు కూడా మున్నీ అక్కలా చేగోడీలు చుట్టండి. ఎవరు చేసుకున్నవి వాళ్ళకే..... రైట్...." రజని పిల్లల్ని ఉత్సాహపరిచాడు.

మున్నీ, ప్రకాష్ గబగబా చుట్టేస్తున్నారు. బుజ్జాయికి రాలేదు. "ఆ....." అని రాగం తీస్తూ పిండి విసిరిపారేసి "నాకు చేత కావటం లేదు. నాకు చేగోడీలు లేవా డాడీ...." అంటూ తండ్రి వీపు మీద పడ్డాడు.

* * *

మున్నీ బి. ఎస్సి ఫైనలియర్‌కొచ్చింది. కొద్ది నెలల క్రితమే విమల మరణించింది. ఆ మరణం తాలూకు షాక్ తేరుకోలేనట్టు ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు ప్రసాదరావు.

మురళి తల్లి నగలు అక్కకి ఇచ్చాడు. "అమ్మ నగలు ఇంటి కోడలికే చెందుతాయిరా" అని తిరిగి ఇచ్చేసింది. తల్లి మరణించిన షాక్ నుండి తేరుకోడానికి చాలా కాలమే పట్టింది మైథిలికి.

ఆరోజుల్లోనే మున్నీకి గోపీ పరిచయం అయ్యాడు. ఆ పరిచయం ముదిరి ఒక రోజు యింటికి తీసుకొచ్చింది.

అయినింటి కుర్రాడు బాగానే ఉన్నాడనిపించింది పరీక్షలయ్యే వరకూ ప్రేమ వ్యవహారాలు మానెయ్యమని హెచ్చరించింది.

"ఓ. కే. పూర్ణిమా." అని అతను వెళ్ళిపోయాక గంటసేపు దీర్ఘాలోచనలో పడి, చదవ బుద్ధిగాక పడుకుంది.



ఆంధ్ర సచిత్ర వార పత్రిక



కార్టూనిస్టులకో పిలుపు!
వారానికో బహుమతి రు. 50 లు

★ సరసవినోదభరితమైన "కార్టూన్" వారానికొక్కటి చొప్పున ఎంపిక చేసి– దానికి రు. 50 లు పారితోషికం యివ్వ సంకల్పించాము.

★ దీనికి ఎవ్వరూ రెండు కార్టూన్‌ల కన్నా ఎక్కువ పంపకూడదు.

పోటీలో – రూ 50 లు బహుమతి పొందక పోయినా మామూలుగా ప్రచురణ పొంది– సాధారణ పారితోషికం అందుకునే అవకాశం యీ కార్టూన్‌లలో ఎన్నిటికైన వాటికుంటుంది!

తిరస్కరింపబడ్డ కార్టూన్‌లను త్రిప్పి పంపాలని కోరేవారు సొంత చిరునామా గల తగినన్ని స్టాంపులతికించిన కవరు పంపడం మరిచిపోకూడదు.

దీని మీద ఉత్తరప్రత్యుత్తరాలు, తర్జనభర్జనలు లేవు–

మా కార్యాలయానికి నేరుగా వచ్చి యిచ్చేవారు కూడా సెల్ఫ్ అడ్రస్డ్ "స్టాంప్‌డ్ కవర్" పెట్టి తీరాలి.

– ఇదో పెద్ద పోటీ కాదు; మంచి కార్టూన్‌లు పంపటానికో దోహదం మాత్రమే!

★ సంపాదకునిదే తుది నిర్ణయం.

పరీక్షలు రెండు నెలలున్నాయనగా గోపీ ఒక్కసారి మా యింట్లో పరిచయం చేస్తాను అని మరీ మరీ కోరుతుంటే తిరస్కరించలేక వెళ్ళింది.

వెళ్ళింది వెంటనే తిరిగి వచ్చింది.

తిరిగి వస్తూనే చేతిలో పుస్తకాలు గిరాటేసి, బుద్ధుడి దగ్గర పూలు పెడుతున్న తల్లితో.....

★ ★ ★

మైథిలి గుండెల్లో నుండి గాఢమైన నిట్టూర్పు వెలువడింది. చెంప తడిగా తగిలితే చూసింది

కృంగిపోతున్న ఆమె బాధాతప్త హృదయానికి ఓదార్పుగా జారి పడిన ఒక్క కన్నీటి చుక్క....!

వాల్ క్లాక్ పన్నెండు గంటలు కొట్టింది.

తనింతసేపు ఇలానే కూర్చుందా....!

కాలకృత్యాలైనా తీర్చుకోకుండా మిట్ట మధ్యాహ్నం దాకా ఇలా కూర్చుండిపోయేటంతగా బాధపడుతోందా తను.....!

ఇంతకన్నా గట్టిగా ఒక్కసారి ఏడ్చేస్తే..... రావటం లేదే..... తాను అంతగా బండబారిపోయిందా! మైగాడ్....

ఎలా ఈ ఆలోచనల నుండి బయటపడటం?

గదంతా ఒక్కసారి కలియజూసింది. మూలగా టి. వి. మున్నీ కోసం. తనింట్లో ఎవరు చూస్తారు గనుక. అని ఇక్కడికే మార్చేశాడు. దాని మీద మున్నీ, ప్రకాష్‌తో, బుజ్జాయితో దిగిన ఫోటో ఉంది.

అవును రజనీ వున్నాడుగా..... కానీ యిదేమిటి తన గురించి యింతవరకు ఫోన్ అయినా చెయ్యలేదు....

రజనికి చెప్తే.... ఏమని చెప్తుంది. మనిద్దరి అపురూపమైన అనుబంధాన్ని మున్నీ ఒక్క వేలితో ఎత్తి చూపిందనా.....!

మైథిలి గుండెలు బాధతో బరువెక్కుతున్నాయి. నీరసంతో కళ్ళు తిరుగుతున్నాయి.

ఏ కూతురి కోసమైతే తనింత ఎదురీదిందో; ఇప్పుడు ఆ కూతురే గుండెల్లో ఈటె గుచ్చింది....!

లేచి రజనికి ఫోన్ చేసింది.

"ఆఫీసులో పని వుంది. రావడానికిప్పుడు కుదరదు" ఫోన్ డిస్‌కనెక్ట్ అయింది.

మైథిలి చేతిలో రిసీవర్ జారిపోయింది.

రజని కూడా తనని.... కాదు.... కాదు... నిజంగా అర్జెంట్ పని ఉండే ఉంటుంది.....

బావురుమంటోంది ఇల్లు.

"ఇంట్లోనే ఉన్నావమ్మా. ఆఫీసుకెళ్ళలేదూ...." దగ్గరగా వేసిన తలుపులు త్రోసుకొని వచ్చింది గౌరమ్మ.

కర్టెన్ ఆధారం చేసుకున్నట్టు నిలబడిన మైథిలిని చూసి తెల్లబోయి చేతి సంచి క్రింద పడేసి పరుగెత్తుకొచ్చింది.

"అయ్యో. ఒళ్ళు వెచ్చగా ఉంది. మున్నీ ఇంట్లో లేదు. అలా అయిపొయ్యావేమిటి? డాక్టర్ వచ్చాడు. రజనీ బాబుకి ఫోన్ చెయ్యకపోయావా! అబ్బాయికి తెలిసిందంటే ఖంగారుపడతాడు. నువ్వు ఫోన్ చెయ్యి. చిటికెలో కాఫీ పట్టుకొస్తా...."

గాభరాగా లోపలికి పరిగెత్తింది గౌరమ్మ.

మైథిలి తూలుతూ వచ్చి సోఫాలో కూర్చుంది.

గోడకి గొట్టిన బంతిలా తిరిగొచ్చింది గౌరమ్మ. "పాలు కాగపెట్టలేదు. శుభ్రంగా విరిగిపోయినయి. వంట కూడా ఏం చేసినట్టు లేదు. తీసలేమైంది. నిన్నిలా వదిలి మున్నీ ఎందుకెళ్ళింది.'

మైథిలి సమాధానం చెప్పలేదు. గౌరమ్మ గొణుక్కుంటూ వెళ్ళింది. మళ్ళీ నిశ్శబ్దం అలుముకుంది.

అవును నిశ్శబ్దమే..... భయంకరమయిన గుహల్లో ఉండే నిశ్శబ్దం! మరుభూమిలో ఉండే నిశ్శబ్దం.....!

అంతకన్నా భయపెడుతోంది.....

ఆమెలోని మెటా ఫిజికల్ ఎంప్టీనెస్‌ని సూచిస్తున్నట్టుగా ఖాళీగా కనిపిస్తున్న భవిష్యత్తు.....

★ ★ ★

మున్నీ సాయంత్రం యింటికి వచ్చింది. తల్లిని పలకరించలేదు. రాత్రి భోజనం చేయలేదు

గౌరమ్మ మూసి వున్న తలుపుల దగ్గరికి మౌనంగా కూర్చున్న మైథిలి దగ్గరికి పరుగులు పెట్టి, ఆ రాయబారం విఫలమై ఇక వల్లకాదని గుమ్మంలో కూలబడింది.

మైథిలి రజనికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా రాము అయ్యగారు లేరమ్మా అనే సమాధానం చెబుతున్నాడు. వచ్చాక ఫోన్ చెయ్యమని చెప్పు అని చెప్పింది.

ఇంతవరకు అతని నుండి కాల్ రాలేదు. మైథిలి ఆ ఫోన్ వైపు చూస్తూనే ఉంది. తెల్లవారింది.

పగలంతా గడిచిపోయింది. సాయంత్రం మున్నీ కాలేజీ నుండి వచ్చింది. తలుపులు వేసుకుని బిస్కట్ తింటోంది. బయట టిఫిన్ చెయ్యటం, పళ్ళు, బ్రెడ్ తెచ్చుకుని ఇంటి దగ్గర తినటంతో కాలక్షేపం చేస్తోంది.

ఇంతలో అకస్మాత్తుగా డైనింగ్ టేబిల్ దగ్గర మాటలు వినబడినయి.

"ఏం తినకుండా ఎంత కాలం ఉండగలవు. రెండు రోజుల నుండీ కాఫీ అయినా త్రాగలేదు. ఏమైందసలు....." గౌరమ్మ కేకలు వేసింది.

"మున్నీ తినకుండా నేనెప్పుడయినా తిన్నానా....", నెమ్మదిగా, నీరసంగా అంటోంది తల్లి.

"ఇలా పంతాలకు పోయి కడుపు మాడ్చుకోవటమేమిటంట...."

"పసిపిల్ల, ఒక్క చుక్క పాలైనా తాక్కుండా పస్తులు పడుకుంటుంటే నాకు తిండెలా సయిస్తుంది...."

మున్నీ చేతిలో బిస్కెట్ జారి పడింది.

"కనీసం రజనీ అయినా వస్తే దాని కష్టం తీరే మార్గం చూస్తాడు అనుకుంటే యింతవరకు రాలేదు...." విషాదంగా ఉంది మైథిలి గొంతు.

మున్నీ నిశ్చేష్టురాలైంది.

★ ★ ★

జోరున వాన కురుస్తోంది! మిన్నూ, మన్నూ కలుపుతున్నట్టు ముత్యాల సరాల్లా వర్షధారలు! మూసి ఉన్న కిటికీల వెనక బయట దృశ్యాలేమీ కనబడ్డంలేదు.

రజని ఈజీ ఛైర్లో పడుకుని చూస్తున్నాడు. గంభీరంగా ఉన్న ముఖంలో స్పష్టంగా తొంగి చూస్తున్న విషాదం అతన్ని వయసు పైబడిన వాడిలా చూపిస్తోంది.

ఖాళీగా ఉన్న మనసులాగే ఇల్లు కూడా ఖాళీగా బావురుమంటోంది.

సంవత్సరాల తరబడి అలవాటైన ఆ ఇంట్లో నిశ్శబ్దం, ఒంటరితనం ఆ క్షణంలో వెర్రెక్కిస్తున్నట్టుగా ఉంది.

మైథిలి రెండు రోజులుగా ఫోన్ చేస్తున్నా తప్పుకుని తిరుగుతున్నాడు.

ఆ రోజు మున్నీ రజని హోటల్కి వెడదామని చెప్పినా రానని మొండికేసింది. ఎంత బుజ్జగించినా ఒక్క మాటైనా మాట్లాడలేదు. కాలేజీ ముందు దిగి "అంకుల్ మీరేమీ అనుకోనంటే ఒక మాట చెప్తాను...." అంది.

"ఏమిటమ్మా...." అని అనునయించి అడిగేసరికి చెప్పలేక చెప్పింది. "మీరింకెప్పుడూ మా యింటికి రాకండి...." ఆ క్షణం అతను విమూఢుడే అయ్యాడు.

అదుగో అప్పటి నుండే ఈ రంపపుకోత.

భార్య ఉండీ లేనట్టు. గడిచిపోయిన జీవితం ఎంత దుర్భరమైనదో అనుభవిస్తే గానీ తెలీదు.

కాస్తంత ప్రేమ, రవ్వంత ఆప్యాయత కోసం తపించిపోయిన క్షణాలు జీవితంలో కోకొల్లలు.

సరిగ్గా ఆ సమయంలోనే మండుటెండలో గుభాళించే మరుమల్లెలా పలకరించి, వచ్చీరాని పాపాయి తప్పటడుగుల్లా మెల్ల మెల్లగా అడుగులేస్తూ మైథిలి అతడికి చేరువైంది.

ఆమె రాకతో మనసులోని శూన్యం, కళ్ళల్లోని విషాదం మటుమాయమైనయి.

ఆశల అంచుల మీద స్కేటింగ్ చేస్తూ, గాలితో సమానంగాపరుగులు పెడుతున్న జీవితం హఠాత్తుగా ఆగిపోయినట్టు ఈ ఉపద్రవం ఏమిటి?

రేయి సగమయినా, రాడాయె నా సఖుడు.... బాసలను చేసి మోసగించునె తామ.....!

కృష్ణశాస్త్రి పాట వస్తోంది సన్నగా. 'మధూ.... మధూ...." గుండె ఆక్రోశిస్తోంది.

ఈ బాధను మరిపించటానికే చాలా కాలానికి విస్కీ తెమ్మని పంపాడు రామూని.

వర్షం తగ్గినట్టుంది. తలుపు చప్పుడవుతూంటే వెళ్లాడు.

"ఇంకా జల్లు పడుతూనే ఉందిగా. కొంచెం ఆగి రాలేకపోయావా....." తలుపు తీసి రజని స్తబ్దుయిపోయాడు.

తడిసిన ఒళ్ళు, బురద చిమ్మిన బట్టలతో నీరసంగా నిలబడింది మున్నీ.

★ ★ ★

"అరె! ఇంత వర్షంలో వచ్చావేమిటి?!

మున్నీకి ఒక్కసారి అతన్ని చుట్టేసి బావురుమనాలన్న కోరికను అతి ప్రయత్నం మీద ఆపుకుంది.

అతను చేయి పట్టి లోపలికి తీసుకువచ్చి స్నానం, చెయ్యమని పురమాయించాడు.

మున్నీ స్నానం చేసి వచ్చేసరికి తెల్లటి చీర రెడీగా ఉంది.

అది తల్లిది! మున్నీ తల్లి బట్టలేసుకుని, కుంకుమ పెట్టుకుని కిచెన్లోకి వచ్చింది. ఆ ముస్తాబులో పెద్దదానిలా కనిపిస్తోంది.

రజని పకోడీలు వేయిస్తున్నాడు. "ఆకలిగా ఉందామ్మా. కొంపలో ఏమీ లేవు. అదుగో ముందు కాఫీ తాగు". అన్నాడు.

కాఫీ తాగుతూ, పకోడీలు తింటూ తల్లికి జ్వరం వచ్చిన విషయం చెప్పింది. రజని ఏం మాట్లాడలేదు. మున్నీకి పెట్టడానికి పనికి వచ్చేవేమైనా ఉన్నాయేమోనని వెతుకుతున్నాడు.

ఎంత మంచి అంకుల్! తాను ఎంత కఠినంగా మాట్లాడినా అసలేమీ జరగనట్టు ఎప్పటిలా ఆప్యాయంగా ఆదరిస్తున్నారు.

"ఏమిటమ్మా మున్నీ...."

"ఏంలేదు అంకుల్" మున్నీ డగ్గుత్తికతో అంది.

డబ్బాలో కారం బూందీ ప్లేటులో పెట్టి యిస్తూ "తినెయ్యమ్మా! అన్నాడు. మున్నీ వద్దన్నా వినలేదు. తినేవరకూ కదలనన్నాడు.

మున్నీ తిని మంచినీళ్ళు తాగింది. అప్పటికి ఓపిక వచ్చింది.

"మిమ్మల్ని బాగా ఇన్సల్ట్ చేశాను హర్ట్ చేశాను. సారీ అంకుల్" మున్నీ కళ్ళు తుడుచుకుంటూ అంది.

బట్టలు వేసుకుంటున్న రజని దగ్గరకొచ్చి "పిల్లలు ఎన్ని తప్పులు చేసినా పెద్దవాళ్ళం పట్టించుకోము. నువ్విలా వర్రీ అవకు. నాకు బాగుండదు" అన్నాడు.

ఇంత ప్రేమగా ఉండే అంకుల్, అంకుల్గానే ఉంటే ఎంత బాగుండేది. తన తల్లి జీవితంలో ప్రవేశించి ఆమెని అపనిందలు పాల్జేసి......

మున్నీ వణికిపోయింది. ఛీ! తనకు కాస్త బాధ కలిగేసరికి ఇన్ని ఆలోచనలు వస్తున్నాయేమిటి....

"పదమ్మా" రజని కారు కీస్ తీసుకున్నాడు.

మున్నీ ఎప్పటిలా అతని చెయ్యి పుచ్చుకుని బైటికి

మళ్ళీ సినిమాల్లోకి జరీనా వాహబ్!



ఒకనాటి అందాల నటి జరీనా వాహబ్ తిరిగి చిత్ర రంగంలోకి ప్రవేశిస్తున్నది. చాలా కాలం పాటు తెర మరుగైన ఈ హీరోయిన్ మళ్ళీ వెండితెరపైకి రావాలని చేస్తున్న ప్రయత్నాల పట్ల పరిశ్రమలోని వారు చాటుగా నవ్వుకుంటున్నారట.

ఒక బిడ్డకు తల్లి కూడా అయిన జరీనా అటు పరిశ్రమను, యిటు ప్రేక్షకులను ఏ విధంగా మెప్పించ గలదన్న సందేహాన్ని అనేక మంది వ్యక్త పరుస్తుండగా, ఆమెకున్న నటనానుభవం ఎక్కడికి పోతుందంటున్నారు మరి కొంతమంది. ఈమె లాగానే ముంతాజ్ కూడా మళ్ళీ సినిమాల్లోకి రావాలని ప్రయత్నిస్తోందట. బహుశా జరీనాకు పోటీనేమో!

నడిచింది.

దారిలో బ్రెడ్, పళ్ళు, టాబ్లెట్స్ కొన్నారు.

డైనింగ్ టేబుల్ మీద తలవాల్చుకుని నిస్త్రాణగా కూర్చున్న మైథిలి కారు చప్పుడవగానే తృళ్ళిపడింది. చప్పున లేచి కళ్ళు తిరుగుతున్నా లెక్క చెయ్యకుండా డ్రాయింగ్ రూమ్‌లోకి రాబోయి ఆగిపోయింది.

రజని చెయ్యి పుచ్చుకుని లోపలికి వస్తున్న కూతుర్ని చూడగానే ముఖంలో సంతోషం వెల్లివిరిసింది.

తూలిపోతున్న మైథిలిని రజని పట్టుకున్నాడు.

ఆ యింట్లో తాత్కాలికంగా మేడిపండులాంటి ప్రశాంతత ఏర్పడింది. ఆ కృత్రిమత్వం రజని పసిగట్టినా తానుగా అడగలేదు.

రాత్రి పడుకోబోయే ముందు మాత్రం "నీకు మున్నీ గదిలో పక్క వేశారు" అంది.

అతను మారు మాట్లాడక వెళ్ళిపోయాడు.

ఒకప్పుడు అతి తేలిగ్గా కనిపించిన కూతురి పెళ్ళి ఇప్పుడు చాలా కష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే కాస్త సుఖంగా ఉంటున్నాడు రజని. ఈ విషయం చెప్పి బాధపెట్టటం అనవసరం.

★ ★ ★

మున్నీ లైట్ తీసేసి పడుకుంది. నిద్ర మాత్రం రావటంలేదు. తనకి తెలిసినప్పటి నుండి తల్లి ఒంటరిగానే ఉండేది.

తర్వాత్తర్వాత రజనీ అంకుల్ పరిచయంతో నవ్వుతూ, తృళ్ళుతూ తిరిగింది. తనెన్నిసార్లో చూసింది. ఫోన్‌లో తరచు అతనితో మాట్లాడటం. చిత్రం ఏమిటంటే మధ్యలో అంకుల్ పిలుస్తున్నారు మున్నీ అని తనని కూడా కేకేసి పిలిచేది.

తన సంతోషాన్ని ఒక్క చిరునవ్వుతో తెలియచేసే తల్లి రజనీ అంకుల్ వచ్చినప్పటి నుండి మామూలుగా నవ్వటం నేర్చుకుంది.... అదీ అందంగా.... అహ్లాదంగా....!

తాను ప్రకాష్, బుజ్జాయిలతో ముందు గదిలో టి.వి. చూస్తుంటే వాళ్ళిద్దరూ లోపల కబుర్లు చెప్పుకుంటూ ఉండేవారు.

అమ్మమ్మ బ్రతికి ఉండగా చెప్తుండేది. నాన్న మంచివాడు కాదని. అందుకే అమ్మ దూరంగా వచ్చి ఉద్యోగం చేసుకుంటూ బ్రతుకుతుందని.

చిన్నప్పుడెప్పుడో తను అందరికిలా నాకూ నాన్న కావాలి అని ఏడిస్తే "నాన్నని చేరలేకపోయానని నవ్వుతూ చెప్పవే నా చిట్టి తల్లీ" అని బుజ్జగించింది.

అలా తీరకుండా పోయిన కోరిక రజనీ అంకుల్ పరిచయమవుతూనే తీరిపోయింది. నిజంగా చెప్తే ప్రపంచంలో ఏ తండ్రీ కూడా అంత బాగా గారాబం చేసి ఉండడు.

ఆయన్ని చూసి నాకు 'ఈ అంకుల్ డాడీ అయితే' అని ఎన్ని వేల, లక్షలసార్లు అనుకుందో లెక్కలేదు. ప్రకాష్, బుజ్జాయి అతని మీద పడి డాడీ, డాడీ అని గారాలు పోతుంటే తన మనసులో ఎక్కడో ముల్లు గుచ్చుకుంటున్నట్టే ఉండేది.

తన ఫ్రెండ్స్ చాలాసార్లు అతని గురించి ఆరాగా అడిగేవారు. అయినా తను లక్ష్య పెట్టలేదు. ప్రపంచంలో దగాపడిన తల్లులంతా మా మమ్మీలా ధైర్యంగా హుందాగా బ్రతకాలి. అని గర్వంగా చెప్పేది.

ఒకసారి గోపీని పరిచయం చేసింది అంకుల్‌కి. అతనికి రజనీ అంకుల్ అవుతాడని చెప్పేసరికి బిత్తరపోయాడు. మీ డాడీ అనుకున్నాను అని అంటుంటే తను ఎంత గర్వపడింది.

ఓ రోజు నిద్రపట్టక తల్లిదగ్గర పడుకుందామని వెడితే, ఆమె రజనీతో ఫోన్‌లో మాట్లాడుతోంది.

"రాత్రి చాలా అందంగా ఉంది. అందుకని బైట తోటలోకి చూస్తూ నిలబడ్డాను యిప్పటి వరకు...."

"రాత్రంటే నీకిష్టమా...."

"ఓ ... చాలా... చా లా... యిష్టం..."

వాళ్ళిద్దరి మధ్య ఈ రకమైన సంభాషణ వినటం అదే మొదటిసారి. అందులో ఏదో అర్థం ఉంది అని క్యూరియాసిటీతో మర్నాడు కాలేజీలో ఫ్రెండ్ నడిగింది.

"నీ సందేహాలు మీ రజనీ అంకుల్ తీరుస్తారుగా" అంది

"ఆయన్ని అడిగేది కాదు. రాత్రి అంటే అర్థమేమిటి..."

"రాత్రంటే రాత్రే. పగలుకాదు. నన్ను వదిలిపెట్టవే పూర్ణ. కావాలంటే తెలుగు మెథున్ రజనీని అడుగు" అంది.

ఏదో స్ఫురించి "రజనీ అంటే అర్థమేమిటి?" అంది

"ఆ మాత్రం తెలీదా రాత్రి అని...."

తనకి తండ్రి లక్షణాలు వచ్చాయట. ఎక్కడి విషయాలు అక్కడే కట్ చేస్తుందట. అయినా పట్టించుకొని చేసేదేముంది. టీనేజ్‌లో పెళ్ళయి... దుర్భర జీవితం గడిపిన తల్లి ఈ రోజు రజనీ అంకుల్ కాస్తంత అభిమానంగా మాట్లాడి, రవ్వంత ఆప్యాయత పంచినందుకు... తనని తాను అర్పించుకుంది....!

ఆ ఆలోచన రాగానే మున్నీకి తల్లి అంటే ఎక్కడలేని జాలికలిగింది. ఏం చేస్తుందో చూద్దామని లేచి మంచం దిగింది. రజని మంచం ఖాళీగా ఉంది.

మున్నీ తలుపులు తట్టబోయి ఆగిపోయింది. గాలికి తెరలు కదులుతున్నాయి. కిటికీలోంచి వెన్నెల పడుతోంది.

మైథిలి మంచం మీద ఆదమరిచి నిద్రపోతోంది. రజని ఈజీఛేర్లో పడుకుని కాళ్ళు మంచం మీద పెట్టుకొని నిద్రపోతున్నాడు.

అదీ ప్రేమంటే! ఎన్ని కష్టాలురానీ, ఎన్ని అపనిందలు రానీ ప్రేమించిన వ్యక్తిని వదులుకోకూడదు. తూలనాడకూడదు!

మున్నీ నిట్టూరుస్తూ వెనక్కి తిరిగింది.

"కానీ పిల్లలున్న తల్లులు తప్పటడుగు వేయకూడదు."

(ఇంకా వుంది)




నెస్టమ్® బేబీ సిరియల్ – రైస్

మీ పాపాయి యొక్క ఆదర్శప్రాయమైన తొలి ఘన ఆహారం

వాడి చూడండి!

నెస్టమ్ బేబీ సిరియల్‌ని పాలలో కలిపినప్పుడు అది అన్నానికి గల తేలిగ్గా జీర్ణమయ్యే గుణం, పరిపూర్ణ పోషకాహారపు మంచితనం అందజేస్తుంది 4 నెలలు వయసు వచ్చాకా పాపాయి ఆహారంలో మీరు ఘన పదార్థాలు ప్రవేశ పెట్టేటప్పుడు, నెస్టమ్‌తో ప్రారంభించండి బియ్యంతో తయారు చేయబడిన నెస్టమ్, తేలిగ్గా జీర్ణయం అయ్యేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది అంతేకాదు, నెస్టమ్, ఇనుము, విటమిన్‌లతో మరింత బల వర్ధకం చేయబడింది



నెస్టమ్‌ని తయారు చేయడం ఎంతో సులువు దీనిని ముందుగా కాచిన వెచ్చటి పాలల్లో కలపండి అంతే, పాపాయికి తినిపించేందుకు ఆహారం తయారు!

నెస్టమ్ పాలు లేకుండా అందుబాటులో ఉన్న ఒకే ఒక సిరియల్ మీరు మీ పాపాయి ఆహారంలో వివిధ రుచులు తెచ్చేందుకు ముందుగా ఉడికించి యింట్లోనే తయారు చేసిన మెత్తటి గుజ్జుగా చేసిన కూర ముక్కలు, పప్పు, పండ్లు నెస్టమ్‌లో కలపండి

కేవలం రూ 9/-* కే డబ్బాలో 200 గ్రా. సంచీ



* స్థానిక పన్నులతో సహా

ఉచితం!
నెస్టమ్ రెసిపి బుక్ లెట్
ఈ చిరునామాకు వ్రాయండి
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం 6016
న్యూ ఢిల్లీ 110 008

Nestlé

ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే దొరుకుతోంది

R K SWAMY/FSL5327 TEL

సినిమా...సినిమా

-జి.వి.జి.

చిత్తూరు ఆనందనాయుడు చిత్రాలు

చిత్తూరులోని వెంకటేశ్వర, ఆనంద్ (ఎ.సి) థియేటర్ల అధినేత, ప్రముఖ చిత్ర నిర్మాత చిత్తూరు ఆనందనాయుడు నిర్మిస్తున్న చిత్రాలు.

కృష్ణ హీరోగా హిందీలో సంచలనం సృష్టించిన "గుడ్డి" చిత్రం ఆధారంగా తయారయ్యే చిత్రంలో రేవతి ఆదిగా గల వారు పాల్గొంటారు. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

హిందీ హిట్ చిత్రం ఆధారంగా తెలుగు, తమిళ భాషల్లో తయారయ్యే "డాన్స్ డాన్స్" చిత్రంలో రామ్‌కీ, కార్తీక్ పాత్రధారులు. జంధ్యాల సంభాషణలు. బప్పీలహరి సంగీతం, రాబర్ట్ దర్శకత్వంతో చిత్తూరు ఆనందనాయుడు, కె. ఆర్. నిర్మాతలు మే నెలతో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది.

కార్తీక్ సరసన అతని భార్య రాగిణి నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం "సోలై కుయిలీ" తెలుగు పరివర్తనం ఏప్రిల్‌లో విడుదలవుతుంది. రాజశ్రీ రచన, చంద్రబోస్ సంగీతంతో రాజా దర్శకుడు. లక్ష్మీలతా క్రియేషన్స్ పతాకంలో తయారవుతోంది చిత్రం.

కె. రాఘవేంద్రరావు చిరంజీవి, శ్రీదేవి

"జూలై, ఆగస్టులతో ప్రారంభం" అన్నారు వైజయంతి మూవీస్ చలసాని అశ్వనీదత్. ఈయన నిర్మించే చిత్రంతో చిరంజీవి, శ్రీదేవి, అమ్రిష్‌పురి ప్రభృత నటవర్గం. ఇళయరాజా సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు.



ఎస్. జానకి గానామృతం


దాదాపు 14 భాషా చిత్రాలలో 13 వేలకు పైగా గీతాలను కర్ణపేయంగా గానం చేసిన శ్రీమతి ఎస్. జానకి తాను చక్కని సంగీత దర్శకురాలుగా, కవయిత్రిగా కూడా నిరూపించుకున్నారు "సంగీత కేసెట్" సంస్థ తెలుగు "భక్తి గీతాలు" పేరున విడుదల చేసిన పది కేసెట్లలో ఆమె స్వరకల్పనలో బాలమురళీకృష్ణ, పి. లీల, పి. బి. శ్రీనివాస్, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వాణీ జయరాం, బి. వసంత, ఎస్. పి. శైలజ, జి. ఆనంద్, రమేష్, జి. బాలకృష్ణ ప్రసాద్, విజయలక్ష్మి శర్మ, జి. జయలక్ష్మి మృదు మధురంగా గానం చేసిన భక్తి గీతాలు సంగీత ప్రియులకు కమ్మని విందు, భక్తులకు తన్మయత్వం కలిగించే రీతిలో ఉన్నాయి. వీటిలో పి. లీల పాడిన "మరి మరి మది నిను", ఎస్. పి. శైలజ పాడిన "రారా వేణుగోపాల" గీతాలను జానకి స్వయంగా రచించడం మరో విశేషం. మిగతా ఎనిమిది గీతాలను రాసిన పి. బి. శ్రీనివాస్ "శ్రీమతి ఎస్. జానకి సంగీత వ్యవస్థ, గానకళా వ్యవస్థ" అని ప్రస్తుతించడంలో అత్యుక్తి ఏమీ లేదు. "ఇది భగవత్ప్రేరణ. నా ఈ కృషిలో తోటి గాయనీ గాయకులు ఎంతగానో సహకరించినందుకు కృతజ్ఞురాల్ని," అన్నారు ఎస్. జానకి.



"బ్లాక్ టైగర్"లో రమేష్, భానుప్రియ

యిద్దరు బాబు'ల"ఇంద్రజిత్"

"మార్చి 21 నుండి ఏప్రిల్ 10 వరకు మూడవ షెడ్యూల్ జరిగింది. తలకోన, పాండిచ్చేరి పరిసరాలలో ఔట్‌డోర్ షూటింగ్‌లు జరిపాం. ప్రత్యేకంగా మూడు భారీ సెట్లు వేశాం. క్లయిమాక్స్‌లో కదిలే విగ్రహం ఓ ఆకర్షణ. ఒక నిధి కోసం అన్వేషణలో విలన్స్ గమ్మత్తుగా పథకాలు వేస్తారు. వాటిని హీరో చిత్రంగా చిత్తు చేస్తూంటాడు. హార్స్ ఛేజింగ్స్‌ను గగుర్పాటు కలిగించే రీతిలో చిత్రీకరించాం," అన్నారు గిరిబాబు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఈయన పుత్రుడు బోసుబాబు హీరోగా నటించే జయభేరీ ఆర్ట్ ప్రొడక్షన్స్ "ఇంద్రజిత్" స్కోప్ చిత్రంలో జయలత నాయిక, సుధాకర్, నారాయణ రావు, ప్రసాద్‌బాబు, ప్రదీప్‌శక్తి, హరిప్రసాద్, జీవా, చలపతిరావు, హరిబాబు, నర్రా, తాతాజీ, అశోక్ కుమార్, వెంకట్రావు, మానిక్ ఇరానీ, గెరిల్లా, ఆంథోని, దీప్తి, దేవి, స్మిత, డిస్కో శాంతితో పాటు గౌరవ పాత్రలో గిరిబాబు, మాడా, బ్రహ్మానందం నటించారు. కొంపెల్ల విశ్వం సంభాషణలకర్త. జొన్నవిత్తుల, రామలింగేశ్వరరావు గీతాలను రాజ్-కోటి స్వరపరిచారు. కబీర్‌లాల్ ఛాయ, రంగారావు శిల్పం, శ్రీను నృత్యాలు, రాజు సాహసాలు, రఘుబాబు నిర్వహణ, మోహన్ బ్రదర్స్ కూర్పుతో వై.శ్రీదేవి నిర్మాత.



"పల్నాటి రుద్రయ్య"లో సుమన్

రాఘవేంద్రరావు, నాగార్జునల కాంబినేషన్

"నాగార్జున సరసన శాంతిప్రియ నాయిక. ఏప్రిల్ 1 నుండి 10 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. మే 20 నుండి 30 వరకు రెండవ షెడ్యూల్. జులైలో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు కె. రాఘవేంద్ర రావు. ఈయన దర్శకత్వంలో ప్రముఖ ఛాయాగ్రాహకుడు కె. ఎస్. ప్రకాష్ నిర్మించే సౌభాగ్యలక్ష్మి ఫిలిమ్స్ చిత్రంలో వాణిశ్రీ, మోహన్‌బాబు, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య తతిమ్మా నటవర్గం. సత్యమూర్తి, హంసలేఖ, కె. ఎస్. ప్రకాష్, శ్రీనివాసరాజు, కోటగిరి వెంకటేశ్వరరావు, విజయన్, తార, శ్యాంకుమార్, పి. ఎస్. రెడ్డి, జి. ఆనంద్ కుమార్, సునీల్‌వర్మ, రామ్మోహనరావు తెర వెనుక కృషి చేస్తున్నారు.





"ధ్రువ నక్షత్రం"లో వెంకటేష్

బాలకృష్ణతో చలసాని రామారావు దర్శకత్వంలో

"బాలకృష్ణ సరసన రజని నాయిక," అన్నారు గతంలో డి. యోగానంద్, ఎ. కోదండరామిరెడ్డి వద్ద పలు చిత్రాలకు సంయుక్త దర్శకుడుగా పని చేసిన చలసాని రామారావు. ఈయన్ని దర్శకునిగా గాడి విజయసారధి పరిచయం చేసే హారీష్ ఎంటర్‌ప్రైసెస్ చిత్రంలో వాణిశ్రీ, సత్యనారాయణ, మోహన్‌బాబు ఆదిగా గల వారు పాల్గొంటున్నారు. ఎం. డి. సుందర్ కథ, దత్తా సోదరుల కథా సహకారం, సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, డి. డి. ప్రసాద్ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, రాజు సాహసాలు, గోపాల్ నందూరి- కాశీ సహకార దర్శకత్వం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు తెరవెనుక హంగులు.

"కాళరాత్రిలో కన్నెపిల్ల"లో అనుజ





బిజీ అవుతూన్న విజయరేఖ



అనతి కాలంలో నే మహోన్నతమైన శిఖరాలను అధిరోహించ గల నటీమణి విజయరేఖ (మధ్యలో)


"మా పిన్ని విజయలలిత ప్రోద్బలం, మా అక్కయ్య విజయశాంతి ప్రోత్సాహం వల్ల సినిమా రంగంలో ప్రవేశించాను," అంటుంది విజయరేఖ.

కొన్ని నాయిక పాత్రలు కొందరు తారల కోసమే పుడ్తాయి. కొందరు తారలు కొన్ని నాయికల పాత్రల కోసమే పుడ్తారు. ఐతే, ఎంత క్లిష్టమైన నాయిక పాత్రనైనా అవలీలగా పోషించ గలనని నిరూపించుకోబోతోంది విజయరేఖ. నేడు ప్రముఖ, తెలుగు, తమిళ, కన్నడ చిత్ర నిర్మాతల దృష్టి ఈమె మీద పడడంలో ఆశ్చర్యమేమీ లేదు

హావభావ ప్రకటనలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసే శక్తి భగవంతుడు ఈమెకిచ్చిన వరం.

"చదువుకునే రోజుల్నుంచి సినిమాలు తెగ చూసేదాన్ని. కొందరు తారల అద్భుతమైన నటన నాలో ఎంతో స్పందన కలిగించింది. మా పిన్ని, అక్కయ్యలతో షూటింగ్‌లు చూడడానికి వెళ్ళినప్పుడల్లా సినిమా ప్రక్రియ గురించి అకళింపు చేసుకునేదాన్ని. అంతే కాదు; కాకరాలగారి వద్ద నటనలో, డైలాగులు పలకడంలో తర్ఫీదు పొందాను. శ్రీమతి ఉమా సుందరం, శ్రీ గోవింద గోపాల్‌గార్ల వద్ద భరతనాట్యం, కూచిపూడి నృత్యాలలో శిక్షణ పొందాను. ఇక సహృదయులైన ప్రేక్షకుల ఆశీస్సులే తరువాయి. అందుకే ఈ కొత్త సంవత్సరంలో కొత్త నటిగా మీ ముందుకు వస్తూన్న నాకు మీ చల్లని దీవెనలు తోడ్పడుతూ, నన్ను ముందంజ వేయిస్తాయని నమ్ముతున్నాను," అంది విజయరేఖ వినమ్రంగా. ●





ఉత్తమ నటుడు ప్రేమ్‌జీ



ఉత్తమ నటి అర్చన



ఉత్తమ ప్రాంతీయ చిత్రదర్శకుడు
నర్సింగరావు

కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ప్రతి యేటా యిచ్చే జాతీయ స్థాయి సినీ అవార్డులలో భాగంగా *1988* సంవత్సరానికి కూడా ఉత్తమ నటి అవార్డును మళ్లీ అర్చనే చేజిక్కించుకున్నది. తెలుగు చిత్రం 'దాసి' లో నటనకు గుర్తింపుగా ఆమెకే పురస్కారం లభించింది.

తెలుగు "దాసి"కి జాతీయఅవార్డులు 'అర్చన'కి మళ్లీ అవార్డు

గత ఏడాది 'వీడు' తమిళ చిత్రం ద్వారా ఆమెకు ఉత్తమ నటి అవార్డు లభించింది. తెలుగులో తన టాలెంట్‌ను నిరూపించుకునే అవకాశం కలుగలేదని అప్పుడు ఆమె వాపోయింది. అవకాశం వస్తే తెలుగు వారికి అవార్డులు సంపాదించి పెట్టగలనని భరోసా పలికి 'దాసి' చిత్రం ద్వారా తన టాలెంట్‌ను నిరూపించుకొని వరుసగా రెండవసారి కూడా ఈ అవార్డును తన సొంతం చేసుకున్న అర్చన ఎంతైనా అభినందనీయురాలు.

మళయాళ చిత్రం 'పిరవి' లో నటించిన ప్రేమ్‌జీ ఉత్తమ నటుడిగా ఎన్నికయ్యారు. ఆ చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా ఎన్నికై స్వర్ణకమలాన్ని దక్కించుకున్నది. ఈ చిత్ర దర్శకుడు షాజీకారన్‌కు ఉత్తమ దర్శకుని అవార్డు లభించింది.

ఉత్తమ సహాయ నటుడిగా పంకజ్ కపూర్ (రాఖ్), ఉత్తమ సహాయ నటిగా ఉత్తరా బోవాకర్ (ఏక్ దిన్ అచానక్)లు ఎంపిక చేయబడినారు. ఉత్తమ ప్రాంతీయ చిత్రం (దాసి) దర్శకుడి అవార్డును నర్సింగరావు దక్కించు కున్నారు.

బాలూ-చిత్రా

ఉత్తమ నేపథ్య గాయకుడి అవార్డు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం (రుద్రవీణ)కు, ఉత్తమ నేపథ్య గాయని అవార్డు చిత్ర (వైశాలి-మలయాళ చిత్రం) కు లభించాయి.

'వైశాలి' చిత్రానికి పాటలువ్రాసిన ఒ.ఎన్.వి. కురూప్ ఉత్తమ పాటల రచయితగాను, 'రుద్రవీణ' చిత్రానికి సంగీతం సమకూర్చిన 'ఇళయరాజా' ఉత్తమ సంగీత దర్శకుడిగాను ఎంపికయ్యారు.

జాతీయసమగ్రతను ప్రబోధించిన 'రుద్రవీణ' చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపికై నర్గీస్‌దత్ అవార్డును చేజిక్కించుకున్నది.


'సలాంబాంబే' ఉత్తమ హిందీ చిత్రంగా ఎన్నికైంది. కాగా ఉత్తమ వినోదభరిత చిత్రంగా 'ఖయామత్ సే ఖయామత్ తక్' చోటుచేసుకున్నది.

అశోక్ అహూజా దర్శకత్వం వహించిన 'వసుంధర' హిందీ చిత్రం ప్రత్యేక జ్యూరీ అవార్డుకు ఎంపికైంది.

ఉత్తమ ఛాయాగ్రాహకుడి అవార్డు శ్రీ ఎ.-కె.బీర్‌కు, ఉత్తమ కళా దర్శకుడు అవార్డు టి. వైకుంఠంకు, ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైనర్ అవార్డు సుదర్శన్‌కు లభించాయి.

ఈ ఏడాది 106 కథా చిత్రాలకు, 120 కథా ఏతర చిత్రాలకు ఎంట్రీలు వచ్చాయి. 'దాసి' చిత్రం ఐదు అవార్డులు, 'పిరవి' చిత్రం నాలుగు అవార్డులు దక్కించుకున్నాయి.

-తిలక్



ఉత్తమ నేపథ్య గాయకుడు
ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం




ఉత్తమ నేపథ్యగాయని చిత్ర




ఉత్తమ సంగీత దర్శకుడు
ఇళయరాజా

నీ మొగుడు ఏం చేస్తాడు

వేదుల సత్యనారాయణ





'కీచు'మని శబ్దం చేస్తూ ఆగింది లారీ. డ్రైవరు రావుడు 'స్టీరింగ్'ను వదిలి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని ప్రక్కకి చూశాడు.

ఆ క్యాబిన్‌లో మూలగా ముడుచుకుని కూర్చుని క్లీనరు కిట్టయ్య కునికి పాట్లు పడుతున్నాడు.

"రేయ్ కిట్టిగా లేరా" కిట్టిగాణ్ని తడుతూ లేపాడు.

ఉలికిపాటుగా లేచి కూర్చుని "అప్పుడే వైజాగ్ వచ్చేసిందా గురూ!" అడిగాడు ఆశ్చర్యంగా.

"అది తెల్లారితే గానీ రాదు. లే భోజనం చేద్దాం. ఆకలి దంచేస్తోంది కడుపులో?"

కిట్టయ్య ఒక్క ఉదుటున లారీ క్యాబిన్ నుండి కిందికి దూకి, బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని, ఆవులిస్తూ రావుడు వెనుక నడవసాగాడు.

అర్ధరాత్రి. కొంచెం దూరంలో రెండు మూడు లారీలు ఆగి ఉన్నాయి. దగ్గర్లోనే ఉన్న ఇరానీ హోటల్లో కడుగు పెట్టారు ఇద్దరూ.

పావు గంటలో భోజనం చేసి బయటపడ్డారు.

"ఇక ఈ పూట ప్రయాణం వద్దు గురు. రేపు పొద్దుగేల బయల్దేరుదాం. నాకు నిద్రాగడం లేదు" ఒక చేత్తో నిండిన కడుపు రాస్తూ, ఆవులిస్తూ మగతగా అన్నాడు కిట్టిగాడు.

కిట్టిగాడు నిద్రకి నిలవలేక గబ గబా అడుగులేస్తూ లారీ చేరాడు.

కిళ్ళీ కట్టించుకుని, నోట్లో వేసుకుంటూ రెండడుగులు వేసిన రావుడికి ఉన్నట్టుండి ఒక్కసారిగా హృదయాన్ని జలదరింప చేస్తూ గాజుల శబ్దం వెనుక వైపు నుంచి వినపడ్డది.

సిగరెట్ ముట్టించుకోబోతున్న వాడల్లా ఆగి, వెనక్కి తిరిగి చూశాడు.

కిళ్ళీ షాపు ప్రక్కగా, చీకటి నీడలో ఉన్న ఒక యువతి చేత్తో రమ్మన్నట్టుగా సైగ చేసింది.

ఒక్క క్షణం అయోమయంగా అటూ ఇటూ తిరిగి చూసి, ఆమె పిలిచేది తననేనని గుర్తించి అటువైపు అడుగులు వేశాడు.

ఆమె దరిచేరగానే పౌడరు, మల్లెల సువాసనలు కలిసిన సరికొత్త మత్తు గొలిపే పరిమళం అతడిని చుట్టుముట్టింది!

ఆమెకు దగ్గిరగా నిలబడ్డ అతనికి ఆమె రూపం, ఆకారం స్పష్టంగా కనిపిస్తోందా మసక వెలుతుర్లో.

బొడ్డు క్రిందుగా, నడుము అంచుల్ని తాకుతూ జీరాడుతున్న పలుచని తెల్లని పాలిస్టర్ చీర, పమిట చెదరడంతో ఒక ప్రక్క నుంచి పూర్తిగా బయటికి ఉబికి కనపడుతున్న నిండైన యవ్వనం చక్కని ముక్కు తీరు....!

రావుడికి అర్ధమయింది ఆమె తనని ఎందుకు పిలిచిందో. ఇట్లాంటి వ్యవహారాలు అతడికి మామూలే కాబట్టి.

ఆమెని ఎగాదిగా చూస్తూ

అడిగాడు. "ఎంత?"

ఆమె చెప్పింది.

గత వారం పది రోజులుగా లారీతో నే వూర్లు తిరుగుతున్నాడు. అతడికి ఆడదాని అవసరాన్ని యీ దృశ్యం మరింత ఎక్కువ చేసింది.

"అయితే పద..." రావుడు వెనక్కి తిరిగాడు.

"బండిలో వద్దు. ఇంటి కెళదాం. దగ్గరే...." గబ గబా చెప్పిందామె.

'ఈ వ్యవహారానికి క్రొత్తయి ఉంటుంది. అందుకే ఇంటికి రమ్మంటోంది. అయితే కొత్త సరుకు అన్న మాట' అతడి మనస్సు ఉత్సాహంతో ఉరకలేసింది.

"అయితే ఉండు. మా వాడికి చెప్పేసి వస్తా" ముందుకి కదిలాడు.

ఆమె అక్కడ్నుంచి కదిలి రోడ్డు పైకెళ్ళి ప్రక్కగా నిలబడింది.

రెండు నిముషాల్లో ఆమెని సమీపించాడు రావుడు.

అతడు తన దరి చేరగానే ముందుకి కదిలింది ఆమె. సిగరెట్ అంటించి గుండె నిండా గాలి పీల్చి వదుల్తూ ఆమె వెంట నడవసాగాడు.

సందు మలుపులో చీకట్లో అతడు తపనగా ఆమె దగ్గరగా వెళ్ళి, నడుము పైకి చేయి పోనిచ్చి, దగ్గరగా లాక్కొన్నాడు.

క్షణంలో తేరుకుని "ఉహుఁ ఇక్కడ కాదని చెప్పాగా..." విడిపించుకుని దూరంగా జరిగింది.

"ఇంకా ఎంత దూరం?" రావుడిలో అసహనం.

"వచ్చేసాం... ఇదిగో ఇదే" తలుపు గొళ్ళెం తీసి లోపలికి వెళ్ళింది.

అది ఒక చిన్న గుడిసె. లోపల లాంతరు మసక కాంతిని ప్రసరింప చేస్తోంది. సిగరెట్ కింద పడేసి లోపలి కడుగు పెట్టాడు.

ఆమె వెళ్ళి లాంతరు దీపాన్ని కొద్దిగా పెంచింది.

తలుపు దగ్గరిగా వేసి ఒక్క ఉదుటున ఆమెని వెనుక వైపుగా గాఢంగా కౌగిలించుకున్నాడు రావుడు.

అతడి చేతి వేళ్ళు ఆమె ఎత్తైన గుండెల పైకి వెళ్ళాయి. చేతికి ఏదో చల్లగా తగిలింది, బయటికి తీసి చూశాడు. మంగళ సూత్రాలు.

"నీకు పెళ్ళైందా?!" అడిగాడు.

"ఊఁ" తలూపింది.

"అయితే- మరి నీ భర్త...." చీర విప్పి - ఓ మూలకి విసిరేస్తూ అడిగాడు.

"లారీ తోలు కెళ్ళాడు."

ఉలిక్కిపడ్డాడతను. "అంటే లారీ డ్రైవరా?!" మత్తు దిగగా అడిగాడు.

అతడి చేతులు ఠక్కున ఆగిపోయాయి... బహుశా ఆమె భర్త వృత్తి, తన వృత్తి ఒకటే అయినందు వల్లనేమో? లేక తోటి డ్రైవర్ భార్యని చెల్లెలిగా భావించాలన్న తమ యూనియన్ నియమం వల్లనేమో?!

స్తబ్బుగా ఉండిపోయాడు.

ఇంతలో మూల నుంచి పసిపాప ఏడుపు వినిపించింది ఉన్నట్లుండి.

ఆమె ఒక్క ఉదుటున ఆ వైపుకు వెళ్ళి, మూలగా మంచం పైనుంచి క్రిందుగా వ్రేలాడ గట్టిన గుడ్డను తొలగించి, క్రింద నేలపై, బొంతలో పడుకో బెట్టిన తన బిడ్డని చేతుల్లోకి తీసుకుంది.

ఆ పిల్ల ఏడుపుకి తేరుకున్న రావుడు ఆమె వైపు చూశాడు.

ఆమె అర్ధనగ్నంగా మంచంపై కూర్చుని జాకెట్టు కొద్దిగా వదులు చేసి రొమ్ముని ఆ పసివాడి నోటికి అందించింది.

తక్కున నోరు మూసాడు పసివాడు.

పిల్ల తల్లి అని తెలిస్తే ఎవరూ రారని, వచ్చినా చూసి వెళ్ళిపోతారని అలా మంచం క్రింద, గుడ్డని తెరగా కట్టి ఆ పిల్లవాడ్ని పడుకోబెట్టిందని అనుకోగానే అతడికి కోపం వచ్చింది.

"సంపాదించే మొగుడుండగా ఈ ఎదవ పనులెందుకు సెయ్యడం..." అన్నాడు.

ఆమె రోషంగా తల పైకెగరేసి రావుడి వైపు చూసింది. మనస్సు చివుక్కుమనగా గుండెల్లో ఆవేశం పైకెగసింది ఆమెకి.

నెమ్మదిగా, బాధగా చెప్పింది.

"సంపాదన ముఖ్యం కాదు. పెళ్ళాం పిల్లలకి ఎంత ఖర్చు పెడుతున్నాడన్నది ముఖ్యం. నా ఒళ్ళు ఊరికినే బలిసిపోవడానికి నా మొగుడు నాకు ఇంత తిండి పెడతేగా?"

అర్థం గానట్లు అయోమయంగా చూశాడామె వైపు రావుడు.

"సంపాదనంతా తన తాగుడికి, తనకి రోజుకో సుఖం కోసం అంతా తగలెట్టి, ఇంటి దగ్గర పెళ్ళాన్ని కన్నీళ్ళతో కడుపు నింపుకోమని గాలి కొదిలేసి తనిష్టం వచ్చినట్లు తిరిగే నా భర్త గురించి నీకేం తెలుసు! ఈ పసివాడికి పాలు కావాలి. తల్లి పాలు మానేసే వయస్సింకా రాని వీడికి నేను పాలివ్వాలంటే శరీరంలో తిండి లేకపోతే అవి ఎక్కడ్నుంచి వస్తాయ్. అందుకే ఇలా.... ఆ వచ్చే డబ్బుతో ఇద్దరి కడుపులు నింపుతున్నాయ్..." ఆమె కళ్ళల్లో సన్నని నీటి పొర.

మనస్సులో గూడుకట్టుకున్న ఆవేశం రావుడి మాటలతో బయటకు తన్నుకొచ్చాయి.

రావుడుకి ఎవరో వీపుపై ఛళ్ళున చరిచినట్లయింది. కారణం చిన్నదే. అతనూ డ్రైవరే. అతడు తాగుతాడు. వ్యభిచారం సరేసరి. ఎపుడో ఒకోసారి, అదీ బుద్ధి పుడితే, పెళ్ళాం పక్కలో చేరినపుడే అంతో ఇంతో ఇచ్చేవాడు. పూర్తిగా మాత్రం జీతం భార్య చేతికిచ్చేవాడు కాదు. పైగా తనకి ఇద్దరు పిల్లలు.

కొన్నాళ్ళు పోతే... ఇలాగే తన ప్రవర్తన కొనసాగితే... రేపు తన భార్య కూడా రోడ్డున పడి..... ఛ... ఛ... ఊహించుకో లేకపోయాడు.

కళ్ళ ముందు దృశ్యాల్ని తొలగించుకోడానికి తల విదిల్చేడు. మత్తు పూర్తిగా దిగినట్లయింది రావుడికి.

ఆమె పిల్లవాడిని పడుకోబెట్టి, రావుడి దగ్గరగా వచ్చి "క్షమించు పిల్లాడు ఏడుస్తుంటే తల్లి ప్రాణం ఊర్కోలేకపోయింది...." భుజంపై చెయ్యి వేసింది.

"వద్దు... వద్దు.. " దూరం జరిగాడు రావుడు.

అర్థంగాక ఆశ్చర్యంగా చూసిందతని వైపు.

"ఇంద ఈ వందుంచుకో. కాదనకు, నీకు తోడబుట్టిన వాడ్ననుకో. నా కళ్ళు తెరిపించావ్. నేను నీ భర్తలాగా అన్ని వ్యసనాలు కలవాడినే. అయితే నా భార్య భవిష్యత్‌లో.... ఉహూఁ... వస్తా..." ఆమె చేతిలో వంద పెట్టి, ఒక్క ఉదుటన బయటపడ్డాడు రావుడు.

ఆమెకు పరిస్థితి అర్థం అయి, కానట్లుగా ఉంది. చేతిలో రెపరెపలాడుతున్న పచ్చనోటు వంక చూస్తుండి పోయింది.

అందుకే అంటారు 'ఎదుటి వారి జీవితం మనకి అనుభవం కావాలని.' ●



కోరిక తీరని రాఖీ

పాకిస్తాన్ వెళ్ళి శ్రీమతి బెనజీర్ భుట్టోను కులుసుకోవాలనుకున్న రాఖీ కోరిక నెరవేరలేదుట పాపం! ఒక వికలాంగుల సంస్థ ప్రారంభోత్సవానికి అక్కడి సంఘ సేవా సంస్థ ఒకటి రాఖీని ఆహ్వానించిందట. తను యిష్టపడే బెనజీర్ భుట్టోను కలుసుకునేందుకు అనుమతి యిచ్చేట్లయితేనే వస్తానని షరతు పెట్టటంతో ఆ సంస్థ ఎట్టకేలకు అనుమతి సంపాదించిందట. కాని దురదృష్టం ఆమె కంటే రెండడుగులు ముందే వున్నదేమో.... గాయం తగిలి మంచమెక్కటంతో రాఖీకి పాకిస్తాన్ పర్యటనావకాశం చేజారిపోయింది.

చిత్ర రంగంలో రాణిస్తూనే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న షబ్నా అజ్మీ, వైజయంతిమాల వంటి నటీమణులుండగా ఆ సంఘ సేవా సంస్థ ఈ రాఖీనే ఎందుకు ఆహ్వానించిందో అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారు పరిశ్రమలోని వాళ్ళు. బహుశా ఈమె అందం ఆకర్షించిందేమో మరి!



సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

లాయర్ రంగనాథ్ ఇంటి ముందు ఆగింది ఓ రిక్షా వచ్చి! ఆ చప్పుడుకి లోపల్నుండి తొంగి చూసింది శాంతాలు! రిక్షాలో నుండి పెద్ద కాన్వాసు సంచితో దిగుతూ కనిపించింది ఓ ముస్లిం స్త్రీ!

బయటకి వెళ్ళి అడిగింది శాంతాలు....

"ఎవరు కావాలమ్మా"? అని!

"లాయర్గారూ... లాయర్గారూ కావాలి" యాసగా అందామె!

"లేరు..." అని చెప్పబోయి ఆగి హఠాత్తుగా ఏదో గుర్తు వచ్చినట్టు ... "ఉండు... చూసి వస్తాను ..." అంటూ లోపలికి వెళ్ళింది శాంతాలు!

అది తిరిగి వచ్చేసరికి ముస్లిం స్త్రీ రిక్షా వాలాతో పోట్లాడుతోంది! చార్జి దగ్గర గొడవ!

"నీకే చెముడూ ఐతే నేనూ ఏమి చెయ్యనూ? నేనూ ఒప్పుకున్న ఛార్జియే ఇస్తాను..." కోపంగా అంటుందామె!

'చాల్లాత్లేవమ్మా! స్కూలు దగ్గరికి అని చెప్పి ఇంతదూరం లాక్కు వస్తావంటమ్మా! నీకు ఇది న్యాయమేనా? మాబోటి కష్టజీవులకి పైస విదల్చాలంటే ప్రాణం పోతున్నట్టు బాధపడతారమ్మా మీరు...." కీచు గొంతుతో అరిచాడు రిక్షావాలా!

"నీదీ మాటలూ మర్యాదా రానీ....! ఇస్కూలు దగ్గర అని నే నెప్పు చెప్పానూ? లాయర్గారి ఇంట్కి అని చెప్లేదా?" కయ్యి మంది ముస్లిం స్త్రీ!

చివరికి రిక్షా వాడే సర్దుకోవాల్సి వచ్చింది... "ఇలా ఎడెయ్ నా డబ్బులు..." అంటూ ఆమె ఇచ్చిన డబ్బు లాక్కున్నట్టుగా ఆమె చేతిలో నుండి తీసుకుని గొణుక్కుంటూ వెళ్ళిపోయ్యాడు!

"ఏమి అమ్మా... లాయర్గారూ ఉన్నారూ...." అడిగింది ఆమె!

"ఉన్నారు.... రండి... రండి...." శాంతాలు ఆహ్వానించింది!

"మీ పేరేంటన్నారండి?"

"హరిచ్చంద్ర సాయబూ చెల్లెలు వచ్చిందీ అని చెప్పు....."! అంటూ ఆశ్చర్యంగా చూస్తున్న శాంతాలుతో.... "ఏమ్టి అమ్మా నాదీ మాటలూ నీకూ ఆశ్చర్యమూ కలిగిస్తుందా ఏమ్టి? మాది నాయ్నాకి మీదీ పూరాణాల్ అంటే హెంతో ఇష్టమూ! అందుకే మాదీ అన్నాకీ హరిచ్చంద్రా సాయబూ అని పేరు పెట్కున్నాడు...." నవ్వు కంఠంతో చెబుతోంది ఆమె అని అర్థమైంది శాంతాలుకి!

"ఏరీ లాయర్గారూ"?

"మేడమీద తనగదిలో విశ్రాంతిగా తొంగున్నారు! మీరొస్తారని తెలుసంట!" పైకి తీసుకు రమ్మని సెప్పేరు..." శాంతాలు!

"నేనూ లేవాలేనీ మనిషీ అమ్మా! పై మెట్లు ఎక్కాలేను! లాయర్గార్నీ శ్రమా పెట్టుకోకుండా ... కాసింత దిగి రమ్మనూ...." అంటూ టక్కున అక్కడ హాల్లో వున్న సోఫాలో కూర్చుందామె!

శాంతాలు విచిత్రంగా ఆమె వైపుచూసింది! ఆమె పొట్ట ఎత్తుగా కనిపించింది బురఖాలో నుండి! తరువాత శాంతాలు మేడమీదికి వెళ్ళింది!

మెరపులా లేచింది ముస్లిం స్త్రీ వేషంలో వున్న కార్తి! అడుగుల చప్పుడు కాకుండా మెట్లెక్కి మేడమీదికి బయలుదేరింది!

పైకి చేరుకున్న ఆమెకి ఓ గదిలోకి వెళుతూ కనిపించింది శాంతాలు! లోపలికి వెళ్ళి రూమ్ తలుపులు ముందుకి వేసింది! క్షణం ఆగి గబగబా ఆ గది దగ్గరికి వచ్చింది కార్తి! అక్కడ కనిపించిందో కిటికీ! మెల్లగా దాని దగ్గరికి చేరిందామె! లోపల్నుండి మెల్లగానే అయినా స్పష్టంగా వినిపించ సాగాయి శాంతాలు కంఠం..... మరో పురుష కంఠం!

"అనుమానం లేదు డియర్! ఆపిల్ల! అది వలలో నుండి జారిపోకుండా పట్టుకోవాలి.." అంటోంది ఆ కంఠం!

"తొరగారా అయితే! దానికి మళ్ళీ అనుమానం వస్తదో ఏంపాడో! అందులో అది పైకి రానంది! కడుపుతో వుంది కూడా....!'

"కడుపా పాడా? ఆ లిటిల్ డెవిల్ చాలా తెలివైనది..." అని వెంటనే ఇంగ్లీషులో "సంజయ్ గాడు వూరు వదిలి వెళ్ళిపోయిన విషయం సోఫియాకి తెలిసి పోయింది! మండిపడుతోందా రాక్షసి"? అని!

"ఎలా తెలిసింది ఆ పిశాచికి...." ఇంగ్లీషులోనే అడిగింది ఇంకో పురుష కంఠం!

"ఈ లాయర్ రంగనాథ్ గారే తెలియ జేశాడు గంట క్రితం..."! అదిరిపడింది కార్తి ఆమాటవిని!

"జరిగిన మోసాన్ని గ్రహించి సంజయ్గాడు వెనుదిరిగి వచ్చేలోగా మనం ఈ వూరిని వదిలి పెట్టేయ్యాలి!"

"మనకీ సోఫియా ముఠాకి తప్ప ఆ పిల్ల దయ్యానికి రంగనాయకి విషయం తెలీదు గదూ...."?

"లేదు! మనకైనా అరగంటక్రితం రంగనాథ్ సోఫియాతో మాట్లాడుతున్నప్పుడే గదా ఈ విషయం తెలిసింది! అంతకుముందు ఆపిల్లలాగే ఈ లాయర్గాడే ఆ రాణి బిచ్ చెప్పిన లాయర్ అనుకోలేదా ఏమిటి? ఇక రంగనాయకి ఇంటి దగ్గర సైతం మన మనుషుల్ని కాపలా పెట్టే అవసరం లేదు! పిల్ల వల్లోకి వచ్చేసింది సరాసరి....."!

అర్థమై పోయింది కార్తీక! రంగనాథ్ అనే ఈ లాయర్ శత్రువుల మనిషి! తను వూహించినట్టు.... రాణి చెప్పిన లాయర్ పు రుషుడు కాదు! ఓ స్త్రీ! పేరు రంగనాయకి! తను ఇంత దూరం ఆలోచించ లేక పోయింది! సంజయ్ బృందానికి నాయకురాలు సోఫియా అన్న స్త్రీ ఆమె మనిషి ఈ లాయర్ రంగనాథ్!

సంజయ్ని ట్రాప్ చేసిన ఈ రెండో గాంగ్కి చెందిన వ్యక్తులు అతడ్ని దూరంగా పంపేశారు! తన రాకని పసిగట్టేసి లాయర్ ఇంట్లోకి జొరబడి తన కోసం ఎదురు చూస్తున్నారు. తను ఆ లాయర్ని కలిసినా .... వీళ్ళ చేతికి చిక్కినా తన పరిస్థితి ఒక్కటే!

వీరిలో మరీ ప్రమాదకర మైన వ్యక్తులు ఎవరో తనకి తెలీదు!

హూ.... ఎంతగా తారుమారయి పొయ్యాయి పరిస్థితులు! తను వీలయినంత తొందరగా వెళ్ళి ఆ రంగనాయకిని కలుసుకోవాలి!

"కదలండి బుల్లోడా! ఆ సిలక మళ్ళీ చేజారి పోతుందేమో...." శాంతాలు అంది!

హఠాత్తుగా తెలివితెచ్చుకున్నట్టుగా ఒక్క ఉదుటన క్రిందకి వచ్చింది కార్తి! ఆ ఇంట్లో నుండి బయటపడింది! అయితే అప్పటికే ఆలస్యమై పోయింది! బాల్కనీ లో నుండి ఈ దృశ్యాన్ని చూడనే

జరిగిన కథ 15:

రాణికి సహాయపడాలనుకున్న కార్తికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతుంటాయి. విజయవాడలోని హోటలులో బసచేసిన కార్తిని, సూట్-కేస్తో సహా యిద్దరు వ్యక్తులు కారులో ఎత్తుకుపోతారు. ఈ కారు ప్రమాదానికి గురవుతుంది. ముస్లిం యువతి వేషంలో కార్తి లాయర్ రంగనాధ్ని కలుసుకునేందుకు రిక్షా కార్మికుడి వేషంలో వున్న రోజ్ రిక్షాలో బయల్దేరుతుంది.

చూసింది శాంతాలు.

* * * *

శాంతాలు పెద్దగా కేకపెట్టింది......"బుల్లోడా.... సిలక పారిపోతోంది...." అని!

చలనం వచ్చింది పిల్లికళ్ల యువకుడిలో! అతడి పిల్లికళ్ళు చురుగ్గా మారాయి! పందెపు గుర్రంలా పరుగెత్తాడతను!

వెనక నుండి అరిచాడతడి మిత్రుడు ... "రంజన్..... రెడ్ సూట్కేస్‌ని వదిలేసిందా పిల్ల...." అని!

ఆ మాట వినబడ్డా కూడా ఆగలేదు ఆ పిల్లికళ్ళ యువకుడు..... రంజన్! ఆ సందు దాటి పోతోంది కార్తి.... ఒక్క ఉదుటున ఆమెని చేరుకుని ... రెండు చేతులనూ చాపి కుడిచేతో ఆమె బురఖాని చేజిక్కించుకున్నాడు! రెండో చెయ్యి ఆమె నడుముచుట్టూ వేసి ఒడిసి పట్టుకున్నాడు! వలలో పిట్టలా చిక్కి పోయింది కార్తి అతడి చేతులకి!

"ఎక్కడికి పోతావు పిల్లా"? గిర్రున తన వైపుకి తిప్పుకున్నాడతను ఆమెని!

"విషయం తెలుసుకున్నావా ఏమిటి? గడుగ్గాయివే కాదు.... తెలివైన దానివి కూడా...." మెచ్చుకోలుగా ఆమె మొహంలోకి చూసి నవ్వాడు రంజన్!

అతడి పిల్లి కళ్ళు చూసి జలదరించింది కార్తికి!

"ఏమ్టి ఇది? నన్ను వదులూ....." యాసగా మాట్లాడుతూ విదిలించుకోబోయింది!

"నాటకాలు కట్టిపెట్టు అమ్మడూ! నీ వేషాలు ఈ రంజన్ దగ్గర సాగవు! తాతకి దగ్గులు నేర్పుతావా? పద...." రంజన్ పెదవులు నవ్వుతున్నా పిల్లి కళ్ళు కఠినంగా చూస్తున్నాయి.

"నిండా పదిహేడేళ్ళు లేకపోయినా.... పెళ్ళి గాకపోయినా అద్భుతంగా ఆశ్చర్య కరంగా కడుపు వచ్చేసిందే నీకు? పద.... పద... " లాగాడామెను ముందుకు!

"ఏయ్ మిస్టర్! ఏమిటీ దౌర్జన్యం? మర్యాదగా నన్ను వదలి పెట్టకపోతే కేకలేస్తాను! గొడవ చేసేస్తాను..." బెదిరించింది కార్తి!

నవ్వుతున్న రంజన్ పెదవులు బిగుసు కున్నాయి.! తను ఆలస్యం చేస్తే లాభం లేదని.... ఆ పిల్ల అన్నంత పనీ చేస్తుందని అర్థమై పోయింది అతనికి! హఠాత్తుగా తన ఎడమ చేతిని ఆమె మెడమీద వేసి మెల్లగా నిమిరాడతను! అతనేం చెయ్యబోతున్నాడో గ్రహించేలోగానే మెడమీద చురుక్కుమన్న సన్న బాధ తెలిసింది కార్తికి! మరుక్షణం ఆమె మెడ వాల్చేసి స్పృహ తప్పిపోయింది!

ఆ దృశ్యాన్ని ఎవరూ గ్రహించకముందే ... రంజన్ ప్రక్కన వచ్చి ఆగింది ఓ వాన్! కార్తిని దాంట్లోకి చేర్చారు! వాన్ బయలుదేరుతూండగా అన్నాడు అందులో కూర్చున్న వారిలో ఓవ్యక్తి.....

"ఆ సూట్కేస్‌లో ఏమీ లేదుగురూ! పిల్ల టోకరా ఇవ్వబోయింది"!



నవ్వాడు రంజన్ దాన్ని తను ముందే వూహించినట్టు..... "పూర్వజన్మలో నక్కజాతితో స్నేహం చేసినట్టుందీ లిటిల్ డెవిల్! ఇక ఎక్కడికి పోతుంది? పది నిముషాల్లో నిజం కక్కదా ఏమిటి"? అన్నాడు!

"అబ్బ! ఈ పిల్ల తెలివీ సాహసం చూస్తుంటే ఎంతయినా ముచ్చటేస్తోంది." అంటూ కార్తి బుగ్గమీద చిటికె వేస్తున్న రంజన్‌కి తెలీదు పాపం....

తను చాలా తక్కువగా అంచనా వేస్తున్నాడు ఆ అమ్మాయిని అని!

ఈ దృశ్యాన్ని ఓ పాడుబడ్డ ఇంటి చాటు నుండి గమనిస్తున్న రిక్షావాలా వేషంలో వున్న రోజ్.... ఆందోళనగా భయంగా చూస్తుండి పోయింది!

* * * * *

కార్తిని వెదుకుతూ విజయవాడ వచ్చిన రెండో ముఠాకి చెందిన వారికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి రంజన్! రంజన్ యువకుడు! అద్భుతమైన తెలివి తేటలు కలిగినవాడు! కార్తి విజయవాడలోనే వుందని అతడి గాఢ నమ్మకం! ఆమె ఇప్పట్లోనో.... ఇంకాసేపట్లోనో బయటికి రాక తప్పదు! అలా ఆమె బయటికి వచ్చిన తక్షణం తమ రెండు ముఠాలకి మధ్య యుద్ధం మొదలవుతుంది! విజయం ఎవరిని వరిస్తుందో వూహించడం ఎవరి వల్లా కాదు!

సంజయ్ శక్తి యుక్తులపట్ల మంచి నమ్మకం వుంది రంజన్‌కి! సంజయ్ అనుచరులంతా తెలివైన.... సాహసవంతులైన మనుషులు తనకి లేరని రంజన్‌కి బాగా తెలుసు! కార్తిని తను చేజిక్కించుకోవటం అన్నది కేవలం తన తెలివి తేటలమీదనే ఆధారపడి వుందని రంజన్‌కి బాగా తెలుసు! తన మీద నమ్మకంతోనే అగ్ర నాయకత్వం తనకీ పనిని అప్పగించిందని రంజన్‌కి తెలుసు!

రంజన్ ఎప్పటికప్పుడు కార్తి బయటికి రాలేదన్న విషయాన్ని నిర్ధారించుకుంటూనే వున్నాడు! గొప్ప చాతుర్యం కలవాడు రంజన్! ముఖ్యంగా ఆడవాళ్ళని మచ్చిక చేసుకోవడం అతనికి వెన్నతో పెట్టిన విద్య! లాయర్ రంగనాథ్ 'ఇంటి' వంట మనిషి వయసులో వుంది! కూరగాయల మార్కెట్‌కి బయలు దేరిన ఆమెని వెంబడించి చిటికెలో ఆమె మీద మాటల మత్తు జల్లాడతను! ఆమె అతని మాయలో పడిపోయింది!

ప్రతీ అరగంటకీ.... లాయర్ ఇంటికి వచ్చిన ప్రతీ వ్యక్తిని గురించి... ఏనిముషంలో లాయర్‌గారు ఎక్కడ ఏంచేస్తున్నారు... అతనికి తెలిసి పోయేది! అలాగే ఫోన్‌లో కార్తి ఫ్రెండ్ రేచల్‌తో మాట్లాడ తియ్య మాటలతో ఆమెని ఆకర్షించాడు! ప్రతీ పదిహేను నిముషాలకోసారి అతను ఇచ్చిన నెంబర్‌కి ఫోన్ చేసి కార్తి ఇంకా తన ఇంటికి రాలేదన్న విషయాన్ని అతనికి తెలియజేస్తోందామె!

రంజన్ సులభంగా సంజయ్ బృందం దిగిన హోటల్‌ని గురించి తెలుసుకున్నాడు! ఒక్క జాకబ్ తప్ప సంజయ్‌తో సహా మిగతా వాళ్ళంత కార్తికోసం వూరి మీద పడి వేట సాగిస్తున్నారన్న విషయం తెలుసుకున్నాడు! అతను బాగా ఆలోచించి ఓప్లాన్ వేశాడు! మొదట సంజయ్‌ని తప్పుదారి పట్టించి అతను ఈ వూరు వదిలేలా చెయ్యగలగాలి! ఆ తరువాత కార్తి బయటికి రాకపోదు.... ఎలాంటి ఆటంకాలూ లేకుండా తన చేతికి చిక్కకపోదు!

ఇలా ఆలోచించి అతను జాకబ్ వున్న హోటల్‌కి వచ్చి సంజయ్‌తో ఫోన్‌లో సంభాషిస్తున్న అతన్ని వెనకనుండి దెబ్బతీశాడు! తరువాత కంఠం మార్చి... సంజయ్‌కి రాంగ్ ఇన్ఫర్మేషన్ అందజేసి తన బృందంతో అతను వెంటనే విజయవాడ వదిలి బొంబే బయలు దేరేట్టు చేశాడు!

తరువాత.... ఇక్బాల్ వారితో కలవకుండా జాగ్రత్తపడుతూ... ఇక్బాల్‌కి సంజయ్‌లా ఫోన్ చేసి సోఫియా అర్జెంట్‌గా అతన్ని హైదరాబాదు రమ్మంటోందని.... వెంటనే బయలుదేరి వెళ్ళమని చెప్పాడు! ఏ మాత్రం అనుమానం కలగని ఇక్బాల్ వెంటనే హైదరాబాదు బయలుదేరాడు!

జాకబ్ కాళ్ళూ చేతులూ కట్టి పడేసి తమ నుండి తప్పించుకునే అవకాశం లేకుండా జాగ్రత్త పడ్డాడు!

తరువాత తెలిసింది అతనికి... తాము వూహిస్తున్నట్టు లాయర్ రంగనాథ్ రాణి చెప్పిన వ్యక్తి గాదని అతడు సోఫియా మనిషి అని... కార్తి కోసం అతను వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నాడని .... కార్తి అతడి ఇంటికి రావడం అంటే సోఫియా చేతికి రహస్యం అంది పోవడం అని!

ఈ విషయం తెలీగానే ఆశ్చర్య పొయ్యాడతను! తరువాత నవ్వుకున్నాడు..... కసిగా!

శాంతాలు సాయంతో రంగనాథ్ ఇంట్లో ప్రవేశించి.... అతడికి స్పృహ తప్పించి కార్తి కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు!

తరువాత అతడు వూహించినట్టే కార్తి అతని చేతికి సులభంగా చిక్కి పోయింది!

అయితే.... రహస్యంతో మాత్రం కాదు!

* * * * *

"యూ.... యూస్‌లెస్ బాస్టర్డ్....." అసహనంగా అరిచింది సోఫియా!

"నువ్వు చేసిన ఈ నామర్దా పనికి నా ఎదురుగా వుండి వుంటే నీ కనుగుడ్లు పీకి కాల్చుకు తినివుండే దాన్ని! నీ ఒక్కో అవయవాన్ని నరికి నిప్పుల్లో వేయించి నా పెంపుడు కుక్కకి ఆహారంగా వేసేదాన్ని...." కర్కశంగా... అతను ఎదురుగా ఉంటే

కార్తి సాహసం



ఓ పాపాయిని రక్షించాను

గత సంవత్సరం ఇంటరు మొదటి సంవత్సరం పరీక్షలు వ్రాసి వేసవి శలవులకు మా మావయ్యగారి పల్లెకి వెళ్ళాను. సాయంకాలమైతే పొలాలవైపు వెళ్ళి ఒక గంట చల్లని గాలి పీల్చుకొని వస్తుండేదాన్ని. రోజూ లాగా ఆ రోజు తిరిగి వస్తున్నాను. రోడ్డు వారగా వున్న ఓ పూరిల్లు తగలబడుతోంది. ఎవరు ఏ సిగరెట్‌పీక విసిరేసారో? పోగయిన జనం నీళ్ళు పోసి మంటలను ఆర్పను ప్రయత్నిస్తున్నారు. ఇంతలో ఎవరో అంటున్నారు "అయ్యయ్యో పాపం శాంతమ్మ, వాళ్ళాయన పొలం నుంచి రాలేదు. ఇంట్లో వాళ్ళ మూడేళ్ళ కూతురుంది. ఇల్లేమో అంటుకుంది" ఇంతే నాకు విన్పించింది. మరుక్షణమే సంధించిన బాణంలా ఇంట్లోకి జొరబడ్డాను. దట్టంగా కమ్ముకున్న పొగలో ఏడుస్తున్న పాపే నన్ను ఢీకొంది. చటుక్కున పాప నెత్తుకుని ఎలా బయటికి వచ్చానో నాకే తెలీదు. అప్పుడే విషయం తెల్సుకుని గుండెలు బాదుకుంటూ వస్తున్న శాంతమ్మ దంపతులు నా చేతిలోని పాపని అందుకున్నారు. వాళ్ళ చూపుల్లో ఓ దేవతను చూస్తున్న భావన. అప్పటి నుంచి ఆ వూరి వాళ్ళ దృష్టిలో నేను 'ఒక సూపర్ గర్ల్" అయ్యాను.

– వింజమూరి దేవసేనాశంకర్,
(అల్లూరు).

అన్నంత పనీ చేస్తుందన్న భయం.... నమ్మకం కలిగించేలా వుందామె కంఠంలో కసి!

ఒళ్ళు జలదరించింది సంజయ్‌కి!

"నన్ను క్షమించు మేడమ్! నాకు తప్పుడు ఇన్ఫర్మేషన్ ఇచ్చి తప్పుదారి పట్టించాడు ఆ రంజన్‌గాడు! నా పొరబాటుని బాంబేలో అడుగు పెడుతూనే గ్రహించాను! వెంటనే తిరిగి విజయవాడ చేరుకుందామంటే .... ఫ్లయిట్ దొరకలేదు! పది నిముషాల్లో బయలుదేరబోతున్నాను! నా పొరబాటుకి తగిన శిక్షని అనుభవించడానికి సిద్ధంగా వున్నాను! కానీ.... ఒక్క విషయం గుర్తుంచుకోండి! ఆ పిల్లని.... దాని దగ్గరున్న ఆ రహస్యాన్నీ మీకు అప్పగించకపోతే.... చెప్పానుగా" ఆగాడతను!

ఈసారి నిజంగా సోఫియాకి భయపడ్డాడతను!

"పిల్ల ఎవరికి కావాలిబే! దాన్ని నువ్వే వుంచుకుని ఆ రహస్యాన్ని నాకు అప్పగించు.... నీలో మగతనం అన్నది వుంటే! నువ్వు ఈ కార్యాన్ని విజయవంతంగా ముగించగలిగినా సరే.... నీకు పనిష్మెంట్ మాత్రం తప్పదు...." కర్కశంగా అన్నది సోఫియా!

"దానికి మళ్ళీ ఏం అనుమానం వచ్చిందో . రంగనాథ్ ఇంటికి రానే లేదు! ఇంకా విజయవాడలోనే వుంది! తెల్లవారే లోగా దాన్ని నువ్వు చేజిక్కించుకోలేని పక్షంలో బాస్‌ని విజయవాడ పంపుతాను..... ఎందుకూ... దానికోసమే కాదు... నీ కోసంకూడా! బీ కేర్‌ఫుల్...." హెచ్చరించింది సోఫియా!

రంగనాథ్‌ని సైతం కార్తి నమ్మలేదన్న వార్త సంజయ్‌కిఎంతో ఆశ్చర్యం కలిగించింది! కార్తి తెలివితేటలు .... సామర్థ్యం పట్ల అతడిలో ఆశ్చర్యం.... ఆమెపట్ల కసి పెరిగి పోతున్నాయి సంజయ్‌కి! తనని ట్రాప్ చేసి విజయవాడ నుండి దూరంగా పంపిన రంజన్‌ని నడిరోడ్లో హత్య చెయ్యాలన్నంత ఆవేశంగా వుంది అతడికి!


రంజన్ గాడి చేతికి ఆ పిల్ల చిక్కడం అంటూ జరిగితే సోఫియా రాక్షసి తనని బ్రతకనిస్తుందా?

అతని ఒళ్ళు జలదరించింది మరోసారి! పళ్ళు పటపట కొరికాడు సంజయ్! దాని చేతిలో శిక్ష అనుభవించాల్సిన పరిస్థితే వస్తే మొదట దాన్నే షూట్ చేసి పారేస్తాడు తను!


మరో పదినిముషాల తరువాత సంజయ్ అతనితో వున్నఅనుచరులు కొందరూ బొంబాయి నుండి విజయవాడ బయలుదేరిన ఫ్లయిట్‌లో వున్నారు! ఇంకొంతమంది... ఇంకా విజయవాడ నుండి బొంబాయి వైపు ప్రయాణిస్తున్న ట్రైన్‌లోనే వున్నారు పాపం!

సోఫియాకి గానీ.... సంజయ్‌కి గానీ తెలీదు లాయర్ రంగనాథ్‌ని అనుమానించింది తాము వూహించినట్టుగా కార్తి గాదని... రంజన్ ఆమెని చేజిక్కించుకున్నాడని!

శాంతాలు కలిపి ఇచ్చిన కాఫీలోని



పాఠకులకో సవాల్!



మల్లెపూలు వద్దు, మంచి సెంటు వద్దూ అంటావ్! నువ్వేం రసికుడవయ్యా!

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్లుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం.ప్రచురించిన రెంటికి రు. 25, రు..15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం. సంచిక విడుదలైన వారంలోగా పంపాలి.మర్చిపోకండి. –సం.

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్ళీ ప్రయత్నించండి! సం

మరీ యింత బరువైతే నే మోయలేను. కొంచెం తగ్గించాలి

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"ఎల్.కె.జీ. లో నే యిలా అంటే ఎట్లా? యింకా కాలేజీ దాకా మొయ్యాలి"

– డి. నాగేష్ (మచిలీపట్నం)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"తల్ల క్రిందులైతే తప్ప సాధ్యమా?ని చూస్తున్నా"

– బి. కుమారస్వామి (వరంగల్)

మరికొన్ని వాగ్బాణాలు

"మీద వేసుకొన్నప్పుడు తెలియలేదా?" – ఎం. రామారావు (తుంబూరు)

"నువ్వెంత పెద్ద హీరోయిన్ వయినా –
'కూలి' పాత్రలో నటించేప్పుడు రెండు యిటుకలైనా
మోయకపోతే ఎట్లా నమ్మా?" – ఆర్.వీరరాఘవులు (సూళ్ళూరుపేట)

"ఇలాగంటే ఎలానయ్యా పోస్టుమ్యానూ!
తిరిగిరాని నారచనల్ని
నీ కంకితమిస్తానని హామీ నిచ్చాగా!" – జి. అశోక్‌వెంకటి (మెట్‌పల్లి)

లక్కీ పేర్లు

ఉజ్వల ప్రసాద్ (రామవరం), మహర్షి (కొత్తగూడెం), ఎ. వి. ఆర్. ప్రసాద్ (నెల్లూరు), కె. పి. ప్రసాద్ (సికింద్రాబాద్), కె. ఎస్. ఎస్. ఆర్. మూర్తి (రాజమండ్రి), జి. విజయలక్ష్మి (హిల్ కాలనీ), మైనా నరసింహారావు (కొత్తగూడెం), ఎన్. ఆర్. కృష్ణ (మంగళగిరి), వి. ఎం. రవిచంద్రారెడ్డి (ప్రొద్దుటూరు), వి. అనంత్ (కాకినాడ), టి. మాలతి (ఖమ్మం), ఎ. శ్రీనివాసరావు (పాలకొల్లు), ఎల్. శ్రీనివాసరావు (విజయనగరం), కె. ఎస్. ఆర్. ప్రసాద్ (ఏలూరు), ఎస్. వి. జె. మోహన్‌రావు (తామరకొల్లు), కృష్ణ అండ్ కృష్ణ (హైదరాబాద్), వి. రంగస్వామి (గుత్తి), డి. వి. సత్యనారాయణ (తణుకు).

సూపర్ గర్ల్

మత్తుమందుతో హాయిగా నిద్రపోయి లేచి రంగనాథ్ సమయంగాని సమయంలో ముంచుక వచ్చిన నిద్రని తిట్టుకున్నాడే గాని.... ఎంత విశ్వాసంగా ఎన్నో ఏళ్ళుగా తనకి వంటమనిషిగా... ఇంటి మనిషిగా వుంటున్న శాంతాలు అనుమానించ లేక పొయ్యాడు! కార్తి తన అనుమానించిన కారణానో.... మరే కారణానో తన కలుసుకోవడానికి ముందు చెప్పిన విధంగా రాలేద సోఫియాకి తెలియజేశాడు!

అది నిజమేనని భావించింది సోఫియా! కార్తి అంత తేలిగ్గా రంజన్‌కి చిక్కి పోతుందని అవె అనుకోలేక పోయింది! రంజన్ శక్తి సామర్థ్యా పట్ల మంచి నమ్మకం వున్న సంజయ్‌లో మాత్రం ఆ అనుమానం ప్రవేశించింది! ఎంత తొందరగ విజయవాడ చేరుకుందామా అని ఆత్రుత పడసాగాడతను!

★ ★ ★ ★ ★


"ఏమిటిది? ఇది నీకు న్యాయంగా వుందా రంజన్ బ్రదర్! అన్నెం పున్నెం ఎరుగని అమాయకురాల్ని... నన్నిలా బంధించి ఎర్రపెట్టి అంటావ్.... రాణి చెప్పిన రహస్యం అంటావ్! ఏంటి నీ వరస? నాక అసలు అర్థంగావడం లేదు నీ మాటలు! ఇంకాసేపు నీ మాటలు వింటూ వుంటే నాకు పిచ్చి ఎక్కేలా వుంది! నన్ను వదిలిపెట్టు నా మాటలు నమ్మి.... నీకు పుణ్యం వుంటుంది..... " అమాయకురాలిలా మొహం పెట్టి బ్రతిమాలింది కార్తి రంజన్‌ని!

రంజన్ ఆశ్చర్యంగా చూశాడు ఆమె వైపు! దాదాపు గంట నుండి సాగుతోందా తంతు! అసలు అతని మాటలు అర్థంగానట్టే తనకి అయోమయంగా వున్నట్టు నటిస్తోంది కార్తి!

తను అనుకున్నంత సులభంగాదని గ్రహించాడు రంజన్..... ఆమెనుండి రహస్యం రాబట్టడం!

తరువాత నవ్వాడు! అతని పిల్లి కళ్ళు మాత్రం కర్కశంగా చూస్తున్నాయి!

"చూడు పిల్లా.... నీ పిట్ట తెలివి... పొగరూ నాదగ్గర చూపించకు! నిన్ను నా సిస్టర్‌గా భావించడంలో నాకెలాంటి అభ్యంతరమూ లేదు! కాకపోతే... ఒక్కటే చిక్కు....! మర్యాదగా ఆ సూట్‌కేసుని ఎక్కడ దాచావో చెప్పకపోతే వావి వరసలు మర్చి పోవాల్సి వస్తుంది నేను!సత్యహరిశ్చంద్రుడి ముద్దుల చెల్లెలివి నువ్వు అయితే కావచ్చేమో గాని.... సతీ సావిత్రిలా సీతలా పవిత్రంగా వుండాలన్న మనదేశపు సగటు ఆడపిల్ల ఆశయానికి నువ్వేం అతీతురాలివి కాదనుకుంటాను! నీ బ్రతుకు కుక్కలు చింపిన విస్తరిలా కాకుండా వుండాలన్న కోరికే నీకుంటే.... హరిశ్చంద్రుడి అనుంగు సోదరి వన్న విషయం ఒక్కక్షణం ... ఈ విషయంలో మర్చిపో చాలు! కాదంటావా.... ఇక్కడవున్న అందరం అర్జంటుగా నీకు బావలయ్యే వరసలోకి దిగి పోవాల్సిందే....."



జాలి, కరుణ వీటి ప్రతిరూపమే ఆయన!

సరిగ్గా ఇప్పటికి వంద సంవత్సరాల క్రిందట లండన్ సమీపంలో ఒక గొప్ప హాస్యనటుడు జన్మించాడు. 1889 ఏప్రిల్ 16 న జన్మించి తన మూకాభినయంతో ప్రపంచ ప్రజలందరి హృదయాలను రంజింపచేసిన ఆ మహానటుడు మరెవ్వరో కాదు చార్లెస్ స్పెన్సర్ చాప్లిన్. సినిమా పరిజ్ఞానం ఉన్న ఏ వ్యక్తికైనా సరే చాప్లిన్ పేరు వినగానే గమ్మత్తయిన ఆ నడక, టోపి, వంకె కర్ర చటుక్కున గుర్తుకొస్తాయి.

గాయకుడు, త్రాగుబోతు అయిన తండ్రి మరణం, దానికి తోడు తల్లి పిచ్చాసుపత్రి పాలవడంతో పసితనంలో నే చాప్లిన్‌కి తల్లితండ్రుల ప్రేమ కరువయ్యింది. ప్రేమకు దూరమయిన చాప్లిన్ తాను పెరిగి పెద్దయ్యాక మానవాళిని అపరమితంగా ప్రేమించాడు. అన్యాయం పట్ల అసహ్యం, కరుణ, రసాత్మకమైన హాస్యం ఆయన చిత్రాలకు ప్రేరణ కలుగజేసాయి.

పాతికేళ్ల వయస్సులోనే చాప్లిన్ సినిమా నిర్మించాడు. అప్పటి నుండి అదృష్ట దేవత ఆయనను వరించింది. అర్ధ శతాబ్ద కాలంలో చాప్లిన్ దాదాపు 80 చిత్రాలు నిర్మించారు. 1914 లో "మేకింగ్ ఎ లివింగ్" చిత్రం నిర్మించారు. 1967 లో "ది కౌంటెస్ ఆఫ్ హాంగ్‌కాంగ్" ఆఖరి చిత్రం.

1906 లో ఫ్రెడ్ కర్నోతో తొలిసారి కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. కీస్టోన్ ప్రొడక్షన్ కంపెనీ వారితో కాంట్రాక్టు కుదుర్చుకున్న సమయంలో వారు వారానికి 150 డాలర్లు యిచ్చే వారు.



అప్పట్లో అది చాలా పెద్ద మొత్తమే!

రిపోర్టర్ పాత్రలో ఆయన నటన అద్భుతం! చాప్లిన్ నిర్మించిన "లిటిల్ మాన్" కేవలం 45 నిమిషాలలో షూట్ చేశారంటే ఆశ్చర్యం కలుగుతుంది. 1914 లోనే దాదాపు 35 చిన్న నిడివి చిత్రాలలో నటించారు.

చాప్లిన్ కీర్తి మారుమ్రోగింది. లక్షల డాలర్లతో నిర్మాతలు ఆయన వెంట పడ్డారు. ఏడాదికి 10 లక్షల డాలర్లు సంపాదించాడు చాప్లిన్. హాలీవుడ్‌లో స్వంత స్టూడియో నిర్మించుకున్నారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను నిర్మించారు. వాటిలో కొన్ని నిజంగా కళాఖండాలే!

మానవాళి పట్ల అపారమైన జాలి, ప్రేమ చూపిన చాప్లిన్ 1977 డిశంబర్ 25 న భౌతికంగా దూరమయి పోయినా, ప్రేక్షకుల హృదయాలలో ఆయన స్థానం పదిలంగా వుండిపోయింది. ●

రంజన్ వూహించినట్టు అతనిమాటలకి కార్తి భయపడి పోలేదు! "ఏంటి బ్రదర్ నీ మాటలు నాకు అర్థంగావడం లేదు...." అమాయకంగా చూస్తూ అన్నది....." హరిశ్చంద్రుడేమిటి? సతీ సావిత్రేమిటి? సీతేమిటి? అన్నయ్య మామ ఎలా అవుతాడు? అయినా.... ఇంతగా అడుగుతున్నావు గాబట్టి నిజం చెబుతాను వినుమరి.... లాయర్ అంకుల్ మాడాడీకి ఫ్రెండ్! నేనంటే ఆయనకి చాలా ఇష్టం! ఫ్రెండ్‌ని చూద్దామని విజయవాడ వచ్చానా.... ముస్లిం స్త్రీ వేషంలో ఒక్కయింట్‌లా అంకుల్‌ని కలిసి నమ్మించి.... కొన్నేపు ఆటపట్టిద్దామని ఈ బురఖా తగిలించుకున్నానన్నే! అంకుల్ ఎప్పుడూ తను చాలా తెలివైన వాడినని గొప్పలు చెప్పుకుంటూ వుంటారు! తనని ఫూల్‌ని చేసి తనకంటే నేను తెలివైన దాన్ని అని ఆయన్ని ఒప్పించడానికి ఈ వేషంలో ఇలా వచ్చాను! అంతే! అంతకుమించి నాకేం తెలీదు! నీ మాటలు నాకు అసలు అర్థం కాలేదు! నువ్వేమో నన్ను నమ్మటం లేదు...."

కార్తి బుంగమూతి.... అమాయకంగా మొహం పెట్టి ఆ మాటలు చెప్పిన తీరు!... నిజంగా ఆమె అమాయకురాలేమోనని చూపరులకు అనిపించేలా వుంది! కానీ అతడు రంజన్! ఇలాంటి నాటకాలని ఆడటంలో .... ఆడేవాళ్ళ గుట్టు బయట పెట్టటంలో కాకలు తీరిన కడు సమర్థుడు! ముంచుకు వస్తున్న కోపాన్ని దిగమింగి అడిగాడామెని....

"నిజంగా నీకు తెలీదా బేబీ...?"

"వూ హూ... తెలీదు బ్రదర్..."

"నువ్వు నిజంగా అమాయకురాలివి కదూ?"

అవునన్నట్టు తలూపింది కార్తి!

"సరదాగా వచ్చావుగదూ విజయవాడ"

"యస్...!"

"నీకు రెడ్ సూట్‌కేస్ గురించి తెలీదుగదూ?"

"వూ హూ! తెలీదు...!"

"దాన్ని నువ్వు.. లాయర్ రంగనాథ్ ఇంటికి వచ్చేప్పుడు తీసుకు రాలేదుగదూ?"

"వూహూ.. తీసుకు రాలేదు..." అనేసి... తక్కున తన పొరపాటుని గ్రహించి నాలుక్కరుచుకుంది కార్తి!

ఈడ్చిపెట్టి కొట్టాడు ఆమె చెంపమీద రంజన్!

"యూ లిటిల్ డెవిల్... నీ వేషాలు నాకు తెలీదనా? వయసుకి మించిన జిత్తులూ... ఎత్తులూ వున్నాయి నీ దగ్గర! ప్రస్తుతానికి నిన్ను వదిలేస్తున్నాను! తెల్లవారినదాకా టైమ్ ఇస్తున్నాను నీకు! అప్పటికీ బుద్ధి తెచ్చుకుని మర్యాదగా విషయం చెప్పక పొయ్యావో... చూడు వీళ్లవైపు..." తన అనుచరుల వైపు చూపించాడతను!

ముగ్గురూ కసిగా ఆకలిగా చూస్తున్నారామెవైపు!

"వీళ్ళు పైకి కనిపిస్తున్నట్టు మామూలు మనుషులు అనుకుంటున్నావేమో! ఒక్కొక్కడు ఒక్కో మృగం!! ఒంటరిగా ఆడది కళ్ళబడితే వీళ్లల్లోని ఆ మృగాలు బయటికి వస్తాయి! ఆ మృగాల్లోకి పశుత్వాన్ని రాక్షసత్వాన్ని చూడకూడదని నీకు వుంటే ఆ రహస్యాన్ని బయట పెడతావు. లేదంటే సర్వనాశనం అయిపోతావు... మైండ్ యూ!... బి కేర్‌ఫుల్..."

ఆమె నోట్లో ఓ గుడ్డ కుక్కి ఆమె కాళ్లూ చేతులూ కట్టిపడేసి అక్కడి నుండి నిష్క్రమించాడు రంజన్!

అప్పుడు ఆలోచనలో పడింది కార్తి! తను రహస్యం బయట పెట్టకపోతే రంజన్ రాక్షసుడు అన్నంత పనీ చేస్తాడని అర్థమైంది కార్తికి! ఆ ముగ్గురి ఆకలి చూపులూ గుర్తువచ్చి ఆమె ఒళ్ళు జలదరించింది!

రంజన్ అన్నట్టు వాళ్లల్లోని మృగాలు ఆ కళ్లల్లోనే కనిపిస్తున్నాయి!

ఎలా ఇక్కడి నుండి తెల్లవారేలోగా బయట పడటం?

తీవ్రమైన ఆలోచనలో మునిగిపోయింది కార్తి! అయిదు నిముషాల తరువాత లభించిందామెకి అక్కడి నుండి బయటపడే అవకాశం!

(ఇంకా ఉంది)

క్రిస్టీన్ కీలర్ శృంగార లీలలు

కీలర్ ప్రపంచం :

కేప్టెన్ ఎఫ్. కొలబా వాలా

అసలామె ఇలా మారిందంటే..

మూడు సంవత్సరాల తర్వాత ఈతకొట్టే క్రిస్టిన్ దేహ సౌందర్యం చాలా పొగడ్తలు పొందింది. కాని అప్పటికి ఆమె మురికి గుంటల నుంచి "డీలక్స్ స్విమ్మింగ్ పూల్స్"లోకి ప్రయాణం చేసింది.

ఆమె స్నేహితులు పల్లెటూరి అబ్బాయిలు కాదు. మంత్రులు, ప్రభువులు, ప్రొఫ్యూమోలు, ఇవానొవ్‌లు,

క్రిస్టిన్ 15 ఏటే స్కూలు మానివేసింది. ఇంక ఏమి చేయాలో ఆమెకి తెలియలేదు. ఒక చోట టెలిఫోన్ గర్ల్‌గా కుదిరింది. అప్పుడే పురుషుల దురుద్దేశాల గురించి కొంత తెలుసుకుంది.

త్వరలో చిన్నపిల్లల కాపలా పనికి కుదిరింది. ఇక్కడ బిడ్డల తండ్రులు కొందరు చెడుగా ప్రవర్తించ బోయారు. ఈ కాపలా పనులు మానుకొని ఒక బోర్డింగ్ గృహంలో ఉద్యోగం సంపాదించింది.

బోర్డింగ్ గృహం యజమాని ఆమెని బలాత్కరించ పోయాడట. ఎక్కడికి పోయినా ఇదే కథ! ప్రపంచంలో పురుషులంతా ఇంతేనా అనిపించిందట ఆమెకి....

కీలర్ నుంచి కిల్లర్

ఆమె ఆకర్షణ గుర్తించిన వారు ఆమెని 'సెక్స్ కిల్లర్' అనటంలో ఆశ్చర్యం లేదు. ఇటువంటి వారే చివరికి ఆమెని పేరు మోసిన 'వ్యక్తి'గా మార్చారు...

'జో డియాస్' అనే చిన్న కేఫ్‌లో కార్లో అనే స్పెయిన్ దేశస్థుడితో స్నేహం ఏర్పడింది. అతను అక్కడ సర్వర్‌గా పని చేసేవాడు. శని, ఆదివారాలు అతనితో నే గడిపేది. అతనికి జినో అనే స్నేహితుడు ఉండేవాడు. జాకీవైట్ అనే మిత్రురాలిని వెంట పెట్టుకుని కూడా వెళ్లేది.

కాని ఇదంతా ఎక్కువ కాలం మనలేదు. జాకీ వైట్‌కి అమెరికన్ విమాన దళంలో ఎందరో మిత్రులు ఉండేవారు. ఇక్కడ క్రిస్టిన్ కీలర్‌కి ఒక సార్జెంట్ నేస్తం కుదిరింది. అతను ఆమె కంటే చాలా పెద్దవాడు. అయినా వారిద్దరికీ బాగా పొత్తు కుదిరింది.

క్రిస్టిన్ జీవించే విధానం ఆమెను తన పదిహేడవ ఏటికే తల్లిని చేసింది. విమానదళ సార్జెంటుకి ఒక శిశువును సమర్పించింది.

1958 ఏప్రిల్‌లో ఒక 'ప్రిమెచూర్' శిశువును కన్నది. అప్పటికి ఆమె వయసు 17 సంవత్సరాల 2 నెలలు. "నా పాపాయికి పీటర్ అనే పేరు పెట్టాను" అని చెప్పినపుడు ఆమె గొంతుకలో ఏదో పశ్చాత్తాపం ధ్వనించింది. పాపం! ఆరు రోజుల్లో పోయాడు. ఈ

(గత సంచిక తరువాయి)

సారి కన్నీటి బొట్టు ఒకటి రాల్చింది. "మీరు నమ్మక పోయినా సరే. కాని, ఇది నా కొక పెద్ద దెబ్బ. తల్లి ప్రేమ అంటే నాకు నమ్మకముండేది కాదు కాని యిప్పుడు చాలా బాధపడుతున్నాను."



కీర్తి - వారానికి 5000 పౌన్లు

ఈ కాలంలో నే కీలర్ 'స్నానంగది నృత్యం' ఏర్పాటు చేశారెవరో. క్రిస్టిన్ కీలర్ ఆదాయం వారానికి 5000 పౌన్లు దాటింది.

ఒక రాత్రి ఒక అరబ్బు ధనవంతుడికి స్నానాల గదిలో ఆమె తువ్వాలు దొరికింది. ఆమెని ఇంటికి తీసుకు పోయాడు.

మరొకసారి స్టీఫెన్ వార్డ్‌కి ఆ తువ్వాలు దొరికింది. అతన్ని చూస్తే ఆమె ఎందుకో గాని ఇంచుమించు మైమరచి పోయేది. "నెమ్మదయిన గొంతుక, నీలంగా పైకి ఉబ్బినట్లున్న కళ్ళు, యివి చూస్తే కరి.పోయేదాన్ని. తను చూసిన వారందరిలో చాలా విచిత్ర మయిన వ్యక్తిని నేనే అనేభావం నాలో కలిగించేవాడు. నేను నిజంగా అతన్ని గురించి అలా అనుకునేదాన్ని" అంది ఆమె.

డాక్టర్ వార్డ్‌ని లార్డ్ ఆస్టర్ క్లయిన్‌డెన్ ఎస్టేట్ కుటీరంలో కలుసుకున్నపుడు ఆమెకి మరొక విషయం తెలిసింది. డాక్టర్ వార్డ్‌కి ప్రముఖులయిన మిత్రులు చాలా మంది ఉన్నారని. ప్రధాన మంత్రులు, రాజులు, డ్యూక్‌లు, అధ్యక్షులు, మొదలయిన వారిని గురించి చనువుగా మాట్లాడేవాడు.

ఆ తర్వాత వారి పరిచయం అభివృద్ధి పొందింది. స్టీఫెన్‌తో అతని వింపోల్ మ్యూస్ ఇంటిలోనే స్థిరపడి పోయింది.

ఇదంతా ఒక ప్రారంభం. క్రిస్టిన్ ఒక క్రొత్త జీవితపు గడపముందు నుంచుని ఉంది. డా. వార్డ్ ఆమెను తర్ఫీదు చెయ్యడం మొదలు పెట్టాడు. నాగరికత, ఫ్యాషన్- ఇటువంటివి ఏమిటో విడమరిచి చెప్పాడు. వాటికి అనువైన అలవాట్లు చేశాడు.

ఇదంతా ఊరికే వేయలేదు. ఆమె ఆదాయంలో సగం అతనికి పోయేది!

త్వరలో నే క్రిస్టిన్ 20వ శతాబ్దంలో అత్యున్నత స్థాయి అందుకుంటున్న 'ఫాలెన్ ఏంజల్స్' (పతనం చెందిన దేవకన్య)అందరిలోనూ అతివేగ గమనం కలదానిగా వికసించింది.

క్రిస్టిన్ కొలువులో ప్రముఖులు

బ్రిటిష్ రక్షణ శాఖామంత్రి ప్రొఫ్యూమో ఈమె పార్టీలకు తరచు వచ్చేవాడు. సోవియట్ మిలటరీ అధికారి ఇవనొవ్ కూడ అంతే. లార్డ్ ఆస్టర్, ఇంకా-

అంతెందుకూ? వార్డ్ కేసు విచారణలో మాజిస్ట్రేటు క్రిస్టిన్, మాండీల "ప్రియుల' జాబితాని మధ్యలో ఆపివేశాడు. అది పూర్తిగా చదివితే అంతర్జాతీయమైన అలజడి ఏమి వస్తుందో అని! ప్రొఫ్యూమో తనకి 'డార్లింగ్' అని సంబోధిస్తూ వ్రాసిన ఉత్తరం వార్తా పత్రికల వారికి యివ్వటం ఏం బాగుంది చెప్పండి? ఇది క్షమించరాని పని. రక్షణ శాఖామంత్రి ఉద్యోగం పీకేయించిన ఈ పని ఒకరకమయిన-బ్లాక్‌మెయిలే కదా!

ఎన్నోసార్లు 'ఎబార్షన్లు' చేయించుకుంది.

అందుకనేనేమో, "యునైటెడ్ కింగ్‌డమ్ స్టేజీ అండ్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్" యూనియన్ వారు క్రిస్టిన్‌ని బహిష్కరించారు.

లండన్‌లో ఆమె పని అయిపోయింది.

తారాపథమా? కారాగృహమా?

అయితేనేమి? క్రిస్టిన్‌కి హాలీవుడ్, పారిస్, రోమ్, బెర్లిన్‌ల నుంచి తన జీవితాన్ని చిత్రిస్తున్న సినిమాల లోనే వెయ్యమంటూ ఎన్నో ఆహ్వానాలు వచ్చాయి.

కీ. శే. మారిలిన్ మన్రో తర్వాత ప్రపంచానికి తనే ప్రధాన కామచిహ్నం (సెక్స్ సింబల్)గా వెలగాలని ప్రయత్నించింది. కొంత వరకూ నెగ్గింది కూడా. ఆమె అపకీర్తే ఆమెని తారగా మార్చి వెయ్యవచ్చు- ముందు జైలుకి వెళ్ళకుండా ఉంటే మాట కాని అంత పనీ జరిగింది.

(10-1-1964 ; 17-1-1964 ఆంధ్రపత్రిక వీక్లీ నుంచి)

విద్యార్థులలో అశాంతి ఎందుకు?

"విద్యార్థి గురించి తల్లిదండ్రులకు ... కాలేజీకి వచ్చి తన్ను తాను పరిచయం చేసుకొని, మా అబ్బాయికి, ఫలానా క్లాసులో సీటు ఇవ్వండి, జాగ్రత్తగాచదివించుకుంటాం అని అడుగుతుండేవాళ్ళు. ఇప్పుడు కుర్రాళ్లే డైరెక్టుగా కాలేజీలో సీటు కావాలని వస్తున్నారు. నేను ఫలానా గారి అబ్బాయినని కాకుండా, ఫలానా రాజకీయ నాయకుడి తాలూకనో, ఫలానా స్టూడెంటు యూనియన్ లీడరు పేరో చెబుతున్నారు. "మీ నాన్నగారిని తీసుకొనిరా సీటిస్తా" నంటే "మా నాన్నగారు క్యాంపుకు వెళ్లారు పది రోజులొదాకరారు" అంటూ మా బ్రదర్ అనో అంకుల్ అనో ఎవర్నో తీసికొస్తున్నారు. కాలేజీలో డిసిప్లిన్ సమస్య వచ్చినప్పుడు కబురు చేసినా తల్లి దండ్రులు రారు. ఈ రోజున నూటికి 70 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లల విద్యాభ్యాస కాలంలో ఒక్కసారి కూడా కాలేజి ముఖం చూడటంలేదు. విద్యార్థి తల్లిదండ్రులకి అధ్యాపకులకు అసలు సంబంధం వుండటంలేదు. విద్యార్థులు ఆడింది ఆట పాడింది పాట. ఇంక విద్యార్థి లోకంలో బాధ్యతా రాహిత్యం అశాంతి కాక మరేముంటుంది" అన్నారు శ్రీ వై. పూర్ణచంద్రరావుగారు.


శ్రీ పూర్ణచంద్రరావుగారు శారదా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. వారు యువకులు, పాలనా దక్షులు. విద్యార్థులలో అశాంతి శీర్షిక కోసం వారిని కలసినపుడు ప్రసక్తానుప్రసక్తంగా విద్యార్థుల అలజడికి అశాంతికి సంబంధించి అనేక అభిప్రాయాలు తెలిపారు!

"విద్యార్థులు కళాశాలలో చేరేటప్పుడే, రాజకీయ నాయకుల ప్రమేయ ముంటున్నదన్నారు గదా, దాని వలన ఎలాంటి ఫలితాలు సంభవిస్తున్నాయంటారు" అని అడిగినపుడు వారు చాలా వివరంగా చెప్పారు.

"కాలేజీలలో ... ఫీజులు, కూడా కడుతుంటారు. వీళ్ళు ఆ నాయకుల చేతుల్లో పావులు. తల్లిదండ్రుల, అధ్యాపకుల మాట వాళ్ళు వినరు. వీరే, కాలేజీలల్లో ఉద్యమాలకి అలజడ్లకీ కారణం" అని పూర్ణచంద్రరావుగారు అభిప్రాయపడ్డారు.

ఆర్థిక విషయాల ప్రసక్తి వచ్చినప్పుడు.

"విద్యార్థులు ఆడింది ఆట పాడింది పాట"



వై. పూర్ణచంద్రరావు యం. కాం.
ప్రిన్సిపాల్, శారదా డిగ్రీ కళాశాల,
విజయవాడ

"విద్యార్థులు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. ఉన్నవాళ్ళు లేనివాళ్ళను వెంటేసుకొని వారి అవసరాలు తీరుస్తూ వారిని అల్లర్లకు ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌లు ఇంటికి చేరిందాకా నమ్మకం లేదు. ... ఫీజులు కడుతున్నారు, ఎగ్గొడుతున్నారు. ఆర్థికంగా యిలాంటి విచ్చలవిడితనం కూడా అశాంతికి దోహదం చేస్తున్నది." అన్నారు.

—అధ్యాపకుల బాధ్యతేం లేదంటారా!"

"తిలాపాపం తలాకాస్త! అధ్యాపకుల బోధన పరీక్షా దృష్టితోనే వుంటుందిగాని విజ్ఞాన దృష్టితోలేదు. ఆపైన ట్యూషన్లు. క్రొత్త సబ్జక్టులు. ఈ మధ్య డిగ్రీలో "కల్చరు" అని ఒక పేపరు పెట్టారు. సరయిన పుస్తకాలు లేవు, సరయిన అధ్యాపకులు లేరు అది బోధించటానికి" అంటూ విద్యా ప్రణాళికలో ఉన్న సాధక బాధకాలను వివరించారు.

నిజమే! ఈ రోజుల్లో సంవత్సరం మొత్తం మీద 150 రోజులు కాలేజి జరిగితే గొప్ప. దాంట్లో అధ్యాపకుల శలవులు– విద్యార్థి ఉద్యమాలు ఇవన్నీ యేదో రకంగా విద్యార్థుల్లో అశాంతికి కారణాలవుతూనే వున్నాయి.

పరిష్కార మార్గాలు సూచిస్తూ, శ్రీ పూర్ణచంద్రరావుగారు "కళాశాలలో, ఎన్నికలు లేకపోతే రాజకీయ నాయకుల ప్రమేయం తగ్గుతుంది. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రణాళికలో భాగంగా చేస్తే, విద్యార్థులకు మనో వికాసం కలిగి అశాంతి తగ్గుతుంది. వొకేషనల్ ఎడ్యుకేషనల్ గైడెన్స్ సౌకర్యం కల్పిస్తే, అందరూ యం. పి. సి., సి. యి. సి. గ్రూపులకు ఎగబడడం తగ్గుతుంది. ఇలా విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీ తొలగించటం వల్ల కూడ విద్యార్థుల్లో, శాంతి నెలకొల్పవచ్చు." అన్నారు.

ఇలాటి అనుభవజ్ఞుల అభిప్రాయాలను గురించి, తల్లిదండ్రులు సమాజంలో బాధ్యతగల పెద్దలు ఆలోచిస్తే బాగుంటుందేమో!

(పింగళి వేంకటకృష్ణారావు)

చక్కిలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ 17:

అమూల్య, మైనా శృతి యింట్లో అద్దెకుంటుంటారు. శృతి యింటికి వచ్చి వెళ్తుండే లెక్చరర్ ప్రసాదరావుపై అమూల్య మనసుపడుతుంది. మైనా హత్యకు గురవుతుంది. పాతికవేల రూపాయలు అమూల్యకు చెందాలంటూ మైనా వ్రాసిన ఉత్తరం లాయరొకరు అమూల్యకు అందజేస్తారు. సుచరిత తండ్రి, మైనాను గతంలో ప్రేమించిన వ్యక్తి తన బావేనని తెలుసుకొని ఆశ్చర్యచకితురాలవుతుంది అమూల్య.

యథా ప్రకారం కాలేజీకి వెళ్ళి వస్తున్నాను. కానీ మునుపటి వుత్సాహం నశించింది. మైనా చిలిపి మాటలు, పసిపాప లాంటి నవ్వులు, ప్రతి దానికీ [illegible] కొంటెగా కన్ను గీటటం- మైనా స్మృతులు నన్ను వీడటం లేదు. [illegible] పడ్డాను. కానీ మైనాను మరువడానికి కాలేజీ నుండి పోలేనుకదా!

ఆ రోజు ఆదివారం మధ్యాహ్నం గదిలో కళ్ళు మూసుకుని పడుకుని వున్నాను.

"ఆంటీ, నీకు ఫోన్" బయటనుంచే అరిచి పరిగెత్తి పోయింది బేబీ.

నాకు ఫోన్ చేసేవారెవరు? ఆశ్చర్యంగా లేచి వెళ్లాను.

శృతి, బాబు బెడ్‌రూంలో నిద్ర పోతున్నారు. చిరంజీవిగారు ఇంట్లో లేరు. బేబీ పత్తాలేదు.

పక్కన తీసి పెట్టివున్న రిసీవర్ అందుకున్నాను.

"హలో"

"అ...మూ...ల్యా"

గాలి తాకితేనే అతి సున్నితంగా మ్రోగుతున్న వీణా నాదంలా...

పూవూ పూవూ రాసుకున్న నిశ్శబ్ద అపురూప శబ్దంలా...

పన్నీటిలో తడిసిన శబ్ద తరంగాల్లా

నా రక్తంలో చిన్న చిన్న అలలు బయలు దేరాయి. మనో మందిరంలో తీయని భావాల దీపాలు మోగాయి. పూల పరాగపు గాలి కెరటాలలో పూ రేకులా తేలిపోతున్న అనుభూతి కలిగింది.

ఫోన్ రిసీవర్ మాస్టారి పెదిమల్లా నా చెవిలో 'అ...మూ...ల్యా' అని గుస గుసగా అంటూన్నట్టుగా అనిపించి రిసీవర్ పట్టుకున్న నా చేయి చిగురుటాకులా కంపించింది. కనురెప్పలు చెప్పలేని బరువుతో కళ్లను అర మూశాయి.

"అమూల్యా, వున్నావా?"

"ఊ" అని అస్పష్టంగా మూల్గాను.

"నీకు పరధ్యానం ఎక్కువనుకుంటాను."

చప్పున మైనా మాటలు గుర్తు వచ్చాయి.

"దుష్యంతుడి ధ్యానంలోని శకుంతలలా ఏమిటా పరధ్యానం."

"నీవు మాట్లాడకపోయినా కనీసం 'ఊ', 'అ' అను. లేకపోతే నీవు లైన్‌లో వున్నావో, లైన్ కట్ అయిందో నాకు అర్థం కాదు". నవ్వు వినిపించింది.

నా పరధ్యానానికి తిట్టుకుంటూ కంగారుగా తడబాటుగా అన్నాను "నేను ఇక్కడే వున్నాను... వుంటాను."

అవతలినుంచి చిన్న నవ్వు అలల తాకిడికి కలువ కదిలినట్టుగా.

కొంచెం నిశ్శబ్దం

అబ్బ! ఎంత నిశ్శబ్దం! ఎంత సుదీర్ఘమైన నిశ్శబ్దం! సృష్టిలో శబ్దం స్థంభించిందా!

"అమూల్యా"

ఈ విశ్వమే శబ్దించింది!

"అమూల్యా"

"ఆ"

"ఈ రోజు నా పుట్టిన రోజు. నాకు అత్యంత ప్రియమైన ఒకే ఒక వ్యక్తిని పిలిచి ఆనందం పంచుకోవటం నాకు అలవాటు. ఈ రోజు... ఈ రోజు..."

"ఈ రోజు?" చప్పున అడిగాను. అడిగాక సిగ్గుతో చితికిపోయాను.

"ఈ రోజు కూడా అలాంటి వ్యక్తిని ఆహ్వానించటానికే ఫోన్ చేస్తున్నది."

"......"

"అమూల్యా"

"..........."

"అమూల్యా"

"..........."

"లైన్ కట్ అయిందేమో! ఫోన్ పెట్టేస్తున్నాను"

"నేను... నే నున్నాను"

"......"

"మాస్టారూ"

"........."

"మాస్టారూ"

".........."

"లైన్..."

"నేనూ వున్నాను" మాస్టారి కంఠం!

ఇద్దరి నవ్వులూ ఫోన్ తీగలలో మధ్య ఎక్కడో కలుసుకున్నాయి. కలగలిసి రెండు ముక్కలలో మళ్లీ ఈ ఇరువురినీ చేరాయి.

తన ఇంటి కెలా రావాలో ప్రసాదరావుగారు వివరంగా చెప్పారు. ఆయనింకా ఏదో చెబుతున్నారు. నేనూ మరేదో చెప్పాలనుకున్నాను. ఫోన్ కట్ అయింది... నిజంగానే.

* * * * * * *

పూల సజ్జలో నిలబెట్టిన కొత్త టెంకాయలా వుంది ప్రసాదరావుగార్లి ఇల్లు. అద్దె ఇంటిలా కనిపించలేదు... అద్దె కివ్వడానికి ఇలాంటి ఇల్లెవరూ కట్టుకోరు.

విరగబూసిన పూల మొక్కల నడుమ రెల్లుతో కప్పిన కుటీరంలాంటి ఇల్లు! పంచవటిలోని సీతా రాముల పర్ణశాలలాంటి ఇల్లు!

బంగారు లేడి కోసం, పురి విప్పిన నెమలుల కోసం వెతుక్కోవాలనిపించేంత పోలిక! పవిత్రత!

మాస్టారి టేస్టు నాకు పులకింత కలుగజేసింది.

"స్వాగతం"

చివ్వున తల తిప్పి చూశాను.

చిరునవ్వుతో వాకిటి నిండుగా మాస్టారు!

తెల్లని లాల్చీ, తెల్లని ధోవతి, నుదుట కుంకుమ... కళ్యాణ రాముడిలాంటి మాస్టారు!

"రా అమూల్యా"

మాస్టారు దారి వదిలారు.

నెమ్మదిగా నడిచి లోపలికి వెళ్లాను.

బిడియంగా పెదిమలు కదిల్చాను.

"శుభాకాంక్షలు" గుసగుసలు!

"శుభాశీస్సులు" చిరునవ్వుల విరి జల్లులు!

"....."

"కూర్చో అమూల్యా"

నేను కూర్చున్న తర్వాత మాస్టారు లోపలి గదిలోకి వెళ్లారు.

ఆధునిక సౌకర్యాలతో. లోపలకు. బయటకు చాలా తేడాతో వుంది ఇల్లు.

మాస్టారు కదిల్చి వెళ్ళిన పరదాకున్న చిరు గంటలు మంజులంగా మృదువుగా శబ్దిస్తున్నాయి, మాస్టారి నవ్వులా.

చుట్టూ వున్న పలు కిటికీల్లోంచి కనిపిస్తున్న పూలు పూల తేరులో కూర్చున్న అనుభూతి నిస్తున్నాయి.

గాలి మోసుకొస్తున్న పూల పరిమళం మాస్టారి మౌన భాషలా మత్తుగొల్పుతోంది.

మానవీయ ఆహ్వానం!

మధురమైన ఏకాంతం!!

మాస్టారి సమక్షం!!

అయినా గంభీరమూర్తి మాస్టారు... ఎన్నడూ మనసు విప్పి మాట్లాడలేదు. ఇప్పుడు... ఇప్పుడు...

మాస్టారు స్వీటు ప్లేట్లతో కాఫీ కెటిల్‌తో వచ్చారు.

"తీసుకో అమూల్యా"

"కాల్చు వాల్చుకుని మౌనంగా మాస్టారితో పాటు స్వీటు, హాటు, కాఫీ... కప్పు టీపాయ్‌మీద పెడుతూ కళ్ళెత్తాను.

మాస్టారు నన్నే చూస్తున్నారు!

నేను చప్పున కళ్ళు వాల్చుకున్నాను.

"శకుంతల ముఖాన్ని కమలమని భ్రమపడి భ్రమర మెందుకు వాలబోయిందో ఇప్పు డర్థమౌతోంది"

నేను నవ్వు దాచుకుంటూ ముఖం పక్కకు తిప్పుకున్నాను.

నా కెందుకో మాస్టారు నా ముఖాన్ని చేతుల్లోకి తీసుకుంటారనీ, నా ముఖ కమలాన్ని భ్రమరంలా అనిపించింది కానీ మాస్టారు లేచి వెళ్ళి కిటికీ దగ్గర నిలబడ్డారు.

"అమూల్యా, ఈ ఇల్లు చూశావుకదూ! నీకు చాలా ఆశ్చర్యంగా వుంటుంది. ఔనా? సూటు, బూటు వేసుకుని అల్ట్రా మోడర్న్‌గా కనిపించే మాస్టారికి, మాస్టారు వుంటున్న ఈ ఇంటికి అతకడం లేదు ఔనా? అది నా బాహ్య జీవితం. ఇది నా అంతరంగం. ఎక్కడైనా, ఎవరైనా పైకి కనిపించే మనిషి వేరు. తన లోపలి అసలు మనిషి వేరు."

ఆశ్చర్యంగా వింటున్నాను.

మాస్టారు అటువైపు తిరిగి బయటిక చూడసాగారు.

"ఈరోజు కోసం నేను చాలా రోజులుగా ఎదురు చూస్తున్నాను. ఈరోజు అంటే నా పుట్టిన రోజని కాదు. నీవు నా ఇంటికి వచ్చే రోజు. మామూలు విద్యార్థినిగా కాదు. అలా అయితే ఎప్పుడో రప్పించి వుండేవాణ్ణి.

నిన్ను నేను పరిశీలించాను అనేకంటే అధ్యయనం చేశాను అంటే సమంజసంగా వుంటుంది. నీ వంటే ఏమిటో నాకు పూర్తిగా తెలుసు. నా పట్ల నీవు ఎలాంటి భావనలు కలిగి వున్నావో అదీ తెలుసు. అందుకే ఇంత ధైర్యంగా ఈరోజు నిన్ను విద్యార్థినిగా కాక నిన్ను నిన్నుగా ఆహ్వానించాను.

అయినా, అమూల్యా, మనిషి దేవుడు కాదు. మనిషి అంచనా తప్పటం సర్వసాధారణం. అందుకే నా అంచనా తప్పయితే, నా ఆలోచన తప్పయితే, నా ఆశలు తప్పయితే క్షమించు. నీ మనసు నీది. దానిమీది అధికారమూ నీదే. నేను మాస్టారినని భయపడకు. నీ అభిప్రాయం, నీ అయిష్టం వెల్లడించే అధికారం నీకుంది. ఇందులో మొహమాటానికీ, సందిగ్ధతకూ తావు లేదు"

మాస్టారు ఇటువైపు తిరిగాడు.

ఆయన కళ్ళలో ఇదివరకటి ఆసక్తి, ఆకాంక్ష లేవు. గంభీరంగా, కొంచెం దీనంగా వున్నాయి కళ్ళు.

గదిలో ఓ మూలగా వున్న బీర్వా దగ్గరకు వెళ్ళి అందులోంచి ఓ ఆల్బం తెచ్చి నా చేతి కందించారు.

మళ్ళీ వెళ్ళి కిటికీ దగ్గర అటు తిరిగి నిలబడ్డారు.

"ఆల్బం చూడు అమూల్యా"

అయోమయంగా ఆల్బం తెరిచాను. ఆల్బం తెరవగానే కనిపించిన ఫొటో చూసి నా తలమీద పిడుగు పడినట్టుగా అదిరి పడ్డాను.

అది... అది... మాస్టారి పెళ్ళి ఫొటో!

నేను నిశ్చేష్టనయ్యాను. సర్పద్రష్టలా చేష్ట లుడిగిపోయాను!

మనసు.. ఆలోచనలు, అనుభూతులు అన్నీ ఇగిరి పోయినట్టుగా, నిర్వికారంగా, నిరామయంగా అయిపోయింది!

కళ్ళ ముందు రంగులన్నీ కరిగిపోయి శూన్యం మిగిలినట్టుగా అయింది!

"చూశావా అమూల్యా? నేను వివాహితుణ్ణి. ఆమె అగ్ని సాక్షిగా పెళ్ళాడిన నా భార్య."

"........"

"నే నెవరో నాకే తెలియదు. కానీ తెలుగు వాళ్ళ ఆంధ్ర దేశ పర్యటనలో దొరికానట... కలకత్తాలోని ఓ బెంగాలీ కుటుంబంలో పెరిగాను. ఎవరో తెలియని వాడికి పుట్టిన రోజెలా తెలుసంటావా? నేను దొరికిన రోజే నాపుట్టిన రోజుగా భావించేవారు రాయ్‌గారు.

రాయ్‌గారికి ఒకే ఒక్క కూతురు ప్రతిమ. కోపిష్ఠి, గర్విష్ఠి. అందగత్తెనన్న అహంభావి. కూతురి క్షేమం దృష్ట్యా నోట్లో నాలుకలేని వానపాములాంటి నన్ను ఆమెకు తగిన వాణ్ణిగా ఎన్నుకున్నారు రాయ్‌గారు. నా మెతకదనం ఆయన పట్ల నాకున్న గౌరవమేనని ఆయనకు తెలియదు. ప్రతిమను చేసుకోవడానికి



నాకేమీ అభ్యంతరం కనిపించలేదు. ఆమెలో వున్న కోపాన్ని, గర్వాన్నీ రాయ్‌గారి కోసం లెక్క పెట్టదలచలేదు.

పెళ్ళి జరిగిపోయింది. అంతవరకూ ప్రేమ, పెళ్ళి ఎడల ప్రతిమ మనోగత భావాలేమిటో నాకు తెలియవు. పెళ్ళి అయ్యాకగానీ నే నెంత తప్పటడుగు వేశానో తెలిసి రాలేదు.

ప్రతిమకు పెళ్ళి పట్ల సదభిప్రాయం లేదు. నామీద ప్రేమ లేదు. కనీసం భర్తన్న అభిమానం కూడా లేదు. మీదుమిక్కిలి వాళ్ళ ఇంటి నౌఖరునన్న చులకనభావం కూడా వుందని తెలిసి నిర్ఘాంతపోయాను.

నేను తెలుగువాణ్ని. తెలుగు నా ప్రాణం. నాకు తెలుగు పట్ల వున్న అభిమానాన్ని గ్రహించి రాయ్‌గారు నన్ను తెలుగుదేశం పంపి చదివించారు. ప్రతిమకు తెలుగు రాదు. కనీసం మాట్లాడ్డం.

నాకు ప్రతిమ తగనిదో, ప్రతిమకు నేను తగనివాణ్నో అర్థంకాలేదు.

మాకు సఖ్యతలేదు. సయోధ్యలేదు. కనీసం తొలి రాత్రి లేదు. తొలి ముచ్చట లేదు.

మొదటి రాత్రి తన పక్కన పడుకోవడానికి నేను అనర్హుణ్నంటూ నన్ను పక్క గదిలోకి పొమ్మంది! అంహమాలిన అభిజాత్యం!

రాయ్‌గారి ముఖం చూసి అన్నీ భరించాను ఆమెకు డబ్బు, అంతస్తు, అభిజాత్యం- ఇవే ముఖ్యం. వాటి మైకంలో పడి ఎంతగా దిగజారిపోయిందంటే.... చివరకు... గర్భవతి అయింది! రాయ్‌గారి ముఖం చూసి ఇదీ భరించాను. మట్టిలో కలిసిపోవలసిన నన్ను మాణిక్యంగా తీర్చిదిద్దారాయన.

కూతురి అహంభావం, ఆగడాలు రాయ్‌గారికి తెలుసు. అన్నీ విషంలా దిగమింగినా ఇది మాత్రం సహించలేక పోయారాయన.

"నీవు మగవాడివి కావూ? కుర్తాలా వుతికెయ్ దాన్ని" అని గాండ్రించారు.

నవ్వి వూరుకున్నాను.

నా మంచితనాన్ని ఆసరా చేసుకొని నాకు తన కూతురు చేసిన ద్రోహానికి కుమిలిపోయారాయన.

కూతురికి అబార్షన్ చేయించాలని ఈడ్చుకు వెళ్ళి కారులో కూలేశారు.

అంతే! మళ్ళీ వాళ్ళు తిరిగి రాలేదు. కారు యాక్సిడెంట్‌లో ఇద్దరూ పోయారు.

నాకు దుఃఖించాలో, సంతోషించాలో తెలియలేదు.

భయంకరమైన గతానికి శాశ్వతంగా వీడ్కోలిచ్చి తెలుగు గడ్డపై కాలు పెట్టను

ఇది నీకు తెలియని నా గతం.


ఇక ఇక్కడ.... పెళ్ళయినా ప్రేమ అంటే ఎరుగని నాకు దాని రుచి చూపించిన దానివయ్యావు నీవు. ముఖ్యంగా నీ తెలుగు భాషాభిమానం నన్ను ముగ్ధుణ్ని చేసింది. అభిరుచుల ఏకత నీ పట్ల ఆలోచనను, ఆకర్షణను పెంచింది.

నీ గుండె లోతులలోని ప్రేమ, ఆరాధన నాకు తెలుసు. గాయపడిన నా గుండె నీ తలుపు మాత్రానే, నీ స్మృతి మాత్రానే ఆరోగ్యాన్ని పుంజుకుంటోందని నీకు తెలీదు. కానీ నేను నీకు తగినవాణ్నేనా? నేను అనాథను, వివాహితుణ్ని, విధురుణ్ని. పైగా మనకు వయోభేదం వుంది.

విడీ విడని సురభిళ సుమం నీవు. ఏ దైవ సాన్నిధ్యానో సొబగులీని, సౌరభం వెదజల్లవలసిన దానివి. ఈ బండరాయిపై ఎండిపోవడం తగదేమోనని అనిపించేది.

నిన్ను చూసిన మనసు పగ్గాలు తెంచుకున్నా బుద్ధి మందలించేది. క్రమంగా నా ముభావం, నా ద్వంద్వ వైఖరి నిన్ను బాధించినా, నీ మనసు దాన్ని లెక్క చేయకుండా ముందుకే సాగుతోందని అర్థం చేసుకున్నాను. ఈ విషయం నాకు కొంత ధైర్యాన్నిచ్చింది. ఆశలు చిగిర్చింది.

అమూల్యా, ఇదీ నా కథ నాది దురాశే నా




న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ. ఎల్ఎల్.బి.

లంచం పుచ్చుకొనని ఇంజనీరు

ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీలో నంజుండయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. నంజుండయ్య మీద కంట్రాక్టర్ శర్మ బిల్లులు పేమెంట్ చెయ్యలేదని రూ. 2500లు లంచం అడిగాడని సి.బి.ఐ. పోలీస్‌వారికి పిటిషన్ పెట్టాడు. 1973 సంవత్సరం అక్టోబర్ 30 వ తేదీన శర్మ బ్యాంక్‌నుంచి 25 వంద రూపాయలు నోట్లు పట్టుకొని వచ్చి పోలీసు వారికి యిచ్చాడు. పోలీసు వారు ఆ నోటులకు ఫెనాల్ఫ్తలీన్ పొడరు వ్రాసి కంట్రాక్టర్ శర్మకు యిచ్చారు. పోలీసులు, శర్మ రెండు కార్లలో రాత్రి 7 గంటలకు గ్రేటర్ కైలాస్‌లో వున్న నంజుండయ్య యింటికి వెళ్ళారు. నంజుండయ్య రాత్రి 8 గంటలకు యింటికి వచ్చాడు. కంట్రాక్టర్ శర్మ, అతని కొడుకు, పోలీసులు పంపిన వర్మ ఒక బుట్టతో పండ్లు, స్వీట్లు పట్టుకొని మేడమీదకు వెళ్ళి నంజుండయ్య యింటిలో పెట్టారు. కంట్రాక్టర్ యిచ్చిన రూ. 2500లు నంజుండయ్య ఎడమ చేతితో తీసుకొని కుడిచేతితో బుష్‌కోట్ ముందు జేబులో పెట్టుకున్నాడు. పోలీసులు ముందుగా నిర్ణయించిన ప్రకారం శర్మ గట్టిగా దగ్గటం ప్రారంభించాడు. వెంటనే డెప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ చాందర్‌ఖాన్ పోలీసులతో యింట్లో ప్రవేశించాడు. నంజుండయ్య చేతులు రెండూ సోడియం కార్బోనేట్ సొల్యూషన్‌లో ముంచమన్నారు. చేతులు పింక్ రంగులోనికి మారినవి. బుష్‌షర్టు ముంచగా అది కూడా పింక్ రంగులోనికి మారినది అని పోలీస్‌వారి కథనం. నంజుండయ్యను అరెస్టుచేసి స్పెషల్ జడ్జి కోర్టులో అవినీతి నిరోధక చట్టం లోని 5వ సెక్షన్ క్రింద కేసు పెట్టారు. స్పెషల్ జడ్జి కేసు విచారణ జరిపి కంట్రాక్టర్ నంజుండయ్య మీద తప్పుడుకేసు పెట్టాడని అభిప్రాయపడ్డారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నంజుండయ్య కాంట్రాక్ట్ పనుల విషయంలో కఠినంగా వుండటం వలన కంట్రాక్టర్ శర్మ తెలివిగా నంజుండయ్యను వదిలించుకొనడంకోసం ఈ ఎత్తుగడ వేశాడని స్పెషల్‌జడ్జి తీర్పులో అన్నారు. అయినప్పటికి సెక్షన్ 5 క్రింద నంజుండయ్య నేరము చేసినట్లు పరిగణించి ఆరు మాసములు కారాగార శిక్ష విధిస్తూ స్పెషల్ జడ్జి తీర్పు చెప్పారు. నంజుండయ్య హైకోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు. హైకోర్టువారు అప్పీలు కొట్టి వేశారు. నంజుండయ్య సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు. సుప్రీమ్‌కోర్టు నంజుండయ్య అప్పీలును అనుమతించారు. 1973 అక్టోబర్ 30వ తేదీన నంజుండయ్యను ఆఫీసులో మధ్యాహ్నం ఒంటిగంటకు కలిసినట్లు నంజుండయ్య రు. 5000లు లంచం అడిగినట్లు శర్మ సాక్ష్యం. కాని నంజుండయ్య ప్రధానమంత్రి సైటు సందర్శిస్తారని మధ్యాహ్నం 1.30 గంటల వరకు సైటు దగ్గిర వున్నట్లు, ప్రధానమంత్రి రావడం లేదని సమాచారం అందటం వలన 2 గంటలకు ఆఫీసుకు వచ్చినట్లు చెప్పాడు. కనుక శర్మ చెప్పిన సాక్ష్యం సుప్రీమ్‌కోర్టు వారు తిరస్కరించారు." పండ్లు, స్వీట్లు తీసుకొని వెళ్ళడం, మరొక వ్యక్తితో వెళ్ళడం నమ్మదగినదిగా లేదు. నంజుండయ్య స్టేట్‌మెంట్‌లో కంట్రాక్టర్, అతని కొడుకు తన గదిలోనికి వచ్చి నోట్లు బలవంతంగా తనకు యివ్వబోయారని వాటిని పుచ్చుకొనకుండా చేతులతో అడ్డుకున్నట్లు చెప్పాడు. డి. ఎస్. పి. లోనికివచ్చి అతని చేతులతో తన చేతులు, బుష్‌షర్టు పట్టుకున్నాడని చెప్పాడు. కనుక లంచం అడిగినట్లు ఋజువుకానప్పుడు, లంచం పుచ్చుకోవడం అనుమానం కలిగించేదిగా వున్నట్లు సుప్రీమ్ కోర్టు అభిప్రాయపడ్డారు. నంజుండయ్య నిజాయితీ అయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అని, అతనికి ఆస్తులు కూడా లేవని, అతని బ్యాంక్ అకౌంట్‌లో వెయ్యి రూపాయలు మాత్రం వున్నదని, లాయర్‌ను పెట్టుకోడానికి జి.పి. ఎఫ్. లోను 6 వేల రూపాయలు తీసుకున్నట్లు, నంజుండయ్యకు భార్య, ముగ్గురు మైనర్ పిల్లలు వున్నట్లు స్పెషల్‌జడ్జి తీర్పులో పేర్కొన్నారు. కనుక ప్రాసిక్యూషన్‌వారు నంజుండయ్య నేరము చేసినట్లు ఋజువు చెయ్యలేకపోయారు అని సుప్రీమ్‌కోర్టు 1987లో తీర్పు చెప్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నంజుండయ్య పెట్టుకున్న అప్పీలు అనుమతించారు. ●



తెలుసు. తెలిసీ ప్రయత్నించటం మానవ నైజం. సరే. నాకు బాధలు, అవమానాలు సహించటం అలవాటే. ప్రతిమ నేర్పింది. నీ నిర్ణయం ఏదైనా నేను సంతోషంగా స్వీకరిస్తాను. నీ నిర్ణయాన్ని మాటల్లో చెప్పవలసిన అవసరంలేదు. మౌనంగానే తెలియజెయ్యి. నీ నిర్ణయం ఎలా వున్నా నా మనసులోని నీ స్థానం చెక్కు చెదరదు. అరణ్యం లాంటి నా అయోమయ శాపగ్రస్థ జీవితంలో మొలిచిన గంధపు మొలకవు నీవు అమూల్యా''.

నా కళ్ళు వర్షిస్తున్నాయి!

గుండెలెగసి పడుతున్నాయి!

మనసు మళ్ళీ మాధుర్యాన్ని నింపుకుంది!

కళ్ళ ముందు అందమయిన రంగులు... రంగు రంగుల రంగులు!

నెమ్మదిగా లేచి వెళ్ళి, నిలబడిన మాస్టారి పక్కన మోకాలి మీద కూర్చున్నాను. మాస్టారి కుడి చేయి అందుకుని నా పెదిమలతో తాకీ తాకనట్లుగా....

మాస్టారు చప్పున వంగి నన్ను పైకి తీసుకున్నారు.

ఇద్దరి కళ్ళూ వర్షిస్తున్నాయి.

ఇద్దరి గుండెలూ ఎగసిపడుతున్నాయి.

మాస్టారి చూపుల అలలు నా గుండెల కడలి ఒడ్డులను ఒరుసుకుంటున్నాయి!

మాస్టారి స్పర్శతో వణికిపోతూన్న నా ప్రతి రక్త కణం ఆయన పూర్వుల సెగలతో వెచ్చగా చలి కాగుతోంది.

మాటలు లేవు.

మౌనమే రాగమై, అనురాగ రాగమై మనో వీణపై గతులై, సంగతులై నిశ్శబ్ద స్వర తరంగాలుగా ఆ ప్రేమ మందిరాన్ని నింపివేయ సాగింది, ఊపివేయసాగింది!

(ఇంకా ఉంది)

కులం తప్పితే ప్రాణం తీస్తారా?





కట్నం చాలలేదన్న మిషతో భర్త, అత్త మామలు పెట్టే బాధలు పడలేక ఆత్మహత్యలు చేసుకొనే ఆడపడుచుల కథలు, స్వయంగా భర్త తన భార్యను హత్య చేసిన ఎన్నో గాథలు మనం తరచు వినేవే. కాని తనకు నచ్చిన వాడిని పెళ్ళిచేసుకొని ఆనందంగా తన జీవితాన్ని వెళ్ళబుచ్చుకుంటున్న ఒక ఆడపడుచు రక్తం పంచుకు పుట్టిన సోదరుల ఆగ్రహానికి బలై పోయిన గాథ వింటే బండరాతి గుండెలైనా కరగక మానవుకదా! హర్యానాలో జరిగిన ఈ సంఘటనని "సండే" వెలుగులోకి తెచ్చింది!

ఇంతకీ ఆ ఆడపడుచు చేసిన మహాపరాధం తన మనసుకు నచ్చిన కులంకాని వాడిని పెళ్ళి చేసుకోవటమేనట! అసలే ఆడపిల్లల సంబంధాలు దొరకక తల్లిదండ్రులు తల్లడిల్లుతున్న ఈ రోజుల్లో తను ప్రేమించిన వాడిని పెళ్ళి చేసుకొని తమకు శ్రమ తప్పించిన చెల్లికి అన్నయ్యలు యివ్వవలసిన బహుమానం యిదేనా!


అది హర్యానాలోని కల్నాల్‌కు సమీపంలోని ఘరోండాగ్రామం. ఆ గ్రామంలో ముచ్చటగా మూడు నెలలైనా కాపురం చేయని ఒక కొత్త జంట దారుణ హత్యకు గురైంది.

ఓంప్రకాష్ అరోరా కుటుంబం ఆ గ్రామంలో ఎన్నేళ్ళుగానో కాపురముంటున్నారు. ఆయన మధుబన్‌లో సబ్‌పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. అరోరా కుమారుడు రాజు ఏదో పార్ట్‌టైం ఉద్యోగం చేసుకుంటూ కాలం గడుపుతున్నాడు. దయాల్‌సింగ్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్న రేఖతో రాజుకు ఏర్పడిన పరిచయం ప్రణయంగా మారింది. రేఖను తన భార్యగా చేసుకోవాలన్న తలంపు రావటంతో ఆ విషయాన్ని తన తల్లిదండ్రులకు విన్నవించాడట.

పంజాబీయులైన ఓంప్రకాష్ కుటుంబం – రాజపుత్ర కుటుంబానికి చెందిన ఆ పిల్లతో పెళ్ళికి అంగీకరించలేదు. కొడుకు పట్టుదల చూసి తుదకు గ్రీన్‌సిగ్నల్ యిచ్చారు. కాని అక్కడ రేఖ పరిస్థితి అడకత్తెరలో పోకచెక్క మాదిరి అయిపోయిందట. కారణం తన తండ్రి జగ్దురామ్ ఘరోండాలో తమ వర్గానికి ఘరానా పెద్దమనిషిగా చెలామణి అవుతుండటంతో కులాంతర వివాహానికి ఒప్పుకోరని పెదవి విప్పలేక పోయింది.

రేఖకు ఏ ధైర్యం ఆవహించిందో ఏమో మొత్తానికి రాజును కోర్టు ద్వారా వివాహం చేసుకుంది. పెళ్ళి అయిన నెలరోజుల పాటు తల్లిదండ్రుల వద్దనే వున్న రేఖ అత్తవారింటికి వెళ్ళే శుభ ఘడియ కోసం ఎదురుచూస్తుండగా ఆ ఘడియ రానే వచ్చింది. నిరాడంబరంగా ఆ కార్యక్రమం పూర్తి చేసి అత్తారింటికి సాగనంపారు.

అత్త వారింట్లో ఆనందంగా కాలం గడుపుతున్న రేఖకు ఆ ఆనందం ఎంతో కాలం నిలవలేదు. ఒకనాటి రాత్రి గాఢ నిద్రలో వున్న ఈ దంపతులను రేఖ సోదరులు– లల్లూరాం, రాం కుమార్‌లు



నిమ్మకు నీరెత్తినట్లున్న రేఖ తండ్రి జగ్దురామ్

యింట్లోకి చొచ్చుకు వచ్చి వారిని కొట్టటం మొదలు పెట్టారట. ఈ హడావుడికి మేల్కొన్న రాజు తల్లిదండ్రులు, అక్క, చెల్లెలు ఆ ఘోరాన్ని ఆపేందుకు ప్రయత్నించి తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. రాజును వారు కత్తులతో పొడిచి చంపారు. దెబ్బలకు తాళలేక పడిపోయిన రేఖను వారు పోతూ పోతూ కడుపులో బాకు దించి మరీ వెళ్ళారట.

ఇంత ఘోరం జరుగుతున్నా ఆ కాలనీలోని వారెవ్వరూ వీరి రక్షణకు రాకపోవటానికి కారణం యిరుగు పొరుగులతో వీరికి సఖ్యత లేదట. పైగా వారిని మేమెందుకు కాపాడాలి? అసలు రాజపుత్ర కుటుంబానికి చెందిన అమ్మాయి పంజాబీ అబ్బాయిని ఎందుకు పెళ్ళి చేసుకోవాలి? అని ప్రశ్నించారట, ఆ ప్రేమికుల హృదయాన్ని అర్థం చేసుకోలేని అక్కడివారు. అంతెందుకు కన్న కూతురు చనిపోయిందన్న వార్త తెలిసి నిమ్మకు నీరెత్తినట్లున్న రేఖ తండ్రిని కదిలిస్తే కూతురు చేసిన పనిని ఆయన యిప్పటికీ అసహ్యించుకుంటూ, మేము రాజపుత్ర కుటుంబంలోని వారం ఏమనుకున్నారో ఏమో.... అని మీసం మెలేస్తున్నాడట. ఇదెక్కడి తండ్రో మరి!

తన కొడుకులు కూడా తమ కులంకాని అమ్మాయిల్ని పెళ్ళి చేసుకోవటానికి యిష్టపడని ఆ జగ్దురామ్ తన కూతురు కుటుంబానికి కళంకం తెచ్చిందని వాపోతున్నాడట.

నేరస్థులను అరెస్టు చేసిన ఎస్. పి. ఈ కుట్రలో మరికొంతమంది హస్తం వుందంటున్నారు.

సాంఘిక ఆచారాలను కూడా లెక్క చేయకుండా ధైర్యంతో పెళ్ళి చేసుకొని తమ జీవితాలను మూఢాచారాలకు పణంగా పెట్టిన కొత్త దంపతుల మృత్యు నీడలు తమను వెంటాడుతూ తమను వ్యధకు గురిచేస్తున్న ఆ గ్రామానికి వెళ్ళలేక పోతున్నారట రాజు తల్లి– తోబుట్టువులు.

–తిలక్

1989
THE PATRIKA YEAR BOOK

IS NOT JUST ANOTHER REFERENCE BOOK

It is of course entirely different with full of facts & figures

✱ Important and up-to-date information about the nations of the world

- *Populations*
- *Natural Resources*
- *Industrial Production*
- *Per Capita Income*
- *People*
- *Culture & Brief History*
- *National Flags & Maps in Multi Colour*

All this information makes it a useful handy encyclopaedia.

✱ **It's also a** *Students Guide* **and gives much more information in the form of concised essays on ...**

- *Economics*
- *History*
- *Geography*
- *Political Science*
- *Chemistry*
- *Physics*
- *Botany*
- *Forestry*
- *Zoology*
- *Computers*
- *Pollution*
- *Nobel Prizes*
- *Labour & Industrial Law*
- *Rural Development*
- *Wild Life*
- *The Common Wealth*
- *U N.O*
- *Sports & Games*
- *General Knowledge*

A large Question Bank provided in the book is highly useful for the candidates preparing for examinations — I.A.S. Preliminary, Bank Services, Service Commissions etc.

This is not ! all!

— Current affairs, Latest events, Brief Who's who and of course valuable information about our own country are also included

— THE PATRIKA YEAR BOOK is intended to serve as a reference book for students, teachers, journalists and others who may wish to consult a book of this type.

This is moderately priced at Rs. **25/-**

All you have to do is to fill up the coupon given below and send it with your remittance

AVAILABLE IN THE MARKET AND RUSH YOUR ORDERS NOW!

I want the 1989 Patrika Year book of Facts & Figures.
Send me ________ copies @ Rs. ________ each.
I enclose DD/IPO/M.O receipt for Rs. ________
Name: ________
Address: ________

Send this coupon to : The Andhra Patrika, Gandhinagar, VIJAYAWADA-520 003.

By Regd Book Post Rs. **35/-**

చదవండి!
చదివించండి!!

★ విద్యారంగపు ప్రగతిని ప్రతిబింబిస్తూ
★ విద్యార్థుల విజ్ఞాన వికాసాలకు
★ ఉత్తమ సాహిత్య పరిచయానికి
★ 36 సంవత్సరాలుగా అవిరళకృషి చేస్తూ
★ ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్న

తెలుగు విద్యార్థి

కొత్త గెటప్ లో-
మల్టీకలర్ ముఖచిత్రంతో
మరింత ఆకర్షణీయంగా
వెలువడుతోంది.

ప్రాతినిధ్యం లేనిచోట ఏజెంట్లు కావలెను

విడిప్రతి రు. 3-00
సం॥ చందా రు. 35-00

వివరాలకు: తెలుగు విద్యార్థి
పోస్టుబాక్సు నెం 1
మచిలీపట్నం-521001

✱

యువత కవిత!

బలిదానం

అమ్మవారి
జాతరలో
జంతు బలులు
మూఢత్వానికి
చిహ్నం!
జనారణ్యంలో
నరబలులు
స్వార్థానికి
నైవేద్యం!! .

– బొల్లిముంత వెంకట రమణా రావు

జీవితం

ఏమున్నది జీవితం ఏమున్నది?
బాల్యం– ఉదయించిన సూర్యుడైతే
యవ్వనం– మధ్యందిన మార్తాండుడు
వృద్ధాప్యం– అస్తమించే సూర్యుడు!

– పద్మశ్రీ

ఆమె...???

ఆమె- అవని
సహనానికి సజీవ రూపం ఆ తరుణి
ఆమె- కదలి
భావోద్వేగాలను వెలికి రానీయని ఓ కోమలి
ఆమె- భానోదయం
జడతను తరిమికొట్టే కిరణ సముదాయం
ఆమె- చంద్రోదయం
చీకటి వల చిక్కును విప్పిన మలయమారుతం
ఆమె-
జగమునకు జాగృతి
భువనమునకు ఆకృతి
హృదయమందుండే స్మృతి
గళమున సాగని కృతి
అందుకే.... ఆమె ప్రకృతి!

- సమతా శ్రీనివాస్

త్యాగగంధం

తనువంతా వెలుగై
బ్రతుకే ఒక మానవతై–
పదిమందికి వెలుగిస్తూ
కరిగి కరిగి కన్నీరైనా–
వెలిగి వెలిగి అదృశ్యమైనా
పోతూ – పోతూ
గుప్పెడు త్యాగ గంధాన్ని మిగులుస్తుంది!

– అడబాల వి. వి. సత్యనారాయణ

లాటరీ

లక్షల ఆశ జూపి
ఎందరో శ్రమజీవుల
శ్రమశక్తిని దోచేసి
ఒక్కడి అదృష్టంతో ముడిపెట్టి
తూచే తులాభారం!

పాటిబండ్ల శ్రీమన్నారాయణ

రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము.

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి. కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు.

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది. వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి. అనువాదాలు, అనుసరణలు, కాపీ రచనలు పంపరాదు. ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి. వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి.

కథల పరిశీలనకి 1–2 నెలలు. నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల, తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి. లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము. వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు, తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003" అనే చిరునామాకి పంపాలి కవరు పైభాగంలో శీర్షిక పేరు రాయటం మంచిది.

– సంపాదకుడు

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు - 9

ఆధారాలు

నిలువు

కృష్ణశాస్త్రి ప్రేయసి తొడ నుండి పుట్టింది
జలంలో పుట్టింది పువ్వు
4. దీని పిల్ల దీనికి ముద్దు
8. శంకరు డెంత మంచి దైవమో ఇది అంత మంచి కూర
9. దారం చివర వున్నా మంచి పుష్పమే
10. రూఢికి ఒక అక్షరం ముందు కలిపినా ప్రసిద్ధే
11. అభిమానం కలది
14. కదంబాన్ని కొద్దిగా మారిస్తే మేఘమాల
నీతిని అంటే సంస్కృత వ్యాకరణ ...
మామిడి కొమ్మలు ఇలా వుంటే బాగుంటుంది


అడ్డం

2. రాత్రి అందమయిన తార
5. భారతంలో చెరకుగడలో వుంది
6. వసంత గాయకుడు కొమ్మల్లో పాడతాడు
7. ఇప్పుడు మంత్రుల ఇండ్లలో జరిగేది గుడ్లో జరిగితే బాగుంటుంది
12. రత్నం అమ్మకు దాసుడు - కవి
13. సేనగాదు మను చరిత్రలో ని తేనె
16. రాముడి చేతిలో వుండేది
18. సిద్ధుల్లో ఒకటి
19. వీడికే ముసలం పుట్టింది యాదవులకు ప్రమాదం వచ్చింది
20. ఇంగ్లీషు డబ్బు కోసం అంటే జీవించటం

ఆధారాలున్నాయి. నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు. 200/- లు బహుమతి లభిస్తుంది- ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే!

– సం.

గడువు తేది : 4-5-1989



ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు : ....

పూర్తి చిరునామా : ....

....

.... పిన్‌కోడ్ : ....

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు –7

బహుమతులు

■	1 ధూ	మ	2 ము	■	3 క	న	4 కం	■
■	ర్జ	■	త్య	■	లి	■	సు	■
5 సా	టి	■	6 ము	7 ది	మి	■	8 డు	9 పా
మ	■	■	■	వి	■	■	■	రి
10 వే	ద	వ	తి	■	11 ము	క	త	జా
ద	■	■	■	12 ద	■	■	■	త
13 ము	14 ని	■	15 గ	గ	16 నం	■	17 గీ	ము
■	యం	■	ర	■	ది	■	ష్ప	■
■	18 త	ర	ళం	■	19 ని	రు	తి	■

వందలాది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు! ఐతే "సరైన జవాబు" ఐదుగురు మాత్రం పంపగలిగారు! బహుమతి మొత్తం రు 200/-లను ఈ ఐదుగురికి సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు.40/-లు చొప్పున వచ్చాయి. త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి! ఒకరు ఎన్ని 'కూపన్'లైనా పంపవచ్చును కాని తెల్ల కాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు.

సరైన జవాబులు పంపిన వారి పేర్లు

ఎ. వెంకటేశ్వరరావు (నందివెలుగు), బి. పద్మామోహన్ (గూటీ) సౌభాగ్యమ్మ (గుంటూరు), హెచ్. శివశంకర్‌గార్డ్ (ఆలూరు), కె. పి. సింహ (గుంటూరు).

సరియైన జవాబులు

నిలువు	అడ్డం
1. ధూర్జటి	1. ధూమము
2. ముత్యము	3. కనకం
3. కలిమి	5. సాటి
4. కంసుడు	6. ముదిమి
5. సామవేదము	8. డుపా
7. దివి	10. వేదవతి
9. పారిజాతము	11. ముకతజా
12. దగ	13. ముని
14. నియంత	15. గగనం
15. గరళం	17. గీము
16. నందిని	18. తరళం
17. గీష్పతి	19. నిరుతి

ముఖచిత్రం

7-4-89 ఉగాది సంచిక "మన్మధలీల-వసంతహేల" ముఖ చిత్రంతో నిజంగా మా మనసుల్ని దోచుకొని, తనువంతా పులకరింప జేసింది మమ్మల్నేకాదు. చూసిన ప్రతీవారినీ ఉర్రూతలూగించి కొనేలా చేసింది. అందుకు చిత్రకారుడు "కాశీ"గార్కి మా ప్రగాఢ శుభాకాంక్షలు. నిజానికి నేడొస్తున్న పత్రికల్లో ఏ పత్రిక ముఖచిత్ర (ఉగాది సంచికతో కూడా)మైన ఈ పంచ రంగుల తైల వర్ణ చిత్రం ముందు దిగ దుడుపేనని సవాల్ చేసి చెబుతున్నాను. అన్ని పత్రికలూ ఒక ఎత్తయితే మన ఆంధ్ర సచిత్ర వారపత్రిక అంతా ఒక ఎత్తు. ఇది నిజంగా నిజం.

మీరేమి అనుకోనంటే నాదో చిన్న రిక్వెస్ట్. ఇలాంటి ముఖచిత్రాలను మున్ముందు కూడా వేస్తుండాలని నా కోరిక.

ఒక రోజు ముందుగా మన పత్రిక (ఉగాది రోజు) మార్కెట్‌లోకి విడుదలైనా ఉగాది ఆనందములో వేయి వసంతాలను తెచ్చిపెట్టింది. పత్రిక ఇంటికి తెచ్చిన దగ్గర్నుండీ సాయంత్రం వరకూ ఇంట్లో అడిగిన వారెవరికీ కూడా ఇవ్వకుండా వాళ్లకు ముఖచిత్రం చూపించే ఊరించేశా.

–ఎం. గోవిందరావు (విజయనగరం)

(4 వ పేజీ తరువాయి)

పంచశూలమ్

నా అభిమాన రచయిత, నవలా కర్త- విశ్వప్రసాద్ గారి సీరియల్ "పంచశూలమ్" పత్రికలో వస్తుందని తెల్సి ఇక- వారం- వారం పత్రిక కొనడం మొదలెట్టా- అయితే రామలక్ష్మి గారి శీర్షిక కానరాలేదు- 81 సంవత్సరాలుగా పాఠకుల నాడీ తెల్సుకొని అందిస్తున్న కథలు- సీరియల్స్- రాజేంద్ర బొమ్మలు- చాలా బాగున్నాయి.

– విరేక, సికింద్రాబాద్

తా – కా

తాజాకాలం చాలా తాజాగా ఉంటోంది. 7-13 ఏప్రిల్ సంచికలో తమిళనాడు అసెంబ్లీలో ఒక మహిళా నాయకురాలి మీద జరిగిన అత్యాచారం చదివాక "కంచే చేను మేసింది" అన్న సామెత గుర్తుకొచ్చింది. ప్రజలని కాపాడ వలసిన నాయకులే వాళ్ళల్లో వాళ్ళు కుమ్ములాడు కుంటుంటె ఇక ప్రజాస్వామ్యానికి రక్షణ ఏది? సామాన్య ప్రజల గతేమిటి? రాజకీయాలంటే చిన్న పిల్లల ఆటలా ఉంది గానీ బాధ్యత గల పాలనా లేదు అనిపిస్తోంది.

– ఎమ్. స్వయంప్రభ,

సీరియల్స్

ఈ వారం "విజయశాంతి" ముఖ వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రి ఆకర్షణీయంగా ఉంది. ఇందులోని కడుపుబ్బ నవ్వించే జోక్స్ అందించిన మా అభినందనలు.

– తోకల అశోక్‌కు

వాక్– స్వతంత్రం

తమ వీక్లీ 14-20 ఏప్రిల్ 1989 స "వాక్" స్వతంత్రం- వాక్స్వతంత్ర ఇన్ఫర్మేటివ్‌గా ఉంది. ఇలాంటి వ్రాయటంలో (శ్రీ వీరాజీ) మీరు దిట్ట తమరు హాస్యతోరణములో వ్రాసిన వైజాగ్ సిటీ బస్సులు" వ్యాసం చేస్తుంది.మేము గతంలో రోడ్ నాగపూర్‌లో పెద్ద సర్వే చేశాము. ఆ వ్యాసానికి చాలా దగ్గర సంబంధం ఉ రూల్స్ తెలియక పోవటం, కేర్‌లెస్ త్రాగి నడపటం, పోలీసుల నిర్లక్ష్యాల రోడ్ము ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు, సాంఘిక సేవా సంస్థలు సత్వర కృషి చెయ్యాలి.

– కవిబాబు(ఎమ్. ఎస్.

పంచశూలమ్

నటి "విజయశాంతి" ముఖచిత్రంతో 14-20 ఆంధ్ర సచిత్ర వారపత్రిక సం సూపర్‌గా ఉంది. ముఖ్యంగా గతవా ప్రారంభమయిన విశ్వప్రసాద్ గారి "పం సీరియల్ ప్రస్తుతము వస్తున్న సీ విభిన్నముగా ప్రారంభ మైనది. 25 స క్రితం చేయని నేరానికి జైలు పాలయి ఒక అనుభవించి జైల్లో నుండి పరారీ కోసం సి. బి. ఐ. డైరెక్టర్ ఆదిత్య ఈ కేసు అందుకు ప్రత్యేకంగా సి. ఐ. డి. ఆలీషాను హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ ఎప్పటి కప్పుడు జోషి కుమారునికి పం ద్వార ఈ విషయాలు ఫోన్ ద్వార తెలు చాల వింతగా ఉంది. అంతేకాక ఆలీష వచ్చిన యువకుడ్ని గురూజీ ఇంటికి విం తిరిగి వచ్చేటప్పుడు తన గూండాలచేత ఎందుకు చేయిస్తున్నాడో మహా సస్పెన్స్

– వి. రంగస్వామి

ద్రౌపది

(20 వ పేజీ తరువాయి)

పదహారేళ్ళ పెళ్ళికూతురుగా-

ఆనందమో నిరాశో సమ్మకమో దిగులో ఏదో తెలియని – యేదీ నిలవని – అన్నీ కలిసిన ఓ విచిత్రమైన వివశతను అనుభవించింది ద్రౌపది. తీరా తన్ను గెలుచుకున్నది అర్జునుడే అని తెలిసి పాలకడలి లాంటి తన మనస్సు ఉప్పొంగిపోయేలోగా అందులో అమృతంతో పాటు హాలాహలమూ సుడులుకట్టింది.

అమాయకంగా కుంతీ, మూర్ఖంగా పాండవులూ, అనుమానంగా ద్రుపదుడూ, విధి నిర్ణయంగా వ్యాసుడూ- ఆమె గుండెను అయిదు ముక్కలు చేశారు.

ఆ అయిదు ముక్కలనూ కూడదీసుకుని, అతికి, రాయి చేసుకుని, మౌనంగా దాంపత్యజీవితంలోకి అడుగుపెట్టింది ద్రౌపది.

ప్రేమించగల స్త్రీ మనస్సు ఇరుకు. అందులో ఒక్కడికే చోటు. ఒక్కరి చోటులో అయిదుగురు ఇమడటం యెంత అసంభవమో, అయిదుగురు భర్తల్ని ఒక్క భార్య ప్రేమించటం కూడా అంత అసాధ్యం.

అయితే, ఒక్కరి విషయంలో మాత్రమే సాధ్యమయే ప్రేమను అయిదుగురి విషయంలోనూ సాధ్యమనిపించింది ద్రౌపది.

స్వార్థం తప్ప పరార్థం తెలియని పురుషత్వానికి ప్రయోగ రంగమై అయిదు రకాల దాహాలను తీర్చి ఆనాటి గొప్ప పతివ్రతల సరసన, వారికన్నా కొంచెం పొడగరిగా నిలబడిందామె.

– డాక్టర్ ఎస్వీ. భుజంగరాయశర్మ

పై వారమే ద్రౌపది సీరియల్!

Printed and Published for Nageswararao Estates Ltd; by S. Nageswararao at the Andhra Patrika Press, Gandhinagar, vijayawada-3, Chief Editor : S. Radhakrishna, Advisory Editor : Veeraji, Editor M Madhavarao; Phones: Bussiness. 61247, 61248, 75569 and Editorial · 75667.